Vol. V

Book. 2

10th September, 1985
Tuesday
19 Bhadra, 1907 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

		Pages
1.	Oral Answers To Questions.	 107
2.	Short Notice Questions And Answers.	 137
3.	Business of the House.	 141
4.	Matters Under Rule 329 :	
	re : Inundation of fields and damage of crops due to breaches to several Irrigation Tanks in Khammam District.	 143
	re : Demands of Journalists and Implementation of Palekar Wage Tribunal.	 145
	re : Kidnapping of Sri Lokanadam Naidu of Chittoor Town.	 162
5.	Calling Attention Matters :	
	re : Restriction on Harijans of Paladugu village in Medikonduru Mandal of Guntur District to take drinking water from the well of High caste people.	 171
	re : Grabbing of Hanuman Temple land at circle-2 of Bahadurpura, Hyderabad by non-Hindus.	 175
6.	Papers Laid On The Table.	 181
7.	Papers Placed On The Table.	 181

[Continued on 3rd Cover]

Printed at Haranath Printing Works, for N.P.A., Nellore.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Twentieth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Tuesday the 10th September, 1985

The House met at Half-past Eight of the Clock

(MR. SPEAKER IN THE CHAIR)

ORAL ANSWERS TO QUESTIONS

Loss To R. T. C. Due To Tourist Buses Etc.

191—

* 824— Q.— Sri M.B. Chowhan (Devarakonda) :— Will the Minister for Transport, Roads and Buildings be pleased to state :

(a) Whether the A.P.S.R.T.C is incurring loss of nearly 20 crores of Rupees every year on account of plying of thousands of contract carriages, tourist buses and Matador vans in the State;

(b) whether the number of the said vehicles has increased in recent times;

(c) whether the Government have decided to make necessary amendments to the Motor Vehicle Act;

(d) whether the Government have noticed that the vehicles having National Tourist permits also are plying unlawfully as stage carriages in the routes in which R.T.C. buses are plying; and

(e) if so. the action taken by the Government?

రవాణా, రోడ్లు, భవనాల శాఖామాత్యులు (శ్రీ కె. జానారెడ్డి) :—

ఎ) కాంట్రాక్టు క్యారేజీలు అక్రమంగా నడవడంవల్ల, రోడ్డు రవాణా సంస్థకు రూ. 20 కోట్ల నష్టం వస్తున్నదన్న విషయం నిజం కాదండీ. సాధారణంగా, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సులు పూర్తి కెపాసిటీతో నడుస్తున్నాయి. అందుచేత, రోడ్డు రవాణాసంస్థకు నష్టం వస్తుందని చెప్పడానికి వీలులేదు.

*An asterisk before the name indicates confirmation by the member.

బి) ఇటీవలి కాలంలో ఆ వాహనాల సంఖ్య స్వల్పంగా పెరిగింది.

సి) ఒక్కొక్కరి నుండి చార్జీ వసూలు చేసే పద్ధతిని నిషేధించడానికి, వాహనాన్ని మొత్తంగా ఉపయోగించుకునే విధంగా నిబంధన చేయడానికి కాంట్రాక్టు క్యారేజి నిర్వచనాన్ని సవరించాలనే ప్రతిపాదన వుంది. కాంట్రాక్టు క్యారేజిని మొత్తంగా ఉపయోగించుకోవాలని, ఒక్కొక్కరి నుండి చార్జీలను వసూలు చేయడాన్ని నిషేధించాలని, ఇటీవల హైకోర్టు తీర్పు ఇచ్చిన దృష్ట్యా సవరణ చేయాలన్న వుద్దేశం నెరవేరింది.

డి) ఇ) ఆల్ ఇండియా టూరిస్టు వాహనాలు రోడ్డు రవాణా సంస్థ జాతీయం చేసిన మార్గాల్లో నడుస్తున్న విషయం నిజమే. అక్రమంగా బస్సులు నడవడాన్ని అరికట్టడానికిగాను తనిఖీని తీవ్రతరం చేయడమైంది. అవసరమైన సందర్భాలలో నేరాలను రాజీ చేయడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది.

(శ్రీ ఎం బి. చౌహాన్ :— మంత్రిగారు సమాధానం చెబుతూ నష్టము రావడానికి తావు లేదని మంత్రిగారు సమాధానం చెప్పినారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ (శ్రీ సత్యనారాయణగారు ప్రయివేటు కంట్రాక్టు క్యారేజిలు నడపడం వలన సంవత్సరమునకు దాదాపు 15 కోట్ల రూపాయలు నష్టము వస్తూన్నట్లు వారి రిపోర్టులో చెప్పారు. మంత్రిగారు నష్టము రావడము లేదని చెబుతున్నారు. సత్యనారాయణగారు వారి రిపోర్టులో చెప్పిన విషయము తప్పా. మంత్రిగారు దానిని దాట వేయడానికి ఇట్లాంటి సమాధానం ఇచ్చారా అనే విషయం తెలపాలి.

(శ్రీ కె. జానారెడ్డి :— కాంట్రాక్టు క్యారేజీలు అక్రమంగా నడపడం వల్ల రోడ్డు రవాణా సంస్థకు మామూలుగా నష్టము వస్తుందన్న మాట వాస్తవం కాదని చెప్పినాను. 80 పర్సంటు ఆక్యుపేషను ఫుల్‌గావుంటే నష్టములేకుండా నడుస్తూన్నట్లు. 81 పర్సంటు ఆక్యుపేషను వుంది. అందువలన ఆర్‌టిసి బస్సులకు నష్టము వచ్చే సమస్య లేదు. కంట్రాక్టు క్యారేజీలు కనుక లేకపోతే ఆర్‌టిసి ఇంకా లాభాలు వస్తాయంటే— ఇంకా అదనంగా 200, 300 ఆర్‌టిసి బస్సులు వేయాలి. దీనికి కేపిటల్ ఎంత కావాలి, ఎంత మంది ఉద్యోగులు కావాలనే విషయం తెక్క కట్టవలసిన పరిస్థితి వుంది.

(శ్రీ ఎం.బి. చౌహాన్ :— ఆర్‌టిసి బస్సులకు నష్టము వస్తూంది. ఎందుకంటారా మా దేవరకొండలో మలేపల్లి నుంచి ప్రయివేటు బస్సు ఆర్‌టిసి బస్సు స్టాండు దగ్గరకు వచ్చి "హైదరాబాదు, హైదరాబాదు" అని ఆరచి పేసెంజర్సును తీసుకుని వెళ్ళుతూ వుంటాడు. చాలామంది యీ బసెస్ దిగి ప్రయివేటు బస్సులలో హైదరాబాదు వస్తున్నారు. అట్లాగే హనుమకొండ బస్సు స్టాండు లోపలకే ప్రయివేటు క్యారేజ్ వచ్చి "హెదరాబాదు, హెదరాబాదు" అని ఆరచి పేసెంజర్సును ప్రయివేటు క్యారేజెస్‌లో తీసుకుని వస్తున్నారు. ఇందువలన ఆర్‌టిసి కి నష్టము వస్తుందని చెబుతున్నాను. అందువలన ఆర్‌టిసి బస్సులు ఖాళీగా వస్తున్నవి. ప్రయివేటు క్యారేజ్‌లు బస్సు స్టేషన్సు

లోపలికి రాకుండా మీరు వారిని గట్టి చర్యలు తీసుకోవలసిందిగా యెందుకు ఆదేశాలు ఇవ్వరు? అట్లాగ బస్సు స్టేషన్సులోకి వచ్చే ప్రయివేటు క్యారేజెస్ రైపెన్సులు రద్దు చేయడానికి ఆదేశాలిస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :—గౌరవ సభ్యులకు నిన్నటి రోజున నేను బడ్జెట్ డిమాండ్సు మీద సమాధానం యిస్తూ ప్రయివేటు బస్సులను అరికట్టడానికి ప్రభుత్వము తీసుకున్న చర్యలు గురించి వివరించి వున్నాను. వాటిని అదుపు చేయడానికి తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే 40 బస్సులు ఆర్టిసి ఆఫీసు కాంపౌండులో సీజుచేసి పెట్టడం, లక్షలాది రూపాయలు వసూలు చేయడం జరిగింది. వోన్లీ ది కంట్రాక్టు క్యారేజా, లేక ఇండివిడ్యుయలా అనే విషయంలో కంట్రావర్షి వుండడము వలన, వారి ఆదేశాల మేరకు మేము వ్యవహరించడములో కొన్ని ఇబ్బందులు కలుగుతున్నవి. ఈ పద్యన హైకోర్టు, సుప్రీం కోర్టు తీర్పులో కొన్ని మాకు అనుకూలంగా వుండడము వలన వారిమీద చాలా గట్టి చర్యలు తీసుకుంటున్నాము. స్పెషల్ స్క్వాడ్స్ నియమించి తనిఖీ గట్టిగా చేయించుతున్నాము. వాటిని అరికట్టడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ యస్. చంద్రమౌళి (చీరాల) :— స్టేట్‌లో ఆర్టిసి బస్సులకు యెక్కువ టాక్సు వుంది. ప్రయివేటు క్యారేజెస్‌కు తక్కువ టాక్సు వుంది. మీరు గవర్నమెంటుకు రిప్రజెంట్‌చేసి ఆర్టిసి బస్సులకు కూడా టాక్సు తగ్గించే ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— నేను దీని విషయములో నిన్నటి రోజున వివరించి వున్నాను. ఇవి రెండు రకాలు క్యారేజెస్. స్టేజ్ క్యారేజెస్ అని, కంట్రాక్టు క్యారేజెస్ అని రెండు రకాలు వుంటాయి. స్టేజ్ క్యారేజ్‌కు సీటుకు ఇంత అని టాక్సు వుంటుంది. కంట్రాక్టు క్యారేజ్‌కు దాని కన్నా తక్కువ టాక్సు వుంటుంది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత కంట్రాక్టు కారేజెస్ విషయంలో 150 రూపాయలు వుంటే దానిని 200 రూపాయలకు పెంచడం జరిగింది. అందువలన వాటికి వీటికి తేడా అంతగా లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్) :—ప్రయివేటు క్యారేజెస్‌కు 280 రూపాయలు టాక్సు వుంటే, ఆర్టిసి బస్సులకు 391 రూపాయలు టాక్సు వుంటూంది. అందువలన నష్టము వస్తున్నది. ప్రయివేటు క్యారేజెస్‌ను అదుపు చేయడములో గత నాలుగైదు రోజులుగా చర్యలు తీసుకున్నందుకు సంతోషం. గత ప్రభుత్వము హయాములో హయత్‌నగర్ వద్ద చెక్‌పోస్టు వుండేది. ఈ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని తీసివేశారు. విజయవాడ వెళ్ళే రోడ్డుమీద ఆ చెక్‌పోస్టును తిరిగి ప్రవేశపెట్టే ఆలోచన ప్రభుత్వానికి వుందా?

శ్రీ కె. జానారెడ్డి :— ఆర్టిసికి, స్టేజి క్యారేజెస్‌కన్న టాక్సు యెక్కువ వుంటుంది. ఎందుకంటే ప్రతి స్టేజికి బస్సు ఆగుతూ పోతుంది కాబట్టి ఆ విధముగా

యెక్కువ వుంటుంది. ప్రయివేటు క్యారేజెస్‌కు రక్కువ టాక్సు వుంటుంది. ఎందు కంటే వారికి యెప్పుడైనా పిలిగ్రిమ్స్ దొరికినా, మేరేజ్ పార్టీ దొరికినా తిరుగుతూ వుంటాయి కాబట్టి రెగ్యులర్‌గా తిరగవు కాబట్టి వాటికి తక్కువగా టాక్సు వుండడము సహజమే. ఇల్లిసిట్‌గా ప్లయి అయ్యే కంట్రాక్టు క్యారేజెస్ మీద తగిన చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడెక్కడ చెక్‌పోస్టులు కావాలో పరిశీలన జరుగుతుంది. అక్కడ కూడా చెక్‌పోస్టు యేర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు (పంథని) :— ప్రయివేటు బస్సులు నడపడం వలన ఆర్‌టిసికి నష్టము రావడం లేదు అని మంత్రిగారు తమ సమాధానంలో చెప్పారు. కాని ప్రయివేటు బస్సులు నడపడం వలన వారికి గిరాకీ వుండడము వలన ఆర్‌టిసి బస్సులకు రావలసినటువంటి ఆదాయం రాకుండా పోతున్నది, అందువలన ఇంకా రావలసిన లాభము రాకుండా పోతున్నది. ఆర్‌టిఏ అధికారులు, పోలీసు అధికారులు ప్రయివేటు బస్సు ఓనర్సుతో కుమ్మక్కు-అయి ప్రయివేటు బస్సులు నడిపిస్తున్నారు. చాలా రూట్ల మీద ప్రయివేటు బస్సులు యెక్కువగా నడుస్తున్నాయి. అందువలన ఆర్‌టిసికి ఎంత నష్టము వస్తున్నదో చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి :— ప్రయివేటు క్యారెజెస్ నడపడం వలన యే విధముగా లాభము వస్తూంది, యే విధముగా లాభము రాబోతుంది అనేది లెక్కలు వేసి చూడాలి. 80 పర్సంటు కన్నా తక్కువ ఆక్యుపేషను వుంటే నష్టము వస్తుంది ఆర్‌టిసి బస్సుకు. కాని 81 పర్సంటు ఆక్యుపేషను వుండడము వలన ఆర్‌టిసికి నష్టము రావడము లేదు. ప్రయివేటు బస్సులు నడపడం వలన ఆర్‌టిసికి రావలసినటువంటి ఆదాయం రాకుండా పోతున్నది. కాబట్టి ఆ విధముగా నష్టము వస్తూంది అనే అభిప్రాయం సభ్యులు వెలిబుచ్చారు. ప్రయివేటు బస్సులలో చేరవేసే ఆ ప్రయాణికుల వలన ఆర్‌టిసికి లాభము వచ్చే అవకాశం వుంటుందని వారు అంటున్నారు. ఆ విధముగా చేయాలంటే దీనికి కేపిటల్ కావాలి. 200, 300 బస్సులు అధనంగా కావాలి. దీనికి పాలసీ డెసిషను తీసుకోవలసి వుంటుంది. ప్రయివేటు క్యారేజెస్ ఇల్లిసిట్‌గా ప్లయి అవుతున్న కారణంగా వాటిమీద గట్టి చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— మంత్రిగారు చెలవిచ్చినట్లు ఆర్‌టిసికి ప్రయివేటు స్టేజి క్యారేజీలేగాని, కాంట్రాక్ట్ క్యారేజీలేగాని ఇవి నడవడంవల్ల, ఆర్‌టిసికి 80 శాతం కంటే యెక్కువగా ప్రయాణం చేస్తున్నారు కాబట్టి పెద్దగా నష్టము రాదని అన్నారు. ఆ నష్టముంటే దాన్ని భర్తీ చేయటానికి దాన్ని కంట్రోల్ చేయటానికి తగిన చెకింగ్ చేస్తున్నామని అన్నారు. 1400 వరకు ప్రయివేటు బస్సులు నడుస్తున్నాయి. సుప్రీం కోర్టు, హైకోర్టు మనకు అనుకూలంగా జడ్జిమెంటు ఇచ్చిన సందర్భంగా మన వనరుల కొరతను తీర్చుట కొరకు, బస్సులను జాతీయంచేసి, రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచుకోడానికి ఒక ప్రణాళికా పద్ధతి ప్రకారం ప్రభుత్వము ప్రయత్నము చేస్తుందా?

శ్రీ కె. జానారెడ్డి :— ప్రస్తుతం ఇల్లిసిట్ ప్లయింగ్‌ను చాలా కంట్రోల్ చేస్తున్నాము. దీనిని పూర్తిగా లేకుండా చేయటానికి పరోక్ష మార్గం అన్వేషిస్తున్నాము. ప్రక్కన వున్న కర్నాటక ఇతర చోట్ల కొన్ని చర్యలు తీసుకొన్నట్లు తెలిసింది. ఆ రిపోర్టు తెప్పిస్తున్నాము. మొత్తం యీ 1400 ప్రయివేటు బస్సుల విషయంలో ఆర్‌టిసి తరపున వాళ్ళతో నెగోషియేషన్స్ చేస్తున్నాము. మొత్తం బస్సులను కిరాయికీ లర్‌టిసికి ఇమ్మని, ఆర్‌టిసి ఆధ్వర్యములో నడుపడంపెల్ల, అటు వారు నష్టపోకుండా, ఇటు ప్రభుత్వానికి అపవాదు రాకుండా వుంటుందని చెప్పడం జరిగింది వీలైన చర్యలు తీసుకొంటున్నాము. వారు అంగీకరించిన తీరుకు చట్టపరంగా రావలసిన ఆలోచనలు చేసి, వాటిని కంట్రోల్ చేస్తాము.

గౌరవసభ్యుడు :— ఆర్‌టిసి బస్సు స్టాండుల్లోకి ప్రయివేటు కాంట్రాక్ట్ బస్సులు చొచ్చుకొని వస్తున్నాయి. ప్రయివేటు బస్సు ఓనర్సు ఆర్‌టిసి పీపుల్ కొల్యూడయి బస్సులు రన్ చేస్తున్నారు. ఒకే రూటులో ప్రయివేటు బస్సుకు యెక్కువ లాభము వస్తే, ఆర్‌టిసికి నష్టాలు వస్తున్నాయి. దీన్ని ఆలోచనచేసి అవినీతిని అరికట్టడానికి చర్యలు తీసుకొంటున్నారా?

మిష్టరు స్పీకరు :— ఇదివరకే ఇది ఆన్సరు చేయబడింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— ప్రయివేటు కాంట్రాక్టు క్యారేజిల టాక్స్ పెంచి, తిరిగి తగ్గించిన విషయం వాస్తవమేనా? తగ్గిస్తే యెందుకు తగ్గించారు? దీనివల్ల ఆర్‌టిసికి నష్టము లేదని అన్నారు. నష్టమనేది లాభాలలో తక్కువ వస్తే అది నష్టము కాదా?

శ్రీ కె. జానారెడ్డి :— పెట్టుబడి పెట్టిన తరువాత లాభనష్టాలు ఆలోచించాలి- తప్ప, ముందర ప్రజల సౌకర్యము కొరకు కావాలంటే 300, 400 బస్సులు కొని, పెట్టుబడి పెట్టిన తరువాత లాభనష్టాలు చూడాలి. ఇక్కడున్న ప్రధాన సమస్య ఏమిటంటే - ప్రయివేటు బస్సులు, వీటిని గురించి సభ్యులందరూ ఇల్లిసిట్ ప్లయింగ్‌మీద ఇచ్చిన అభిప్రాయాలపై మేము చర్య తీసుకొన్నాము.

శ్రీ ఎం.వి. చౌహాన్ :— అధ్యక్షె, సత్యనారాయణ కమిటి రిపోర్టు టేబుల్‌మీద పెడతారా?

మిష్టరు స్పీకర్ :— సత్యనారాయణ కమిటి రిపోర్టు టేబుల్‌మీద పెడతారా అని చౌహాన్‌గారు అడుగుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— వారి రిపోర్టు సభ్యులకు ఇవ్వడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఆ రిపోర్టు ఇది వరకే టేబులుమీద పెట్టారు. పెంచినటువంటి రు. 300 లను తగ్గించిన మాట వాస్తవమేనా? ఎందుకు తగ్గించారో చెప్పలేదు?

మిష్టరు స్పీకర్ :— లాభాలలో తక్కువ రావడం నష్టము కాదా అది. అని అంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— కాంట్రాక్టు క్యారేజికి పర్ సీటుకు టాక్స్‌పెంచి తగ్గించారని అడుగుతున్నారు. రు. 150 లు టాక్స్ ఇంతకు ముందు వుంటే దాన్ని ప్రభుత్వము రు. 200 లకు చేసింది. ఆ తరువాత సరల రు. 300 లకు చేయటానికి ఆలోచించాము. కాని రాష్ట్రములో వున్న కాంట్రాక్టు క్యారేజెస్ వారియొక్క అసోసియేషన్ వారు చేసిన రెప్రజెంటేషన్‌లో వారు ఇది చాలా బాధాకరమైంది. కాంట్రాక్టు క్యారేజీలకు యెపుడో కిరాయి చొరుపుతుంది, రెగ్యులర్‌గా దొరకదు, కనుక రెగ్యులర్ వాళ్ళతో సమానంగా పెంచడం సబబుగా లేదని చెప్పడంతో, దానిని చాలా దీర్ఘంగా పరిశీలన చేసిన మీదట, దానిని రు. 200 ల మీదనే నిలకడగా వుంచాము. పెంచాలనే ఆలోచన ఇంకనూ వుంది.

శ్రీ మొహమ్మద్ జానీ (గుంటూరు_II) :— ప్రయివేటు కాంట్రాక్టు క్యారేజీలు గుంటూరు, విజయవాడల నుండి హైదరాబాదుకు దగ్గర దగ్గరగా 150 వెహికల్స్ వస్తున్నాయి. ప్రభుత్వము స్పెసిఫిక్‌గా ఫర్టికులర్‌గా హైదరాబాదు దాకా అని చెప్పి, పర్మిట్ ఇచ్చారా?

శ్రీ కె. జానారెడ్డి :— హైదరాబాదు, గుంటూరు విజయవాడలు నడవడానికి పర్మిట్ వుందదు ఆల్ ఇండియా పర్మిట్ ఒకటి, కాంట్రాక్ట్ పర్మిట్ ఒకటి వుంటుంది. దానిమీద నిబంధనల ప్రకారం నడవాలి. ఇల్లిసిట్ ప్లయింగ్ వుంటే మేము కంట్రోల్ చేస్తాము.

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— ఈ సమస్యకు సరియైన సమాధానమిస్తే ఇన్ని ప్రశ్నలు అవసరంలేదు. వారికి లాభము వస్తే ఆర్.టి.సి.కి ఎందుకు నష్టము వస్తున్నది అనేది ప్రశ్న. ప్రయివేటు బస్సులు నామమాత్రంగా నడుస్తున్నాయని అంటున్నారు. అసలు ఆ రూటులో అధ్యయనంలవారు దయచేసి ఒక రోజున హైదరాబాదు_విజయవాడ బస్సులో ప్రయాణం చేస్తే, ఎన్ని ప్రయివేటు బస్సులు, పుల్‌గా ఆర్.టి.సి. బస్సులను దాటి వెళ్ళుతుంటాయో తెలుస్తుంది. అవి ఎంత కండిషన్‌లో వుంటాయి. ఎందుకు ప్రయాణీకులు యెక్కువగా వాటినే మెచ్చుకుంటారనేది వివరంగా తెలుస్తుంది? మంత్రిగారు కూడా ప్రయాణం చేసి ప్రయాణీకుల కష్టాలను తెలుసుకోవచ్చు. బస్సులోని అసౌకర్యాలేమిటో అందరకు తెలుసు. ఎంత నష్టమైనా సరే, ప్రయివేటు, ఆర్.టి.సి. బస్సులు రెండు రకాలు ఒకే రూటులో నడవకూడదు. ఆది వున్నంతకాలం ఆర్.టి.సి.కి నష్టమే వస్తుంది. లాభం రాదు. మన బస్సు వెనుక ప్రయివేటు బస్సు వుండకూడదు.

శ్రీ కె. జానారెడ్డి :— ఇల్లిసిట్ ప్లయి చేస్తున్నవారిని స్వయంగా పట్టుకోవడం జరుగుచున్నది. విజయవాడ హైదరాబాదు రూటులో కాంట్రాక్టు క్యారేజీలు తిరుగవచ్చు.

కాని ప్యాసింజర్లను వేసుకొని వస్తున్నారా అనేది చూడాలి. ప్యాసింజర్లను వేసుకొని వస్తున్నవి కొన్ని...

శ్రీ పి. వెంకటపతి:—అందరూ శ్రీవైష్ణవులే, మధ్యనున్న రొయ్యలు మాత్రం హాయ్‌వైనాయి. కాంట్రాక్టు బస్సుల వ్యవహారాలు అందరికి తెలుసు. వున్నది వున్నట్లు చెపితే బాగుంటుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. వెంకటరామజోగయ్య (నరసాపూరు) :— మంత్రిగారు 200 - 300 బస్సులు వేస్తే మంచి లాభాలు వస్తాయని అన్నారు. రెండవ ప్రక్క పెట్టుబడి పెట్టి ఇవన్నీ పరిశీలన చేయాలి కదా అని అంటున్నారు. లాభాలు వచ్చే రూటులలో 200 - 300 బస్సులను కొని వేసేది మానివేసి, కొత్తగా కడప లేక మరొక చోటనో నేషనరైజ్ చేయడంలో అర్థమేమిటి? ఇవి అరికట్టడానికి నాసాను ఉపయోగించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి:— బస్సు రూట్లలో బస్సులు వేయడం అనేది కాదు. విజయవాడ నుండి హైదరాబాదుకు 70-80 బస్సులు నడుస్తున్నాయి. అక్కడ ఆక్యుపెన్సీని బట్టి పెంచడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. కాంట్రాక్టు రూపములో వాళ్ళు నడుపుతున్నారు. గ్రూపుల వారిగా ఎక్కడయినా పిలిగ్రిమేజిగాని మరొకటిగాని వుంటే వెళ్ళుతుంటారు. అయితే అన్ని బస్సులు అవే అని అనటానికి వీలులేదు. కేవలం 1400 బస్సులు వాళ్ళవి. మనవి 8 వేల బస్సులు నడుస్తున్నాయి. ఈ ప్రయివేటు బస్సులను పూర్తిగా ఎలిమినేట్ చేయడమూ లేక వారుంటే ప్రజలకు యే విధంగా ఉపయోగపడుతారు, దాని ఉపాధి, ఇవన్నీ ఆలోచన చేయాలి. లేక వాళ్ళు కూడా వుండి ప్రజలకు యే విధంగా ఉపయోగపడతారు అనేది ఆలోచించాలి. ఎమైనప్పటికి ఇల్లిసిట్ కాకుండా చూస్తున్నాము. మొత్తం ఆ బస్సులను ఆర్.టి.సి.కి హేండోవరుచేసి కిరాయికి పెట్టుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రయివేటు వారికి లాభాలు రావడం వీరికి నష్టాలు రావడం అంటే వారు బస్సు షెల్టరు కట్టనక్కరలేదు, బస్సు డిపోలు కట్టనక్కరలేదు.

మిష్టర్ స్పీకర్ :— ప్రయివేటుగా నడుస్తున్న వాటిపైన ఏమి చర్య తీసుకున్నారు అని అడుగుతున్నారు.

శ్రీ కె. జానారెడ్డి :— ఇల్లిగల్‌గా ప్లయి అవుతున్న వాటిని గత రోజు చెప్పాను. వారము రోజులలో సుమారు 40 బస్సులను సీజ్ చేశాము నాలుగు లక్షలు వసూలు చేయడం జరిగింది.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :— అధ్యక్ష, మంత్రిగారు శలవిస్తూ 81 పర్సంటు అక్యుపెన్సీ వుంది అని చెప్పారు. దానికి కారణం ప్రయివేటు బస్సులకన్న ఆర్.టి.సి బస్సులలో సౌకర్యాలు తక్కువ వుండడమే కారణము. కాబట్టి ఆర్.టి.సి. బస్సులలో

కూడా సౌకర్యాలు పెంచేందుకు ప్రభుత్వం యేమైనా ఆలోచిస్తుందా? ప్రయివేటు బస్సులలో కన్న వీటిలో సౌకర్యాలు ఎక్కువ కాకుండా చూడడానికి ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కె. జానారెడ్డి :— సౌకర్యాలు తగిన విధంగా పెంచడానికి యేర్పాట్లు చేస్తున్నాము. ఏ రాష్ట్రంలోను కూడా మొత్తం 100 పర్సంటు ఆక్యుపెన్సీ అనేది జరగనే జరగదు. 80 శాతం ఆక్యుపెన్సీ ఫుల్ కెపాసిటీ అని అర్థము.

Abolition of Sangeeta Nritya, Nataka Academies

192—

*706— Q. — Sarvasri G. Yadagiri Reddy (Ramannapet), R. Ravindranadha Reddy (Alampur), A. Narendra (Himayathnagar) N. Indra Sena Reddy (Malakpet) and Baddam Bal Reddy :— Will the Minister for Social Welfare and Tourism be pleased to state :

(a) Whether the Government abolished the three Central Academies viz., Sangeetha, Nritya and Nataka of our state :

(b) If so, the reasons therefor : and

(c) Whether the Government propose to constitute alternative bodies in places of the abolished Academies?

సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి) :—

ఎ) లేదండి. ఆ అకాడమీలను హైదరాబాదులోని విజ్ఞాన పీఠంలో విలీనం చేయడం జరిగింది.

బి) ఈ అకాడమీలు అభివృద్ధి చెందే అవకాశాలు పరిమితంగా వున్నాయి. ఇవి తమ కర్తవ్యాలను స్వేచ్ఛగా నిర్వహించలేవు కాబట్టి ప్రయోజనకరమైన పథకాలను స్వతంత్రంగా రూపొందించి ఆమలు పరిచే స్థితిలో లేవు.

సి) వివరణను సభా సమక్షంలో వుంచాము.

సభా సమక్షంలో ఉంచిన వివరణ :

తెలుగు విజ్ఞాన పీఠం ఉద్దేశాలలో ప్రధానమైనవి ఈ క్రింది విధంగా వున్నాయి. అవి ఏవంటే :

(1) తెలుగు భాష, సాహిత్య, సంస్కృతుల అధ్యయనాలను చేపట్టి అందుకు సంబంధించిన సమాచారాన్ని మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వ్యాపింప చేయడం,

(2) జాతీయ జీవనంలో తెలుగు వారి పాత్ర ఏమిటో సులభంగా అర్థం చేసుకోడానికి వీలుగా తెలుగు వారి చరిత్ర, భాష, సాహిత్యం, సంగీతం, నృత్యం, నాటకం, శిల్పకళ, చిత్రకళ, జానపద కళలు వంటి అంశాల మీద తులనాత్మక, చారిత్రాత్మక అధ్యయనాలను చేపట్టడం,

(ii) తెలుగు భాష, సాహిత్యం, ప్రదర్శన కళల ఔన్నత్యాన్ని దిగ్దిగంతాలకు వ్యాపింప చేయడం,

(iii) తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, చరిత్ర, పురావస్తు శాస్త్రాల సర్వేను చేపట్టి ఉన్నత స్థాయిలో వాటిమీద పరిశోధన సలపడం. తెలుగు వారి వైభవాన్ని దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వ్యాపింపజేయడం.

తెలుగు విజ్ఞాన పీఠం తన కర్తవ్యాలు నిర్వహించడం కోసం ఎంతో గురుతర మయిన పాత్రను నిర్వహించవలసి వుంది. ఇతర విశ్వ విద్యాలయాలతో సమస్థాయిలో వ్యవహరించవలసి వుంది. ఈ సంస్థ ప్రాజెక్టులకు, కార్యక్రమాలకు మన రాష్ట్రంలోని విశ్వ విద్యాలయాల నుండి కాకుండా రాష్ట్రం వెలుపలి విశ్వ విద్యాలయాల నుండి కూడా గుర్తింపు లభించవలసి వుంది. అంతే కాకుండా అనేక శిక్షణ, పరిశోధన కోర్సులను ప్రారంభించి, ఉత్తీర్ణులయిన అభ్యర్థులకు డిగ్రీలు ఇవ్వాలని సంకల్పించడమయింది. గనుక, తెలుగు విజ్ఞాన పీఠాన్ని ఒక విశ్వ విద్యాలయంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి :— ఈ మూడు అకాడమీలను రద్దు చేసేదానికి అనుబంధంగా ఇంకో యేదైనా సంస్థ యేర్పాటు చేస్తున్నారో లేదో మంత్రిగారు క్లియరుగా సెలవీయలేదు. తరువాత దీనికి యూనివర్శిటీ స్థాయి కల్పిస్తాము అంటున్నారు, అది వాస్తవమేనా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అసలు ఈ అకాడమీలను రద్దు చేయలేదు అనేది గౌరవ సభ్యులకు తెలియచేశాను. విజ్ఞాన పీఠంలో విలీనం చేశాము. విజ్ఞాన పీఠాన్ని యూనివర్శిటీగా చేయాలి అనే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో వుంది.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి :— యాక్టింగు స్కూల్సు గాని మిగతా నాటక సంస్థలు గాని యేమైనా యేర్పాటు చేశారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నృత్య, నాటక, సంగీత అకాడమీలు విజ్ఞాన పీఠములో విలీనం చేయడం జరిగింది. ఇంతకు ముందు ఏ విధంగా కార్యక్రమాలు చేపడుతూ వున్నామో అదే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నాము. ఆపివేయడం జరగలేదు. మే 1985లో మెర్జి చేయడం జరిగింది. అంతేకాకుండా స్టాఫ్‌కు సంబంధించి ఎవరినీ రిమూవ్ చేయకుండా డెయిలీ వేజెస్‌లో వున్న వారిని కూడా అందరినీ వున్న వారిని వున్నట్లుగా వుంచి కార్యక్రమాలు యధావిధిగా విజ్ఞాన పీఠం ద్వారా చేపడుతూ వున్నాము.

శ్రీ ఆర్. రవీంద్రనాథరెడ్డి :— ఈ మధ్య హైదరాబాదులో ఏక్టింగు స్కూలు ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ప్రభుత్వం పర్మిషన్ వుందా?

(జవాబు లేదు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— రద్దు చేయలేదు, ఈ మూడు కలిపాము అంటున్నారు. అయితే వీటన్నిటిని ఒక చోటనే అదే పద్ధతిలో వుంచారా? వాటికి అధిపతులుగా వారినే వుంచారా? లేక ఇంకొకరిని తీసుకువచ్చి వారిపైన పెట్టారా? సెపరేట్ యూనివర్శిటీ క్రింద పెడుతున్నాము అంటున్నారు. అది ఎప్పుడు వస్తుంది? ఈ రకమైన కోర్సు ఇతర యూనివర్శిటీలలో వుందా? దీనివలన ఉపయోగము వుంటుంది అని భావిస్తున్నారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఇంతకు ముందు రద్దు చేశాను. నృత్య, నాటక, సంగీత అకాడమీలను రద్దు చేయలేదు. విజ్ఞాన పీఠములో మెర్జి చేయడం ఆవుల సాంబశివరావు గారితో ఒక కమిటీ వేయడం జరిగింది. సాంబశివరావుగారి రిపోర్టు ప్రకారంగా ఇతర విశ్వవిద్యాలయాలలో లేని కోర్సులు ముఖ్యంగా చిత్ర లేఖనము, శిల్ప కళాశాస్త్రము, సంగీత, నృత్య, నాటక మొదలైన లలిత కళలతో పోస్టు గ్రాడ్యుయేషన్ స్థాయి దాకా శిక్షణకు అనుగుణమైన యేర్పాట్లు జరగాలి అని సిఫార్సు చేయడం జరిగింది. ప్రస్తుతం ఇక్కడ అకాడమీలో చేస్తున్న పని స్థూలంగా ఆ యా కళలలో విజ్ఞానాన్ని కల్పించడానికి ఎక్స్‌టెన్షన్ పనిగా చేస్తుంది. కనుక ఈ మేరకు విజ్ఞాన పీఠాన్ని యేర్పాటు చేసి యూనివర్శిటీగా రూపొందించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఎప్పుడు వస్తుంది ఆయూనివర్శిటీ? యీ సబ్జెక్టు ఆ యూనివర్శిటీలో వున్నాయా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎప్పుడు వస్తుంది అంటే అంత ఆర్జంటుగా కాదు. దానికి ప్రపోసెస్ ఆది వుంటుంది. మీకు తెలుసు. ఎప్పుడు వస్తుందనేది తెలియదు. యేర్పాటు చేయాలి అనే ఆలోచన ప్రభుత్వానికి వుంది.

శ్రీ వి. బాల్‌రెడ్డి :— మన రాష్ట్రంలో సంగీత, నృత్య, నాటక కళలను అభివృద్ధి పరచడానికి ప్రతి జిల్లాకు ఆడిటోరియమ్‌ని నిర్మించే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి వున్నదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రత్యేకమైన ప్రశ్న వేసినట్లయితే జవాబు చెబుతాను.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— సంగీతం విషయంలో ప్రస్తుతానికి పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సు ఫర్ ఉమెన్ ఓన్లీ తిరుపతిలో వుంది. హైదరాబాదులో బెనిఫిషరీస్ ఎక్కువగా వుంటారు. అటువంటి కోర్సు హైదరాబాదులో పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఇది ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకి సంబంధించినది. పరిశీలిస్తాము.

శ్రీ జి. యాచగిరిరెడ్డి :— మన రాష్ట్రంలో కూచిపూడి నృత్య కళాకారులు మా తెలంగాణా ప్రాంతంలో వీధి భాగవతులు అటువంటి వారిని పోషించడానికి ప్రభుత్వము యేమైనా ఆలోచిస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, అందుకనే యీ మూడు నృత్య, నాటక, సంగీత లకాడమీలను మెర్జి చేసి ఒకే సంస్థ ద్వారా కార్యక్రమాలను నిర్వహించుటకు ఒకే దగ్గరకు చేర్చి మెర్జి చేసి విజ్ఞాన పీఠాన్ని యేర్పాటు చేయడం జరిగింది. జూన్ నుంచి అంటే విజ్ఞాన పీఠంలో కలసిన తరువాత కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. జూలై 1985లో నాటక రచన పోటీలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా వరంగల్లు జిల్లాలో జనగాంలో ఒగ్గు కథ శిక్షణ శిబిరం 26-8-1985న నిర్వహించడం జరిగింది. అదే విధంగా శ్రీకాకుళము జిల్లాలో చప్పిడి గుమ్మ శిక్షణా శిబిరాన్ని అక్టోబరులోను, ఆనంటపూరు జిల్లాలో తోలు బొమ్మలాట శిక్షణ శిబిరాన్ని సెప్టెంబరులోను నిర్వహించడానికి యేర్పాట్లు జరుగుతూ వున్నాయి. సెప్టెంబరు 22 నుంచి 25 వరకు అదిలాబాదు జిల్లాలో అసిఫాబాదులో నాటక పోటీ నిర్వహించేందుకు యేర్పాట్లు జరుగుతూ వున్నాయి. జూలై నెలలో వెంపటి చినసత్యంగారి దర్శకత్వంలో కూచిపూడి సిద్దేంద్ర కళా క్షేత్రములో కూచిపూడి నృత్య శిక్షణా కేంద్రం నిర్వహించ బడింది. త్యాగరాయ సంగీత రూపక నృత్య కళ కేసెట్టుగా రికార్డు చేయడం అదే విధంగా వృద్ధ బీద కళాకారులకు పెన్షన్ సౌకర్యాలు కొనసాగించడం జరుగుతోంది.

ఇంతకు ముందు యేదయితే కార్యక్రమాలు వున్నాయో అవి కూడా కాన్సిలు చేయడం జరగలేదు. ఇక్కడ ఇంతకు ముందే యేదైతే ఓల్డు ఏక్టివిటీస్ వున్నాయో కంటిన్యూ చేస్తూ, అంతేకాకుండా, కొన్ని కొత్త ప్రోగ్రామ్స్ కూడా చేకప్ చేశామని గౌరవనీయ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, యీ వివిధ సంగీత, నృత్య, నాటక అకాడమీలు మెర్జి చేయడం, ఒకే విధంగా యేర్పాటు చేయడం సంతోషదాయకం. అయితే, కళలు ప్రజా చైతన్యాన్ని తీర్చిదిద్దడానికి ప్రబల సాధనమని ప్రభుత్వానికి తెలుసు. యీనాడు ప్రజా చైతన్యం కల గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం పలు విధాలుగా ప్రయాణం చేస్తున్న సందర్భంలో యీ కళా సాధనాలు ముఖ్యంగా జానపద కళా సాధనాలు పెద్ద యెత్తున వ్యాప్తిలోకి తెచ్చి సాంఘిక సంక్షేమానికి మార్చడానికి ప్రభుత్వము యేమైనా పథకాలు రూపొందిస్తుందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— తప్పకుండా కృషి చేస్తాం. గౌరవనీయ సభ్యులు చేసిన సూచనలు దృష్టిలో పెట్టుకుని తప్పకుండా కృషి చేస్తాం అని గౌరవనీయ సభ్యులకు మీ ద్వారా తెలియ చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :— ఆంధ్రప్రదేశ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రిఫర్టరీ అక్కడ వున్న పోస్టులు రద్దు చేయడం జరిగింది. మళ్ళీ అది కూడా తెలుగు విజ్ఞాన పీఠంలో కలిపి ఆ పదవులు అక్కడ వారికి యివ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఈ ఆంధ్రప్రదేశ్ నట శిక్షణ నాట్యమండలి అనేది యేర్పాటు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం రూ. 2.5 లక్షల చొప్పున వారికి గ్రాంట్ ఇవ్వడం జరుగుతుంది. గవర్నమెంటు 9 పోస్టులను శాంక్షన్ చేయగా ఆక్కడి మేనేజ్‌మెంట్ వారు ఒక స్కైప్ ఆఫ్ రూల్స్ ఫ్రేమ్ చేసుకుని 17 పోస్టులను వేసుకోవడం, అయితే యెప్పుడయినా ఒక నెల ముందు ఇంటిమేషన్ (నోటీసు) ఇచ్చి తీసివేయవచ్చు అని ఉద్దేశం పెట్టుకుని ఈ విధంగా వారు నిర్వహించడం జరిగింది. ఈ విధంగా జరిగిన తరువాత మొన్న యేది అయితే మెర్జి చేయడం జరిగిందో తద్వారా దీన్ని కూడా తీసివేసి యే కార్యక్రమాలను అయితే నిర్వహిస్తుందో అన్నీ కూడా నిర్వహించాలనే ఉద్దేశంతో తెలుగు విజ్ఞాన పీఠం ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. నట శిక్షణా నాట్యమండలికి సంబంధించిన వారు నా దగ్గరకు రావడం జరిగింది. నాకు రిప్రజెంటేషన్ ఇచ్చారు. యీ విషయాలు పరిశీలిస్తామని ఖచ్చితంగా చేస్తామని మాత్రం చెప్పడం జరగదని ఓపు ద్వారా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :— 9 పోస్టులు అయినా యిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అదే చెప్పాను అధ్యక్ష, యీ విషయాన్ని పరిశీలిస్తాముగాని, ఖచ్చితంగా యివ్వడం జరగదు. 9 లని చెప్పినప్పటికీ, 17 పోస్టులు వేసుకుని మేనేజ్‌మెంట్ వారు రూల్సు పెట్టుకుని ఆ పద్ధతి ప్రకారం చేయడం జరిగింది. కాని సింపతీతో పరిశీలిస్తాం, ఖచ్చితంగా చేస్తామని, చేయమని మాత్రం చెప్పలేము అని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టరు స్పీకరు .— దట్ విల్ లుక్ ఇన్‌టు.

Abolition of Sahitya Lalitakala Academies

193—

*1084—Q.— Sri Ch. Jayaram Babu (Guntur-II) :— Will the Minister for Social Welfare and Tourism be pleased to state :

(a) Whether the Government have abolished A. P. Sahitya Academy and A.P. Lalitakala Academy :

(b) If so, the reasons therefor :

(c) Whether it is a fact that the Kala Bhavan has been constructed with the grant given by the Central Government : and

(d) Whether the property of the Kala Bhavan is owned by State Government?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎ) ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సాహిత్య, లలిత కళా అకాడమీలను విలీనం చేసింది.

బి) ఈ అకాడమీలు చాలా వరకు ప్రభుత్వ గ్రాంట్లపై ఆధారపడి వున్నాయి. కళలు, సాంస్కృతిక కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్ సాహిత్య, లలితకళా అకాడమీల

కర్తవ్యాలను ఉన్నత స్థాయిలోను, మరింత సమర్థవంతంగాను నిర్వహించేందుకు తెలుగు విజ్ఞాన పీఠాన్ని నెలకొల్పినందువల్ల, అదే విధమైన ఆశయాల కోసం వివిధ అకాడమీలు వుండవలసిన ఆవసరం లేదని ప్రభుత్వం భావించింది.

సి) కేంద్ర ప్రభుత్వం పాక్షిక ఆర్థిక సహాయం క్రింద రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) గ్రాంటుగా ఇచ్చింది.

డి) అది సంబంధిత సంస్థలకు చెంది వున్నది.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యంగా యీ లలిత కళలకు సంబంధించి సాహిత్య అకాడమీలు రద్దు చేయడం జరిగింది. ఓల్డ్ ఏజ్ పెన్షన్స్ రద్దు చేస్తారని కళాకారులలో యేర్పడింది. ఇపుడు గౌరవనీయ మంత్రిగారు చెప్పినట్లు యీ కళాభవన్ దాని విధులు యేమిటి? దానికి వున్న నిధులు యెంత? ఏ రకంగా కళాపోషణ చేయదలచుకున్నది?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్షా, గౌరవ సభ్యులు చేసినటువంటి నిందారోపణ సత్యదూరం. కార్యక్రమాలు సక్రమంగా, సమర్థవంతంగా జరగాలనేటటువంటి ఉద్దేశంతోనే విజ్ఞాన పీఠం యేర్పాటు చేశాము కాని రద్దులు అన్నది ఎక్కడా జరగలేదని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. కళాభవన్ నిర్మాణానికై కొంత గ్రాంటు కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ స్టేట్ గవర్నమెంట్ కూడా ఇవ్వడం జరిగింది. మొదట ఈ కళా భవన నిర్మాణానికి 2 లక్షల 80 వేలు రూపాయలు ఎస్టిమేట్ చేయడం జరిగింది. లక్ష రూపాయలు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి ఇవ్వడం జరిగింది. ఒక లక్ష రూపాయలు సంగీత, నృత్య కళల అకాడమీల నిధుల నుంచి మ్యాచింగు గ్రాంటు ప్రాతిపదిక ప్రకారంగా ఖర్చు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందారు. 80 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వము మంజూరు చేయడం జరిగింది. కళాభవన్ కేంద్రం యొక్క సాంస్కృతిక నిర్మాణ పథకం క్రింద మంజూరు చేయబడిన ఆర్థిక సహాయంతో సదరు అకాడమీల నిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినప్పటికీ, ఇట్టి భవనాలు, రాష్ట్ర ప్రభుత్వం విధించిన కొన్ని షరతులు వున్నాయి. సదరు భవనాలు కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా విక్రయించడం కాని, తాకట్టు పెట్టడం గాని జరగదు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా ఆ భవనం అద్దెకు ఇవ్వకూడదు. నిర్దేశించిన కార్యక్రమానికి తప్ప, వేరే విధంగా ఉపయోగించకూడదు. రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని చెప్పి కొన్ని రూల్సు ఫ్రేమ్ చేయడం జరిగిందని కూడా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేయుచున్నాను.

శ్రీ డి. వీరభద్రరావు (కడియం): — తెలుగు విజ్ఞాన పీఠం తరపున కొన్ని పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు యిస్తాం అనేటటువంటి యీ బులెటిన్ యిందులో యివ్వడం జరిగింది. ఆంధ్ర యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ యిలాంటి

కొన్ని యూనివర్శిటీలలో డిప్లొమా ఇన్ యాక్టింగ్, డిప్లొమా ఇన్ డైరెక్షన్స్ అని ఇతరత్రా లలిత కళలు మీద వున్న కొన్ని కోర్సులలో పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నది కాని, విశాఖపట్టణం, ఆంధ్ర యూనివర్శిటీలలో వున్నట్లయితే కేవలం విశాఖపట్నానికి పరిమితం అవుతుంది. హైదరాబాదు, ఉస్మానియా యూనివర్శిటీలలో వున్న కోర్సెస్ కేవలం హైదరాబాదుకు పరిమితం అవుతుంది. ఇవి గ్రామీణ ప్రాంతాల్లోకి ఎక్స్‌టెండ్ అయ్యే ఆవకాశం ఇంతవరకు కనిపించడం లేదు. అంతేకాకుండా, కోర్సులకు సరియైన రికగ్నిషన్ వుండడం లేదు. యేదైనా ఎపాయింట్‌మెంట్స్ వచ్చినట్లయితే ఢిల్లీ ఇన్‌స్టిట్యూట్స్‌లో పాస్ అయిన, ట్రైనింగు అయిన వారికి ఉద్యోగాలు వస్తున్నాయి తప్ప మన యూనివర్శిటీస్‌లో సర్టిఫికేట్స్ పొందిన వారికి ప్రాముఖ్యత ఇవ్వడం జరగలేదు. ఇపుడు విజ్ఞాన పీఠంలో యీ సర్టిఫికేట్స్ విలువ రావాలి అంటే ఎఫిలియేటెడ్ కాలేజీలు అన్నిటిలో కూడా కొన్ని కోర్సెస్ పెట్టి, పరీక్షలు నిర్వహించినట్లయితే, రాష్ట్రంలో అది వ్యాప్తి చెందుతుంది. అలాంటి ప్రతిపాదన యేదైనా ఉందా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవనీయ సభ్యులు మొదటి ప్రశ్నను రెండవ ప్రశ్నలో అడగడం జరిగింది. మొదటి ప్రశ్న ఇంతకుముందే అయిపోయింది. ఇది రెండవ ప్రశ్న - గౌరవ సభ్యులు యేది అయితే సూచించారో అది పరిశీలిస్తామని తెలియ చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జాని (గుంటూరు-I) :— అనుమానం వచ్చింది క్లారిఫై చేయమని అడుగుతున్నాను. సాహిత్య అకాడమీ సంక్షేమ శాఖలో వుందా? విద్యా శాఖలో వుందా? నాకు తోచడం లేదు. సాహిత్య అకాడమీలకు సంబంధించి రద్దుచేసి తెలుగు విజ్ఞాన పీఠంలో పెట్టారని సంక్షేమ శాఖ మంత్రిగారు చెపుతున్నారు. నాకు వున్న నాలెడ్జి ప్రకారం చేస్తే విద్యా శాఖకు సంబంధించింది అనుకుంటాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్ష, కల్చరల్ ఎఫేర్స్‌లోనే వుంది. అధ్యక్ష, నన్నే అడగవచ్చు. నేనే జవాబు చెపుతాను. సబ్జెక్టు నాకు సంబంధించింది కాబట్టి నేను చెప్పడం జరిగింది.

శ్రీ మహమ్మద్ జాని :— దయచేసి మీరు క్లారిఫై చేయాలి అధ్యక్ష. నేను డైరెక్టుగా చేర్‌ను అడిగాను.

Vocational Education

194—

*64—Q.— Sarvasri K. Nageswara Rao (Kothagudem) and G. Mallesh :— Will the Minister for Education be pleased to state:

(a) Whether it is a fact that the State Government propose to promote vocational Education in all the Educational Institutions in the State : and

(b) If so, the details of the said proposals?

విద్యాశాఖ మంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :— ఎ) ఆవునండీ.

బి) 1984-85 విద్యా సంవత్సరంలో ఏదు జిల్లాలలోని 105 ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో, తొమ్మిది పాఠ్యాంశాలలో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు. ఈ పథకాన్ని ప్రస్తుత సంవత్సరంలో మిగిలిన 16 జిల్లాలలోని 240 పాఠశాలలకు విస్తరింప చేశారు.

22 జూనియరు కళాశాలలలో మొట్టమొదట 1979-80 సంవత్సరంలో వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టారు. 1984-85 సంవత్సరంలో ఆ కోర్సులను 108 జూనియర్ కళాశాలలకు విస్తరింప చేశారు. జూనియర్ కళాలలలో 21 వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— అధ్యక్షా, మంత్రిగారు ఏదో కొన్ని కళాశాలలలో ప్రవేశపెట్టారని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో చాలా కళాశాలలు వున్నాయి. వాటి అన్నిటిలో యెప్పుడు ప్రవేశపెడతారో సెలవు యిస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, ఇది ఫేజ్‌డ్ మేనర్‌లో చేద్దాము అనుకుంటున్నాము.

శ్రీ యం. నరసింహారెడ్డి (శ్యాంపేట్) :— అధ్యక్షా, గత సంవత్సరం మా వరంగల్ జిల్లాలో 17 స్కూల్స్‌లో ఈ వృత్తి విద్యను ప్రవేశపెట్టారు. కాని ఒక తొమ్మిది పాఠశాలలలో మాత్రం ఇది ఆచరణలోకి వచ్చింది. ఆ 17 పాఠశాలలు కూడా పట్టణానికి చుట్టు పట్ల వున్న వాతశాలలే. ఇంటీరియల్ ప్లేసెస్‌లోను, తాలూకా ప్లేసెస్‌లోను వృత్తి విద్యను విస్తరణ చేయలేదు. ఎందుకంటే ఇన్‌ఫ్రాస్టక్చర్ లేదు అన్నారు. సరియగు సదుపాయములను కల్పించాలి. అక్కడువున్న ఐ.టి.ఐ. కానివ్వండి పాలిటెక్నిక్ కానివ్వండి 9 చోట్ల మాత్రమే ఆచరణలోకి వచ్చింది. అక్కడ ఉపాధ్యాయులతో చర్చించినాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేక, సరిగా నడవలేదని చెబుతున్నాను. దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, మేము జిల్లా కలెక్టరు అధ్యక్షతన జిల్లా పరిషత్ చైర్మన్, డి.ఇ.ఓ. గార్లతో ఒక కమిటీ వేశాము. వారు స్కూల్స్ పర్యవేక్షణ చేస్తారు. నాకు తెలిసినంతవరకు నరసింహారెడ్డిగారు జిల్లా పరిషత్ చైర్మన్‌గా వున్నారు. కమిటీ సభ్యులు కూడా. అందువల్ల ఈ వరంగల్ చుట్టూ రికమెండ్ చేశారంటే వారు కూడా అందులో బాధ్యత వహించవలసి వుంటుంది. ఈ యొక్క ఆరు స్కూల్స్ ఓపెన్ కాలేదన్నారు. ఈ ఆరు స్కూల్స్ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ యం. నరసింహారెడ్డి :— అధ్యక్షా, అప్పుడు ఈ విషయం చెప్పాను. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు, టీచింగ్ ఎవరూ లేరు అని చెప్పడం జరిగింది. పాలిటెక్నిక్

వారు, ఐ.టి.ఐ. వారు చెప్పవలసి వుంటుంది. కనుక పట్టణం చుట్టూ చెప్పవలసి వుంటుంది. అక్కడ వీలు కాదని చెప్పారు.

శ్రీ యం. రామకృష్ణారావు :— అధ్యక్షా, టెక్నికల్ విద్య కోసం లాస్ట్ ఫిబ్రవరిలో మొదలు పెట్టారు. లాస్ట్ ఫిబ్రవరి జీతాలు వీళ్ళకు ఇచ్చారు, తరువాత మార్చి నుంచి ఇప్పటి వరకు జీతాలు ఇవ్వలేదు. బడ్జెటు లేదు అన్నారు. బడ్జెట్ లేకపోతే మార్చి జీతాలు ఎలా యిచ్చారు? లాస్ట్ యియర్ జీతాలు యిచ్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఇవ్వలేదు. లక్షల కొద్ది రూపాయలు దబ్బు ఖర్చు చేసి ప్రింటింగ్ ప్రెస్‌లు కొనుక్కు వచ్చి పెట్టారు. కానీ గత ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకు ఉపాధ్యాయులకు జీతాలు లేవు. ఇప్పటికి అయినా వారికి జీతాలు గ్యారంటీగా యిస్తారా? జీతాలు ఎప్పటికి యిస్తారు? మంత్రిగారు దయచేసి జవాబు చెప్పాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— పార్ట్ టైమ్‌కు తీసుకొని జీతాలు గంటకు రూ. 15 యిస్తున్నాము. ఎంతవరకు చెబితే అంతవరకు యిస్తున్నాము. ఇవ్వలేదంటే తప్పక ఇప్పించే యేర్పాటు చేస్తాము.

శ్రీ యం. బాగారెడ్డి (జహీరాబాద్) :— అధ్యక్షా, ఇది ముఖ్యమైన ప్రశ్న. ఎందుకంటే పరీక్షలలో ఉత్తీర్ణులు అయిన తరువాత ఉద్యోగాలు దొరకక లక్షలాది మంది యువకులు నిరుద్యోగంతో బాధపడుతున్న సమయంలో ప్రభుత్వం వృత్తి విద్యను ఇంట్రడ్యూస్ చేసింది. దీనికి సిలబస్ వుంది. దీనిది ఒకటే సిలబస్ కాబట్టి మొత్తం మీద లప్లయ్ చేస్తే అందరూ అదే చదువుకుంటే ఉద్యోగాలు దొరకడం కష్టం అవుతుంది. కనుక డిఫరెంట్ డిస్ట్రిక్ట్సులో, డిఫరెంట్ పార్ట్సులో ఎక్కడ ఏ ఇండస్ట్రీస్ వున్నవో, ఎక్కడ ఏ వనరులు వున్నచో, వంటలు వున్నాయో దానికి అనుగుణంగా సిలబస్ ప్రిపేర్ చేసి హైస్కూల్సులో, కాలేజెస్‌లో ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తుందా? సిలబస్ చెబితే గౌరవ సభ్యులు కూడా ప్రభుత్వానికి సలహా ఇచ్చే అవకాశం యేర్పాటు చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు చెప్పింది వాస్తవం. ఒక్క కోర్సు కాదు అధ్యక్షా, లాస్ట్ ఇయర్ 9 కోర్సులు ప్రవేశ పెట్టాము. ఈ యేడాది రెండు యాడ్ చేశాము. శ్రీ వి. ఆర్. రెడ్డిగారి అధ్యక్షతన కమిటీని వేయడం జరిగింది. వారు 25 కోర్సులను రికమెండ్ చేశారు. 9 కోర్సులకు సిలబస్ తయారయ్యింది. టెక్స్టు బుక్సు వ్రాయడం, ప్రింటింగు కూడా జరుగుతున్నది. క్రమేణా 25 కోర్సులను ప్రవేశపెట్టాలని అనుకుంటున్నాము. అదే విధంగా ఇంటర్ మీడియట్‌లో 21 కోర్సులను ప్రవేశపెట్టారు.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, అసెంబ్లీ సభ్యులకు కోర్సుల సిలబస్ అంద జేస్తారా? కోర్సులు చదివిన తరువాత ఉద్యోగం దొరికినా, దొరకకపోయినా స్వయంగా పని చేసుకొని బ్రతికే పరిస్థితి వుండాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇప్పటికి హైస్కూల్సులో మొదలుపెట్టింది సిట్టింగ్ అండ్ గార్మెంట్ మేకింగు (2) హార్టి కల్చర్ (3) పౌల్ట్రీ.....

(సభ్యులు చాలా మంది సిలబస్‌ను అందచేయవలసిందిగా కోరారు)

సభ్యులు కోరిన విధంగా వారికి అందచేయడం జరుగుతుంది అధ్యక్ష. హైస్కూలు లెవెల్‌లో ప్రవేశపెట్టే కోర్సెస్, అట్లాగే ఇంటర్‌మీడియట్ లెవెల్‌లో ప్రవేశపెట్టే కోర్సెస్‌లో కూడా గౌరవసభ్యులు సలహాలనిస్తే దాని ప్రకారం కూడా ప్రవేశపెడతాము. కోర్సెస్ వివరాలు (1) సిట్టింగ్ అండ్ గార్మెంట్ మేకింగ్ (2) హార్టి కల్చర్ (3) పౌల్ట్రీ (4) ఫిజికల్ ఫస్ట్ ఎయిడ్ (5) ఫస్ట్ ఎయిడ్ అండ్ జనరల్ మెడిసిన్ (6) రేడియో ట్రాన్సిస్టర్ అండ్ టి.వి.రిపేర్ (7) హౌస్ వైరింగ్ అండ్ డొమెస్టిక్ అప్లియన్సెస్ (8) ఫార్మ్ మిషన్ రిపేర్ (9) కంపోజింగ్, ప్రింటింగ్ అండ్ బుక్ బైండింగ్ (10) కార్పెంటరీ (11) సీడ్ కల్చర్ ఇప్పటివరకు.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్ష, గ్రామాలలో వేలాది, లక్షలాది ఎలక్ట్రిక్ మోటర్స్, కరెంట్ రెగ్యులర్ సప్లయ్ లేకపోవడం వలన ప్రతి నెలా రెండు, మూడు మోటర్స్ కాలిపోవడం, బర్న్ కావడం జరుగుతోంది. ఈ విధంగా గ్రామాలలో వందలాది మోటర్స్ కాలిపోతున్నాయి. అందుకని.. .....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్ష, ఆ ఉద్దేశంతోనే ఫార్మ్ మెషిన్ రిపెయిర్ కోర్సు పెట్టాము.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ట్రాక్టర్ మెకానిజం....

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇంకా లేదు.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ట్రాక్టరు మెకానిజం కనుక పెడితే రైతు యువకులు ట్రాక్టరు చెడిపోయినప్పుడు, చిన్న చిన్న పరికరాలు పోయినప్పుడు వారే రిపెయిర్సు చేసుకోగలుగుతారు. అటువంటి మెకానిజం కోర్సు పెట్టి ప్రత్యేకమైన కాలేజెస్‌లో, స్కూల్స్‌లో ఇంట్రడ్యూస్ చేస్తే, రైతుల పిల్లలు ఎవరయితే వున్నారో, వారు ఉద్యోగాలకు పోకుండా వారి పని వారే చేసుకునే అవకాశం యేర్పడుతుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్ష, నేను బాగారెడ్డిగారితో ఏకీభవిస్తున్నాను. తప్పకుండా దాన్ని కూడా ఇన్‌క్లూడ్ చేసుకుంటాము. ఇప్పటికి 11 పెట్టాము. ప్రతి సంవత్సరం ఇన్‌క్రీజ్ చేసుకుంటూ పోవచ్చు కోర్సులు, సిలబస్, ఇందులో ఇబ్బంది ఏమీ లేదు.

శ్రీ సి. రామచంద్రయ్య (కడప) :— అధ్యక్ష, మన విద్యాసంస్థలు వృత్తి విద్యను ప్రవేశపెట్టడం వల్ల బేసిక్ టెక్నికల్ నాలెడ్జిని ఇవ్వగలుగుతున్నారు కానీ ఎక్స్ పర్‌టైజ్ రాకుండా వున్నది. దీనికి అనుబంధంగా ఇండస్ట్రీస్ ద్వారా ఓరియంటేషన్, యెక్కువ టెక్నలాజికల్ ఇంప్రూవ్‌మెంట్ ఇవ్వడానికి వాళ్ళకు యేదైనా ప్రతిపాదన

చేయగలుగుతారా? ఆ విధంగా చేయగలిగినా దానివల్ల ఇన్‌స్టిట్యూషన్స్ బయటకు వచ్చిన తరువాత జాబ్ పొటెన్షియాలిటీ పెరగడానికి అవకాశం వున్నది. అటువంటి ప్రతిపాదన ప్రభుత్వం దృష్టిలో వున్నదా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, సింపుల్ విషయాలే – కానీ పెద్ద ఇండ్రస్ట్రీస్‌తో ముడిపడిన విషయాలు కాదు. ప్రక్కన స్కూల్స్ వుంటే ఇండస్ట్రీస్‌తో లింక్ చేస్తాము.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట్) :— అధ్యక్షా, ఈ వృత్తి కోర్సులు కేవలం, హైస్కూల్, ఇంటర్ మీడియేట్ వరకేనా, లేక ఆ తరువాత గ్రాడ్యుయేషన్ లెవెల్‌లో కూడా వున్నాయా, గతంలో వృత్తి విద్యలు ఇంటర్ మీడియేట్‌లో పెట్టి ఆ తరువాత గ్రాడ్యుయేషన్‌కు పోవడానికి వీలులేకుండా వుండేది. దాన్ని సవరించారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, వి. సీస్. కాన్ఫరెన్సులో నేను రిక్వెస్ట్ చేశాను, దీన్ని డిగ్రీ స్థాయిలో పెట్టవలసినదిగా. వాళ్ళు సూత్రప్రాయంగా ఒప్పుకున్నారు. వాళ్ళు అకడమిక్ కౌన్సిల్సును సమావేశపరచి చర్చించిన తరువాత సిలబస్‌ను ఫిక్స్ చేసిన తరువాత క్రమేపీ పెడతామని కూడా ఆమోదించారు.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, దీనివల్ల వాళ్ళ పరిస్థితి త్రిశంకు స్వర్గంగా తయారయింది. పాపం, వృత్తివిద్యలో చేరితే ఏదైనా ఉద్యోగం వస్తుంది, లేదా వృత్తి చేసుకోవచ్చునని ఆశపడితే ఉద్యోగం లేదు, వృత్తి లేదు. ఏదీ లేదు. డిగ్రీ కోర్సుకు పోవడానికి అవకాశం లేకుండా వుంది. వారు చదువు మానుకొని బజారులో పడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది. మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని యీ సంవత్సరం అయినా దాన్ని ప్రవేశపెట్టడానికి కృషి చేస్తారా?

మిష్టర్ స్పీకర్ :— అదర్ దాన్ ఇంజనీరింగు కాలేజెస్, ఇంకా యేమీ వుంటాయి? ఇది డిఫరెంట్ మ్యాటర్. టెక్నికల్ ఎడ్యుకేషన్ యేదయితే వుందో– ఇంజినీరింగు కాలేజ్ గ్రాడ్యుయేషన్ లెవెల్‌లో వుంది కనుక.... ....

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, ఒక సున్నితమైన తేడా వుంది. ఈ కోర్సెస్ మిగతా టెక్నికల్ కోర్సుల వంటివి కాదు. పాలిటెక్నిక్, ఆ తరువాత బి.టెక్., అలాంటిది కాదు. లేదా యం.బి.బి.యస్, డిగ్రీ కోర్సెస్, వంటివి కాదు. ఏది ఎమైనా ఒక ప్రత్యేకమైన సిలబస్‌ను, హైస్కూలు, జూనియర్ కాలేజ్ లెవల్ వరకు తయారు చేశారు. ఆ తరువాత డిగ్రీ కోర్సులకు, వీటికి సంబంధం లేదు. ఈ జూనియర్ కాలేజ్ లెవెల్‌లో చదువుకున్న తరువాత చదువు మానివేయవలసి వస్తున్నది. ఆర్ట్స్ కానీ సైన్స్‌కు కానీ పోవడానికి వీలులేకుండా వుంది. అంతే కాకుండా వారికి ఇష్టం వచ్చిన సబ్జెక్టు పురోకటి తీసుకోవడానికి వీలు లేకుండా వుంది. అన్ని యూనివర్సిటీల మాదిరిగా, ఇందులో కూడా డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టడానికి ఆలోచించామన్నారు. త్వరలో నిర్ణయం తీసుకొని ఈ సంవత్సరం నుండి అమలులోకి వచ్చేలాగా చూస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరం యెటూ మొదలు అయింది కనుక యీ సంవత్సరం వీలు పడదు. వచ్చే సంవత్సరానికి శ్రీ ఓంకార్ చెప్పిన దానిని గురించి ఆలోచిస్తాము.

శ్రీ యం. బాగారెడ్డి :— పంజాబ్‌లోని యూనివర్సిటివారు అగ్రికల్చర్‌కు పనికి వచ్చే కోర్సులు నడుపుతున్నారు. ట్రాక్టర్సు బుల్డోజర్సు రిపేరు చేయడం, నడపడం— అగ్రికల్చర్‌కు పనికివచ్చే అన్ని రకాల కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులకు ఆరు నెల లలో, సంవత్సరమో ట్రైనింగ్ ఇచ్చి లైసెన్సులు కూడా ఇస్తున్నారు. అక్కడనుంచి కోర్సు పాసైనవారికి ఆర్.టి.ఏ. వారు కాని. మరొకరు గానీ డ్రైవింగ్ లైసెన్స్ అదగకుండా ఎగ్జెంప్షన్ కూడా ఇచ్చారు. కాబట్టి లూథియానా యూనివర్శిటీ నుంచి ఇలాంటి యూజ్‌ఫుల్ కోర్సెస్ వివరాలు తెప్పించుకొని, మన అగ్రికల్చర్ యూనివర్శిటీ వారిలో కన్సల్ట్ చేసి ఇక్కడ కూడా ఇలాంటి కోర్సెస్ ఇంట్రడ్యూస్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? మన గ్రామాలలో ఆఖరికి బోర్ వెల్స్, హాండ్ పంప్స్ చెడి పోయినా కూడా రిపేరు చేసేవారు లేరు. అలాంటప్పుడు యీ కోర్సులను ప్రవేశపెడితే బాగుంటుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— గ్రామాలలో కనీసం బోర్స్ చెడిపోతేకూడ రిపేరు చేసే స్థితిలో లేరు. అలాంటప్పుడు వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెడితే ఏ గ్రామంలోనైనా ఇబ్బంది వస్తే ఆ గ్రామం వారే రెక్టిపై చేసుకోవచ్చు. అందువల్ల ముఖ్యమంత్రిగారు కూడా ఇదే ఉద్దేశంతోవున్నారు. వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెడితే గ్రామాలలో మోటారు వైరింగ్ కానీ, ఎలక్ట్రిసిటీ వైరింగ్‌కానీ— ఇలాంటి కార్యక్రమా లను అక్కడివారే చేసుకొనడానికి వీలవుతుంది. పైగా అక్కడి నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి కూడా వీలవుతుంది. అదే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు 2, 3 మీటింగ్స్ కూడా పెట్టారు. ముఖ్యమంత్రిగారి లెవల్లోనే ఇలాంటి మీటింగ్స్ జరుగుతున్నాయి. వారు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారు. మొత్తం భారతదేశంలో హైస్కూల్ లెవల్లో మొట్ట మొదటిసారిగా వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టిన ఘనత మన రాష్ట్రానిదే. మొన్న జరిగిన రాష్ట్రాల విద్యా మంత్రుల కాన్ఫరెన్సులో అన్ని రాష్ట్రాలలోనూ వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలనే ఏకాభిప్రాయానికి వచ్చారు. అన్ని రాష్ట్రాలలోను వృత్తి విద్యా కోర్సులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిగారు కూడా చెప్పారు. అందువల్ల ప్రభుత్వపరంగా ఏమి చేయాలో చేస్తున్నాం. గౌరవ సభ్యులు కూడా ఏమైనా సలహాలు ఇస్తే స్వీకరిస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— రాష్ట్ర ప్రభుత్వం వృత్తి విద్యయొక్క ప్రాధాన్యతను గమనించి ఆ దిశలో ప్రయాణం ప్రారంభించడం చాలా సంతోష దాయకం. ఆయితే మనవద్ద అన్నింటికంటే భారీ పరిశ్రమ, ప్రధానమైన పరిశ్రమ వ్యవసాయం. అందుకు కావలసిన భూమి వుంది, వనరులు వున్నాయి. అందువల్ల

వ్యవసాయానికి సంబంధించి అందువల్ల వ్యవసాయ శాఖ మొదలైన శాఖలలో సంప్రదించి భూమి దున్నడం మొదలుకొని ప్లాంటేషన్, ప్లాంట్ ప్రొటక్షన్, ప్లాంట్ ప్రీడింగ్ మొదలైన అంశాలను వృత్తి విద్యలో భాగంగా చేర్చినట్లయితే 10వ తరగతి పూర్తి కాగానే దాదాపు 50 శాతం మంది విద్యార్థులు స్వయం ఉపాధి కల్పించుకొనడానికి వీలు కలుగుతుంది కాబట్టి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి వృత్తి విద్యలో వ్యవసాయానికి సంబంధించిన కోర్సులను కూడా ప్రవేశపెడితే బాగుంటుంది.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— దీనిలో హార్టి కల్చర్ వుంది. అది అగ్రికల్చర్ క్రిందికే వస్తుంది. అట్లాగే పౌల్ట్రీ, డైరీ, ఫిషికల్చర్ మొదలైనవి ఉన్నాయి. అంటే గ్రామీణ ప్రాంతాలలో ఉపయోగపడేవారికి సంబంధించినవే ఎక్కువ కోర్సులు వున్నాయి, సభ్యుల నుంచి సూచనలు ఏ స్తే ఇంకా ఎక్కువ కోర్సులు పెట్టుకొనడానికి వీలు వుంది. ఇప్పుడున్న 11 కోర్సులలోనే ఇది పరిమితమైపోదు. సంవత్సరానికి రెండు, మూడు కోర్సుల చొప్పున పెంచుకొంటూపోవడానికి అవకాశం వుంది.

Godavari Barrage

195—

*1057—Q.—Sri K. Prabhakara Rao :— Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether Godavari Barrage at Dowleswaram has been completed;

(b) whether remote control system for lifting barrage shutters have been installed; and

(c) If not, the reasons thereon?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖా మంత్రి (శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి) :—

(ఏ) బ్యారేజికి గేట్లు అమర్చడంతో పాటు ప్రధాన సివిలు పనులు పూర్తయ్యాయి. కాని కాంక్రీట్ బ్రిడ్జికి, పోర్ట్ స్లూయిస్‌కు, హెడ్ స్లూయిస్‌కు కొన్ని చిన్న చిన్న పనులు అంటే వేరింగు కోటు వేయడం, చేతికమ్మీలు అమర్చడం వంటివి ఇంకా మిగిలి వున్నాయి.

(బి) (సి) సర్ ఆర్థర్‌కాటన్ బ్యారేజికి వున్న 175 క్రెస్ట్ గేట్లను ఎత్తడానికి, దించడానికి గాను ఒక స్పెషల్ రిమోట్ కంట్రోలు సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. దానికి సంబంధించి, ధవళేశ్వరం వద్ద రిమోటు కంట్రోలు భవనం, కేబుల్ డక్ట్‌ల ఎంటి పనులు 1985 మార్చి నాటికి పూర్తి ఆయ్యాయి. రిమోట్ కంట్రోలు సిస్టమ్‌ను సర్వ సమగ్రంగా యేర్పాటు చేయడానికి కావలసిన పరికరాలు కూడా ప్రాజెక్టు స్థలానికి అందాయి. 11 కిలో వాట్లు విద్యుత్ లైను వేసే పని 1985 సెప్టెంబరుకు పూర్తి అవుతుంది. ఈ పని పూర్తి అయిన తరువాత, దీనిని సరఫరా చేసిన అమెరికాలోని సరఫరాదారులు వచ్చి యేర్పాటు చేస్తారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—అధ్యక్ష, రిమోట్ కంట్రోల సిస్టంకు కావలసిన ఎక్విప్‌మెంట్ వచ్చి సంవత్సరంన్నర అయిపోయినా దానిని ఇన్‌స్టాల్ చేయడానికి అమెరికా నుండి ఎక్స్‌పర్ట్ రావలసి వున్నందున పెండింగులో పడిపోయింది. దానికి ఏమైనా అవరోధాలు వున్నాయా? అవరోధాలు వుంటే తొలగించి త్వరగా ఇన్‌స్టాల్ చేయించే ప్రయత్నం చేస్తారా? ఇక రెండవ విషయం యేమిటంటే బరాజ్ పూర్తయిపోయి 173 షట్టర్స్ వేసిన తరువాత పాండ్‌లో వాటర్ లెవల్ మూడు అడుగులు పెరిగింది. టెట్ ఎండ్ ప్రాంతాలకు పోస్ట్ బరాజ్ బెనిఫిట్స్ పొందాలంటే ప్రస్తుతం వున్న కెనాల్స్ కెపాసిటీ పెంచాలి, అందుకు కెనాల్ బండ్స్‌ను రెయిజ్ చేయవలసిన అవసరం వుంది. అది చేస్తే తప్ప టెట్ ఎండ్ ప్రాంతాలకు పోస్ట్ బరాజ్ బెనిఫిట్స్ అందవు. అందువల్ల ధవళేశ్వరం కాలువల బండ్స్ రెయిజ్ చేయడానికి రేపు వచ్చే బడ్జెట్‌లో ప్రత్యేకంగా కొంత డబ్బు కేటాయిస్తారా? ఇక ధవళేశ్వరం మరియు బొబ్బర్లంక మధ్య వుండే లంక ప్రాంతం చాలా బ్యూటీఫుల్ స్పాట్. అందువల్ల దానిని టూరిస్ట్ స్పాట్‌గా డెవలప్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— రిమోట్ కంట్రోలు సిస్టంకు కావలసిన మెటీరియల్ వచ్చి దాదాపు సంవత్సరం అయిందని వారు చెప్పిన మాట వాస్తవమే. - దీనిని ఇన్‌స్టాల్ చేయాలంటే మెయిన్ కాంట్రాక్టర్ అయిన ఎన్.పి.సి.సి. వారు లేబరు ట్రబుల్ వల్ల, ఫైనాన్షియల్ ట్రబుల్స్‌వల్లా సకాలంలో సివిల్ పనులు పూర్తి చేయలేకపోయారు. ఇక జెనెప్స్ కంట్రాక్టర్సుకు ఎమౌంట్స్ ఇవ్వలేకపోవడం వల్లా— అలాగే నాలుగు టరమ్స్‌లో మూడింటిని మాత్రం పూర్తిచేసి నాలుగవది పూర్తి చేయవలసివున్నందువల్లా ఈజాప్యం జరిగింది, అమెరికా నుండి అక్టోబరులో ఎక్స్‌పర్ట్ వస్తున్నారు. వారు వచ్చిన వెంటనే యీ కార్యక్రమాన్ని మొదలు పెడతాం. ఇక కెనాల్ బండ్స్‌ను ఇంప్రూవ్ చేయడానికి తప్పని సరిగా వచ్చే సంవత్సరం యెక్కువ మొత్తం కేటాయించడానికి ప్రయత్నం చేస్తాం. ఇక లంకను టూరిస్టు కేంద్రంగా చేయాలన్నారు. టూరిస్టు డిపార్టుమెంట్‌తో కన్సల్ట్ చేసి ఈ కార్యక్రమం చేయడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. వీరభద్రరావు :— ధవళేశ్వరం బరాజ్ మూడు ఘోరమైన అవాంతరాలను యెదుర్కొంటూ నత్తనడకలో పడింది. మొదటిది యేమిటంటే ఎన్.పి.సి.సి. వారు అడ్వాన్సు తీసుకొని పనులు ఆపుచేయడం. రెండవది మనం జెనెప్స్ కంపెనీ వారికి ఇవ్వవలసిన డబ్బు ఇవ్వకపోవడం. మూడవది బరాజ్ నుంచి లింక్ రోడ్డు నిర్మాణానికి అప్రూవల్ వచ్చిన ఇక్కడి నుంచి అప్రూవల్ అందకపోవడం వల్ల అక్కడి జీతాలు ఇవ్వడం తప్ప ప్రస్తుతం ఏ కార్యక్రమమూ జరగడం లేదని మంత్రిగారికి తెలుసు. ఈ కార్యక్రమం గురించి మొన్న ఏడవ తారీఖున మంత్రిగారు అక్కడికి వచ్చినప్పుడు మేమూ, అధికారులు కూడా చెప్పడం జరిగింది. గోదావరి బరాజ్‌కు సంబంధించిన

పనులు అప్రువల్ అందకనే ఆగిపోయాయి తప్ప డబ్బు లేక మాత్రం కాదు అని వారు చెప్పారు. ఇలా అయితే 1986 నాటికి పూర్తి కావలసిన కార్యక్రమం 1996 నాటికి కూడా పూర్తి కాదు. ఈ విషయాల గురించి మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

9-30 p.m.

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఎన్.ఎ.సి.సి. లేబరు ట్రబుల్స్ ఫేస్ చేయడం వల్ల సివిల్ పనులు పూర్తి చేయలేక పోయింది. ఫైనాన్స్ ఎక్స్‌పెన్షన్‌వల్ల జెసెప్పీ అగ్రిమెంట్ నిబంధనలకు కొంత అతిక్రమించి కొంత డబ్బు అదిగిన మాట వాస్తవం. దాన్ని గురించి మీటింగు పెదుతున్నాం. అప్రోచ్ రోడ్‌కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ త్వరలోనే యేర్పాటు చేస్తాం.

గౌరవ సభ్యుడు :— రిమోట్ కంట్రోలింగు సిస్టమ్ లేకపోవడంవల్ల షట్టర్స్‌ని ఆపరేట్ చేయలేక పోతున్నారు. దీనివల్ల ఉభయగోదావరి జిల్లాల రైతులు ఇబ్బందికి గురయిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదా?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—1983 నుంచి కెంపరరీ వైరింగుతో ఈ షట్టర్స్‌ని ఆపరేట్ చేయడం జరుగుతోంది.

'Rope Way' To Tirumala

196—

*1279—Q.—Sarvasri Ch. Vidyasagar Rao (Metpally), A. Narendra, Baddam Bal Reddy and Indrasena Reddy :— Will the Minister for Endowments and Housing be pleased to state :

(a) Whether it is a fact that Tirumala Tirupathi Devasthanam Committee has proposed to construct a 'Rope Way' from Tirupathi to Tirumala, causing a distance of 23 KMs : and

(b) If so, the action taken thereon?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ యన్. యతిరాజారావు) :—

ఎ) తిరుపతి నుండి తిరుమలకు 2.50 కిలోమీటర్ల పొడవు వుండే సామూహిక రవాణా వ్యవస్థను చంద్రగిరి వైపు నుండి యేర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం మేనేజ్‌మెంట్ కమిటీ నిర్ణయించింది.

బి) ఆ విషయం ఇంకా పరిశీలనలో వుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు :— తిరుపతి నుంచి తిరుమలకు వున్న దూరం ఎంత? ఎంత దూరానికి రోప్ వే వెడుతున్నారు?

శ్రీ యన్. యతిరాజారావు :— రోడ్ మార్గము 26 కి. మీ. ఈ మార్గము అయితే రోప్ వే వేయడానికి గల దూరం రెండున్నర కిలోమీటర్లు.

శ్రీ ఎ. నరేంద్ర :— మొదలే నిర్ణయమైనది. ఇంకా పరిశీలన యేమిటి? ఇప్పటికి ఖర్చు పెట్టినది ఎంత? ఎన్ని రోజులలో పూర్తి చేయదోతున్నారు?

శ్రీ యన్. యతిరాజారావు :— 1965లో సర్వే చేయడానికి ఒకటిన్నర లక్షలు ఖర్చు చేయడం జరిగింది. ఇంతకంటె ఎక్కువ ఖర్చు కాలేదు. చాలా రోజుల నుంచి పరిశీలనలో వుంది. ఫారిన్ కంపెనీల ఇన్‌వాల్వ్‌మెంట్ వుంది. వారికి ట్రాయడం జరిగింది. వారు పరిశీలన చేస్తున్నారు. డిజైన్స్ పంపించారు. మోనో రైలు అని, ట్రాం వే అని పంపించారు, దానిని పరిశీలించడం జరుగుతోంది.

Admission Of Local Candidates In Polytechnics

197—

*22—Q.— Sri N. Indrasena Reddy :— Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state :

(a) Whether it is a fact that the Government have cancelled the G.O. providing admission of local candidates in the Polytechnic Colleges : and

(b) If so, whether there is any move to cancel the present G.O. and allow admission of local students?

సాంకేతిక విద్యా శాఖ మంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు) :—

(ఎ) (బి) 1982-83 విద్యా సంవత్సరం వరకు జహీరాబాదు, సిరిసిల్ల, ఆదిలాబాద్, నల్గొండ, ఒంగోలులలో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ఆ యా జిల్లాలు, తాలూకాలకు చెందిన స్థానిక అభ్యర్థులను చేర్చుకోవడం కోసం ఆయా పాలిటెక్నిక్‌లలో మంజూరు చేసిన సీట్లకు అదనంగా 10 సీట్లు మంజూరు చేశారు. అయితే ఆ రాయితీ 1974, రాష్ట్రపతి ఉత్తర్వులోని నిబంధనలకు, 1983, ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థలు (క్యాపిటేషన్ రుసుం క్రమబద్దీకరణ) చట్టంలోని నిబంధనలకు వ్యతిరేకంగా వుంటూ కొన్ని శాసన పరమైన చిక్కులను సృష్టిస్తున్నందువల్ల, ఆ రాయితీని 1983-84 విద్యా సంవత్సరం నుండి రద్దు చేశారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— మొత్తం యూనివర్శిటీని జోన్‌గా చేయటవల్ల సిటీలో వున్న పిల్లలకు సీట్స్ వస్తున్నాయి. స్థానికులకు రావడం లేదు. దీనిని పునరాలోచన చేసి 6పాయింట్ ఫార్ములా ప్రకారం ఆమలు చేస్తారా? వెనుకబడిన ఏరియాలలో 10 పర్సంటు సీట్స్ ఆ జిల్లాలోని వారికి ఇచ్చే దానికి ఆలోచిస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— 1979లో అప్పటి ముఖ్యమంత్రిగారు 10 సీట్లు ఇన్‌టేక్ పెంచడం జరిగింది. అప్పటి నుంచి 1982-83 వరకు కొనసాగడం జరిగింది. ఈ రిజర్వేషన్ పద్ధతి 1974, రాష్ట్రపతి ఉత్తర్వులోని నిబంధనలకు, 1983 ఆంధ్రప్రదేశ్ విద్యా సంస్థలు / కాపిటేషన్ రుసుం క్రమబద్దీకరణ / చట్టంలోని అనుకూలంగా లేని కారణంవల్ల ఈ పద్ధతిని 1983 నుంచి రద్దు చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— యూనివర్సిటీ జోన్ అనేసరికి అందరికి సీట్స్ కోసం ఎస్తారు. 6 పాయింట్ ఫార్ములా ప్రకారం ఆమలు చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— 10 సీట్లు పెంచడం 6 పాయింట్ ఫార్ములాకు వ్యతిరేకంగా వుండడంవల్ల 1983 నుంచి రద్దు చేయడం జరిగింది. 1983 నుంచి 6 పాయింట్ ఫార్ములా ప్రకారమే సీట్స్ రిజర్వేషన్ చేయడం జరుగుతోంది.

శ్రీ యం. బాగారెడ్డి :— వెనుకపడిన ఏరియా రూ. 5 లక్షలు కట్టి విద్దింగు యిస్తే ఆనాదున్న ప్రభుత్వం పాలిటెక్నిక్ కాలేజి పెట్టి 10 సీట్స్ స్థానియలకు యిస్తామన్నారు. అలా ఇచ్చిన 10 సీట్ల కేటాయింపును ఏ కోర్టు కొట్టివెయలేదు. ఇది ప్రెసిడెన్షియల్ ఆర్డరుకు వ్యతిరేకంగా వుంచనే ఊహను ఆధారం చేసుకొని ఇది ప్రభుత్వము తీసుకొన్న నిర్ణయం కాని కోర్టు అభ్యంతరం చెప్పలేదు. ఇటువంటివి ప్రభుత్వంలో ఎన్నో నడుస్తున్నాయి. యూనివర్సిటీ ఏరియాను జోన్ చేయడంవల్ల ఏ జిల్లాలోని పిల్లలు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొన్నారో వారే పాలిటెక్నిక్ కాలేజీలలో సీట్స్ సంపాదించుకొంటున్నారు. స్థానికులకు 10 సీట్స్ రెస్టోర్ చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— యూనివర్సిటీ అధీనంలో వున్న ఏరియాలను లోకల్‌గా డిక్లేర్ చేయడం జరిగింది. లోకల్ పీపుల్‌కి 85 శాతం, నాన్‌లోకల్‌కి 15 శాతం ప్రకారం తీసుకొనడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు బాగారెడ్డిగారు చెప్పినట్లు ఆ జిల్లాలోని, ఆ తాలూకాలోని స్థానికులకు ఇవ్వాలంటే 6 పాయింట్ ఫార్ములా ప్రకారం ఇవ్వడానికి వీలు లేదు. రాజ్యాంగములో కొన్ని మార్పులు తీసుకు వస్తే తప్ప ఇటువంటిది చేయడానికి అవకాశం లేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు — రాజ్యాంగ ప్రమాణాలకు అభ్యంతరంగా వుందనే కారణంవల్ల ఏ కోర్టు చేత కొట్టివేయబడలేదు. ప్రభుత్వమే మానివేసింది. దీనిలో 6 పాయింటు ప్రసక్తి రాదు. ఆది సర్వీసెస్ కొరకే తప్ప విద్యార్థుల అడ్మిషన్స్‌కు వర్తించదు జిల్లాల్లో కాలేజీకి అని 5 లక్షలు, 10 లక్షలు యిచ్చారు. సీట్స్ అదనముగా ఇచ్చి స్థానికులను తృప్తిపరిచే పద్ధతిని అమలులో పెట్టింది ప్రభుత్వం. దాని పునరుద్ధరణ రాజ్యాంగ వ్యతిరేకం కాదు. కాబట్టి పునరుద్ధరిస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— గౌరవ సభ్యులు చెప్పినట్లు స్థానికులకు 10 సీట్లు ప్రభుత్వం కొట్టివేసిన విషయం వాస్తవంకాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి రిపోర్టులో ఈ విధంగా తెలియచేశారు. ఈ విషయంలో జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాను సంప్రతించింది. కరీంనగర్, మెదక్ జిల్లా ప్రాంతీయులు కల్పించిన ఆర్థిక సహాయాన్ని దృష్టిలో వుంచుకొని వారి కోరికను మన్నించి ప్రత్యేక సదుపాయాలు కలుగచేయవలసిందిగా ఇతర జిల్లాలలో వున్న స్థానికులు ఆ విధమైన ధన సహాయం చేసి ప్రత్యేక సీట్లు అడగడానికి అవకాశం వుంటుంది. ఇలా రిజర్వేషన్ కలుగచేయడంలో వున్న ఉచితానుచితాలను గురించి వ్యాయ స్థానాలలో

సవాలు చేయడానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించవలసినదిగా వారు కోరారు.

శ్రీ యం. రామకృష్ణారావు (చొప్పదండి) :—క్రొత్త ఇండస్ట్రీస్ పెట్టేటప్పుడు భూమిని ఎక్వైర్ చేస్తున్నారు. ఆ విధంగా భూములు పోగొట్టుకున్న వారి పిల్లలకు పాలిటెక్నిక్ స్కూల్సులో అడ్మిషన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. వారు సీట్లు దొరకక వూరికే వుంటున్నారు. బయటవారు సీట్లు సంపాదించుకుంటున్నారు. ఖమ్మంలో హెవీ వాటర్ ప్లాంట్ కట్టి అందుకొరకు వేల ఎకరాల భూమిని తీసుకున్నారు. కాని భూమి పోగొట్టుకున్న వారి బిడ్డలకు కొత్తగూడెం కాలేజీలో ప్రాధాన్యం ఇవ్వడం లేదు. అటువంటి వారికి ప్రాధాన్యత ఇస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— అది సాధ్యపడదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం కంటిన్యూ చేయగలము.

శ్రీ యం. బాగారెడ్డి :— ఇంద్రసేనారెడ్డిగారు క్లియరుగా అడిగారు. తెలంగాణాలో కాని, రాయలసీమలో కాని వెనుకబడినతనాన్ని దృష్టిలో పెట్టుకొని లోకల్‌గా ప్రిఫరెన్స్ ఇవ్వండి. ప్రెసిడెన్షియల్ ఆర్డరులో వున్నది ఉద్యోగులకు సంబంధించింది కాని కాలేజి అడ్మిషన్స్‌కు సంబంధించి కాదు. యూనివర్శిటీ మొత్తం జోన్‌గా తీసుకొంటే ఇల్లీగల్, ఇరెగ్యులర్ అవుతుంది. ప్రెసిడెన్షియల్ ఆర్డర్సులో వున్న జోన్స్ ప్రకారం ఆ పద్ధతి పెట్టండి.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం ఏడు సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు స్థానిక అభ్యర్థిగా వుంటే సీటు యివ్వవలసి వుంది. దాని ప్రకారం జోనల్ సిస్టమ్ దృష్టిలో పెట్టుకొని మెరిట్ ప్రకారము యిస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— దీనికి సిక్స్ పాయింట్ ఫార్ములా వర్తించదు అని బాగారెడ్డిగారు చెప్పారు. అట్లయితే స్థానికంగా యివ్వటానికి మాకు అభ్యంతరం లేదు. న్యాయపరమైన ఇబ్బందులు వున్నాయి కనుక పార్లమెంటులో అమెండ్‌మెంట్ తీసుకురావాలి. అది తీసుకు వస్తే మాకు అభ్యంతరం లేదు. సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం జోన్స్ ఎలాట్ చేయవలసిందని కోరారు, చేశాము. విశ్వవిద్యాలయాలలో జోన్స్ యేర్పాటు చేయడం జరిగింది. ఆ జోన్‌లోని లోకల్ పీపుల్‌కు సీట్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— సిక్స్ పాయింట్ ఫార్ములా ప్రకారం రెండు డివిజన్స్ చేశారు, అక్కడ ఇంప్లిమెంట్ చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :—సిక్స్ పాయింట్ ఫార్ములా ఇంప్లిమెంట్ చేస్తాము.

Labour Welfare Board

198—

*558—Q.— Sri Md. Rajab Ali (Sujatha Nagar) :— Will the Minister for Labour and Printing be pleased to state :

(a) Whether the Government propose to establish a Labour Welfare Board in the State : and

(b) If so, the various activities which come under the jurisdiction of the Board?

కార్మిక శాఖ మంత్రి (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :—

ఎ) రాష్ట్రంలోని కార్మికుల సంక్షేమ కార్యకలాపాలను పెంపొందించేందుకు ఒక సంక్షేమ నిధిని యేర్పాటు చేయడానికిగాను శాసనం చేయాలని ప్రభుత్వం నంకల్పించింది. "ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి బిల్లు" అని పిలిచే ఒక ముసాయిదా బిల్లును తయారుచేసి, ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ ముసాయిదా బిల్లు కార్మిక సంక్షేమ నిధిని యేర్పాటు చేసేందుకు, కార్మిక సంక్షేమ మండలిని స్థాపించేందుకు వీలు కల్పిస్తున్నది.

బి) ఆ బిల్లు ప్రధానంగా కార్మికుల పని పరిస్థితులు, భవిష్య నిధి, యాజమాన్యం బాధ్యతలు, కార్మికుల నష్ట పరిహారం, అశక్తత, వృద్ధాప్య ఫించను, ప్రసూతి ప్రయోజనాలతో పాటు కార్మిక సంక్షేమాలకు సంబంధించి వుంది.

Encroachment Of Lands On Naubat Pahad.

199—

*209—Q.-Sarvasri N. Raghava Reddy (Nakrekal) and A. Lakshminarayana (Miryalguda) :— Will the Minister for Municipal Administration be pleased to state :

(a) Whether the Government are aware that the backside of Naubat Pahad in Hyderabad city is being occupied by highly influential individuals with the connivance of Municipal administration officials : and

(b) If so, the action proposed to be taken against the concerned?

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కె. కళావెంకట్రావు) :—

(ఎ) లేదండీ. (బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ యం. బాగారెడ్డి :— నౌబత్‌పహాడ్‌లో నార్త్‌రన్ డౌన్స్‌లో 50 మంది పికర్ సెక్షన్స్ వారు 20 సంవత్సరాల నుండి అక్కడ ఇండ్లు కట్టుకుని వుంటున్నారు. అక్కడ ఒకటే నీళ్ళ ట్యాప్, ఒకటే లైట్ వున్నది. కనీసం రెండు, మూడు ట్యాప్స్ పెట్టి ఆయిదారు లైట్స్ వేయిస్తారా?

Mr. Speaker :— I am not allowing any supplementaries. The question hour is over.

Water From Singur Project

200—

*1121—Q:— Sri Alladi P. Rajkumar (Secunderabad) :—Will the Minister for Municipal Administration be pleased to state :

(a) Whether it is a fact that the Government have decided to supply drinking water to twin cities of Hyderabad and Secunderabad from Singur Project : and

(b) If so, the time by which the scheme is likely to be materialised.

మునిసిపల్ పరిపాలన శాఖ మంత్రి (శ్రీ కె. కళావెంకట్రావు) :—

ఎ) అవునండీ.

బి) సింగూరు ప్రాజెక్టుకు చెందిన మంజీరా మంచినీటి సరఫరా పథకం మూడవ దశ పనిని చేపట్టారు. రోజుకు 60 మిలియన్ల గ్యాలన్ల నీటిని అందించేందుకు ఈ పథకాన్ని 2 దశలలో పూర్తి చేయాలని ఉద్దేశించడమయినది. ఈ పథకం మొదటి దశ పనిని 1987-88 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయినది. దీనివల్ల ప్రారంభంలో రోజుకు 30 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా కాగలదు. ఈ పథకం 2వ దశ పనిని 1991-92 నాటికి పూర్తి చేయాలని ప్రతిపాదించడమయినది. దీనివల్ల రోజుకు మరో 30 మిలియన్ల గ్యాలన్ల నీరు సరఫరా కాగలదు.

Reposted To Minister For Municipal Administration For Further Supplementaries.

(Postponed From 29-8-85 To 10-9-85)

115— *302 Ring Road Around Hyderabad.

శ్రీ కె. కళావెంకటరావు :—229 ఎకరాల భూమి ఎక్వైర్ చేయవలసివుండగా ఇప్పటిపరకూ 125 ఎకరాలు ఎక్వైర్ చేశారు. ఇంకా 104 ఎకరాల భూమి ఎక్వైర్ చేయవలసివుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ప్రశ్నలో 6 భాగాలు వున్నాయి. వాటికి సమాధానం చెప్పలేదు. దీనికి ఎంత కాస్ట్ అవుతుంది, ఎంత ఖర్చు పెట్టారు, ఇంకా ఎంత తీసుకోవాలి ఇవన్నీ అడిగాము.

శ్రీ కె. కళావెంకట్రావు :— భూమికి సంబంధించిన విషయాలు చెప్పాను. భూసంబంధిత విషయాలు చెప్పాను. ఈ క్రింది సూచించిన విధంగా పురపాలక శాఖ ఆమోదం జి.ఓ.యం.యస్. నెం. 31 ప్రకారము 371 లక్షల పై చిలుకు మొదటిసారిగా పూర్తి చేయడం జరిగింది. దానికి 17 కిలోమీటర్ల కొత్తరోడ్ నిర్మాణం జరిగిందని

మనవి చేస్తున్నాను. రెండవది, 352 లక్షలు 12 కిలోమీటర్ల దూరం కొత్త రోడ్ ఫార్మేషన్ కొరకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇవ్వడం జరిగింది. ఇంకా పురపాలక శాఖ ఆమోదం లభించవలసి వున్నది 230 లక్షలు వుంది. ఇది సిటీలో ఎక్వయిర్ చేయవలసిన 5 కిలోమీటర్ల రోడ్ అని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, మేము ప్రశ్న అడిగినప్పుడు మంత్రి వర్యుల నుండి ఎక్స్‌పెక్ట్ చేసేది యేమంటే – ఎ,బి,సి,డి,ఇ,ఎఫ్ అని ఆరు ప్రశ్నలు అడిగాము – ఎ–కు సమాధానం యిది, బి–కి సమాధానం యిది, సి,డి,ఇ,ఎఫ్ లకు సమాధానాలు యివి అని వరుసగా మంత్రిగారు చెబుతారని ఆశించాము. మా ఎక్స్‌పెక్టేషన్ తప్పు అని మేము అనుకోవడం లేదు. ఇది పోస్ట్‌పోన్ అయిన ప్రశ్న. దానికి ఈ రోజు పరిస్థితి చూస్తే, మినిస్టరుగారు ఈ రోజు ప్రిపేర్డుగా వున్నట్లు లేదు. పోస్ట్‌పోన్ చేసి అవకాశం యిస్తే బాగుంటుంది.

శ్రీ కె. కళావెంకట్రావు :— పోస్ట్‌పోన్ చేయవలసిన అవసరంలేదు. సభ్యులు అడిగిన విధంగా సమాధానం చెబుతాను.

(a) The construction of Ring Road work around Hyderabad city was started in October, 1975.

(b) The estimated cost of the project as on today is Rs. 961.85 lakhs. The work is programmed to be completed by March, 1988.

(c) The expenditure incurred upto March, 1985 is Rs. 3,14,15,227/-. The balance amount required for its completion is Rs. 647.70 lakhs.

(d) An amount of Rs. 10.00 lakhs was provided in the Budget 1984-85. Apart from this, an additional amount of Rs. 33.00 lakhs was provided from other sources.

(e) Yes, Sir.

(f) A total extent of 229.24 acres of land is required for the entired formation of Inner Ring Road. Out of this, an extent 125.09 acres of land was acquired by the HUDA in terms of Land Acquisition Act. Further an extent of 28.08 acres of land has been acquired by HUDA by negotiation. As regards remaining extent of land of Acres 76.07 clearance under Urban Land Ceiling Act has to be given. Instructions have been issued by the Government to the Special Officer, Urban Land Ceiling to finalise the process. Government are also keen in finalising the matter.

శ్రీ ఎం. బాగారెడ్డి :— ల్యాండు ఎక్విజిషను పూర్తి కాలేదని మంత్రిగారు చెప్పారు. గత రెండు సంవత్సరాలలో ల్యాండు ఎక్విజిషను కొరకు యెంత డబ్బు

పే చేశారు? రెండవది, పది లక్షల రూపాయలు మాత్రం ప్రభుత్వం నుండి కేటాయించారు, నాకు అభ్యంతరం లేదు. హైదరాబాదు సిటీకి రోడ్ కావాలి. ప్రభుత్వం నుండి పెడుతారా హుడా నుండి పెడుతారా? హుడా వద్ద కావలసినంత డబ్బు వుందని నా అభిప్రాయం. పటంచెర్వు వరకు కూడా చుట్టుప్రక్కలా ఎవరు బిల్డింగు కట్టినా గజానికి ఒకటి, రెండు రూపాయల చొప్పున బెటర్‌మెంటు చార్జెస్ హుడా కలెక్టు చేస్తున్నది. ఆ డబ్బు అంతా యెక్కడ పోతున్నది? చేనికి ఖర్చు పెడుతున్నారు అనే సహస్య వుంది. ఇది చాలా రోజుల నుండి పెండింగులో వుంది. ప్రభుత్వం నుండి ఖర్చు పెడుతారో దేనినుండి ఖర్చు పెడుతారో మాకు కావలసింది రోడ్. ఎన్ని ఏండ్లలో పూర్తి చేస్తారు, యెందుకు ఆలస్యం చేస్తున్నారు? రెవిన్యూవారు చేస్తున్నారా? ఆర్. అండ్ బి. డిపార్టుమెంటువారు మునిసిపల్ డిపార్టుమెంటువారు కలసి కూర్చుని మీటింగు పెట్టి యీ ఆసెంబ్లీ పూర్తి అయ్యే లోపల యేదో ఒక నిర్ణయానికి వచ్చి ఇన్ని రోజుల్లో పూర్తి చేస్తాము అని చెప్పే పరిస్థితిలో వున్నారా? ల్యాండు ఎక్విజిషను కొరకు రెండు యేండ్లలో యెంత ఖర్చు పెట్టారు, యింకా యెంత డబ్బు ఖర్చు పెట్టవలసి వుందో చెప్పండి.

శ్రీ కె. కళావెంకటరావు :— ఇంత వరకు అవుట్ సైడ్ సిటీ ల్యాండును ఎక్వయిర్ చేయడం జరిగింది. కొంత యు. ఎల్. సి. యాక్టు క్రింద వున్న ల్యాండు యు.ఎల్.సి. క్లియరెన్సు రాగానే దానిని ఎక్వయిర్ చేయాలని ప్రభుత్వం కుతూహలంతో వుందని మనవి చేస్తున్నాను. 1976 నుండి 85 వరకు అయిన ఖర్చు గురించి మనవి చేస్తాను. 76-77లో 25 లక్షలు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— రు. 314 లక్షలు ఖర్చు అయిందని చెప్పారు. మిగతా యెందుకు ఖర్చు కాలేదు. 1988 వరకు పూర్తి చేస్తామన్నారు. నెక్స్ట్ 5 ఇయర్సులో దీనిని పెట్టారా లేదా?

శ్రీ కె. కళావెంకటరావు :— మొత్తం ఇన్నర్ రింగ్ రోడ్ పైనలైజ్ కావడానికి ఇంకా కావలసిన రిక్వయిర్‌మెంట్సు గురించి మనవి చేస్తాను.

As per the original estimate, the administrative sanction was for Rs. 723.09 lakhs.

శ్రీ యం. బాగారెడ్డి :— అది చెప్పారు, రిపిటేషను యెందుకు?

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— నెక్స్ట్ 5 ఇయరు ప్లానులో యీ రోడ్‌ను పూర్తి చేయడానికి కావలసిన ఫండ్సును పెట్టారా?

శ్రీ కె. కళావెంకటరావు :— ఏడవ ప్లానులో టొటల్ స్కీమును ఇంక్లూడ్ చేయడం జరిగింది. సెవంత్ ప్లాన్ ఎండింగుకు పూర్తి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఏడవ ప్లాను ఆఖరు వరకు పూర్తి చేయాలంటే 880 లక్షలు కావాలి. దానిని అంతటిని కూడా ఏడవ ప్లానులో పూర్తి చేయాలనే కుతూహలంతో ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను.

(Sri C. Narsi Reddy in the Chair)

శ్రీ ఏ. నరేంద్ర :— ఇది 29 నాడు వేసిన ప్రశ్న. ఈ రోజు 10వ తేది. అంటే 12, 13 రోజుల లరువాత రిప్లయి వస్తున్నది. పోస్ట్‌పోన్ అయిన ప్రశ్న. అయినా సరైనా సమాధానంతో మంత్రిగారు సభకు రాలేదు. 1988 నాటికి పూర్తి అవుతుందని వారు చెప్పారు, 1975లో ప్రారంభమైంది 10 సంవత్సరాలు అయింది. ఈ సంవత్సరం కేటాయించింది 10 లక్షలు, ఇంకా తదితర సోర్సెస్ నుండి రు. 33 లక్షలు అన్నారు. ఇంకా దానికి కావలసింది 647 లక్షలు అన్నారు. 314 లక్షలు ఖర్చుపెట్టారు. 1988లో పూర్తిచేసే చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుందా? మిగతా డబ్బు యెక్కడి నుండి తెస్తారు, ఎప్పుడు పూర్తి చేస్తారు? నగరములో ట్రాఫిక్ ఒంజెషను వుంది. జనాభా పెరుగుతున్నది. రింగు రోడ్ చేయడానికి ఆలస్యం యెందుకు చేస్తున్నారు? ప్రభుత్వానికి సిన్సియారిటీ లేదా?

శ్రీ కె. కళావెంకటరావు :— ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తి చేయడానికి హుడా పంపిన ప్రపోజల్సును ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుంటుంది. అనుకున్న ప్రైములో పూర్తి చేయాలనే కుతూహలం వుంది. దానికిగాను 1985-86లో హుడా ప్రపోజల్సు రు. 300 లక్షలకు పంపించారు 1986-87లో రు. 300 లక్షలు కావాలని పంపించిన దానిలో వుంది. అట్లాగే ఆఖరు సంవత్సరములో పూర్తి అయ్యే ముందు అంటే 1987-88 లో రు. 208 లక్షలు కావాలి. ఇప్పటున్న రేట్సు ప్రకారము మొత్తం ఇన్నర్ రింగ్ రోడ్‌ను పూర్తి చేయడం కొరకు రు. 830 లక్షలు కావాలి ప్రభుత్వానికి రిపోర్టు పంపించడం జరిగింది. ఏడవ ప్లానులో దానిని పూర్తి చేయాలనే కుతూహలంతో ప్రభుత్వం వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి :— మంత్రిగారు చెప్పింది బాగానే వుంది. ఈనాటి ఎస్టిమేట్సు ఎస్కలేట్ కావచ్చు. ఈ సంవత్సరం యెంత కావాలో అంత ప్రొవైడ్ చేశారా అంటే చేయలేదు. ఎట్లా ప్రొవైడ్ చేస్తారు? బడ్జెటులో యెక్కువ చేస్తారా? వది లక్షల బదులు యింకేమైనా యెక్కువ చేస్తారా? హుడా నుండి యెక్కువ చేస్తారా ఆ సంగతి చెప్పండి.

10-00 a.m.

శ్రీ కె. కళావెంకటరావు :— 1984-85లో దీనికి గ్రాంటు ఇన్ ఎయిడ్‌గా రు. 10 లక్షలు యివ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ పరిశీలనలో వుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర :— దీనిని గురించి ఆలోచిస్తున్నటువంటి ప్రభుత్వం యీ బడ్జెటులో రు. 10 లక్షలు కేటాయిస్తే ఇది ఎప్పటికి పూర్తి అవుతుంది?

చైర్మన్ :— అంతకుమించి జవాబు ఏమీ కనిపించడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఏ. నరేంద్ర :— సరైన సమాధానం రాకపోతే యెలాగ?

శ్రీ బి. బాల్ రెడ్డి :— ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా అని నాకు అనుమానం కలుగుతున్నది. ఈ ఇన్నర్ రింగు రోడ్డు విషయంలో యీ ప్రభుత్వం యెందుకు వెనుకంజ వేస్తున్నదో తెలియదు. అనేక సార్లు మేము మునిసిపల్ శాఖామాత్యుల దృష్టికి తీసుకొని వెళ్ళాము. అయినా దీనిమీద శ్రద్ధ వహించడం లేదు. 1980లో 400 ఎకరాల భూమిని ఎక్వయిర్ చేస్తామని జి.ఒ. ఇస్యూ చేసి కూడా దానిని ఎక్వయిర్ చేయలేదు. ఈ మధ్యన హుడా వైస్ చైర్మన్‌గారు ఒక పత్రికా ప్రకటన చేసారు. దానిలో స్పష్టంగా చెప్పారు. ఇది హుడా ల్యాండు, దీనిలో ఎవరూ ఇళ్ళు కట్టుకొనడానికి వీలులేదని చెప్పారు. మొగల్ కా నల్లా దగ్గర హుడా ఎక్వయిర్ చేసింది. ఎక్వయిర్ చేసినప్పటికీ 100 ఎకరాల భూమిలో భూ ఆక్రమణదారులు ఇళ్ళు కట్టుకొనడం జరుగుతున్నది. ఈ విషయం మేము ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినా వాటిని తొలగించడానికి యేమీ ప్రయత్నం చేయడం లేదు. అక్కడ స్థానికంగా ఉన్న పోలీసు అధికారులు ఆ భూ ఆక్రమణదారులతో చేతులు కలిపి వారే స్వయంగా యిళ్ళు కట్టుకొంటున్నారు.

చైర్మన్ :— శ్రీ ప్రశ్న రింగు రోడ్ గురించి అడిగినది. అటువంటప్పుడు మీరు దీనికి సంబంధం లేనిది అడిగితే ఎలాగ?

శ్రీ బి. బాల్ రెడ్డి :— ఈ యిన్నర్ రింగు రోడ్‌ను యెప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ ఎన్.టి. రామారావు :— ఈ యిన్నర్ రింగు రోడ్ విషయంలో నేను ప్రత్యేకంగా స్వయంగా పరిశీలించడం జరిగింది. అక్కడ యేవేవి బ్యాలెన్సు వర్క్సు వున్నాయి, ఆ వర్క్సు యేవిధంగా కంప్లీట్ చేయాలి, యే విధంగా డెవలప్ చేయాలి, యే విధంగా రోడ్సు వెడల్పు చేయాలి అని ప్రత్యేకంగా స్వయంగా నేను పరిశీలించడం జరిగింది. ఆ విధమైనటువంటి ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. వాటిని సాధ్యమైనంత త్వరలో యీనాడున్నటువంటి ట్రాఫిక్ ఒత్తిడులనుబట్టి పూర్తి చేసే ప్రయత్నం పూర్తిగా ప్రభుత్వం చేస్తున్నది. ఎప్పటికప్పుడు యేమయినా నిర్ణయాలు తీసుకుంటే యే విధంగా నిర్ణయాలు తీసుకున్నది కూడా నేను యీ సభకు తమద్వారా అందజేస్తానని మనవి చేస్తున్నాను.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

200—A

Arresting The Cement Scandal Culprits Of Housing Board, Gadwal.

S.N.Q.—1360-K:— Sarvasri Ch. Vidyasagara Rao, Vannala Sreeramulu (Wardhannapet), Baddam Bal Reddy, A. Narendra, N. Indrasena Reddy and Ravindranath Reddy :— Will the Minister for Home be pleased to state :

(a) Whether it is a fact that police have failed to arrest the culprits involved in the cement scandal of Housing Board works at Gadwal of Mahabubnagar District : and

(b) If so, the steps taken by Government to arrest the accused and to recover the cement?

హోం, శాసన నిర్మాణ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ వి. నాగేశ్వరరావు) :—

(ఎ) లేదండీ. (బి) అయిదుగురు నిందితులను 25-7-1985న అరెస్టు చేసి అదే రోజున జుడిషియల్ కస్టడీకి పంపడం జరిగింది. రెండు పందల సంచుల సిమెంటును స్వాధీనం చేసుకొని కోర్టులో డిపాజిటు చేశారు. కంట్రాక్టరు ఎ. చంగల్‌రెడ్డి పరారీలో వున్నారు. గద్వాల పోలీసు స్టేషనులో 101/85 నేరంగా కేసును రిజిష్టరు చేశారు. దీనిని నిఘా విభాగానికి బదిలీ చేయడం జరుగుతున్నది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— ఈ సిమెంటు స్కాండలులో ఎఫ్.ఐ.ఆర్. ప్రకారంగా లిస్టు చేసిన ఎక్యూజ్డు నెంబరు ఎంత?

శ్రీ వి. నాగేశ్వరరావు :— ఇది గద్వాల్‌లో ఎ.పి. హౌసింగు బోర్డు పనుల కోసం పంపించిన సిమెంటు. దానికిగాను ఆ రోజున దిగినటువంటి లారీలో 200 బస్తాలు వున్నాయి. ఈ కాంట్రాక్టరు గుమాస్తా శ్రీధరు గద్వాల్ రెసిడెంటు సయ్యదు సుల్తాన్‌కు అమ్మడం, వెంటనే అది మార్చాలనే ప్రయత్నం చేయడంలో పోలీసుకు ఇన్ఫర్మేషన్ రావడం జరిగింది. ఇన్ఫర్మేషన్ వచ్చిన వెంటనే ఈ కాంట్రాక్టరు గుమాస్తా శ్రీధర్‌ను, లారీ డ్రైవరును, లారీక్లీనరును, శ్రీధరు స్నేహితుడు యూనస్‌ను ఎవరయితే కొన్నారో వారిని-మొత్తం ఐదుగురిని అరెస్టు చేశాము, ఇంకా కాంట్రాక్టరు దొరకలేదు. మొత్తం ఆరుగురు ముద్దాయిలు. ఆరుగురిలో ఐదుగురు దొరికారు. ఈ సిమెంటు తీసుకొనిపోయి మేము కోర్టులో స్వాధీనం చేశాము. ఈ కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలని విజిలెన్స్ డిపార్టుమెంటుకు ఈ కేసును అప్పగించడం జరిగింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కాంట్రాక్టరును అరెస్టు చేయబోతున్నారా లేక కేసు తీసివేస్తున్నారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :— కాంట్రాక్టరు మీద కేసు వుంది. అరెస్టు చేయాలని ఆయన కోసం గాలిస్తున్నారు, దొరకడం లేదు, దొరికిన వెంటనే అరెస్టు చేస్తాము.

శ్రీ ఎ. నరేంద్ర :— కాంట్రాక్టరు పరారీలో వున్నారని అంటున్నారు. కాంట్రాక్టరును ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసుకొంటుంది. వారికి ఆస్థిపాస్థులు వుంటాయి. ఆ కాంట్రాక్టరు యొక్క రిజిస్ట్రేషన్ కాన్సిలు చేశారా? ఆయనను బ్లాక్ లిస్టులో పెట్టారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :— దాని కోసం చర్యలన్నీ తీసుకొంటున్నాము. ఈ కేసును విజిలెన్స్ డిపార్టుమెంటుకు అప్పగించాము.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టండి.

శ్రీ వి. నాగేశ్వరరావు :— తప్పకుండా ఆ చర్యలన్నీ పరిశీలిస్తాము.

శ్రీ వి. శ్రీరాములు :— 200 బస్తాల సిమెంటు సీజ్ చేసినట్లు మంత్రిగారు చెప్పారు. ఈ సిమెంటు స్కాండల్‌లో మొత్తం ఇన్వాల్వ్ అయిన సిమెంటు ఎంత? ఆ కాంట్రాక్టరును అరెస్టు చేయడానికి ఇన్ని రోజుల జాప్యం ఎందుకు జరిగింది? ఇప్పుడు బ్లాక్ లిస్టులో పెడతామని అంటున్నారు. కాని ఆ కాంట్రాక్టరును అరెస్టు చేయడానికి ఇన్ని రోజుల నుంచి యేమైనా చర్యలు తీసుకున్నారా?

శ్రీ వి. నాగేశ్వరరావు :— కాంట్రాక్టరు గుమాస్తా - అక్కడ వుండి పని చేయించే ఆయన దొరికితే అరెస్టు చేశాము. దానికంటికి కారణమైన లారీ డ్రైవరును, లారీ క్లీనరును, కాంట్రాక్టరు గుమాస్తా స్నేహితుడయిన యూనస్‌ను, ఆ సిమెంటు కొన్నటువంటి సయ్యద్ సుల్తాన్‌గారిని అరెస్టు చేశాము. కాంట్రాక్టరు కోసం గాలిస్తున్నాము, దొరికిన వెంటనే అరెస్టు చేస్తాము. ఇప్పుడు మేము ఈ కేసును విజిలెన్స్ డిపార్టుమెంటుకు అప్పగించాము. ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులు చెప్పిన విషయాలను దృష్టిలో వుంచుకొని వీరిపైన చట్టబద్ధంగా తీసుకోవలసిన చర్యలన్నీ - బ్లాక్ లిస్టులో పెట్టడం ఇవన్నీ పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

200—B

Attack On Harijan Women In Vijayanagaram District.

S.N.Q—1360—E — Sarvasri M. Rajaiah (Andole), K. Jayaram (Singanamala), L.B. Dukku (Srıngavarapukota) and K. Appala Naidu :— Will the Minister for Home be pleased to state :

(a) Whether it is a fact that persons belonging to higher caste have attacked recently on the Harijan women in old Tuppada village, Vijayanagaram Mandal, Vijayanagaram District, causing serious injuries to 9 women, who have been admitted in the Government Hospital :

(b) If so, the action taken against the accused : and

(c) If not, the reasons therefor?

శ్రీ వసంత నాగేశ్వరరావు :—

(ఎ) లేవండీ. (బి) (సి) ఈ ప్రశ్నలకు తావు లేదు.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి (నర్సాపూర్):— పాతతుప్పాడ గ్రామంలో తొమ్మిది మంది స్త్రీలపై అగ్రకులాల వారు దాడి చేసినట్లు విశాలాంధ్ర ఆగస్టు 27 పత్రికలో స్పష్టంగా రావడం జరిగింది. కానీ మంత్రికి పోలీసు వారు వార్త అందించడంలో, భోగట్టా పేకరించడంలో విఫలం అయ్యారని అనిపిస్తున్నది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ప్రశ్నలో వారు అడిగిన దానికి లేదు అన్నాను- ంఘటన లేదు అనలేదు. దాడి జరిగిందా అంటే లేదు అన్నాను. ఎందుకు లేదు

అన్నానంటే - ఇక్కడ జరిగినటువంటిది - ఆ గ్రామంలో కొంత మంది పిల్లలు గ్రామంలో కొన్ని వర్గాలకు చెందిన వారి ఇళ్ళ మధ్యలోని ఆట స్థలానికి వచ్చి ఆడు తుంటే - అక్కడ వున్న ఉన్నత కులానికి చెందిన స్త్రీలు వద్దని నివారించడం జరిగింది. దానిపై వెంటనే హరిజన స్త్రీలు వచ్చి తగాదా పెట్టుకోవడం జరిగింది. హరిజన స్త్రీలకు ఇంకో కులాలకు చెందిన స్త్రీలకు మధ్యలో తగాదా జరిగింది. ఒకరితో ఒకరు వీధులలో మామూలుగా స్త్రీలు పోట్లాడుకునేట్లు జరిగింది. ఇరువైపుల వారూ స్త్రీలే. ఈ పరిస్థితులలో ఇరువర్గాలకు చెందిన స్త్రీల పైన ఐ.పి.సి. 160 క్రింద కేసు పెట్టడం జరిగింది. ఇంకో వర్గానికి చెందిన ఏడుగురు స్త్రీలకు, తొమ్మిది మంది హరిజన స్త్రీలకు దెబ్బలు తగిలితే వారిని ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. పెద్ద గాయాలు లేవని పరీక్ష చేసి ఇంటికి పంపించి వేశారు. ఏడుగురు ఇతర కులాలకు చెందిన స్త్రీల పైన తొమ్మిది మంది హరిజన స్త్రీల పైన కేసు నమోదు చేసి పదిలిపెట్టడం జరిగింది. ఒక వర్గం వారు ఇంకొక వర్గం వారిపై దాడి చేయడం అనేది లేదు. పిల్లలు ఆడుకొన్న సందర్భంలో జరిగిన తగాదాను ఇంకొక రకంగా చిత్రించవలసిన అవసరం లేదు. ఇటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది.

శ్రీ సిహెచ్. విరల్ రెడ్డి :— మొదట్లో లేదు అన్నారు - తరువాత ఉప ప్రశ్న వేస్తే వివరాలు చెప్పారు. కానీ అక్కడ హరిజన స్త్రీలకు వేరే కులాల స్త్రీలకు జరిగిన సంఘటన ఆట స్థలంలో - వీరు ఆట ఆడేప్పుడు సంఘటన జరిగిందా - స్థలం విషయములో సంఘటన జరిగిందా? వాళ్ళను సాంఘిక బహిష్కరణ చేసిన మాట వాస్తవమా? ఈ సంఘటన పురస్కరించుకుని గ్రామంలో హరిజనులను సాంఘిక బహిష్కరణ చేసినందుకు వారిపై యేమి చర్య తీసుకున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఆటలు ఆడుకొంటుంటే సంఘటన జరగలేదు. ఈ స్త్రీలు వారిని ఆడవద్దు అని చెప్పారు. ఆది తెలుసుకుని హరిజన స్త్రీలు వచ్చి తగాదా పెట్టుకున్నారు. ఒకరిని ఒకరు తోసుకోడం, చేతులతో కొట్టుకోడం జరిగింది. ఏడుగురు ఇతర కులాల స్త్రీలు, తొమ్మిది మంది హరిజన స్త్రీలు తగువులాడుకొన్న వారిలో వున్నారు. దెబ్బలు తగిలిన వారిని ఆస్పత్రికి తీసుకువెళ్ళారు - గాయాలు లేవని పంపి వేశారు. ఆటలు ఆడుకోడానికి హరిజనులు ఈ ప్రాంతంలోకి వస్తే మాటా మాటా పెరిగి ఈ సంఘటన జరిగింది. సాంఘిక బహిష్కరణ చేసిన మాట వాస్తవం కాదు. ఆ తరువాత ఎటువంటి సంఘటన జరగలేదు.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :— హరిజన స్త్రీలు ఇతర కులాల స్త్రీలు అనడం-సంతోషం. కానీ కారంచేడు సందర్భంలో హరిజనులు, సవర్ణ హిందువులు అని వచ్చింది. ఇతర కులాలు అని వాడాలని చెప్పాము. మాకు ఇస్తున్న పేపర్లలో సవర్ణ హిందువులు అనే వ్రాస్తున్నారు. ఇకముందు సవర్ణ హిందువులు అని రాయవద్దని కోరుతున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— నేను సవర్ణ హిందువులు అని వాడలేదు - ఇతర కులాలు అని వాడాను.

శ్రీ యం. నరసింహులు (ఆలేరు) :— ఇరుపక్షాలు కొట్టుకుంటే హరిజనులకే ఎందుకు దెబ్బలు తగిలాయి? ఇతర కులాలకు ఎందుకు తగలలేదు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఇరువర్గాలకు తగిలాయి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— ఆ స్థలం ఎవరిది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— కేస్టు హిందువులు వుండేచోటుకు వెళ్ళి హరిజన పిల్లలు ఆడుకుంటూ వుంటే - ఆడుకోవద్దు అని అన్నారు. హరిజన స్త్రీలు మా పిల్లలను ఎందుకు కొట్టారు అని తగాదా పెట్టుకున్నారు. ఈ స్త్రీలకు, ఆ స్త్రీలకు ఘర్షణ జరిగింది. తోసుకున్నారు - కొట్టుకున్నారు. కేస్టు హిందువులు హరిజనులను కొట్టారు - హరిజన స్త్రీలు ఇతర కులాల వారిని కొట్టారు. రెండు వైపుల వున్న స్త్రీలకు కూడా స్వల్పంగా దెబ్బలు తగిలాయి. ఐ.పి.సి. 160 క్రింద పేర్లు వ్రాసుకుని, కేసు నమోదు చేసుకుని పంపడం జరిగింది. సాంఘిక బహిష్కరణ యేమీ జరగలేదు. అట్లా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము.

Short Notice Question No. 200—C(1359-O) was Postponed at the request of the Member.

చైర్మన్ :— మంత్రిగారూ, మీ ప్రశ్న స్పీకర్‌గారు మెంబరు రిక్వెస్టు మీద పోస్ట్‌పోన్ చేసినారు.

BUSINESS OF THE HOUSE

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గౌరవ సభ్యులకు ఒకటి మనవి చేస్తున్నాను. మేము పోస్ట్‌పోన్‌మెంట్‌కు ముందుగా గౌరవ సభ్యులందరికీ లెటర్సు వ్రాస్తున్నాము. మాకు ముందు పంపిస్తే ప్రిపరేషన్‌కు అవకాశం వుంటుంది. మాకు ఒక రోజు ముందు పంపిస్తే ఆ సమస్య వుండదు.

శ్రీ యం. నరసింహులు :— గత సంవత్సరం గణేశ్ నిమజ్జనం సందర్భంగా ఆ కలుషిత వాతావరణంలో కత్తిపోట్లు, అనేక రకములయిన పోలీసు సంఘటనలు జరిగినాయి. రేపు యీ గణేశ్ నిమజ్జనం రాబోతోంది. యీ జుడిషియల్ ఎంక్వయిరీ గత సంవత్సరం జరిగినటువంటి ఇన్సిడెంటుకు వేసినారు. దాని రిపోర్టు కూడా టేబుల్ మీద పెట్టడం జరిగింది. దాని మీద చర్చకు యెప్పుడు అనుమతి యిస్తున్నారు?

చైర్మన్ :— మీరు నోటీసు ఇవ్వండి. ఆ పైన స్పీకరుగారు నిర్ణయిస్తారు. ఇక చర్చ లేదు.

శ్రీ వి. శ్రీరాములు :— ఆ ప్రశ్న యెప్పుడు వస్తుంది?

చైర్మన్ :— ఆ మెంబరుగారు వ్రాస్తే స్పీకరుగారు ఆ క్వశ్చన్ పోస్ట్‌పోన్‌మెంట్ వ్రాసి పెట్టినారు. యీ క్వశ్చన్ పోస్ట్‌పోన్‌మెంటుకు స్పీకరు ఒప్పుకున్నట్లుగా వ్రాసి పెట్టినట్లుగా తర్వాత మన దృష్టికి వచ్చింది. కనుక పోస్ట్‌పోన్ చేసినాము.

Sri A. Dharma Rao (Duggirala) :— Sir, the other day, when we were discussing about the employment policy, the Chief Minister has informed that the High Court has vacated the interim stay regarding the recruitment. But, later on we came to know that the Division Bench has delivered a judgement holding that the Government has no authority to direct the institutions to take the candidates from the employment exchanges and the institutions are at liberty to advertise the posts, obtain the applications and make recruitments. If that is the position, the employment offices have become irrelevant and unnecessary and the whole employment policy has become infructuous. It is a serious situation. The appointments are now being made without reference to employment exchange and injustice is done to lakhs of unemployed people. The whole policy of the Government has become irrelevant. Now an anarchical situation is prevailing. I have given notice under Rule 329 the other day.

చైర్మన్ :— ఇక్కడ లేదు. మీరిచ్చిన నోటీసు అడ్మిట్ కాలేదు.

Sri A. Dharma Rao :— What happend to it? Was it rejected?

Chairman :— It is not there on the agenda.

Sri A. Dharma Rao :— It ought to have come today. I request the Hon. Speaker to take that issue and allow discussion under Rule 329.

శ్రీ నాయని నరసింహారెడ్డి (ముషీరాబాద్) :— అధ్యక్షా, మేము 329 క్రింద నోటీసు ఇచ్చినాము. రాష్ట్రంలో హరిజనులపై జరిగే అత్యాచారాల గురించి 329 క్రింద నోటీసు ఇచ్చినాము. అది ఇంతవరకు రాలేదు. నిన్న జరిగిన సంఘటనలో ప్రజలందరికీ అసౌకర్యం కలిగింది. రైళ్ళు, బస్సులు ఆగిపోయినాయి. బస్సులు తగులబెట్టబడినాయి ఈ సందర్భంగా అనేక మందిని అరెస్టు చేసినారు. దానిపైన నోటీసు యిచ్చిన దానికి యింతవరకు రాలేదు. ఇది చాలా ముఖ్యమైన సమస్య.

చైర్మన్ :— మీరిచ్చిన నోటీసులు అన్నీ నేను యిక్కడ కూచుని డిసైడ్ చేయలేను. ఏది డిస్కస్ చేయాలి, ఏది డిస్కస్ చేయకూడదనేది దీనికి ఒక పద్ధతి వుంది. మీరు నోటీసు ఇచ్చినట్లయితే స్పీకరు చాంబర్‌లో మాట్లాడితే బాగుంటుంది.

శ్రీ నాయని నరసింహారెడ్డి :— రేపు ఆయినా వచ్చేటట్లు చూడండి.

చైర్మన్ :— మీరు చెప్పిన విషయాలు స్పీకరుగారి దృష్టికి తీసుకొని వస్తాను.

శ్రీ వి. శ్రీరాములు :— ఈ రాష్ట్రంలో ఇక్కడ బంజారాహిల్స్‌లో ఒక అమ్మాయి చనిపోవడం గురించి నోటీసు యిచ్చి వున్నాను. అది యింతవరకు రాలేదు.

చైర్మన్ :— నేను ఎవరిది ఎలౌవ్ చేయను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— రామకృష్ణా థియేటర్ పైన 329 క్రింద ఒక నోటీసు యిచ్చినాము.. .....

చైర్మన్ :— ఏ విషయం తీసుకోవాలనే దానికి రూల్స్ వున్నాయి.

re : Inundatation of fields and damage of crops due to breach of several irrigation tanks in Khammam District.

MATTERS UNDER RULE 329

1. re : Inundation of fields and damage of crops due to breach of several irrigation tanks in Khammam District.

(శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :— అధ్యక్ష, ఆగస్టు 12, 13 తేదీలలో ఖమ్మంకు 10, 12 మైళ్ళ దూరంలో వున్న పాలేరు, కొక్కిరేణి మున్నగు ప్రాంతాలలో రెండు రోజులలో 140 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది. ఇంత పెద్ద వర్షం యెప్పుడూ పడలేదు. ఆ వర్షం పడడంవల్ల షుమారు 10, 12 గ్రామాలలో మంచి పేరు గాంచిన 500 ఎకరములు ఆయకట్టు కలిగినటువంటి చెరువులు తెగిపోవడం జరిగింది. తమకు తెలియనిది కాదు. ఆగస్టు 10, 12 తేదీ వరకు రైతులు దమ్ము చేసుకోవడం, సాగుచేసుకోవడం, విత్తనాలు తెచ్చుకోవడం, నాట్లు వేసుకోవడం – సర్వసన్నద్ధంగా వున్నటువంటి రైతాంగానికి గత 2, 3 సంవత్సరాలుగా పంటలు పోయి తీవ్రమైన అతివృష్టి, అనావృష్టి ప్రకృతి వైపరీత్యాలవల్ల ఇబ్బందులు పడుతున్నటువంటి ఆ ప్రాంత ప్రజలు ఆ 10 గ్రామాలలో చెరువులు తెగిపోవడంవల్ల చాలా ఆందోళన చెందుతున్నారు. కలెక్టరు గారు చూసినారో యెవరు చూసినారో కాని వారు చెప్పేది యేమిటంటే యింకా రెయిన్ సీజన్ చాలా వుంది. శాశ్వతమైన యేర్పాట్లు చేయాలంటే యెన్నిసార్లు చేయాలి? యెన్నిసార్లు తెగిపోతాయో అనే నైరాశ్యం ప్రదర్శించడం, దానివల్ల రైతాంగానికి కొంత తృప్తి లేని పరిస్థితి కనపడుతోంది. కనుక దీనికి కొన్ని చిన్న రింగ్‌బళ్ళు ఏనా కట్టించి జాగ్రత్త చర్యలు తీసికోకపోతే అటు ముదుగూడెం చెరువు కాని కొక్కిరేణి చెరువు కాని ఇవన్నీ కూడా పెద్ద చెరువులు. డ్రాట్‌పోన్ యేరియాలలో వున్నటువంటి ప్రాంతం, యిది బాగా నికృష్టంగా వుంది దానికి మంత్రిగారు యేమి చెబుతారు? యిరిగేషన్ డిపార్టుమెంటు వారు చెప్పిన మాట ఇక్కడ చెబుతారా? అది 2,000 ఎకరాలకు సమస్య డ్రాట్‌ప్రోన్ యేరియాలో వున్నటువంటి ప్రాంతం కనుక ఒక వైపు చెరువులు నిండకుండా వుంటే, ఇటువంటి వైపరీత్యాలు వల్ల జరిగిన నష్టాన్ని యెట్లా పూరిస్తారో, చెబుతూ రైతాంగానికి సానుభూతిగా వుండే పద్ధతిలో స్టేట్‌మెంట్ యిప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ కె.ఇ. కృష్ణమూర్తి :— తిరుమలాయపాలెం, ఖమ్మం మండలాల్లో 1985 ఆగస్టు 12, 13 తేదీలలో భారీ వర్షాలు కురిసినాయి. 13-8-1985 ఉదయం 8 గంటల వరకు నమోదయిన వివరాలను బట్టి పాలేరులో 78 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 33 మిల్లీ మీటర్లు 14-8-85 ఉదయం 8 గంటలవరకు నమోదయిన వివరాలనుబట్టి పాలేరులో 142 మిల్లీమీటర్లు, ఖమ్మంలో 70 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది. ఈ భారీ వర్షం మూలంగా తిరుమలాయ మండలంలోని చెరువులోనికి నీరు విపరీతంగా వచ్చింది. తెల్లవారు

చెరువు నిండి గట్టుపై నీరు ప్రవహించడం మొదలయిన వెంటనే రైతులు చెరువులు గట్టు తెగిపోకుండా వుండడానికి కుడి వైపు గట్టు తెగకొట్టినారు. ఈ నీరు ఎక్కువగా పోవడం వల్ల కొక్కిరేణి చెరువు ఆరగాని ప్రాంతంలో వర్షాలు అధికంగా పడడంవల్ల ఆ చెరువు పొంగిపొర్లి గట్టు మధ్యన గండి పడింది. కొండాపూరు గ్రామము వద్ద పెద్ద చెరువులోకి నీరు అధికంగా వచ్చి పెద్ద గండి పడింది. దీనితో బెల్లంపాడు గ్రామంలో నల్ల చెరువుకు, నేలకొండపల్లి గ్రామంలోని బాలసముద్రం చెరువుకు గండ్లు పడి భారీ నష్టం వచ్చింది. రింగ్ గట్టు నిర్మించి పంటలు కాపాడడానికి చర్యలు తీసుకుంటున్నారు. వర్షాకాలం ముగిసిన వెంటనే గండిని శాశ్వతంగా పూడ్చే పని చేపట్టడం జరుగుతుంది. గండ్లు పడిన నాలుగు చెరువులు వివరాలు యీ క్రింది విధంగా వున్నాయి. నల్లతోపుల చెరువు, కొక్కిరేణి గ్రామము, తిరుమలాయ మండలంలో రెండు చెరువులు కలిసి వున్నాయి. వీటిని నిల్వచేసి 30 ఎకరాలలో నాట్లు వేసిన పంటను రక్షించడానికి యీ రెండు చెరువులు మధ్య అడ్డకట్టు నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది. పునర్నిర్మాణం ఖర్చు రూ. 1.40 లక్షలు, రింగ్ గట్టు ఖర్చు రూ. .20 లక్షలు. ఇది తాత్కాలికము అయిన యేర్పాటు. స్థిరీకరించిన ఆయకట్టు 318 ఎకరములు. నాట్లు వేసిన విస్తీర్ణం 30 ఎకరములు. పెద్ద చెరువు కొండాపూరు గ్రామము, ఖమ్మం మండలం గట్టుకు నల్లచెరువు, తల్లంపాడు గ్రామము, ఖమ్మం మండలం ఎడమ వైపు గట్టుకు మూడు చోట్ల గండ్లు పడినాయి. వర్షాకాలం ముగిసిన తరువాత ఆ గండ్లను పూడ్చాలని ప్రతిపాదించడం జరిగింది. పునర్నిర్మాణం ఖర్చు రూ. 1.80 లక్షలు స్థిరీకరించిన ఆయకట్టు 238 ఎకరాలు, బాలసముద్రం, నేలకొండపల్లి గ్రామము కట్టకు 130 అడుగుల మేరకు గండి పడింది. నాట్లు వేసిన 300 ఎకరాలలోను పంటను రక్షించడానికి రింగ్ గట్లు యేర్పాటు చేయడం జరిగింది. పునర్నిర్మాణం ఖర్చు రూ. 1.50 లక్షలు, తాత్కాలిక యేర్పాటు ఖర్చు 0.20 లక్షలు, స్థిరీకరించిన ఆయకట్టు 600 ఎకరములు. సభ్యులు చెప్పిన ప్రకారం రైతులు నష్టపోయారు. విపరీతమైన నష్టము జరిగింది. జిల్లా పరిషత్ చెరువు తెగడం చెయిన్ యాక్షన్‌గా మిగతా నాలుగు చెరువులు తెగడం జరిగింది. అవి ఓల్డు టాంక్సు. విపరీతమైన వర్షాలు పడడం వలన నష్టము జరిగింది. సభ్యులు కోరిన ప్రకారం రింగు గట్టులు యేర్పాటు చేయడం జరిగింది. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారు ఆ పనిలో పూర్తిగా నిమగ్నులై యున్నారు. వర్షాలు లేని సీజనులో పర్మినెంట్ బేసిస్ మీద పనులు తీసుకోవడానికి ప్రపోజలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమము చేపట్టడము జరుగుతుంది.

10-30 a.m.

re : Demands of Journalists and implementation of Palekar Award.

re : Demands of Journalists and implementation of Palekar Award.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూల్) :— జర్నలిస్టుల సమస్య ఉత్పన్న మైనప్పుడు ఇక్కడ సమాధానం చెప్పడానికి ముఖ్యమంత్రిగారు ఈ సభలో లేరు ప్రస్తుతం. నిన్నటి రోజున జరిగిన జర్నలిస్టుల ఊరేగింపు వివిధ జిల్లాల నుంచి ఎచ్చినటువంటి ప్రతినిధులతో అసెంబ్లీ భవనం దగ్గరకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు వారిని లడ్రస్ చేయడానికి ఒప్పుకోలేదు. ఈ రోజున ఆ విషయం ఈ హౌస్‌లో ప్రస్తుతం ప్రస్తావనకు వచ్చినప్పుడు ఇంతవరకు ఉన్నటువంటి ముఖ్యమంత్రి గారు ఇప్పుడే ఈ సబ్జక్టు ప్రస్తావనకు రాగానే వారు సభలో లేకుండా పోవడం అనేది చూస్తే జర్నలిస్టులపై వారికి ఎంత గౌరవము వుందో మనం ఆలోచించవలసి వుంది. దీనిని మనం అంతా గమనించాలి. పాలేకర్ రెకమెండు చేసిన డిమాండ్సును ప్రభుత్వాన్ని ఇంప్లిమెంట్ చేయమని వారు అడుగుతున్నారు. మఫిసిల్సు జిల్లాలకు కూడా వారు కమిటీలు యేర్పాటు చేయమని కోరినారు. బస్సు పాసులు కావాలని కోరినారు. పోలీసు జులుం యెక్కువగా వుందని పోలీసు ఆఫీసర్సు కమిటీలలో జర్నలిస్టులను కూడా భాగస్వాములుగా చేసి వారిని కూడా ఇంక్లూడ్ చేయాలి. ఎందుకంటే జర్నలిస్టులపై పోలీసులు అత్యాచారాలు చేయడం, వారి కెమెరాలు లాగుకొనడం, ప్రభుత్వానికి అనుకూలంగా వ్రాయకపోతే వారి మీద వీరు దౌర్జన్యము చేయడంలాంటి కృత్యాలు వీరిపై చేస్తూ వుండడము వలన వీటిని అరికట్టడం కోసము సీనియరు పోలీసు అధికారులతో జర్నలిస్టులను కూడా కలుపుకుని కమిటీ యేర్పాటు చేయమని అడుగుతున్నారు. కార్మికులకు, యాజమాన్యానికి తగాదాలు వచ్చినప్పుడు త్రైపాక్షిక కమిటీలు ద్వారా వీటిని పరిష్కరించేటట్లు చూడాలని కోరారు. జిల్లా స్థాయిలలో కూడా జిల్లా కమిటీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జర్నలిస్టులకు స్టాట్యుటరీ రిన్స్ క్రియేట్ చేస్తే బాగుంటుంది. ఓల్డు జర్నలిస్టుల విషయము కూడా ఆలోచించాలి. వారు ప్రభుత్వమునకు ఎంతో సేవ చేశారు కాబట్టి వారిని కూడా పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం వుంది. జిల్లాలలో కంట్రిబ్యూషను అని ఏదో తక్కువ అమౌంటు యిస్తున్నారు, అది చాలదు. 400 రూపాయలు నెలకు కావాలని డిమాండు వారు చేస్తున్నారు. వారు ముఖ్యమైన, న్యాయమైన కోరికలను కోరుతున్నారు. ముఖ్యమంత్రిగారికి జర్నలిస్టులు రిప్రజంటేషన్ ఇచ్చినప్పుడు ఐ.ఏ.యస్. ఆఫీసర్సుకు గాని, యం.యల్.ఏస్ కు గాని, జర్నలిస్టులకు గాని ఇంచ్ ఆఫ్ ల్యాండ్ ఇవ్వరని చెప్పారు. అంటే ముఖ్యమంత్రిగారికి, వారి కుటుంబ సభ్యులకే సిటీలో సైటు వుండాలి, మరొకరికి ఎవరికి ఇవ్వకూడదని అర్థము అవుతూంది దీనిని బట్టి. రామారావుగారి ప్రభుత్వానికి ఇచ్చినంత ప్రచారం మరే ప్రభుత్వానికి ఇంతవరకు జర్నలిస్టులు ఇవ్వలేదు. వారికి ఘనమైన గౌరవం ఇచ్చారు, కాబట్టి ఈ సింపుల్ డిమాండ్సు ఒప్పుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్ :— దీని మీద చాలా మంది సభ్యులు శ్రీ విఠల్ రెడ్డి, శ్రీ జయరామ్, రాఘవరెడ్డిగారు, రామకిషన్‌రావుగారు, ఓంకార్‌గారు, శ్రీ సిహెచ్. విద్యాసాగరు, డా॥ వై. యస్. రాజశేఖరరెడ్డి, శ్రీ ఆర్. చంగారెడ్డి, శ్రీ దివాకరరెడ్డి, డా॥ యం. వి. మైసూరారెడ్డి, శ్రీ బద్దం బాల్‌రెడ్డి, శ్రీ వి. శ్రీరాములు, శ్రీ యస్. ఇంద్రసేనారెడ్డి, ఈ విధంగా మొత్తం 21 మంది సభ్యులు సంతకము చేశారు. పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడితే బాగుంటుంది. 21 మంది మాట్లాడాలంటే చాలా సమయం పడుతుంది. సభ్యులను సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— నేను కూడా దాని మీద సంతకము చేశాను. నాకు మాట్లాడడానికి అవకాశం యివ్వాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— నేను తరువాత తమరికి అవకాశం ఇస్తాను. విద్యాసాగరు గారు మాట్లాడండి.

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి :— నాకు చాన్సు ఇవ్వకుండా—

చైర్మన్ :— నాకు ఆ అధికారం వుంది. ఎవరినైనా పిలిచే హక్కు నాకు వుంది కదా.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— దీనికి ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వవలసి వుంది. వారు యీ ఇస్యూ ప్రస్తావనకు వచ్చినపుడు సభలో లేరు. ముఖ్యమంత్రి గారిని రప్పించి వారిచేత దీనికి జవాబు ఇప్పిస్తే బాగుంటుందని నేను మొట్టమొదటగా మనవి చేసుకుంటున్నాను. జర్నలిజం భారతదేశములో ప్రజాస్వామిక పాత్ర వహిస్తూనే వస్తున్నది. భారతదేశ పోరాటములోనే కాకుండా, భారతదేశానికి స్వతంత్ర్యము వచ్చిన తరువాత కూడా కాంగ్రెసు పార్టీ రెండుగా విడిపోయినప్పుడు శ్రీమతి ఇందిరా గాంధి ప్రధానమంత్రిగా వున్నప్పుడు యీ దేశానికి అధ్యక్ష పదవికి శ్రీ వరాహగిరి వెంకటగిరిగారి పేరు ప్రతిపాదించినప్పుడు జర్నలిజం పోరాటం గణనీయంగా సాగింది. దేశంలో సిండికేట్, ఇండికేట్ అని పార్టీలు యేర్పడినప్పుడు భారతదేశంలో జరిగిన సంఘటనలు మనం మరచిపోలేము. మన రాష్ట్రములో తెలుగుదేశం పార్టీ అధికారము లోనికి వచ్చిన తరువాత అప్రజాస్వామిక పద్ధతులలో ప్రభుత్వాన్ని వెన్నుపోటు పొడిచిన తరుణంలో జర్నలిస్టులు ఎన్నుకోబడినటువంటి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి, యన్.టి. రామారావుగారికి వారు యిచ్చిన ప్రచారం వలన, పల్లె పల్లెలకు వారు వార్తలు పంపడము మూలముగా మరల ప్రజాస్వామిక పద్ధతులలో తెలుగుదేశం ప్రభుత్వము రాగలిగింది అని చెప్పడములో నేను వెనుకాడడం లేదు. అటువంటి యీ పాత్రను ముఖ్యమంత్రిగారు విస్మరించినారు. వారు ఎన్నో సారులు ప్రత్యక్షంగా,

పరోక్షంగా కోరినప్పటికి కూడా, వాళ్ళు పల్లెటూళ్ళ నుండి, తాలూకాల నుండి ఎంతో దూరం నుండి ఎన్నో ప్రయాసలకులోనై ఇక్కడకు వస్తే, ముఖ్యమంత్రిగారు కనీసం వారిని ఆడ్రసు చేయమని కోరినా కూడా అనుమతించకుండా, ఇండ్లు కట్టుకోడానికి స్థలం ఇవ్వాలని కోరినప్పుడు వారు మాట్లాడిన మాటలు చాలా బాధాకరంగా వున్నాయి. ఇండ్ల స్థలం విషయం మాట్లాడినపుడు మీరు ఓరువాత జర్నలిజంలో వుంటారో లేదో అనేది చాలా దారుణంగా వుంది. ఇది సమంజసం కాదు. జర్నలిస్టులు కోరిన కోరికలు చాలా స్వల్పమైనవి. పాలేకర్ అవార్డు దానిని ప్రభుత్వము ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేయవచ్చు. ప్రెస్ సంస్థలన్నీ ప్రభుత్వ అధీనములో వుంటాయి. ప్రభుత్వము తలచుకుంటే జర్నలిస్టు యొక్క డిమాండ్సును ఇంప్లిమెంటు చేయగలుగుతారు. వారి చేతిలో పని. బస్సు ఫేర్స్, హౌస్ సైట్స్ వారిచేతితో వున్నాయి. జిల్లా స్థాయిలో కలెక్టరు, తాలూకా స్థాయిలో తహసిల్దారు గాని వాళ్ళకు ఇండ్ల స్థలాలు కేటాయించవచ్చు. ఎంతో మందికి ఇండ్ల స్థలాలను అసైన్ చేస్తున్నారు. పోయిన ప్రభుత్వములో భూములున్న వారికి, ఇండ్లు వున్నవారికి ల్యాండు అసైన్ చేశారు. జర్నలిజం పాసైపోయి, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించుట కొరకు ఎంతో పాత్ర వహిస్తున్న యీ తరుణంలో చిన్న ఇల్లు కట్టుకోడానికి రెండు కుంటల స్థలం ఇవ్వటంలో ప్రభుత్వానికి నష్టమేమీ లేదు. ఆంధ్రప్రదేశ్ ప్రివెన్సన్ ఆఫ్ డేంజరస్ యాక్టివిటీస్ ఆఫ్ కమ్యునల్ అపెండర్స్ యాక్ట్ 1984లో వచ్చింది. అందులోని సెక్షన్ 17 (1) ప్రెస్ వారికి చాలా ఆటంకంగా వుంది. దానిని గురించి 8 నెలల క్రితం నేనొక క్వశ్చన్ వేశాను. దానిని సాధారణ ప్రశ్నగా వేశారు. దాని సంగతి ఇంతవరకు తెలియదు. క్లాజు 17 (1)లో ప్రభుత్వము నకు ఎలాంటి వారంట్ చర్యలు లేకుండా ప్రెస్‌ను క్లోజ్ చేసే అధికారం వుంది. దీనిని వెంటనే రిపీల్ చేయటానికి ప్రభుత్వము సత్వర చర్యలు గైకొనవలెనని కోరుతున్నాను. ఈ సెక్షన్ ప్రకారం ప్రభుత్వము యే ప్రెస్సు మీదనైనా అభియోగము మోపవచ్చు. నా మీద మోపిన అభియోగము తప్పు అని యే ప్రెస్సు యజమానియైనా ప్రభుత్వాన్ని అడిగితే అలాంటి పొరపాటు చేయలేదని దాన్ని నీవే రుజువు చేసుకొమ్మని అన్నట్లుగా యాక్టులో వుంది. అందువల్ల సెక్షన్ 17 (1) రిపీల్ చేయవలసిన అవసరం వుంది. జర్నలిస్టు ఇక్కడకు ప్రొసెషన్‌గా వచ్చినపుడు వారిని ఆడ్రసు చేయకుండా ముఖ్యమంత్రిగారు తిరస్కరించడం బాధాకరంగా వుంది. స్వల్పమైన యీ డిమాండ్సును పరిశీలన చేస్తామని, ఏవయితే అత్యవసరమని అనుకుంటున్నారో వాటిని అమలు చేసే అధికారము ముఖ్యమంత్రి గారికి వుంది. వాళ్ళు 18వ తేదీన బాయికాట్ చేస్తామని అంటున్నారు. అది జరగకుండా వారిని పిలిపించి, వారు జరిపే బాయికాట్‌ను వారిస్తారని సవినయంగా మనవి చేస్తున్నాను.

(శ్రీ సి. విరల్ రెడ్డి :— అధ్యక్షా, నిన్న ప్రశ్నల సమయంలో పత్రికా ప్రతినిధులు వాకౌట్ చేయడం, తరువాత అదే రోజున వాళ్ళు పెద్దెత్తున బ్రహ్మాండమైన ప్రదర్శనలుచేసి, ముఖ్యమంత్రిగారికి వారికోరికల గురించి మెమొరాండమును సమర్పించారు. వారియొక్క న్యాయమైన కోరికలను ఎంతో కాలం నుండి వుంటున్నవి, గత ప్రభుత్వం ముందు పెట్టారు, యీ ప్రభుత్వము ముందు కూడా పెట్టారు. వారు పది డిమాండ్లను పెట్టారు. అందులో ప్రధానమైనది జిల్లా స్థాయిలో పని చేస్తున్న పత్రికా ప్రతినిధులు పాలేకర్ అవార్డును అమలు చేయాలని, హౌస్ సైట్స్, బస్సు పాసులు ఇవ్వాలని, సెక్షన్ 17 (1) తొలగించాలని, త్రైపాక్షిక కమిటీని వేయాలని, జిల్లా స్థాయిలో పోలీసు వారితో ఒక ఉన్నాధికార కమిటీనివేసి అందులో వారికి ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరినారు. న్యాయమైన వారి కోరికలలో ముఖ్యమంత్రిగారు కొన్నిటికి వాగ్దానము చేశారు. ఇతర సౌకర్యాలు కల్పించడానికి కూడా వాగ్దానము చేశారు. అయితే వాగ్దానము చేసినట్లుగా అమలు జరుగడం లేదు. అందువల్ల వారి న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరము చేయవలసిన దాధ్యత వుంది. వాళ్ళు స్వేచ్ఛగా వుంటేనే, వారికి అన్ని సౌకర్యాలు వుంటేనే మన రాష్ట్రములో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకొని, గ్రామీణ ప్రాంతాలలో జరుగుచున్న అవినీతిని ప్రజల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తెచ్చే అవకాశం కల్పించిన వారమవుతాము. అలాగే ఇతర అభివృద్ధి కార్యక్రమాలు, ఇవన్నియూ పత్రికలపైన ఆధారపడి వుంటాయి. పత్రికలు ప్రధానమైనవి. మనకిది ఒక సంస్థ లాంటిది. పత్రికా ప్రతినిధులపై పోలీసు దౌర్జన్యాలు జరిగాయి. ఇవన్నీ దృష్టిలో వుంచుకొని, అన్ని విషయాలు గమనించి వెంటనే వాటిని పరిష్కరించి, మన రాష్ట్రములో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవలసిన అవసరముందని మీద్వారా మనవి చేస్తున్నాను. మాకు ప్రభుత్వం మీద విశ్వాసం వుంది. దీనిపై ప్రభుత్వము యీ సభలోనే స్టేట్ మెంట్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

(శ్రీ ఎం. రామకృష్ణారావు :— అధ్యక్షా, ఈనాడు ప్రజాస్వామ్య యుగంలో ప్రయాణం చేస్తున్నాము. ప్రజాస్వామ్య పునుగడ సక్రమంగా సాగాలంటే జర్నలిజం చాలా ముఖ్యమైనది. వాళ్ళు సక్రమంగా పని చేయాలంటే, స్వేచ్ఛగా పని చేయాలంటే వారి కవీస హక్కులను అంగీకరించడం అవసరం. వారికి అన్ని సౌకర్యాలుంటేనే, వాళ్ళు యేదయినా ఆలోచించాలన్నా మెంటల్ ట్రబుల్ లేకుండా పీస్‌ఫుల్‌గా ప్రశాంతంగా ఆలోచించే దానికి అవకాశముంటుంది. దేశములో వున్న పరిస్థితులను, విదేశాలలో వున్న పరిస్థితులను, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నడిచేవాటిని ప్రజల దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడానికి అవకాశముంటుంది. నిన్న ప్రశ్నల సమయంలో పత్రికలవారు వాకౌట్ చేసిన విషయం చూస్తే, వారు బాయ్‌కాట్ చేస్తారని వాళు తెలిసివుంటే వారి కోరికలు విని అందులో న్యాయమైన కోరికలు అంగీకరిస్తామని

ముఖ్యమంత్రిగారు చేసిన ప్రకటనలో వుండె. అయినప్పటికి వారి ప్రతినిధివర్గం వారిని కలిసినపుడు వారికిచ్చిన హామీలు యేమిటో హౌస్ ముందు ప్రకటించాలి. వాస్తవంగా వారి యొక్క ప్రతినిధి వర్గంతోటి కలుసుకోవడమే కాకుండా వారి ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం ఏ విధంగా పూనుకుంటుందో వారికి హామీ ఇవ్వవలసి వుండె. వాళంతా అనేక ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చారు. ముఖ్యమంత్రిగారిని కలసి వారితో ఉమకు వున్న ఇబ్బందులను అన్నిటినీ చెప్పుకొని స్వయంగా వారి దగ్గరనుంచి హామీలను పొందాలని ప్రయత్నం చేశారు. అట్లా హామీ ఇవ్వడానికి వారి దగ్గరకు పోవడానికి నిరాకరించడం చాలా విచారకరం. వారు ముఖ్యంగా పాలేకర్ అవార్డును అంగీకరించాలని ఇళ్ళ స్థలాలు, వారు బస్సులో తిరగడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నారు. జర్నలిస్టులు యే ప్రాంతాలకైనా బస్సులో తిరగడానికి అవకాశం వుండాల్సిన అవసరం వుంది. వారికి వున్న కోరికలు ఆంగీకరించి వారు రేపు 13వ తేదీన వారు చేస్తామంటున్న బాయ్‌కాట్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నించాలి. నిన్న జరిగిన బాయ్‌కాట్ అంటే ముఖ్యమంత్రి గారికి తెలియకుండా జరిగింది అన్నారు. ఇది తెలిసి జరగటోతోంది. కాబట్టి ఈ బాయ్‌కాట్‌ను జరగకుండా చేయడానికి ముఖ్యమంత్రి గారు సహాయపడాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, అందరికీ తెలిసిన విషయమే. 1984 ఆగస్టు 16వ తారీకునాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలచే ఎన్నుకోబడిన (శ్రీ ఎన్.టి. రామారావుగారి గవర్నమెంటును తీసివేసి ప్రజాస్వామం ఖూనీ చేయబడినటువంటి సందర్భంలో రాష్ట్రంలోని యావన్మంది ప్రజలు, పైగా కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అన్నీ కూడా కలిసి ఒక బ్రహ్మాండమైనటువంటి ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమాన్ని సాగించింది. అందులో అఖిలపక్ష కమిటీలో ఒక భాగంగా వున్నటువంటి మేము కూడా మా శక్తి వంచన లేకుండా పాల్గొన్నాము. ప్రజలు, అఖిలపక్ష కమిటీలు సాగించినటువంటి ఉద్యమాన్ని పత్రికలు అద్దము పట్టినట్లుగా పెట్టి ప్రజాభిప్రాయాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణకు అనుకూలంగా మరల్చడంలో చాలా పెద్ద పాత్రను వహించాయి. ఆ పాత్రను గుర్తించే ఆ తరువాత ఆ ప్రజాస్వామ్య విజయం జరిగిన సందర్భములో అన్ని పార్టీల వారము కూడా మా నివాళులు అర్పించి ధన్యవాదాలు తెలియజేశాము. అలాంటి మహత్తరమైనటువంటి పాత్ర నిర్వహించిన ఈ పత్రికా ప్రపంచంలో ఈనాడు ఒక కొత్త సమస్యను మనం చూస్తూ వున్నాము. వర్కింగు జర్నలిస్టులు తమ సమస్యలు పరిష్కరించమని వస్తున్నారు. అటువంటప్పుడు ప్రభుత్వము ఏ దృష్టి వహించాలి అనేది ఒక ముఖ్యమైన సమస్య. ఏదో రాజకీయ పార్టీలు నిర్వహిస్తున్న కొన్ని పత్రికలు మినహాయిస్తే మిగిలిన ప్రధానమైన దినపత్రికలు గాని లేక సచిత్ర వార

పత్రికలుగాని ఇతర మాగ్జినులుగాని గుత్తాధిపతుల చేతులలోవున్నవి. ఈ గుత్తపెట్టుబడిదారులు రకరకాల ఎడ్వర్టైజుమెంటుల ద్వారా కోట్లాది లాభాలు గడిస్తూవున్నారు. అందులో పని చేస్తున్నటువంటి ఈ జర్నలిస్టుల పొట్టను కొడుతూ వున్నారు. అలాంటి పరిస్థితులలో జర్నలిస్టులను కార్మికవర్గంలో ఒక భాగముగా పరిగణించాల్సి వుంటుంది. ఈ కార్మికవర్గం తమ హక్కులను తెలుసుకున్నప్పుడు ప్రభుత్వం కార్మికవర్గ దృష్టిని అనుసరిస్తుందా లేక పెట్టుబడిదారీ వర్గానికి అనుగుణంగా అనుసరిస్తుందా అనేది కీలకమైన ప్రశ్న. ఇక్కడ వారు కోరుతున్న కోరికలు, అధ్యక్ష మీ అనుమతితో చదువుతున్నాను. పది కోరికలే వున్నాయి. ఎక్కువ లేవు :

1. Implementation of Palckar Wage Award in all newspaper and news agency offices, with special reference to moffussil correspondents irrespective of their designation;

2. Sanction of Rs. 400 as interim relief to all journalist and non-journalist employees;

3. Introduction of five-day week in newspaper industry;

4. Constitution of tripartite committee by the Labour Department to oversee the implementation of recommendations of the wage board and settle disputes between workmen and managements;

5. Repeal of Sec. 17 of the Andhra Pradesh Prevention of Dangerous activities of Communal Offenders Act, 1984;

6. Reconstitution of the State-level and district level accreditation committees;

7. Setting up of a permanent committee headed by a senior police official with representatives of Journalists' Union to enquire into the attacks on journalists;

8. Issue of bus passes as announced by the Chief Minister Sri N.T. Rama Rao on May 1, 1984;

9. Introduction of a pension scheme for journalists as in vogue in other States; and

10. Sanction of house sites to journalists in mofussil centres.

ఈ పది డిమాండులలో 8 డిమాండులు మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినవి. ఈ ఎనిమిదిలో ఐదు ముఖ్యమంత్రిగారు, గవర్నరుగారి యెదుటనే అంగీకరించినటువంటివి. ఈ డిమాండ్సులో కొన్ని స్టేట్ గవర్నమెంటు పరిధిలో వున్నటువంటి వాటిని మనం తప్పకుండా అమలు జరిపించవలసిన అవసరం వుంటుంది. వాస్తవానికి

నిన్న వారు రాష్ట్రి వ్యాపితముగా పెద్ద ప్రదర్శన తీసుకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారు అడ్రస్ చేసి వుంటే చాలా బాగుండేది. ముఖ్యమంత్రిగారు ఒక మీటింగుకి పోవడం, పోవకపోవడం అది వారి ప్రిరాగేటివ్. దానిని క్వశ్చన్ చేయడం లేదు. వారు ఇష్టముంటే పోవచ్చు, ఇష్టము లేకుండా పోకపోవచ్చు. కాని రెండు విష యాలలో వీరు దీనికి పోవలసిన ప్రాముఖ్యత వుండె. 1. ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో వాస్తవానికి ప్రజలందరు ఒక ఎత్తు, పత్రికలు ఒక ఎత్తుగా. వాళ్ళు తమ సమస్యలు తీసుకుని మన ముందుకి వచ్చారు. 2. పెట్టుబడిదారీ వర్గం కాదు. యీ రెండు కారణాల చేత ముఖ్యమంత్రిగారు పోయి వుండేట్లయితే చాలా బాగుండేది. ఆ రకంగా పోకపోవడం అనుచితమని నేను భావిస్తున్నాను. సరే జరిగింది. ఇప్పటికైనా సమస్య లిది కాదు. వీటిని పరిష్కరించుకోవచ్చు. లేకపోతే యే రకమైన ఫలితాలు వుంటాయో బాగా ఆలోచించుకోవాలి. వారి సంఖ్య చిన్నదే కావచ్చు. కాని క్వాలిటీ చాలా పెద్దది. క్వాంటిటీ తక్కువ. ప్రజలందరి సమస్యలకు, ప్రజాస్వామ్య పరి రక్షణకు సంబంధించినటువంటివి. పైగా పీకర్ సెక్షన్స్ కోసము మనము అనేక స్కీములు పెట్టాము. ఇళ్ళ స్థలాలు యిస్తే వాళ్ళు ఈ వేళ వుంటారు తరువాత పోతారు అంటే మరి యిప్పుడు యం.యల్.ఏ. లకు ఇళ్ళ స్థలాలు ఇస్తున్నాము. వారు అంతే కదా. ఈ వేళ వుండవచ్చు. తరువాత పోవచ్చు. యే ఉద్యోగంలో వుంటేనేమి, యే వృత్తిలో వుంటేనేమి. పీకర్ సెక్షన్స్. పీకర్ సెక్షన్స్ సదుపాయానికి మనం అనేక స్కీమ్ను పెట్టాము. అందులో ఒక భాగముగానే వీళ్ళను కూడా పరిగణించి వారికి ఇళ్ళ స్థలాలుగాని, మిగతావిగాని చూడవలసి వుంటుంది. అదే రకంగా వీరు పేర్కొన్న పది డిమాండులలో స్టేటుకి సంబంధించినవి 8 డిమాండులు. నేను ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేసేది యేమిటంటే ఆ డిమాండులను మీరు పూర్తిగా నెరవేర్చండి. దీనివల్ల మన ప్రభుత్వానికి పైనాన్షియల్ ఇన్వాల్వ్మెంటు ఇంత పెద్ద స్టేటులో చెప్పుకో తగ్గది యేమీ వుండదు. మనం సాగించే అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ఒక భాగంగానే దీనిని చూడవలసి వుంటుంది. దీని విషయంలో, ఈ పత్రికాధిపతులకు, ఈ రోజున రాష్ట్రంలోనే యిటువంటి పరిస్థితి యేర్పడుతూ వున్నది. స్వేచ్ఛగా వెళ్ళి వారు యెక్కడయినా సమాచారం సేకరించాలి అంటే వీలు లేకుండా పోతున్నది. మనం చూస్తున్నాము. ఒక వైపున రాడికల్సు వాళ్ళు దాడులు, మరొక వైపున పోలీసుల దాడులు. ఈ దాడులు, వీటి అన్నిటిలో వాస్తవం యేమిటో తెలుసుకోడానికి పత్రికలు లేని రోజులలో చాలా యిబ్బంది వుంది. ఇదివరకే అంతా ప్రశాంతంగా వున్నది అనుకున్నటువంటి రోజులలోనే మన జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో వాస్తవాన్ని సేకరించడానికి పోయి అనేక అవస్థలు పడ్డారు. లాటీ దెబ్బలు తిన్నారు. కెమెరాలు పోగొట్టుకున్నారు. అనేక రకాల అవస్థలు పడ్డారు. యింకా

రానున్న రోజులలో పోలీసు నిర్బంధం ఈ పత్రికా జర్నలిస్టుల మీద ఇంకా పెరిగే ప్రమాదం వుంది. ప్రమాదకర సూచనలు మనకు కనబడుతూ వున్నాయి. కాబట్టి పత్రికల స్వేచ్ఛకి వాళ్ళ ప్రొటెక్షన్ రక్షణకి అన్ని తీరుల హామీ ఇవ్వవలసి వుంటుంది. దీనికిగాను వాళ్ళు కోరినట్లుగా ఒక సీనియరు పోలీసు అధికారిని వాళ్ళ రిప్రజంటేటివ్స్‌ని కూడా అందులో పెట్టి ఒక కమిటీ కనుక వున్నట్లయితే అప్పటికప్పుడే అజమాయిషీ చేసి ఇలాంటి యిబ్బందులు రాకుండా చూస్తాం. ముఖ్యంగా సెప్టెంబరు 13వ తారీకు నాడు రాష్ట్ర వ్యాపితంగా అన్ని పబ్లిక్ సెక్టర్లను, ప్రభుత్వ రంగాన్ని బాయ్‌కాట్ చేస్తూ వాళ్ళు ఒక ప్రొటెస్టును తెల్పడానికి నిర్ణయం తీసుకున్నారు. నిన్న వచ్చింది-సమస్యను పరిష్కరం చేసుకుని ఇళ్ళకు సుఖంగా పోదామని అనుకున్నారు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత వ్యవహారం చూసి మరొక కొత్త రూపానికి, పోరాట రూపానికి నిర్ణయం చేసుకుపోవలసి వచ్చింది. ఇలాంటి పరిస్థితికి రాకుండా వుండవలసింది, యేమైనా నేను ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకించి మనవి చేసేది యేమిటి అంటే వాళ్ళ యొక్క డిమాండ్సులో యేదో అతిశయోక్తులతోను లేదా అతి ఆశతోను కూడుకున్నటువంటివి కావు. మన శక్తికి మించినవి కూడా కావు. కనుక వాటిని అమలు జరిపించమని వాళ్ళ యొక్క పోరాటానికి మా యం.సి.పి.ఐ. తరపున పూర్తి సుద్ధతును ప్రకటిస్తూ ముఖ్యమంత్రిగారు హౌస్‌లో వున్నందుకు నేను సంతోషాన్ని వ్యక్తపరుస్తూ వారు తప్పని సరిగా అనుకూలమైన స్టేట్‌మెంట్ ఇచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

11-00 a.m. శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య వారధి పాత్రికేయులు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికీ, ప్రభుత్వ పరమయిన కార్యక్రమాలను ప్రజలదాకా తీసుకు వెళ్ళడానికీ మహోన్నతమైన పాత్ర వహించే పాత్రికేయుల సమస్యలను పరిష్కరించక పోవడం దురదృష్టకరమైన విషయము. అది చాలా చిన్న విషయంగా ఇక్కడ చెప్పడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వ పరంగా పైనాన్షియల్ కమిట్‌మెంట్ కూడా చాలా తక్కువగా వుంటాయి. ప్రభుత్వం పత్రికల యజమానులను వంచి పాత్రికేయులకు సహాయపడే విధంగా వ్యవహరించవలసిన అవసరం వుంది. ముఖ్యంగా చెప్పాలంటే జిల్లాల లోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ పనిచేస్తున్న వర్కింగు జర్నలిస్టులకు పాలేకర్ అవార్డును అమలుచేయించ వలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో వుంది. జర్నలిస్టులు, నాన్-జర్నలిస్టు లందరికీ నెలకు 400 రూపాయల చొప్పున తాత్కాలిక భృతిని మంజూరు చేయించవలసిన అవసరం వుంది. ప్రభుత్వోద్యోగుల మాదిరిగానే వారికి కూడా వారానికి ఐదు రోజుల పని దినాలు వుండేటట్టు చేయవలసిన అవసరం వుంది. అలాగే వేతన సంఘం సిఫారసులను ఖచ్చితంగా అమలు చేయడం కోసం కార్మిక శాఖ

తరపున ఒక సంఘాన్ని యేర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఇకపోతే మత పరమైన నేర నిరోధక చట్టంలోని 17వ సెక్షన్‌ను తొలగించాల్సిందిగా వారు డిమాండు చేయడం జరిగింది. అదే విధంగా పాత్రికేయులకు గుర్తింపు కార్డులను యివ్వాలని, బస్సు పాస్ సౌకర్యం కలుగజేయాలనీ కోరుతున్నారు. ఒక విధంగా పాత్రికేయులు కూడా కార్మికులే కాబట్టి, వారు జీత భత్యాలపై ఆధారపడి సంఘానికి సేవ చేస్తున్నారు కాబట్టి వారికి కూడా కార్మికులకు కలుగజేసే సదుపాయాలను కలుగజేయాలి. పట్టణాల లోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ తమకు ఇళ్ళ స్థలాలను కేటాయించవలసిందిగా కూడా వారు డిమాండు చేస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారం పోరాటానికి దారి తీయకముందే, వారు తమ సమస్యలను ప్రజల ముందు పెట్టక ముందే ప్రభుత్వం ముందుకు వచ్చి పత్రికా యజమానులనూ, పాత్రికేయుల సంఘాల వారినీ పిలిచి చర్చించి సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా పాత్రికేయుల మీద జరుగుతున్న అత్యాచారాలను అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. ఈ సందర్భంగా ఒక పాత్రికేయుడికి సంబంధించిన విషయం సభ ముందు వుంచదలచుకొన్నాను. అదేమిటంటే - ఒక పత్రికా ప్రతినిధి 1985 జనవరిలో తన వెహికల్‌ను పోలీసు కంట్రోలు రూమ్ ముందు వుంచి లోపలికి వెళ్ళి పోలీసు అధికారులతో మాట్లాడి వచ్చేలోగా అదిమాయమైంది. అతను కంప్లెయింట్ ఇచ్చినప్పటికీ ఇంతవరకూ ఏ చర్యా తీసుకోలేదు. కాబట్టి ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి డిపార్టుమెంట్ పరంగా అతనికి నష్ట పరిహారం ఇప్పించవలసిందిగా కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్ష, పాలేకర్ వేజ్ అవార్డు అనేది 1980లో అంటే 12 సంవత్సరాల తరువాత యిచ్చారు. దానిని ఇంప్లిమెంట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. పాలేకర్ అవార్డు వచ్చి ఆరు సంవత్సరాలు దాటిపోయినప్పటికీ దాని ఇంప్లిమెంటేషన్ మాత్రం జీరోగానే వుందని మనవి చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఏ పత్రికా యజమాని కూడా యీ అవార్డును పూర్తిగా అమలుచేయలేదు. అదే విధంగా వుల్‌టైమర్సుకు ఇచ్చే జీతాలలో మూడవ వంతు మఫిసిల్ ఏరియాలలో అంటే జిల్లాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ పనిచేసే పత్రికా విలేఖరులకు ఇవ్వాలని చెప్పారు. కాని ఇంతవరకు ఎక్కడా, ఎవరికీ కూడా ఆ విధంగా ఇచ్చిన సందర్భం లేదు. ఒకవేళ ఆ రకంగా జీతాలు చెల్లించిన విషయం మంత్రిగారి దృష్టికి వచ్చినట్లయితే దానిని మా ముందు వుంచవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే ఏ ఏ పత్రికా యాజమాన్యం క్రింద ఎంత మంది ఉద్యోగులు

వున్నారు. వారు యే కేడర్‌లో వున్నారన్న అంశాలు కూడా సభ దృష్టికి తీసుకువచ్చి నట్లయితే బాగుంటుంది. ఇది యెందుకు మనవి చేస్తున్నానంటే పాలేకర్ అవార్డులో స్టాఫర్, ప్రూఫ్‌రీడర్, ట్రెయినర్, పార్ట్-టైమర్ అని మొత్తం 5 రకాల పోస్టులు వుంటే ఆ పేర్లను మార్చి రకరకాలయిన కొత్తపదాలు పెట్టి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ యిస్తున్నారు. ఆ అపాయింట్‌మెంట్ లెటర్లను కూడా సక్రమంగా యివ్వడం లేదు. పాలేకర్ అవార్డులో పేర్కొన్న పేర్లతో అపాయింట్‌మెంట్ ఆర్డర్సు ఇచ్చి, పార్ట్ టైమర్సుకు, ఫుల్ టైమర్సుకు చెల్లిస్తున్న జీతాలలో మూడవ వంతు చెల్లిస్తున్న సంగతిని ఎక్కడైనా వుందేమో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇక రూ ఎంప్లాయీస్‌లో ఎంతమంది పార్ట్ టైమర్సు వున్నారో, ఎంతమంది ఫుల్ టైమర్సు వున్నారో కూడా చెప్పాలని మనవి చేస్తున్నాను. ఇకపోతే పత్రికా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి మేనేజ్‌మెంట్ వారు, లేబర్ డిపార్టుమెంట్ వారు, ఉద్యోగ సంఘాల వారు - ఈ ముగ్గురితో ఒక కమిటీని యేర్పాటు చేయాలని ఒకటిన్నర సంవత్సరం క్రితం నిర్ణయం జరిగినప్పటికీ ఇప్పటివరకూ అలాంటి కమిటీని యేర్పాటు చేయలేదు. ఆ కమిటీని యేర్పాటు చేయక పోవడానికి కారణం యేమిటి? ఆ కమిటీని యేర్పాటు చేయదలచుకొన్నారా లేదా? ఒకవేళ యేర్పాటు చేయదలచుకొంటే యెప్పుడు యేర్పాటు చేస్తారు? ఎప్పుడు కమిటీని యేర్పాటు చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఇకపోతే కొన్ని పత్రికలలో ఫుల్ టైమర్సుకు ఇంతవరకూ వేజ్ అవార్డు స్కేల్సు ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఆ పే స్కేల్సు ఇవ్వని యజమానుల మీద ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు 4వ వేజ్ కమిటీ ఏర్పాటయింది, అయినప్పటికీ మూడవ వేజ్ కమిటీ చేసిన సిఫారసులనే ఇంకా అమలుచేయడం లేదు. ఇప్పటికైనా వెంటనే ఆ సిఫారసులను అమలుచేయడానికి జర్నలిస్టులతో ఈ మినిస్ట్రీ ఫుల్ లెంగ్త్ మీటింగు యేర్పాటు చేయాలని కోరుతున్నాను. అలా చేసినప్పుడే ఒక పరిష్కార మార్గం లభిస్తుందని మనవి చేస్తున్నాను.

డాక్టర్ వై.యస్. రాజశేఖర్‌రెడ్డి (పులివెందుల) :— అధ్యక్ష, మన ప్రభుత్వ వ్యవస్థలో జుడిషియరీ, లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్ - ఈ మూడూ ఏ విధంగా చాలా ముఖ్యమైన పాత్రను వహిస్తున్నాయో అదే విధంగా ప్రెస్ కోర్సు కూడా అంతే ముఖ్యమైన పాత్ర వహిస్తోంది. ఈ రోజు మన రాష్ట్రంలో ప్రెస్ కోర్సు వారు రూల్సు ప్రకారం న్యాయంగా వారికి రావలసిన వాటిని ఇప్పించాలనే కోరుతున్నారు తప్ప వేరే యేమీ కాదు. పాలేకర్ అవార్డు రావడం అయితే చాలా కాలం క్రితమే వచ్చింది కాని ఇప్పటికీ యే పత్రికా యాజమాన్యం కూడా ఆ అవార్డును ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేయలేదు. పాలేకర్ అవార్డును సక్రమంగా అమలు చేయించడానికి పీలుగా మేనేజ్‌మెంట్ తరపునా, పాత్రికేయుల తరపునా, ప్రభుత్వం తరపునా వుండే రిప్రజంటే

టివ్స్‌తో ఒక కమిటీని యేర్పాటు చేయాలనీ, ఎక్కడ ఏ జర్నలిస్టులకు ఏ విధమైన ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ఈ కమిటీకి తగు విధమైన అధికారాలు ఇవ్వాలని కూడా వారు కోరుతున్నారు. ఇకపోతే ఈనాడు ఎక్కడ చూసినా పోలీసు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. అదే విధంగా ప్రెస్ వారిపై కూడా పోలీసు అత్యాచారాలు జరుగుతున్నాయి. యీ రోజు ఎక్కడైనా, ఎవరిపైనైనా పోలీసులు అత్యాచారం చేశారంటే, ఎవరినైనా పోలీసులు అన్యాయంగా నిర్భంధించారు లేక ఒక సోదరి పోలీసు కానిస్టేబుల్ చేయబడింది - అనే ఇలాంటి విషయాలు ప్రజలకూ, మాలాంటి వారికి గానీ తెలియాలంటే ప్రెస్ చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తోంది. చాలా అన్యాయము అవుతున్నది. సక్రమమైన పద్ధతిలో చూడాల్సిన బాధ్యత వుంది. మూడవది- యింకో చిన్న సహస్య, ఇళ్ళ స్థలాలు యేర్పాటు చేయాల్సిన అవసరం వుంది. ఇళ్ళ స్థలాలు గడచిన చాలా సంవత్సరాలలో చాలా చోట్ల చాలా రకాలయిన వారికి యేర్పాటు చేశారు. ఎన్.టి.ఓ. లకు శాసన సభ్యులకు, ప్రెస్ పని వారికి చాలా వరకు యిల్లులేని వారికి యిల్లు యిప్పించే బాధ్యత ప్రభుత్వానికి వుంది. ప్రతి ఒక్కరికి 400, 500గజాలు యివ్వవలసిన స్థలం హైదరాబాదు సిటీలో లేదనుకుంటే కనీసం ప్రెస్సు వారికి సంబంధించి హౌసింగు బోర్డుకు అయినా చెప్పి వీరికి సెపరేట్‌గా స్కీమ్ చేసి వారికి యిప్పించే కార్యక్రమం యేదైనా చేస్తే సబబుగా వుంటుంది. ముఖ్యమంత్రిగారు ఒక యించ్ స్థలం కూడా యివ్వను అని గట్టిగా అంటున్నారు. యిది ఎట్లా వుందంటే - కృష్ణ రాయబారంలో కృష్ణుడు పోయినపుడు దుర్యోధనుడు ఒక సూదిమొన పెట్టడానికి కావలసిన స్థలాన్నికూడా ఇవ్వను అన్నట్లుగా వుంది. * * * *
న్యాయంగా యివ్వవలసిన వారికి స్థలాలు యివ్వవలసిన అవసరం ఎంతైనా వుంది అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. ఈ సమస్యలు పరిష్కరించడానికి సక్రమంగా ప్రయత్నం చేయాలి. ప్రభుత్వం ప్రెస్టీజికి పోకూడదని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— మాకు జర్నలిస్టుల యెడల సానుభూతి వుంది. వారికి పత్రికా స్వాతంత్ర్యం కాపాడాలనే భావన ప్రభుత్వానికి, తెలుగుదేశం శాసన సభ్యులకు మాకు వుంది కాని శ్రీ రాజశేఖరరెడ్డి చెపుతూ వారికి భూమి యివ్వాలని అన్నారు. కాని ముఖ్యమంత్రిగారిపై వారు నిరాధారమైన ఆరోపణలు మాత్రం రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను. ఇదే కాదు ప్రతిసారి ఒక విధానాన్ని అవలంభిస్తున్నారు. సమస్యను తప్ప త్రోవ పట్టిస్తున్నారు. జర్నలిస్టుల విషయంలో మేము 329 యిచ్చాం. కాని మా పేర్లు లేవు. సమస్యలు సభ దృష్టికి తెచ్చే అవకాశం రాలేదు. కాని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ముఖ్యమంత్రిగారు

---

* * * * Expunged as ordered by the Chair.

పరిశీలిస్తున్నారు. ముఖ్యమంత్రిగారిపై నిందారోపణ చేయడం దాన్ని రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— దయచేసి కోఆపరేట్ చేయండి. నన్ను అర్థం చేసుకోండి. తొందరపడితే ఎలా?

Sri Vasantha Nageswara Rao :— Under Rule No. 304 - making a personal charge against a member should be deleted from the records అని వుంది అధ్యక్ష. దీనికి గౌరవ సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారిపై పర్సనల్ చార్జీ చేయడం జరిగింది. యిది సభా సంప్రదాయం కాదు. మర్యాద కాదు. దీన్ని రికార్డుల నుంచి తొలగించాలి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :— నిరాధారం అయితే, చార్జి బేస్‌లెస్ అయితే యెటువంటి శిక్షకు అయినా సిద్ధమేనని చెపుతున్నాను. మేము దీని గురించి క్వశ్చన్ చేస్తే రాలేదు.

చైర్మన్ :— నేను రికార్డు నుంచి తొలగిస్తున్నానండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :— మీకు, మీ ప్రభుత్వానికి సంబంధించి, యీ ప్రభుత్వం చేస్తున్న యాక్టివిటీస్‌కు అంతా యీ సభ వత్తాసు పలుకుతున్నట్లుగా అని పిస్తున్నది. దీనికి ప్రొసెస్సు తెలియజేస్తూ విరమించుకుంటున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— మన జర్నలిస్టుల యొక్క పరిస్థితి రాష్ట్రంలో యే విధంగా యేర్పడింది అంటే త్రిశంకు స్వర్గం మాదిరిగా తయారైంది. అక్కడ యాజమానులు జర్నలిస్టులను వేధిస్తున్నారు. ఇక్కడ ప్రభుత్వ పోలీసులు వేధిస్తున్నారు. అసలు బ్రతకలేక, చెప్పలేక, వ్రాయలేక, చూడలేక తమకు రాము బాధపడుతూ అనేక విధాలుగా యిబ్బందులకు గురి అవుతున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం - గవర్నరుగారి దగ్గర వచ్చినపుడు, స్వయంగా ఒప్పుకుని, ముఖ్యమంత్రిగారు స్వయంగా ఒప్పుకున్న విషయాలు అమలుచేయాలి. అందులో చాలా స్వల్పమైనవి. 1984 మే 1వ తేదీన ఒప్పుకున్నవి. మనం ఒక సంవత్సరం 4 నెలలు గడచినా అమలు చేయలేదు. జర్నలిస్టులకు అసలు ప్రభుత్వానికి యే విధమైన అభిప్రాయం వుందో ఒక్క ఉదాహరణతో అర్థం అవుతుంది. ఒక చిన్న విషయం పరిష్కరించలేకపోయారు. స్థలాలు గాని లేక పోతే వారు కోరుతున్నటువంటివి పెద్ద విషయాలు కావు. అయ్యా, త్రిపార్టీ కమిటీ వేయమన్నారు, గ్రీవెన్సెస్ లేబరు డిపార్టుమెంటు దగ్గర మాట్లాడుకునే అవకాశం కల్పించరు. అదికూడా వేయడానికి శక్తి కాలేదు. 5 డిమాండ్లు ఒప్పుకున్నారు.

ఇంప్లిమెంటు చేయడానికి యెందుకు జాప్యం జరుగుతున్నది? విషయం చెప్పాలని పత్తే ముఖ్యమంత్రిగారు వారికి అవకాశం యివ్వలేక, వారిని ఉద్దేశించి మాట్లాడదానికి ముఖ్య మంత్రిగారు తయారు కాలేదు. యాజమాన్యం అణగద్రొక్కుతున్నారు అక్కడ. యాజమాన్యం పాలేకర్ లవార్డును యెందుకు అమలుచేయడం లేదు. 1975-76లో ఎమర్జెన్సీ కాలంలో ఈ పత్రికలను అణగద్రొక్కితే, ఇందిరాగాంధిగారు ప్రవేశపెట్టిన కాళరాత్రి ఎమర్జెన్సీని అమలు జరిపారు. ఉదయం లేవగానే యే వార్త వింటామోనన్న పరిస్థితి వుండేది. యీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ 1984లో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ జర్నలిస్టులకు చూసింది, చేసింది చెప్పలేని పరిస్థితి యేర్పడింది. యీ ప్రభుత్వం జర్నలిస్టుల మీద పెట్టడం యేమిటి? వాళ్ళను యీ యొక్క సెక్షన్ 17/84 దాంట్లో యిమడ్చడం నిజంగా ప్రజాస్వామ్య విరుద్ధమైనది. ప్రజాతంత్రంలో, ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్న ఈ ప్రభుత్వం, పత్రికలు, ప్రజాస్వామ్యానికి మార్గమని ఆలోచించే ప్రభుత్వం, జర్నలిస్టులు యే మహాపాపం చేశారని యిపుడు వారిని ఎందుకు యిమిడ్చారని అడుగుతున్నాను. అధ్యక్షె, 11వ తేదీన ఏదో పత్రికల వారు అంతా రాష్ట్రి వ్యాప్తంగా మన ప్రజా కార్యక్రమాలు బాయ్‌కాట్ చేయాలని నిర్ణయం చేసింది. ప్రజా కార్యక్రమాలు బాయ్‌కాట్ చేసింది అంటే, ప్రజలకు వార్తలు రావు. ఇపుడు యాజమాన్యం నడపవచ్చు కాని వార్తలు అందించేటటువంటి ఈ జర్న లిస్టులు మీద పోలీసుల అరాచకత్వం ఏ విధంగా జరుగుతుందంటే, చెప్పడానికి వీలులేదు. మొన్న సభలో కూడా చెప్పడం జరిగింది. వహీద్ అనే జర్నలిస్టు - కరస్పాండెంటు అతని యొక్క స్కూటరును పోలీసుల కస్టడీలో పెడితే పోయిన పరిస్థితులు వున్నాయి. వారి తలిదండ్రులను వేధిస్తున్నారు. కరస్పాండెంట్లు ఫోటోలు ఓస్తుంటే డిటేన్ చేస్తున్నాడు. కెమెరాలు గుంజుకుంటున్నారు. యేమి ప్రజాస్వామ్యం? జర్నలిస్టులను యీ విధంగా వేధించడం న్యాయం కాదు. వారికి తగు రక్షణ, వారు కోరిన 10 డిమాండ్సు రాష్ట్రి ప్రభుత్వం వారి పరిధిలో వుండే డిమాండ్లను బేషరతుగా ఒప్పుకున్న ట్లుగా ముఖ్యమంత్రిగారు చెప్పవలసిందిగా మీ ద్వారా వారిని కోరుతున్నాను.

చైర్మన్ :— ముఖ్యమంత్రిగారిని స్టేట్‌మెంట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షె, గౌరవ సభ్యులు, వారు ఈనాడు ఇలా పత్రికల మీద అభిమానాన్ని వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికల వారు నిర్వహించే బాధ్యత యేమిటి? పూర్తిగా వివరించారు. ఆ ప్రజాస్వామ్య విధానంలో వారి మీద గౌరవం వున్న వ్యక్తిగా నేను ఈనాడు లెజిస్లేచర్, ఎగ్జిక్యూటివ్, జుడిషియరీ మూడు స్టేట్స్ అయితే, నాలుగవ స్టేట్‌గా పత్రికలవారిని గుర్తించడం నేను స్వయంగా చేస్తున్నానని మనవి చేస్తున్నాను. యికపోతే, నిన్న పత్రికల వారందరూ ఊరే

గింపుగా వస్తూ, మాకు వున్నటువంటి సమస్యల విషయంలో ముఖ్యమంత్రికి విజ్ఞాపన యిస్తాం అన్నారు.

వారి సమస్యలు ఏమిటో, వారికి వున్నటువంటి కోరికలు ఎమిటో నాకు పూర్తిగా తెలియవు. కాబట్టి వెంటనే వారి ప్రతినిధి వర్గాన్ని నేను రావలసిందిగా సగౌరవంగా ఆహ్వానించడం జరిగింది. వారి సమస్యలు మేముటో తెలుసుకొనుటకు, వాటిని పరిశీలించకుండా యే విధంగా, రాష్ట్ర వ్యాప్తంగా, నాలుగు మూలల నుండి వచ్చినటువంటి ఆ యొక్క జర్నలిస్టు సభ్యులకు యే విధంగా నేను ఉపన్యాసం యివ్వాలి? యేవిధంగా సమస్యలు తీర్చుతానని చెప్పాలి? అందుని ప్రతినిధి వర్గానికి చెప్పాను "మీరు యిచ్చినటువంటి సమస్యలు సగౌరవంగా పరిశీలించడం జరుగుతుంది. ప్రభుత్వ పరంగా న్యాయం జరుగుతుంది" అని నేను గౌరవ భావంతో మీకు చేయడం జరుగుతుందని నేను వారికి అట్యంత సహృదయపూర్వక పద్ధతిలో హామీ ఇవ్వడం జరిగిందని నేను మీకు తెలిపి చేస్తున్నాను ఈ సమస్యల విషయంలో ఆనాడు గౌరవ్వర్ గారి దగ్గర హామీ ఇచ్చారు ముఖ్యమంత్రిగారు అని అన్నారు. హామీ యిచ్చినటువంటి విధానాలను అమలుచేయడంలో యే మాత్రం అభ్యంతరం లేదని సభకు మీ ద్వారా నేను తెలిపి చేస్తున్నాను. ఆనాడు నేను చెప్పినట్లుగానే రెండు లక్షల రూపాయల నిధిని ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. వారు కూడా వారి తరపున కంట్రిబ్యూషన్ యిచ్చి హైదరాబాదు స్టేట్ బ్యాంకులో ఆ మొత్తాన్ని పెట్టి దాని మీద వచ్చే వడ్డీ మొదలైన ఎలిరాంను వారి యొక్క సంక్షేమానికి వుపయోగించుకోవచ్చునటువంటి విధానం ఆనాడు నా చేత ప్రకటించబడింది. దాన్ని పూర్తిగా అనుసరించడం జరుగుతుందని గౌరవనీయులయిన సభ్యులకు తెలుపు ద్వారా నేను మనవి చేస్తున్నాను. తరువాత పాస్‌ల విషయం. ఆ పాస్‌ల విషయంలో పూర్తిగా అక్రెడిటెడ్ జర్నలిస్టులు ఎవరయితే వున్నారో వారందరికి కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని మీకు నేను సవినయముగా మనవి చేస్తున్నాను. అదే విధంగా కమిటీ విషయంలో, ఒక కమిటీ వేయడం జరిగింది, ఐదుగురు సభ్యులతో కూడినది. ప్రభుత్వ పరంగా గానీ, లేక పోతే వారికి వున్నటువంటి సమస్యలుకానీ, యిష్యూస్‌ని కూడా పరిశీలించడానికి, నిర్ణయించడానికి పూర్తిగా యీ కమిటీ వుపయోగపడుతుంది. ఈనాడు గౌరవ సభ్యులు యే భావనతో వారి ఉద్దేశాలను వ్యక్తం చేశారో కమిటీ వుంటే బాగుంటుందని, ఆ నిర్ణయానికే ప్రభుత్వం వచ్చింది. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని యేర్పాటు చేయడం జరిగింది. 1) సెక్రెటరీ, పొలిటికల్, జి.ఐ.డి, చైర్మన్ 2) ఎ రిప్రజంటేటివ్ ఆఫ్ ది జర్నలిస్టు 3) ఎ రిప్రజంటేటివ్ ఆఫ్ ది మేనేజ్‌మెంట్ ఆఫ్ న్యూస్ పేపర్స్ 4) ఎ రిప్రజంటేటివ్ ఆఫ్ ది గవర్నమెంట్ రిప్రజంటింగ్ ది డిపార్టుమెంట్ టు విచ్ ది మ్యాటర్ రిలేట్స్ అండ్ 5) జాయింట్ కమీషనర్ ఫర్ లా, ఈ అయిదుగురు

సభ్యులతో కూడిన కమిటీ యేర్పాటు చేయడం జరిగిందని మీకు నేను సవినయంగా మనవి చేస్తున్నాను. పాలేకర్ అవార్డు విషయంలో ప్రభుత్వం దాన్ని అమలుపరచడానికి యే మాత్రం వెనుకాడడం లేదు. ఈనాడు మీ ద్వారా గౌరవ సభకు మనవి యేమంటే పాలేకర్ అవార్డును పూర్తిగా ప్రభుత్వం సమర్థిస్తుందని నేను తెలియజేస్తున్నాను. ముఖ్యంగా సోదరులకు మనవి చేసేది యేమిటంటే పత్రికా ప్రతినిధుల ఇళ్ళ స్థలాలు సంగతి చెప్పారు. ఇళ్ళ స్థలాల విషయంలో ప్రభుత్వం ఒక విధానాన్ని ఆవలంబిస్తున్నది. ఎవరయితే బలహీన వర్గాల వారు వుంటారో పూర్తిగా వారికి ఇల్లు కట్టించి ఇవ్వాలనేది ప్రభుత్వ నిర్ణయం. ఆ పరిధిలోకి వచ్చే వారికి ప్రభుత్వం చేస్తుంది. అందుకు యే మాత్రం కూడా వెనుకాడదని నేను సభకు మనవి చేస్తున్నాను. ఒక యించ్ నేల కూడా ఇవ్వను అనేది, నా సొత్తు యేమీ నేను యివ్వడం లేదు. అలాంటి దురుసు మాట మాట్లాడవలసిన అవసరం లేదు. గౌరవ సభ్యులు నా మీద చేసిన అభియోగానికి తప ద్వారా నేను వారికి సమాధానం యిస్తున్నాను. కేవలం యీనాడు శాసన సభ్యులకు గాని, ఐ.ఎ.ఎస్. అధికారులకుగాని ప్రభుత్వ పరంగా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం అనేది మేము ఆపడం జరిగింది. ఆ విషయం పరిశీలిస్తామన్నాము తప్ప ఒక్క- అంగుళం షేర కూడా మేము ఇవ్వము అనే దురుసు మాట ప్రయోగించే ఆవివేకిని కాదని సవినయంగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా యీ సభ ద్వారా తెలియజెప్పేది యేమంటే, ఇక్కడ పత్రికా ప్రతినిధులు వున్నారు. వారందరికి కూడా నేను తెలియజెప్పేది యేమిటంటే ప్రభుత్వం యే విధంగా వారిని గౌరవించాలి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీకలుగా వ్యవహరించడానికి వారు యే విధంగా దోహదం చేస్తున్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి, ప్రభుత్వ సిద్ధాంతాలను ప్రజల దగ్గరకు తీసుకు రావడానికి యే విధంగా వారు కృషి చేస్తున్నారు, వారి యొక్క- త్యాగం, దీక్షను ప్రభుత్వము ఎప్పుడూ మరచిపోదు అని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. యే సమస్యలు వచ్చినప్పటికి సహృదయంతో వాటిని పూర్తిగా పరిశీలించడానికి ప్రభుత్వం తప్పకుండా కృషి చేస్తుందని ప్రభుత్వం విధానాన్ని తమ యెదుట నేను ప్రకటిస్తున్నాను. అంతేకాకుండా ఈనాడు లేబరు మినిస్టరు చెప్పవలసిన దాన్ని వారిపట్ల వున్న గౌరవంతోనే నేను సమాధానం చెబుతున్నాను. నిన్న "ముఖ్యమంత్రిగారికి మేము విజ్ఞప్తి యివ్వాలి. మా ప్రతినిధి వర్గం వారం వస్తాము" అని ఏ గౌరవంతో నాతో అన్నారో, ఆ గౌరవంతో నేను వారికి సమాధానం ఈ సభ ద్వారా చెప్పాలనే ఉద్దేశంతో నాకు వారి పట్ల వున్న గౌరవ భావాన్ని వ్యక్తం చేస్తూ వారి సమస్యలను పరిష్క-రించడంలో ప్రభుత్వము యే మాత్రం వెనుకాడదు, ఈ యొక్క- కమిటీ ద్వారా అన్ని సమస్యలను తగు విధంగా పరిష్క-రించడం జరుగుతుందని వారికి నేను సవినయంగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— పాలేకర్ కమిటీ వేసిన తరువాత కూడా పాలేకర్ అవార్డును యింప్లిమెంట్ చేస్తున్నాము అంటున్నారు. ఇప్పటికి ఆరు సంవత్సరాలు యింప్లిమెంట్ చేయనటువంటి పత్రికల మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలు యేమిటి? టైర్‌పార్టియిట్ కమిటీ ఒకటి ఐదుగురు మెంబర్సుతో కూడినది వేశాము అన్నారు. ఆ కమిటీ ఎప్పుడు సమావేశం అయేది దగ్గరలో చెబుతారా?

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షా, వెంటనే ఆ కమిటీ పని చేయడం ప్రారంభిస్తుంది. 42 పత్రికలు పాలేకర్ అవార్డు క్రింద వచ్చేవి, అందులో 33 పత్రికలు పాలేకర్ అవార్డును అమలుపరుస్తున్నాయి. మిగిలిన వారు ఎవరయినా అమలు పరచని వారు వుంటే ఏ విధమైన శిక్ష, ఎర్య తీసుకోవలసింది కూడా కమిటీ వారే నిర్ణయిస్తారు. ఈ సమస్యను పరిష్కరించే బాధ్యత ఆ కమిటీ వారికి అప్పగించబడుతుంది, అందరి తరుపున.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— 33 పేపర్సు అమలుపరుస్తున్నాయనేది సత్య దూరం అధ్యక్షా. మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఒక్క పత్రిక కూడా ఇది పూర్తిగా యింప్లిమెంట్ చేయడం లేదు. ఇది సత్యదూరమైన విషయం. మళ్ళీ ఒకసారి వారిని కనుక్కొని సక్రమంగా అన్ని పేపర్సు యింప్లిమెంట్ చేసేలా ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యన్.టి. రామారావు :— అధ్యక్షా, మొత్తం మీద పాలేకర్ అవార్డును పూర్తిగా ప్రభుత్వం అంగీకరించిందని మనవి చేశాను. కాబట్టి ఎవరయినా మొత్తం అందరు గానీ, ఎవరు గానీ, ఎంతమంది గానీ అమలుపరచని వారు వుంటే దాని విషయములో ఏ విధమైన చర్య తీసుకోవాలో ఆ కమిటీ విచారిస్తుంది. పాలేకర్ అవార్డును ప్రభుత్వం పూర్తిగా సమర్థిస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి :— అధ్యక్షా, ఒక సీనియరు పోలీసు అధికారి చేత జర్నలిస్టుల మీద జరిగే ఆక్రమాలు, అత్యాచారాలను నివారించడానికి ఒక పర్మనెంట్ కమిటీ జర్నలిస్టులను ఇన్‌క్లూడ్ చేస్తూ ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వానికి వుందా?

శ్రీ యన్.టి. రామారావు :— వారి యొక్క అన్ని సమస్యలను పరిష్కరించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కాబట్టి ఇటువంటిది ఏదైనా వుంటే వారు పరిశీలిస్తారని మనవి చేశాను. ఆ ఐదుగురి కమిటీలో ఒక కమిటీ మెంబరు పూర్తిగా ఏ డిపార్టుమెంటుకు సంబంధించి సమస్య వుంటే ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు కూడా దాంట్లో సభ్యుడుగా వుంటారని మనవి చేశాను. కాబట్టి ఏ విధమైన సమస్యలు వచ్చినా కమిటీ వారే పరిష్కారం చేస్తారని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు లెజిస్లేచర్ ఎగ్జిక్యూటివ్ జూడిషియరి తరువాత పత్రికల వారిని నాలుగవ స్థానంగా గుర్తించినందుకు సంతోషం. కానీ వారు ఏదయితే అన్ని విషయాలలో ఆమోదిస్తామనే పైఖరి కనపరిచారో అందుకు సంతోషం. స్పెసిఫిక్‌గా వారు హౌసింగ్ స్కీమ్ గురించి ఎవరయితే జర్నలిస్టులు ఆడిగారో దాని విషయంలో, వాళ్ళు కార్మికులా, లేకపోతే, ఐ.ఎ.యస్. అధికారులు, లెజిస్లేటర్లవలె అనేక ప్రివిలేజెస్ వున్నవారా, అనేది గ్రహించి దయచేసి ముఖ్యమంత్రి గారు వారిని కేవలం కార్మికులుగా గుర్తించి, ప్రతి జిల్లాలో, నగరంలో ఏదయినా హౌసింగ్ బోర్డు కానీ, పీకర్ సెక్షన్స్ కోసం హౌసెస్ కట్టిస్తున్న కార్యక్రమం ఏదయితే ప్రభుత్వంవారు తీసుకున్నారో, వీరిని కార్మికులుగా గుర్తించి ముఖ్యమంత్రిగారు హౌసింగ్ ప్రోగ్రామ్ విషయంలో స్పెసిఫిక్‌గా యీ హౌస్ ద్వారా చెప్పాలని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :— నేను ముందే మనవి చేశాను, హౌసింగ్ స్కీమ్ విషయంలో పీకర్ సెక్షన్స్‌కు సాలుసరి ఆదాయం మీద పేదరికాన్ని నిర్ధారణ చేయడం జరుగుతుంది. అటువంటి పరిధిలో వున్న వారికి పూర్తిగా సహాయం లభిస్తుంది. ఇంకా యేవయినా ప్రత్యేక సౌకర్యాలు కలుగజేయవలసి వచ్చినప్పుడు ఆలోచించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఏ. నరేంద్ర :— ముఖ్యమంత్రిగారు చెబుతూ చాలా చాకచక్యంగా వాక్చాతుర్యంతో సభను పక్కదోవ పట్టించారు. ఏ కమిట్‌మెంట్ లేకుండా అన్నీ చేస్తామని ఒప్పుకున్నందుకు సంతోషం. వారు సమాధానంలోనే "సమస్యలు ఏమిటో నాకు తెలియవు" అని చెప్పారు. సమస్యలు తెలియవు అనే విషయం వాస్తవ దూరం. ఎందుకంటే గవర్నర్ దగ్గర వారి సమక్షంలోనే యీ నిర్ణయాలు జరిగాయి. వాటిని అమలు చేయండని మరోసారి సమస్యలను ప్రింట్ చేసి వారి ముందు పెడుతున్నారు. తెలియదు అనే ప్రశ్నే లేదు అధ్యక్షా. అన్నిటికంటే మించి ముఖ్యమంత్రిగారు చెప్పవలసింది ఏమిటంటే - ఈ డేంజరస్ యాక్టులో నుంచి వాళ్ళను తప్పిస్తారా, లేదా? సరియగు వాగ్దానం ముఖ్యమంత్రిగారు సభకు చేయాలి. అది స్పెసిఫిక్‌గా వున్నటువంటిది, దాన్ని పరిశీలిద్దాము, చేద్దాము అంటే? దానివల్ల వాళ్ళ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం హరించబడుతున్నాయి. ఈ యాక్టు వల్ల పోలీస్‌లు వారిమీద అనేక అన్యాయాలకు తలవడే అవకాశం వుంది. అందుకని యీ యాక్టు నుండి వీళ్ళను తొలగించవలసిన అవసరం వుంది. దానిమీద అభిప్రాయం తెలుపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.టి. రామారావు :— రెండింటి విషయంలో ఆమలు చేయవలసిందని ఆదేశాలు యివ్వడం జరిగింది, ఆలస్యం అయితే తక్షణం దీని విషయంలో శ్రద్ధ తీసు 11-30 a.m.

కుని అమలు జరపాలని కూడా ఆచేంచడం జరిగింది కనుక నేను ఇచ్చిన వాగ్దానాలలో ఏ విధమయిన భంగం కలుగలేదని పునవి చేస్తు న్నాను. కమ్యూనల్ ఆఫెన్సెస్‌కు సంబంధించినవి తప్ప మిగిలిన విషయాలను కమిటీ వారు పరిశీలిస్తారు. అప్పుడు ఆలోచిస్తాము.

re : Kidnapping of Sri Lokanadam Naidu of Chittoor Town on 2nd August, 1985.

Sri K. Vidhyadhar Rao (Chinthalapadu) :— Mr. Speaker, Sir, I invite attention to the ghastly incident that took place in Chittoor, on 2nd of August, 1985. It is an incident which warrants condemnation by one and all, and by this House.

At times we pretend as if we are the only saviours of the weaker section or the ladies. But, we are exposed by our own actions and behaviours, knowingly or un-knowingly. Now, a responsible person of a century-old Organisation like that of the Congress (I), the Municipal Chairman of Chittoor, Sri Jyothinatham and 30 of his henchmen went to the huts, which are on the grounds of the Municipal High School, and pulled down the hut of a very old woman, Rajamma, who is a widow and 70 years old. On these grounds he wanted to perform marriage. Here, all these poor persons have been living for the past about 20 years. It is strange that this 70 year old woman was made the particular target of the atrocity. There were another 25 houses, which were not touched. This woman Rajamma protested, and told that they had Court orders and that they have the permission to occupy those houses, till such time as the Municipality provided alternative house sites, within the Municipal limits. Nobody listened to her, and she was mercilessly thrown out. Then, she reported the matter to Police (II Town) that her house was pulled down by Jyothinadham as also that of a school attender. The Police arrested the attender and another man.

I want to bring to the notice of Government how the headmaster of the municipal high school led a procession of school children and teachers along with Jyothinadham, the municipal chairman and his gangsters. The children were taken in the procession without the permission and against the wishes of the parents of this school-children. The municipal chairman who was in the procession is the brother of sitting MLA from Chittoor. On the way the procession was interrupted, and on the assurance of the Superintendent of Police, that justice will be done, all of them started returning.

re : Kidnapping of Sri Lokanadham Naidu of Chittoor Town on 2nd August, 1985.

The processionists, on their way back, near the Gandhi Statue (and near police station) started shouting slogans against Telugu Desham. Some TDP followers questioned the wisdom of taking small children in the procession. Then a scuffle took place between TDP supporters, and the henchmen of municipal chairman. When Lokanadham was about to get down at his office, Jyothinadham threatened him with dire consequences, and he and his followers attacked the car. Then they forced Lokanatham to move to the other side, and Jyothinadham took the steering and drove to their area at Santhapet, stripped him and beat him up mercilessly and detained unlawfully. The car in which Lokanatham was travelling bore Number 'AAQ 5000'. At the time when Lokanatham was being beaten up mercilessly, H.C. Qureshi Basha was also there, but he was mute spectator and did not prevent anybody from beating, nor tried to maintain law and order. Even though Sri Lakanadham shouted for help, but this H. C. did not go to his rescue. Lokanadhan gave a complaint to A.S.I , and S.P., but no action has been taken against this H.C. After he was beaten up, he was brought to the Ashram at 7.30 p.m. and locked up there. He was on the verge of being murdered, if he were not saved by the Police on time, and admitted to hospital.

After kidnap the car was sent back. The Police arrested a third person, but released the driver without making any investigation.

As a result of this, people gathered and complained to the Police of Jyothinadham's involvement in kidnapping (of councillors etc.) and other cases, which were still in the police station and some pending in Courts.

I would like to ask the Government, with all this nefarious activities to the credit of Jyothinadham, what action has been taken against this man.

I would request the Government to immediately punish the Head-Constable who was a mute spectator to all the brutality, and also action is warranted against the Headmaster who is spoiling the small children (by involving them in such activities without the consent and permission of their parents). Moreover, immediate stringent action is called for against this regular offender.

హోమ్‌శాఖ మంత్రి (శ్రీ వసంత నాగేశ్వరరావు) :— అధ్యక్ష, 2-8-1985 తేదీన సాయంత్రం 5-30 గంటలకు శ్రీ లోకనాధంనాయుడు అనే అతను, చర్చిపీధిలో శ్రీ రాజశేఖరరెడ్డిగారి ఇంటి ముందు ఎ.ఎ.క్యు. 5000 నెంబరు కారు నుండి దిగారు.

ఇంతలో సర్వశ్రీ జ్యోతినాధన్ (మునిసిపల్ చైర్మను), కైలాసం, ద్వారక, కె. మన్నార్, భీముడు, మోహన్‌రాజు, ప్రతాప్, గోపి, జి. జగన్నాధం అనేవారు కత్తులు, కర్రలు పుచ్చుకొని అక్కడ అక్రమంగా గుమిగూడారు. వీరందరిది త్తూరు. వీరు లోకనాధంనాయుణ్ణి బెదిరిస్తూ బలవంతంగా నోరుమూసి లాక్కెళ్ళి కారులోకి త్రోశారు. కారులో అతన్ని తీసికెళ్ళేటప్పుడు వీరు అటని చొక్కా చింపి కొట్టారు. వీరు తన బంగారు ఉంగరాన్ని లాక్కోవడమే కాకుండా, జేబునుంచి మూడు వేలా 210 రూపాయలు కూడా గుంజుకున్నారని లోకనాధంనాయుడు ఆరోపించారు. వారు కారును చిత్తూరు పొలిమేర్లలో వదిలేసి, లోకనాధాన్ని ఆ ఊరి వెలుపల వున్న చవటపల్లి ఆశ్రమానికి తీసికెళ్ళారు. జ్యోతినాధన్, తదితరులు కలసి రాత్రి 7 గంటల తర్వాత అతనిని కొట్టి కాళ్ళతో తన్ని చంపివేస్తామని బెదిరించి నిర్బంధించారు. భీముడు, జగన్నాధం అనే వాళ్ళను కాపలా వుంచి జ్యోతినాధన్ బయటకి వెళ్ళిపోయాడు. వర్తమానం అందిన వెంటనే పోలీసువారు గాలింపు బృందాలుగా ఏర్పడి, లోకనాధం జాడ కనుగొనేందుకు చేయవలసిన ప్రయత్నాలన్ని చేశారు. చిత్తూరు వన్ టవున్ ఎస్.ఐ. ఆధ్వర్యంలో ఒక గాలింపు బృందం ఆశ్రమం వైపు వెళుతుండగా, వాళ్ళు వెళుతున్న జీపును చూసి శ్రీ లోకనాధంనాయుడు కేకలు పెట్టారు. జ్యోతినాధన్ కాపలాగా వుంచిన వ్యక్తులు పోలీసు జీపును చూసి వెనుక నుండి తప్పించుకు పారిపోయారు. సబ్ ఇన్‌స్పెక్టరు, లోకనాధాన్ని విడిపించి, చికిత్స కోసం అతనిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. పోలీసులు భారత శిక్షాస్మృతి 147, 148, 383, 342, 379, 325, 307 సెక్షన్ల క్రింద క్రయిం నెంబరు 182/85గా కేసు రిజిష్టరు చేశారు. లోకనాధంనాయుడికి తగిలిన గాయాలలో అతని ఎడమ మోకాలు మీద తగిలిన గాయం తీవ్రమయినదని మెడికల్ ఆఫీసరు దృవీకరించారు. పోలీసులు అవిశ్రాంతంగా కృషి సలిపి అదేరోజు రాత్రి పదిన్నర గంటలకు జ్యోతినాధన్ అనే అతన్ని అరెస్టు చేసి రిమాండుకు పంపారు. మిగతా ఎనమండుగురు నిందితులను కూడా అరెస్టు చేసి రిమాండుకు పంపడం జరిగింది. వారిని జామీనుమీద కోర్టు విడిచి పెట్టింది. ఈ కేసులో 31-8-1985 తేదీన చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. కేసు విచారణలో వుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా. ఇందులో ప్రధాన విషయం ఏమిటంటే మునిసిపల్ హైస్కూలులో 20, 25 గుడిసెలు వున్నాయి. వాటిని తీసివేయకూడదు అని కోర్టు నుండి స్టే తీసుకువచ్చిన తరువాత బలవంతంగా ఆ గుడిసెలను ఎందుకు తీసివేయ ఎలసివచ్చింది? ఎవరు తీశారు? వారిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి? అక్కడ వుండే పిల్లలను ప్రొవోక్ చేసిన వారి మీద ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 2వ తేది ఉదయం తొమ్మిది గంటలకు చిత్తూరులోని సంతపేటలో రాజమ్మ అనే ఆవిడ మునిసిపల్ హైస్కూలులో పాక వేసుకున్నది.

re : Kidnapping of Sri Lokanadam Naidu of Chittoor Town on 2nd August, 1985.

ఆ పాకను పాఠశాల వాచ్‌మెన్‌తో సహా కొంతమంది పీకేయటానికి ప్రయత్నిస్తే కోర్టు ఆర్డరు వుంది, పీకేయటానికి వీలులేదని రాజమ్మ ఆనడం, ఘర్షణ పడటం జరిగింది. ఆమె రిపోర్టు ఇచ్చింది. అప్పుడు పోలీస్ స్టేషన్‌కు వాచ్‌మెన్‌ను, ఇంకో ఇద్దరిని విచారణకు పిలిపించడం, విచారణ చేసి వదిలిపెట్టడం జరిగింది. మునిసిపల్ చైర్మన్ జ్యోతి నాధన్, హెడ్ మాష్టర్ వేయి మందిలో ఈ రేగింపు చేసిన మాట వాస్తవమే. రాజమ్మ మీద దౌర్జన్యం చేసి పాకను పీకేయటానికి ప్రయత్నం చేసిన వాచ్‌మెన్‌ను, ఇతరులను విచారణ చేసి చర్య తీసుకోవడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఏమి చర్య తీసుకున్నారు? కేసు పెట్టారా? ఏ సెక్షన్స్ క్రింద పెట్టారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షి, ఇక్కడ రెండు ప్రశ్నలు వున్నాయి. 2-8-1985వ తేదీన .....

శ్రీ ఎస్. అమరనాధరెడ్డి (వాయల్పాడు) :— ఇది ఒకటి, ఇంకోదానికి సంబంధించి 329 రేపు వస్తుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— 2-8-1985 ఉదయం 8 గంటలకు చిత్తూరు రెండవ టౌన్ పోలీసు స్టేషనులో రాజమ్మ ఫిర్యాదు చేశారు. మునిసిపల్ చైర్మన్ జ్యోతినాధన్, ఇంకా ఇతరులు తన గుడిసెను కూలగొట్టారని, వారిని తాను గుర్తుపట్టగలనని ఆమె ఫిర్యాదు చేశారు. ఆ స్థలంలో వుంటున్న గుడిసె వాసులకు కోర్టు ఉత్తర్వు ప్రకారం మునిసిపల్ అధికారులు ప్రత్యామ్నాయ స్థలం చూపిన తరువాతనే ఆ గుడిసెలు తొలగించవలసి వుందని ఆమె పేర్కొన్నారు. రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ ఐ.పి.సి. 147, 448, 427 సెక్షన్స్ క్రింద 108 - 85 కేసు రిజిష్టరు చేశారు.

శ్రీ జి. ముచ్చయ్యచౌదరి :— వారికి ప్రత్యామ్నాయంగా స్థలం చూపించి, వారికి నీడ కల్పించిన తరువాతనే తొలగించాలని చిత్తూరు మేజిస్ట్రేట్ క్లియర్‌గా చెప్పడం జరిగింది. కాని చైర్మన్ వివాహం కోసరం తన హంగు, ఆర్భాటాల కోసం 70 సంవత్సరాల పేద వితంతువుతో సహా వారిని వాచ్‌మెన్‌ను ఉపయోగించుకొని అధికార దుర్వినియోగం చేసి బయటకు గెంటారు. ఆ సందర్భంలో ఆమె కేసు పెట్టింది. ఇది యీనాటిది కాదు. తెలుగుదేశం పార్టి ప్రభుత్వంలోకి రాకముందు నుండి చిత్తూరు పట్టణంలో ఈ చైర్మన్ గుండాయిజం విపరీతంగా వుంది. 1977 నుండి ఆయన మీద అనేక కేసులు నడుస్తున్నాయి. అనేక కేసులు పెండింగులో వున్నాయి. క్రైమ్ నెం. 268-82 కేసు నడుస్తున్నది. ఇతను కౌన్సిలర్‌ను, వైస్ చైర్మన్ కూడా తన్ని ఆతని

ఇంటి నుండి బయటకు గెంటిన విషయం అందరకూ తెలుసు. తన మనుష్యులతో కత్తులు, కటారులతో స్వైరవిహారం చేసిన అతనిపై చర్య తీసుకోటానికి ప్రభుత్వం ఏ విధానం అవలంభిస్తుంది?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— లోకనాధన్ గారిపై దౌర్జన్యం చేశారు, చిత్ర హింసలు పెట్టారు అనే దానికి సంబంధించిన దానిపై మాత్రమే నా వద్ద సమాచారం వుంది. గౌరవసభ్యులు అడిగిన వాటికి వివరాలు తెలుసుకొని పరిశీలించి చర్య తీసుకుంటాము.

శ్రీ కె. విద్యాధరరావు :— అధ్యక్షా, నేను మూడు ప్రశ్నలు అడిగాను. లోకనాధంనాయుడుగారిని కిడ్‌నాప్ చేసినప్పుడు, ఆయనను చిత్రహింసలు పెట్టినప్పుడు హెడ్ కానిస్టేబుల్ ఖురేషి పాషా అక్కడే వున్నాడని లోకనాధంనాయుడుగారు రిపోర్టు ఇవ్వడం జరిగింది. అతని మీద చర్య తీసుకున్నారా? చర్య తీసుకోకపోతే వెంటనే సస్పెండ్ చేయాలి. రెండవది. హెడ్‌మాష్టరు తదితర టీచర్సు పిల్లలను ప్రొసెషనులో తీసుకు వెళ్ళారు విత్‌ౌట్ ది పర్మిషను ఆఫ్ ది పేరంట్స్, స్కూల్‌ను మూసివేశారు, రూల్సును ఉల్లంఘించారు. వారిమీద యేమి చర్య తీసుకున్నారు. కారు వాపసు చేయడం జరిగింది. ఏ కారులో కిడ్నాప్ చేశారో ఆ కారును తిరిగి వాపసు చేయడం జరిగింది. ఆ కారు డ్రైవరు మీద మీరు తీసుకున్న చర్య ఏమిటి?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఏ కారు?

శ్రీ కె. విద్యాధరరావు :— ఎ.ఎ.క్యూ. 5000 కారులో కిడ్నాప్ చేశారు. డైరెక్టుగా నంతపేట నుండి ఆ కారును ఒకనితో తిరిగి పంపించడం జరిగింది. ఆ కారు డ్రైవరును పట్టుకొని వెంటనే వదిలివేయడం జరిగింది. ఎందుచేత వదిలివేయవలసి వచ్చింది? హెడ్ కానిస్టేబులు ఖురేషిపాషా నన్ను కొడుతూ వుంటే చూశాడు, ఆలని సహకారం కొరకు అడిగాను అతను రాలేదని లోకనాధం స్టేటుమెంటు యిచ్చాడు. పైపెచ్చు సుపీరియర్ ఆఫీసర్సు లోకనాధన్‌ను కలిసినప్పుడు, మాకు ఎవరు చెప్పలేదు, హెడ్ కానిస్టేబులును అడిగాము, అయినప్పటికీ వీ వేర్ ఎబౌట్స్ తెలియవని చెప్పాడు, ఫలానాచోట కొట్టారనే సంగతి మాదృష్టికి రాలేదని 1 టౌన్ సబ్ ఇన్‌స్పెక్టరు ఎ.ఎస్.పి. కూడ చెప్పారు. అటువంటి తప్పుడు స్టేటుమెంటు యిచ్చాడు ఆ హెడ్ కానిస్టేబులు. కొడుతూ వుంటే చూస్తూ మాట్లాడకుండా కూర్చున్న ఆ హెడ్ కానిస్టేబులు మీద ఏమి చర్య తీసుకున్నారు? ఎందుకు సస్పెండ్ చేయలేదు ఇంతవరకు అతనిని అని అడుగుతున్నాను. పిల్లలను హెడ్ మాష్టరు టీచర్సు ప్రొసెషనులో తీసుకొని వెళ్ళారు. ఆ హెడ్ మాష్టరు మీద టీచర్సు మీద ఏమి చర్య తీసుకున్నారు?

re : Kidnapping of Sri Lokanadam Naidu of Chittoor Town on 2nd August, 1985.

(శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— అధ్యక్షా, నేను క్లియర్‌గా దానికి సంబంధించిన ఫోటోలు యివ్వడం జరిగింది. ఏ విధంగా టీచర్సు ప్రొసెషనును లేవదీశారు; వారు ఏ విధంగా 2 టౌన్ ఎస్.ఐ. డౌన్ డౌన్ అంటూ లట్టలు పట్టుకొని 6, 7 సంవత్సరాల పిల్లలతో వూరేగింపు తీసుకొని వెళ్ళారనేది – వారిమీద తీసుకున్న చర్య ఏమిటీ? దీనిని మొత్తాన్ని అంతా తప్పు దారిలో పట్టించడం కొరకు అక్కడి శాసనసభ్యులు గోపినాథన్ గారు కూడా నా పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారనే ఒక తప్పుడు అవగాహనతో ఒక కేసు కూడ పెట్టడం జరిగింది. ఈ విషయాన్ని రాంగ్ ట్రాక్‌లో పెడుతున్నారు– చేపిన తప్పును కప్పి పుచ్చుకోడానికి— * * * *

Sri K. Vidhyadhara Rao :— Sir, on a point of order. Those who are not signatories cannot interfers in this. It is very clear.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి (నగరి) :— అధ్యక్షా, ఆ గౌరవసభ్యులు యిక్కడ లేనప్పుడు ఆయన గురించి మాట్లాడడం సమంజసం కాదు.

(శ్రీ ఎస్. అమరనాధరెడ్డి :— సిగ్నెటరీస్ కానంత మాత్రానా కేవలం వింటూ కూర్చోనక్కర లేదు, మాట్లాడవచ్చు. ఆ శాసనసభ్యుడు లేడు, అతని సమక్షములో మాట్లాడండి.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి :— అధ్యక్షా, ఆ పోర్షన్‌ను ఎక్స్‌పంజ్ చేయండి. ఎందుకంటే వారు ఆ శాసన సభ్యుడి గురించి మాట్లాడినప్పుడు ఆయన హౌస్‌లో లేడు.

చైర్మన్ :— యేమి మాట్లాడారు?

(శ్రీ ఆర్. వెంగారెడ్డి :— అతనే రెస్పాన్సిబుల్ అని చెప్పాడు.

చైర్మన్ :— రెస్పాన్సిబుల్ అని చెప్పినంత మాత్రానా తప్పు కాదు గదా.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి :— ఎందుకు తప్పు కాదు.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— యేమిటీ, చెబితే యేమి తప్పు మీకు నన్ను క్వశ్చన్ చేసే అధికారము లేదు.

(శ్రీ ఆర్. వెంగారెడ్డి :— అది మాత్రం ఎక్స్‌పంజ్ చేయండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి :— మాకు అడిగే అధికారం లేదన్నమాట.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— ఐయామ్ సారీ, నాకు తెలిసింది, నాకు తోచింది నా నిర్ణయం చెబుతాను. అలా యెందుకు చేశారని అడిగే అధికారం మీకు లేదనే విషయం తెలుసుకోవాలి.

---

* * * * Expunged as ordered by the Chair.

శ్రీ యం. బాగారెడ్డి :— స్పీకర్ సర్, మై హంబుల్ రిక్వెస్టు ఏమంటే, మీకు అధికారం వుంది, ఆ అధికారాన్ని ఇన్‌డిస్క్రిమినేట్‌గా యూజ్ చేయకూడదని .....

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి:— ఆ అధికారాన్ని దుర్వినియోగం చేశారు ...

చైర్మన్ :— ఐయామ్ సారీ. దుర్వినియోగం చేశారనడం తప్పు, ఆ విధంగా మాట్లాడకూడదని మీతో కోరుతున్నాను. ఆ అధికారం మీకు లేదు, ఆ అధికారాన్ని దుర్వినియోగం చేసేది, సద్వినియోగం చేసేది నేను, మీరు కాదు. మీరు ఆ విధంగా మాట్లాడడం తప్పు - ఐయామ్ సారీ.

శ్రీ యం. బాగారెడ్డి :— అధ్యక్షా, మీకు అధికారం లేదని ఎవరు క్వశ్చన్ చేయడం లేదు. ఆ క్వశ్చన్ చేసే అధికారం మాకు లేదు. మీకున్న అధికారాన్ని ఇన్‌డిస్క్రిమినేట్‌గా వాడరాదని మా రిక్వెస్టు. ఈ రోజు రూలింగు యిచ్చారు గాబట్టి- అది క్రిమినల్ కేసు- ఆ క్రిమినల్ కేసులో ఆయన రెస్పాన్సిబులిటీ ఉందంటే- యీ రికార్డును బట్టి - ఆయనను - ఇన్వాల్వు చేయడం అవుతుంది. బహుశః మీకు ఆ డిటేల్స్ తెలియకపోవచ్చు. కాని ఒక శాసన సభ్యుడు ఇన్వాల్వు అయ్యే పరిస్థితి వస్తుంది గాబట్టి ఎక్స్‌పంజ్ చేయమని కోరడం జరుగుతోంది. అది జస్ట్ అండ్ రీజనబుల్ రిక్వెస్టు అని మనవి చేస్తున్నాను. వాట్ యీజ్ ది రూలింగ్ సర్?

చైర్మన్ :— యేమి మాట్లాడుతున్నారో, యేమి చెబుతున్నారో ఈ గొడవలో విషయం యేమిటో నాకు వినబడ లేదు, ఆయన చెప్పిన మాట యేమిటీ? మీరు ఇప్పటికీ కూడా చెప్పలేదు. ఎగ్జాక్టలీ యేమి రికార్డు నుండి తొలగించాలంటారు, విషయం తెలియాలి గదా, విషయం తెలియకుండా యెట్లా?

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి :— మీరు వినకపోతే రికార్డ్సులో వుండదా?

చైర్మన్ :— యేమిటో మీరు చెప్పవచ్చుగదా, పోయింది యేమీ లేదు. 'ఆ విషయం యేమిటో తెలుసుకోవాలగదా. మీరు చెప్పినంత మాత్రాన తీసివేయాలా? విషయం విన్న తరువాత నాకు తోచింది చేస్తాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :— అధ్యక్షా, యీ హౌస్ స్మూత్‌గా నడవకపోవడానికి అప్పుడప్పుడు కారణం, ఒక సభ్యుడు అడిగిన ప్రశ్నకు యింకొక సభ్యుడు సమాధానం చెప్పడం. దానివల్ల తగాదాలు వస్తున్నాయి. మన రూల్సు ప్రకారము ఒక సభ్యుడి ప్రశ్నకు మరో సభ్యుడు సమాధానం చెప్పడానికి వీలు లేదు. రెండు మూడు ఉపన్యాసాలు విన్న తర్వాత మంత్రిగారు చెప్పే సమాధానంలో సగం వారి ఉపోద్ఘాతాలున్నవి. అలా డీవియేట్ అయినప్పుడు రిస్ట్రిక్ట్ చేయండి. అన్నరు చెప్పే అధికారం వారికి లేదు, ఇన్ఫర్మేషన్ చెప్పే అవకాశం వుందని చెబితే ఈ తగాదా రాదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— సంఘటనకు సంబంధించిన విషయాలను సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము ఆన్సరు చెప్పడంకాదు. అక్కడ జరిగింది. అక్కడ శాసన సభ్యుడి సోదరుడు చైర్మన్ యీ విధంగా చేస్తున్నాడు, శాసన సభ్యుడు కూడా తప్పు దారి పట్టిస్తున్నాడనేది నేను తీసుకు వస్తున్నాను. ఈ కిడ్నాప్‌ను తప్పు దారి పట్టించడానికి పురో కిడ్నాప్ కేసు పెట్టడానికి అవాస్తవికంగా చేస్తున్నారనే విషయం తీసుకు వస్తే సభ్యుడిని అవమానపరిచినట్లుగా మాట్లాడినాను అనడం భావ్యం కాదు. లోకనాధంను కిడ్నాప్ చేయడమే గాకుండా అనేక కేసులు ఈ చేర్మన్ మీద పెండింగ్‌లో వున్నవి. అనేకసార్లు కోర్టులోకి వెళ్ళడం జరిగింది. ఆ విధంగా ఇతను అరాచకం సృష్టిస్తున్నాడని సభ దృష్టికి తీసుకురావడం మా ఉద్దేశము. వాచ్‌మన్‌ను యెందుకు అరెస్టు చేశారంటే, అతను, ఇతనిని ఫాలోయర్‌గా పెట్టుకొని అక్కడ దౌర్జన్యం చేశాడు గాబట్టి ఆ వాచ్‌మన్‌ను అరెస్టు చేశారు. వృద్ధ వితంతువును బలవంతంగా కోర్టు ఆర్డరును ధిక్కరించి మెడ బట్టి బయటకు గెంటివేశారు. వాచ్‌మన్‌ను అరెస్టు చేసిన విషయం వాస్తవం కాదా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

చైర్మన్ :— మీరు ఎక్స్‌పంజ్ చేయమంటున్నారు, వాట్ ఆర్ ది వర్డ్స్?

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— గౌరవ సభ్యులు మాట్లాడుతూ చెప్పింది శాసనసభ్యుడి ప్రోత్సాహంతో మునిసిపల్ చైర్మన్ జ్యోతినాధన్‌గారు అక్కడ క్రిమినల్ కేసులో ఇన్వాల్వ్ అయినట్లు వస్తుంది. ప్రోత్సాహముతో అంటే ఆ శాసన సభ్యుడు యిక్కడ లేడు, అది ఎలిగేషను కాదా? మునిసిపల్ చైర్మన్ అతని తమ్ముడు. శాసన సభ్యుడి ప్రోత్సాహముతో మునిసిపల్ చైర్మన్ జ్యోతినాడన్ ఆక్కడ క్రిమినల్ కేసులు అన్నీ చేస్తున్నాడు, యింతకుముందు చేశాడు, ఇప్పుడు చేస్తున్నాడని చెప్పారు, అది యెలిగేషన్ కాదా? ఇదే సభలో చెప్పారు, శాసన సభ్యుడి మీద డైరెక్టు ఎలిగేషన్, ఇంతకు ముందు రికార్డు చూసి దానిని ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :— నేను ఆరోపణలు చేయడం కాదు, ఆ శాసన సభ్యుడు నా కుమారుడిని కిడ్నాప్ చేశారని చెప్పారు. దాని విషయం సభ దృష్టికి తెస్తున్నాను. లోకనాధాన్ని కిడ్నాప్ చేసి చంపడానికి ప్రయత్నం చేసిన తరువాత పోలీసు వారు రక్షించిన తరువాత దానిని తప్పు దారి పట్టించడానికి శాసన సభ్యుడు, నా కుమారుడిని కిడ్నాప్ చేశారని చెప్పారని నేను చెప్పడములో తప్పు యేమి వుంది, జరిగిన సంఘటన చెబుతున్నాను.

శ్రీ ఆర్. వెంగారెడ్డి :— అయితే శాసన సభ్యుని మీద ఎలిగేషను వుంది. అది ఆయన మాటలతో అర్ధం అవుతున్నది. వేరే ఎవిడెన్సు యెందుకు? 12-00 noon

చైర్మన్ :— నేను రికార్డు చూస్తాను. అవసరం అయితే తొలగిస్తాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :— ఈ రికార్డ్సు విషయం ఇంటికముందు ఎక్స్ పీరియన్సు వుంది. 1-30 నిముషము లోపల రికార్డ్సు చూసి యేది ఎక్స్పంజ్ చేయాలి, యేది చేయకూడదని నిర్ణయించండి.

(ఇంటరప్షన్స్)

చైర్మన్ :— ఇది అంత ఆపసరమైన విషయం కాదు. దీనివల్ల మునిగి పోయేది యేమీ లేదు.

(ఇంటరప్షన్స్)

మీరు ఆ విధంగా నన్ను బలవంత పెట్టలేరు కదా. నా నిర్ణయాన్ని తీసుకోనీయండి, ఈ విధంగా తొందరపడితే యెలాగ?

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి :— ఈ వేళ కాకుండా రేపో, ఎల్లుండో ఎక్స్ పంజ్ చేస్తానని అంటే ఆ పర్పస్ సెర్వ్ కాదు.

శ్రీ యం. బాగారెడ్డి :— ఒకవేళ వారు అనివుంటే-అనలేదని గౌరవ సభ్యులు అంటున్నారు అనుకోండి. ఒకవేళ వారు అని వుంటే అది ప్రెస్‌లో వస్తే శాసన సభ్యునికి ప్రమాదమైన పరిస్థితి వస్తుంది కనుక అది ప్రెస్‌లో రాకుండా చెప్పండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—ఇదివరకు హౌస్‌లో ఇదే విషయం-రెండూ కలిపి మెకప్ చేయడం జరిగింది. అప్పుడు బాగారెడ్డిగారి కోరికపైన ఆ రోజున రెండింటిని విడగొట్టడం జరిగింది. అందుచేత రెండూ ఒకటే సంఘటన అని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

చైర్మన్ :— ఈ సభను సక్రమంగా నడిపించాలంటే, ఈ సభ సత్సంప్రదాయాలను నెలకొల్పాలని అంటే ఆటువంటి మాటలు వాడకూడదు. ఆటువంటి పదాలు వాడి వుంటే ఎక్స్పంజ్ చేస్తాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— శ్రీ విద్యాధరరావుగారు, శ్రీ బుచ్చయ్యచౌదరిగారు మాట్లాడుతూ 3 ప్రధానమైన విషయాలు నా దృష్టికి తీసుకొని వచ్చారు. ఈ లోకనాథం నాయుడుగారి పైన దౌర్జన్యం జరుపుతున్న సమయంలో ఒక హెడ్ కానిస్టేబులు అక్కడే వున్నారని అన్నారు. ఆ సమాచారం నా దగ్గర లేదు. గౌరవ సభ్యులు చేసిన సూచనను దృష్టిలో వుంచుకొని ఆ హెడ్ కానిస్టేబులు అక్కడ వున్నారా లేదా అని విచారణ నేను హైదరాబాదు నుంచి ఉన్నతాధికారిని పంపించి జరిపిస్తాను. ఆ హెడ్ కానిస్టేబులు ఈ సంఘటన చూస్తూ వూరుకొనడం, ప్రోత్సహించడం జరిగిందనే విషయం కనుక తేలితే ఆ హెడ్ కానిస్టేబులు పైన చర్య తీసుకుంటాను. ఈరేగింపు పేరెంట్సు పర్మిషన్ లేకుండా తీసుకున్నారనే విషయం గురించి చూస్తే అది మునిసిపల్ హైస్కూలు. అసలు అదేమిటనే విషయం కూడా విచారణ చేయిస్తాను. ఎ.ఎ.క్యూ. 5000 నెంబరు గల

re : Restriction on Harijans of Paladugu Village in Medikonduru Mandal of Guntur District to take Drinking Water from the well of High Caste People.

కారు లోకనాథంనాయుడుగారిని మధ్యలో దించి వెనక్కు ఏ డ్రయివరుతో పంపించారు, ఆ డ్రయివరు ఎవరు, ఆయన మీద యాక్షను తీసుకున్నారా అనే విషయం కూడా దర్యాప్తు చేయిస్తాను. మొత్తం మీద లోకనాథంనాయుడుగారిని కొట్టి, చిత్రహింసలు పెట్టి అక్రమ నిర్బంధం చేశారని కేసు పెట్టడం జరిగింది. పోలీసు డిపార్టుమెంటు తీసుకోవలసిన చర్యలు సకాలంలో తీసుకున్నాము. గౌరవ సభ్యులు ఇప్పుడు మీ ద్వారా తీసుకొనివచ్చిన విషయాల సైన కూడా పరిశీలన చేయిస్తాను.

శ్రీ కె. విద్యాధరరావు :— మునిసిపల్ హైస్కూల్లు, ప్రయివేటు హైస్కూల్లు అని అంటున్నారు. ఆ చైర్మన్ మునిసిపల్ టీచర్సును స్వంత సొత్తుగా వాడుకొంటూ అరాచక పనులు చేస్తున్నా ఆయన మీద చర్య తీసుకోలేమని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. ఇది క్రమబద్ధమైన విషయం కాదు. హెడ్ మాస్టరు ప్రొసెషనుకు పిల్లలను తీసుకొని వెళ్ళడమనేది వాస్తవం. నా దగ్గర ఫోటోలు వున్నాయి, అవి మీకు పంపిస్తాను. మునిసిపల్ చైర్మన్ ఆధీనంలో వుందని ఆయన చెప్పినట్లు చేయడానికి లేదు. పిల్లలను రెచ్చగొట్టి ప్రొసెషనుకు తీసుకొని వెళ్ళడమనేది క్రమబద్ధమైన విషయం కాదు. అందుచేత ఆయన మీద యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వి. నాగేశ్వరరావు :— హెడ్ కానిస్టేబులు ఆ సంఘటన చూస్తూ వున్నదీ, లేనిదీ అదే రకంగా ఎ.ఎ.క్యూ. 5000 కారులో తిరిగి ఏ డ్రయివరు తీసుకొని వచ్చినదీ, ప్రొసెషనులో పిల్లలను యెందుకు వుపయోగించవలసి వచ్చింది అని, హెడ్ మాస్టరు అధికార దుర్వినియోగం చేశారా అనే విషయాన్ని ఉన్నతాధికారులతో దర్యాప్తు చేయించి దీని మీద వెంటనే చర్య తీసుకొనడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

CALLING ATTENTION MATTERS

re : Restriction on Harijans of Paladugu Village in Medikonduru Mandal of Guntur District to take Drinking Water from the well of High Caste People.

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభాభారతి) :—

అధ్యక్షా, మేడికొండూరు మండలం, పాలడుగు గ్రామంలో షుమారు 160 హరిజన కుటుంబాలు వున్నాయి. ఈ 160 కుటుంబాలలో, 100 కుటుంబాలు ఆరుంధతీయ కులానికి, షుమారు 60 ఆదిఆంధ్ర (మాల) కులానికి చెందినవి. పాలడుగు ప్రధాన గ్రామములో, హరిజనవాడలో మంచి నీరు అందుబాటులో లేదు. ఈ దిగువ తెలిపిన విధంగా పాలడుగు గ్రామంలో మూడు ప్రధాన మంచినీటి బావులు వున్నవి.

Calling Attention Matters :

re Restriction on Harijans of Paladugu Village in Medikonduru Mandal of Guntur District to take Drinking Water from the well of High Caste People.

1) పాలడుగు గ్రామంలోని పెద్దచెరువు ప్రక్కన మంచినీటి బావి వున్నది.

2) శ్రీ గుంటుపల్లి కోటేశ్వరరావుకు చెందిన 294 సర్వే నెం. పట్టాభూమిలో ఒక బావి వున్నది.

3) అరుంధతీయుల స్వంత ప్రయివేటు భూమిలో ఒక మంచినీటి బావి వున్నది.

ప్రధాన గ్రామంలోని సవర్ణ హిందువులు, పై (1)వ అంశంలో పేర్కొన్న చెరువు పోరంబోకులో తవ్వించిన మంచినీటి బావి నుండి త్రాగేనీటిని తెచ్చుకుంటున్నారు. అరుంధతీయులు కొనుగోలు చేసిన ప్రయివేటు పట్టా భూమిలో అరుంధతీయుల కోసం ప్రత్యేకంగా త్రవ్వించిన బావి నుండి అంటే పై (3)వ అంశంలో తెలిపిన బావి నుండి అరుంధతీయులు మంచినీరు తెచ్చుకుంటున్నారు. అరుంధతీయులకు సంబంధించినంత వరకు, వారినెవరూ వేధించడం లేదు, వారికి మంచినీటి సమస్య లేదు. కానీ, 60 హరిజన కుటుంబాల విషయంలో, వారు సాంప్రదాయకంగా పాలడుగు గ్రామంలోని శ్రీ గుంటుపల్లి కోటేశ్వరరావుకు చెందిన ప్రయివేటు బావి నుండి అంటే పై (2)వ అంశంలో పేర్కొన్న బావి నుండి అనాదిగా మంచినీరు తెచ్చుకుంటున్నారు. అప్పటి నుండి యీనాటి వరకు యీ ప్రయివేటు బావి యజమానికి, హరిజనుల (మాలలు) కు మధ్య తగాదా యేదీ లేదు.

ప్రయివేటు బావి యజమానికి, హరిజనులకు మధ్య గల విభేదాల కారణంగా, హరిజనులు బావిలో నుండి నీళ్ళు వాడుకోకుండా బావి యజమాని ఆ బావి చుట్టూ కంచె కట్టించాడు.

యజమాని ఆ బావికి ఒక పంపు సెట్టును అమర్చి రెండు ఎకరాలలో గల నిమ్మ తోటకు నీరు పారుదల చేస్తున్నాడు. బావి నీటిని వాడుకోవడానికి హరిజనులు ప్రయివేటు హక్కును క్లెయిము చేస్తున్నారు. సత్తెనపల్లి మున్సిఫ్ మేజిస్ట్రేటు కోర్టులో యీ విషయమై సివిల్ దావాలు దాఖలు చేశారు. అవి పెండింగులో వున్నాయి.

పైన పేర్కొన్న ప్రయివేటు బావికి అదనంగా, హరిజనవాడకు 300 మీటర్ల దూరంలో ప్రజలకు మంచినీటి వనరులుగా వుపయోగపడే ఒక దిగుడు బావి, ఒక బోరు బావి వున్నాయని తెలిసింది. హరిజనులు ప్రస్తుతం ఆ పబ్లిక్ బోరు బావి నుండి మంచినీటిని తెచ్చుకొంటున్నారు. హరిజనులు ప్రస్తుతం మంచినీటిని తెచ్చుకొంటున్న బోరు బావికి, హరిజనవాడకు మధ్య 300 మీటర్ల దూరం వుండగా, గుంటుపల్లి కోటేశ్వరరావు ప్రయివేటు బావి నుండి హరిజనవాడ సుమారు 250 మీటర్లు వుంటుంది. గ్రామంలో మంచినీటికి కొరత లేదు. యీ గ్రామానికి రక్షిత నీటి సరఫరా పథకం

re : Restriction on Harijans of Paladugu Village in Medikonduru Mandal of Guntur District to take Drinking Water from the well of High Caste People.

మంజూరయింది. ఒకటిన్నర సంవత్సరాలలో, హరిజనవాడతో సహా, ఆ గ్రామాని కంటికి రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని వర్తింపజేస్తారు.

ఈ విషయం కోర్టు విచారణలో వున్నదని కలెక్టరు తెలియపరిచారు. ఎవరినీ వేధించడం జరగలేదు.

శ్రీ సిహెచ్. జయరాంబాబు :— అధ్యక్ష, గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం, పాలడుగు గ్రామంలో హరిజనులు కాంగ్రెస్ పార్టీకి ఓటు చేశారని ఎన్నికల తరువాత గుంటుపల్లి కోటేశ్వరరావుకు చెందిన బావి నుంచి వారిని నీరు తీసుకోకుండా చేయడం జరుగుతున్నది.మార్చి నెలలో ఆ హరిజనులు మా దృష్టికి తీసికొనిరాగా నేను, శ్రీ మహమ్మద్ జానీగారు కలిసి ఈ విషయం కలెక్టరు దృష్టికి తీసుకొని వెళ్ళడం, కలెక్టరుగారు ఆర్.డి.ఓ.ను డెప్యూట్ చేసి కంచె తీసివేసి ఆ హరిజనులకు మంచినీరు అందించాలని ఆదేశించారు. ఆ ఆర్.డి.ఓ. గారు ఆ విధంగా చేశారు. ఆ హరిజనులకు గుంటుపల్లి కోటేశ్వరరావుకు చెందిన బావి సౌకర్యమొక్కటే వుంది. అందువల్ల వారికి నీరు తెచ్చుకునే అవకాశం లేదు. ఆ బావి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని హరిజనులకు మంచినీటి సౌకర్యం కలుగజేయాలని కోరడం జరిగింది. అందుచేత ఆ బావిని ప్రభుత్వము స్వాధీనం చేసుకొని ఆ హరిజనులకు మంచినీటి వసతి కలుగజేయాలని కోరుతున్నాను. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన విషయం సత్యదూరమని మనవి చేస్తున్నాను. అందుచేత మంత్రిగారు ఆ గ్రామం సందర్శించి ఆ హరిజనులు మంచినీటి వసతి లేక బాధపడుతున్నారో లేదో పరిశీలించాలని కోరుతున్నాను.

(శ్రీమతి వై. సీతాదేవి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ మహమ్మద్ జానీ :— ఈ హరిజనులకు ఉద్దేశించిన బావి -కోటేశ్వరరావు పొలంలో వున్న బావి నుంచే దాదాపు వంద సంవత్సరాల నుంచి హరిజనులు మంచినీరు తెచ్చుకుని త్రాగడం జరుగుతున్నది. దురదృష్టవశాత్తూ గత కొద్ది నెలల క్రితం కోటేశ్వరరావు మనుషులు హరిజనులను మంచినీరుకు రాకుండా ఆటంకపరచి కంచె వేయడం జరిగింది. హరిజనులు జిల్లా కలెక్టరుకు తెలియజేయడం - వారు ఆర్డీవోను పంపించి ఆ కంచె తొలగించమని చెప్పడం జరిగింది. ఇన్‌ఫ్లూయన్స్ కలిగిన వారు కాబట్టి మోతుబరులు కాబట్టి ఆఫీసర్లను, ప్రభుత్వాన్ని ఇన్‌ఫ్లూయన్స్ చేసి మళ్ళీ హరిజనులను మంచినీరుకు రాకుండా చేయడం జరిగింది. హరిజనుల సంక్షేమ కార్యక్రమం క్రింద ఆ బావిని, దానికి సంబంధించిన రెండు ఎకరాల భూమిని ఎక్వయిర్ చేసి, వారికి ఇవ్వాలని కోరుతున్నాను. మంత్రి ఈ విషయాలు కూలంకషంగా పరిశీలించి - ఆ గ్రామం సందర్శించి - ప్రభుత్వ పరంగా ఆ రెండు ఎకరాల భూమిని సేకరించి - ఆ

re . Restriction on Harijans of Paladugu Village in Medikonduru Mandal of Guntur District to take Drinking Water from the well of High Caste People.

భూమి హరిజనులకు వచ్చేటట్లు చూడాలి. ఇంకో మంచినీటి బోర్ వుంది అని మంత్రి చెప్పారు - అది సత్యదూరం. ఎన్నో సంవత్సరాల నుంచి వారు ఈ బావి నుంచే మంచినీరు తెచ్చుకుంటున్నారు. మంత్రిగారు ఆ గ్రామం సందర్శించి, ఈ సమస్య పరిష్కరించాలి.

శ్రీ పి. వెంకటపతి :— ఇది నా నియోజక వర్గంలోని గ్రామం. ప్రతి సమస్యకు దానికి వున్న శీర్షికను బట్టి దానికి సుయిన అర్థం రాదని మనవి చేస్తున్నాను. హరిజనులను అగ్రకులాల వారు చాచి నీరు తెచ్చుకోనివ్వడం లేదు అంటున్నారు. అందులో పెద్ద భూస్వాములు ఈ చిన్న రైతును నష్టపరచాలని ఈ సమస్యను సృష్టించారు తప్ప లక్కడ హరిజనుల సమస్య లేదు. దీనికి హౌస్ కమిటీ వేసి పరిశీలించినా నాకు ఆభ్యంతరం లేదు. హరిజనుల పక్షాన యెవరు యెలా పని చేస్తున్నారో అందరికీ తెలుసు. బోర్ వున్న మాట వాస్తవం. నేను అక్కడ సమితి అధ్యక్షుడిగా వున్నాను మొన్నటి వరకు. అప్పుడు ఒక బావికి మంజూరు యిచ్చాము - యిప్పుడు సమితి కూడా బావి మంజూరు చేసి వున్నది. అక్కడ నీరు సమస్య కాదు. వాటర్ సప్లయ్ స్కీము మంజూరు చేసి వున్నాము. ఇలా మాట్లాడటం వారికి అన్యాయం చేసే పని కానీ వారికి వేలు చేసేది కాదు రెండెకరాలు కాదు పది ఎకరాలు ఎక్వయిర్ చేయమనండి - ప్రోత్సహిస్తాము. కోటేశ్వరరావు భూమే కావాలని యేమిటి? వంద గజాలలో బావి యేర్పాటు చేయడానికి అవకాశం వుంది. పాషిక సత్యాలు పట్టుకుని సభలో ఇలా మాట్లాడటం మంచిది కాదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— బోర్‌వెల్ లేదని సభ్యులు చెపుతున్నారు. కలెక్టరు రిపోర్టు ప్రకారం బోర్‌వెల్ వుందని రిపోర్టు వచ్చింది. లేనట్లయితే తప్పకుండా ఏక్షను తీసుకోడం జరుగుతుంది. ప్రభుత్వం హరిజనులకు నీరు గురించి ల్యాండ్ ఎక్వయిర్ చేయాలని సూచించారు. నన్ను ఆ గ్రామం వెళ్ళమని కూడా సూచించారు. అసెంబ్లీ అయిన తరువాత పర్సనల్‌గా ఎంక్వయిరీ చేస్తాను - చేసి నిర్ణయం తీసుకోడం జరుగుతుంది. ఈ విషయం కోర్టులో వుందని కూడా తెలిపాను. హరిజన కాలనీకి 300 మీటర్ల దూరంలో ఈ బోర్‌వెల్ వుందని చెప్పారు. 250 మీటర్ల దూరంలో ఈ బావి వుందని చెప్పారు. మంచినీరు తప్పకుండా యేర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాము. స్మాల్ ఫార్మర్స్ అయితే ఎక్వయిర్ చేయడానికి వీలు లేదు. పెద్ద రైతు అయితే ఎక్వయిర్ చేయడానికి వీలుంటుంది. తప్పకుండా కృషి చేయడానికి ప్రయత్నం చేస్తాము.

re : Grabbing of Hanuman Temple land measuring 4 acres situated at circle 2 of Bahdurpura, Hyderabad by non-Hindus.

శ్రీ ఎ ధర్మారావు :— వెంటపతిగారి నియోజక వర్గంలో వుంది - వారు పరిశీలించకుండా చెప్పారు అనుకోను. వారు మంచినీటి విషయం మాకు రిప్రజంట్ చేయడం జరుగుతున్నది. మంత్రి స్టేట్‌మెంట్ ప్రకారం హరిజనులు తరతరాలుగా ఆ బావి నీరు వాడుకుంటున్నారు. ఈజ్‌మెంట్ రైట్ వారికి వుంటుంది - ఒకరు కాదన డానికి వీలులేదు. వారికి నష్టం కలిగించే విధంగా వారిని నివారించడం అంటే దానికి రాజకీయ కారణాలు వుండి వుంటాయి. హరిజనుల సెంటిమెంట్ కూడా వుండి వుంటుంది. సోషల్ బాయ్‌కాట్ కూడా వుంది. ఇది మరింత పెరగకుండా మంత్రి వెళ్ళి చూసి, పరిష్కారం చేస్తారని భావిస్తున్నాను.

శ్రీమతి కె ప్రతిభా భారతి :— నేను పర్సనల్‌గా ఎంక్వయిరీ చేస్తే తప్ప కుండా న్యాయం జరుగుతుందని నమ్మకం వుంది. అసెంబ్లీ అయిన తరువాత పర్సనల్‌గా వెళ్ళి చూసి పరిష్కారం చేస్తాను.

re : Grabbing of Hanuman Temple land measuring 4 acres situated at circle 2 of Bahdurpura, Hyderabad by non-Hindus.

దేవాదాయ, గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీ యన్. యతిరాజారావు) :—

దేవల్ మహాదేవజి, దేవల్ హనుమాన్‌జి, రామచంద్రాజి, కాలభైరవజి దేవాలయాలను దేవాలయాల పుస్తకంలో రిజిష్టరు చేయడమయింది. ఆ దేవాలయాలు హైదరాబాదులోని బహదూర్‌పురలో వున్నాయి. ఆ దేవాలయాల క్రింద సర్వే నెంబరు 157లో రెండు ఎకరాలు,సర్వే నెంబరు 158లో రెండు ఎకరాల, పదహారు గుంటల భూమి వుంది. ఆ భూమి దేవాలయ ఆవరణ చుట్టూ వుంది. ఆది బహదూర్‌పురలోని కిషన్‌బాగ్ దేవాలయానికి చాలా దగ్గరలో వుంది. ఆ భూమే కాకుండా మహబూబ్‌నగర్ జిల్లా, షాద్ నగర్ తాలూకాలోని కోనపల్లి, కొండారెడ్డిపల్లి గ్రామాలలో వున్న 19 ఎకరాల 28 గుంటల భూమి కూడా సదరు దేవాలయాల క్రింద వుంది. ఈ దేవాలయం శ్రీ సత్య నారాయణ మిస్రి పరిపాలనా నియంత్రణ క్రింద వుంది. ఆయన ఈ దేవాలయపు ముతవల్లి. ఆయన చాలా కాలం క్రింద చనిపోయాడు. ఆయన కుమారుడు శ్రీ బలరాంపర్‌షాద్ సంస్థ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు.

కొంతమంది ఈ దేవాలయపు భూమి అక్రమంగా ఆక్రమించుకుంటున్నారన్న విషయం 1984 జూన్‌లో దేవాదాయాల శాఖ దృష్టికి వచ్చినప్పుడు ఈ అక్రమ ఆక్రమణలను తొలగించడానికి దేవాలయ స్థలంలో కొంతమంది పోలీసు సిబ్బందిని వుంచాల్సిందిగా హైదరాబాదు జంట నగరాల అసిస్టెంట్ కమీషనరు, పోలీసు కమీషనరును, తదితర సంబంధిత పోలీసు అధికారులను కోరారు. శ్రీ బలరాం పర్‌షాద్ యీ

Calling Attention Matters :
re : Grabbing of Hanuman Temple land measuring 4 acres situated at circle 2 of Bahdurpura, Hyderabad by non-Hindus.

దేవాలయ ఆస్తిని ఎక్షించడంలో అధిక శ్రద్ధ తీసుకోకపోవడం మూలంగా జంటనగరాల అసిస్టెంట్ కమిషనరు, నిర్ణీత కార్యవిధానాన్ని పాటిస్తూ 1985 ఫిబ్రవరిలో 5 మందితో ఏంశపారంపర్యం కాని ఒక ట్రస్టు బోర్డును యేర్పాటు చేశారు. శ్రీ సుభాష్‌సింగ్ 4-3-1985 నుండి చేర్మన్‌గా పని చేస్తున్నారు. దేవాలయానికి చెందిన సర్వే నెం. 157లోని భూమికి సంబంధించిన పట్టా హక్కులను రద్దు చేసుకొని శ్రీ సజ్జనాల్ అనే అతను భూమి అక్రమ అమ్మకానికి ప్రాప్పర్డట్లు కనపడుతున్నదని ప్రస్తుత చేర్మన్ 27-4-1985న జంట నగరాల అసిస్టెంట్ కమీషనరుకు తెలియజేశారు. ఈ లేఖ ఆధారముగా, సజ్జనాల్ పేరిట పట్టా మంజూరు అయి వుంటే దానిని రద్దు చేయవల్సిందిగా జంటనగరాల అసిస్టెంట్ కమీషనరు 8-5-1985న రెవెన్యూ డివిజనలు అధికారికి లేఖ వ్రాశారు. హైదరాబాదులోని దేవాదాయ శాఖ డెప్యూటీ కమీషనరు, జంట నగరాల అసిస్టెంటు కమీషనరుతో కలిసి గత వారంలో దేవాలయాన్ని దర్శించారు. శ్రీ మిర్జా కుర్షీద్ అలీబేగ్ అనే ఆయన దేవాలయానికి చెందిన స్థలంలో ఇల్లు కట్టుకుంటున్నట్లు వారు కనుగొన్నారు. ఈ విషయాన్ని గూర్చి విచారింపగా, తాను శ్రీ మొయినుద్దీన్ వద్ద నుండి ఆ స్థలాన్ని కొన్నానని, శ్రీ మిర్జా కుర్షీద్‌అలీబేగ్ తెలిపి, ఆ మేరకు ఒక వాజ్మూలం ఇచ్చారు. తదుపరి నిర్మాణం పనిని ఆపివేయవలసిందిగా డెప్యూటీ కమీషనర్ ఆయనను కోరారు. అక్రమణదారులను తొలగించడానికి, దేవాలయం పేరిట కాకుండా మరెవరికైనా పట్టాలు మంజూరు అయి వుంటే వాటిని రద్దు చేసేందుకు రెవెన్యూ శాఖకు అవసరమైన ఫిర్యాదులను దాఖలు చేయడానికి అన్ని చర్యలు తీసుకోవలసిందిగా జంటనగరాల అసిస్టెంట్ కమీషనరు చేర్మన్‌ను ఆదేశించారు.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇప్పుడు మంత్రిగారు చెప్పేది సత్యనారాయణ కథ లేక పురాణమా నాకు అర్థం కావడం లేదు. అసలు విషయం చెప్పకుండా యేదో చెబుతున్నారు. అసలు విషయం కావాలి. ఇది అతి ప్రాచీనమైన దేవాలయం. దీని క్రింద భూమి వుందని మంత్రిగారు అంగీకరించినారు. దానిని ప్రొటెక్టు చేయడం కోసం యే చర్య తీసుకున్నారో వారు అందులో యివ్వలేదు. అన్‌సోషల్ ఎలిమెంట్స్ ఆ దేవాలయ గర్భగుడి ఆనుకొని వున్న ప్లాట్స్ అమ్ముకొని ఆ దేవాలయం ఆస్థిని లంతా ధ్వంసం చేసి లక్షల రూపాయలు కాజేస్తున్నారు. ఈ నగర పురపాలక సంఘం వారి అనుమతి లేకుండా అక్కడ బిల్డింగ్స్ సిమెంట్‌తో యిల్లీగల్‌గా కడుతున్నారు. ఆ ఊర్లోవున్న వారు ఆంతా వచ్చి అక్కడున్నటువంటి స్పెషల్ ఆఫీసర్‌కు ఆ విషయం తెలిపితే వాటిని డిస్మెంటిల్ చేయడానికి యీ నాటికి ఏమీ చర్య తీసుకోవడం లేదు. ఇట్లా లక్షలు లక్షలు రూపాయలు విలువగల దేవాలయం భూమి యితర మతస్థులు కబ్జా చేసుకొని అన్యాయం చేస్తున్నారు. దేవాలయం పవిత్రతను రూపుమాపుతున్నారు. అక్కడు

re : Grabbing of Hanuman Temple land measuring 4 acres situated at circle 2 of Bahdurpura, Hyderabad by non-Hindus.

న్నటువంటి దాదాపు 30, 40 గ్రామాల వారు దానిని పవిత్ర భూమిగా, మంచి దేవాల యముగా భావించి పూజలు చేయించుకోవడానికి వస్తారు. కాని రోడ్లు, గూండాలు అక్కడ నిలబడి ఆ దేవాలయానికి రానీయకుండా చేస్తున్నారు. దీనికి యే చర్య తీసు కుంటున్నారో యెందుకు చెప్పరు? ఆ దేవాలయం భూములను కాపాడేందుకు ప్రభుత్వం యేమి చేస్తున్నది? ఎవరయితే అక్కడ మున్సిపల్ అధికారుల పర్మిషన్ లేకుండా యిల్లీగల్‌గా దానిని ఎంక్రోచ్ చేసి కట్టడాలు కడుతున్నారో వాటిని వెంటనే డిస్మేంటిల్ చేయడానికి పూనుకుంటున్నారా స్పష్టంగా చెప్పవలసి వుంది.

శ్రీ యన్. యితిరాజారావు :— దీనిని గురించి చాలా చర్యలు తీసికోవడం జరిగింది. ఎందుచేతనంటే 1984కోనే యీ ఎండోమెంట్ శాఖ దృష్టికి రావడం జరిగింది. ఏచ్చిన వెంటనే యీ ట్రస్ట్ బోర్డును యేర్పాటు చేయడం జరిగింది. ఆ ట్రస్ట్ బోర్డు వారు కోర్టులో మూవ్ చేయడం జరిగింది. మొదట ఎంక్రోచర్స్ కోర్టుకు పోయినారు. ఆక్యుపెన్సీ రైట్ యొక్క సర్టిఫికేట్ సంపాదించుకొని కోర్టుకు పోయి ట్రస్టీ పైన ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారు. ఆ భూమిలోకి ట్రస్టీస్ రాకుండా నిరో ధించడానికి ఎంక్రోచర్స్ ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకోవడం జరిగింది. దానిని రద్దు చేయ డానికి తిరిగి వెనే కోర్టులో ట్రస్టీస్ వెనుపున కోర్టుకు వెళ్ళడం జరిగింది. ట్రస్టీస్ కేసు వేసినారు. ఇప్పుడు ఎంక్రోచర్స్ యెవరయితే వున్నారో ఆ ఎంక్రోచర్స్ కన్‌స్ట్రక్షన్ చేయకుండా లట్టి భూమిని యెవరికీ అమ్మకుండా కట్టుబాట్లు చేస్తూ కోర్టు యీ ఆర్డరు యివ్వడం జరిగింది. ఈ ఆర్డరు తీసుకోక ముందు, యీ ఇంజక్షన్ ఆర్డరు రాకముందు యీ మున్సిపాలిటీ వారికి వ్రాయడం జరిగింది. మున్సిపాలిటీ వారికి మూడు సార్లు డేట్ యిచ్చినా అక్కడకు రాకుండా, ఆ దురాక్రమణను నిరోధించకుండా ఉండడం జరిగింది. పోలీసు వారు కూడా అక్కడకు రావడం జరగలేదు. యం.సి.హెచ్. నుంచి కూడా మూడు సార్లు నోటీసు యిచ్చి, మూడు సార్లు డేట్ కూడా పెట్టడం జరిగింది. కాని ఆ యొక్క అక్రమ కట్టడాలను డిమాలిష్ చేయడానికి యెవరూ రాకపోవడానికి కారణాలు మా దగ్గర లేవు. కానీ మొదట దురాక్రమణదారులకు నోటీసులు ఇవ్వడం జరిగింది. మునిసిపాలిటీ సరిగా చర్యలు తీసుకోలేదు. ప్రస్తుతం యిప్పుడు కోర్టులో లేనివి, వారిని తొలగించడానికి తక్షణం చర్యలు తీసికుంటున్నాము. ఈ యొక్క అధీనంలో జంట నగరాలలో దాదాపు 10కి పైగా వున్నాయి. 14 ఎకరముల స్థలం వుంది. ఈ జంట నగరాలలో 1500 లకు పైగా దేవాలయాలు వున్నాయి. దీనికి దాదాపు 200 ఎకరములు వుందని అంచనా వుంది. ఇకపోతే దీనికి ఒక అసిస్టెంట్ కమీషనరు యీ 1500 దేవాలయాలకు సంబంధించినవి చూస్తున్నారు. తెలంగాణాకు అంతటికీ ఒకరే డెప్యూటీ కమీషనరు వున్నారు. కాబట్టి యీ చర్యలు తీసుకోవడానికి కొంత ఆలస్యం అవుతున్న

మాట నిజమే. ఈ చర్యలు సక్రమంగా తీసుకోవడానికి, ముందు ఈ కార్యక్రమం అంతా జాగ్రత్తగా చేపట్టేందుకు యిప్పుడు ఎండోమెంట్ కమీషనరుగారి రిపోర్టు కోసం యెదురు చూస్తున్నాము. ఆ రిపోర్టు సెప్టెంబరులో వస్తుంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత ఆ దురాక్రమణదారులను తొలగించడానికి ఏమిచేయాలో అందుకు సక్రమమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ఈ సిటీలో భూములు గురించి యీ మధ్యనే ఒక ప్రపోజలు ప్రభుత్వం పరిశీలనలో వుంది. ఒక డెప్యూటీ కమీషనరు, నలుగురు అసిస్టెంట్ కమీషనర్లు, దాదాపు 15 మంది ఇన్‌స్పెక్టర్స్‌తో ఒక స్క్వాడ్ యేర్పాటు చేసి యెక్కడెక్కడ యీ దేవాలయ భూమి దురాక్రమణ జరిగిందో వాటిని సర్వే చేయించి యీ ఎండోమెంట్ సెక్షన్ 75 ప్రకారం ఆ భూమి దురాక్రమణ చేసిన వారిని తొలగించడానికి అధికారం వుంది. ఆ విధంగా డెప్యూటీ కమీషనరును ఏర్పాటు చేసి వారి మీద సక్రమమైన చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— ఆ విషయం స్పష్టంగా వుందా?

శ్రీ యన్. యతిరాజారావు :— దానిపైన చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అసలు విషయం అర్థం చేసుకోవాలి. యేదైతే ఎండోమెంట్ కమిటీని వేసినారో ఆ కమిటీలో వున్నటువంటి ట్రస్టీనే కొడీలతో, గూండాలతో కుమ్మక్కు అయి అక్కడున్నటువంటి ప్రజలకు అందుబాటులో లేకుండా ఆ దేవాలయ భూములను అమ్ముకుంటున్నారు. అది అభియోగం.

శ్రీ యన్. యతిరాజారావు :— దీనికి చెప్పవలసినవి చాలా వున్నాయి.

శ్రీ ఎ. నరేంద్ర :— చెప్పండి. దేవాదాయ శాఖ వారు వారిని నమ్మి ట్రస్టీలుగా వేసినారు. వారు దొంగలు అయిపోతున్నట్లు నమోదు అవుతోంది. వారు అమ్ముకుంటున్నారు. వారు రౌడీలతో కుమ్మక్కు అయి వారి యొక్క ఫంక్షనింగ్స్‌కు అడ్డం వచ్చి ప్రజలు స్టే తీసుకొని వచ్చినారంటున్నారు. ప్రజలకు ఆ ట్రస్టీల మీద నమ్మకం పోయింది. కనుక ఆ ట్రస్టీల మీద దేవాదాయ శాఖ తీసుకోబోయే చర్య యేమిటి? రెండవది, మంత్రిగారు సహృదయం చెబుతూ 2,3 సార్లు మున్సిపాలిటీ వారికి నోటీసులు యిచ్చినా రాలేదని అన్నారు. ఆ విధంగా యెందుకు రాలేదు? వాటిని యెందుకు కూలగొట్టలేదు? అది దేవాలయ శాఖ అసమర్థతా? మునిసిపల్ కార్పొరేషన్ అసమర్థతా? లేక ప్రభుత్వ అసమర్థతా? వారు వాటిని కూలగొట్టలేదంటే దానిలో ఉద్దేశ్యం స్పష్టంగా యేమి కనపడుతున్నదంటే వీరుకూడా ఆ లాలూచీదార్లతో లాలూచీపడి నోటీసు ఇచ్చినా వాటిని కూలగొట్టడం జరగలేదు. కనుక ఆ ఆస్థిని రక్షించడానికి తీసుకున్న చర్య

re : Grabbing of Hanuman Temple land measuring 4 acres situated at circle 2 of Bahdurpura, Hyderabad by non-Hindus.

యేమిటి? కమీషనరును పెట్టినాము, అక్కడ అన్ని దేవాలయాలు వున్నాయి అని యివన్నీ యెందుకు? యుద్ధ ప్రాతిపదిక మీద వెంటనే ఆ కబ్జాలో వున్నవి ఎప్పటిలోగా తీసుకుంటారో చెప్పండి.

శ్రీ యన్. యతిరాజారావు :— దీనికి ముందే వారు కోర్టుకు వెళ్ళడం, 12-30 p.m ఇంజక్షన్ ఆర్డరు తెచ్చుకోవడం జరిగింది. అందువలన పెండింగులో వుంది. వీరు తొలగించడానికి వెళ్ళితే రెండు కేసులు కోర్టులో వున్నాయి. ఆక్రమించి వున్న వారి పేర్లు నా దగ్గర వున్నాయి. సభ్యులు చదవమంటే చదువుతాను. ట్రస్టీస్‌గాని, మరి ఎవరూ గాని ఇందులో లాలూచీ పడలేదు. ట్రస్టు బోర్డు ద్వారా ఇంతవరకు ఎట్లాంటి చర్యయి లేనుకోలేదు. ట్రస్టు బోర్డు లాలూచీ జరగలేదు. వారికి వున్న సంబంధిత హక్కులు రద్దు చేయవలసిందిగా ఆర్.డి.ఓ. దగ్గర అపీల్ ట్రస్టీలు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగారు మునిసిపాలిటీ వారు యెందుకు పోయి పగులగొట్టలేదని అడిగారు. పూర్తి ఇన్ఫర్మేషన్ తీసుకుని సభకు ప్రిపేరు అయి ఎందుకు రాకూడదని అడిగారు. అది మునిసిపాలిటీకి సంబంధించిన వ్యవహారం ఈ విషయంలో మా డిపార్టుమెంటు ద్వారా వారికి లెటరు వ్రాయిస్తాను. కోర్టులో వున్నది కాబట్టి తేలేదాకా యేమీ చేయడానికి వీలులేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— ట్రస్టీలు మీద నమ్మకము లేకనే సభ ముందుకు తీసుకుని వచ్చాను. కబ్జా చేసిన వారి పేర్లు చెబుతాను అని అన్నారు. ఆ పేర్లు చెప్పండి. గవర్నమెంటు ఆస్థులు యెంతోమంది కబ్జా చేస్తున్నారు అని మీకు సమాచారం యిస్తూ, గవర్నమెంటు ఆస్థులను కాపాడండి అని మీకు సమాచారం యిస్తూ, ల్యాండ్ గ్రేబింగ్ జరుగుతున్నది దానిని ఆపుచేయండి అని కోరుతున్నాను.

శ్రీ యన్. యతిరాజారావు :— సభ్యులకు ఈ విషయములో ఇప్పటికే చాలా విషయాలు తెలియచేశాను. నేను ఇక్కడ యేమీ విషయాలు దాచడం లేదు. దాచవలసిన విషయాలు యేమీ లేవు. తీసుకోవలసిన చర్యలు అన్నీ తీసుకుంటున్నాము, కోర్టులో కేసు పెండింగు వుంది, అక్కడ పరిష్కారము అవ్వాలి. ట్రస్టీ బోర్డును 1985 ఫిబ్రవరిలో యేర్పాటు చేశాము. ఆ సంగతి దృష్టికి వచ్చిన తరువాత అన్ని చర్యలు తీసుకుంటున్నాము. ఇంతకన్నా నేను యేమీ చెప్పే పరిస్థితిలో లేను. ఆ పేర్లు వివరాలు యివి :

శ్రీ మహ్మద్ మొహినిద్దీన్ — 2500 చ. గజాలు, 157,158 సర్వే నెంబర్లు,
శ్రీమతి మహబూబ్ బీ — 500 చ. గజాలు,
శ్రీ అబ్దుల్ సాలే — 200 చ. గజాలు,

శ్రీ మిస్కీ మియా — 300 చ. గజాలు,

శ్రీ కుర్షీద్ మియా — 300 చ. గజాలు — వీరు ఆ భూమిని ఆక్యుపై చేయడం జరిగింది.

Dr. Vizarat Rasool Khan :— Who are the owners? who sold the land to these people?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— కమిషనరు ఈ చర్యలు తీసుకోవలసి వుంటుంది. పెంపుల్ ల్యాండ్ గ్రాబింగ్ విషయములో - ఎంక్రోచ్‌మెంటు విషయములో గ్రాబింగు ఆఫ్ ల్యాండ్ క్రింద సివిల్‌గా, క్రిమినల్‌గా చర్యలు వారిమీద తీసుకోవచ్చును. ఆ విధముగా కమీషనరుగారిని చర్యలు తీసుకోవలసిందిగా కోరుతారా?

శ్రీ యన్. యతిరాజారావు :— పరిశీలిస్తాను.

శ్రీ బి. నాగభూషణరావు :— మునిసిపల్ అధికారుల అనుమతి లేకుండా భవన నిర్మాణాలు జరిగినవి కదా వాటి గురించి కూడా పరిశీలిస్తారా?

శ్రీ యన్. యతిరాజారావు :— మునిసిపాలిటీ పర్మిషన్ లేకుండా భవన నిర్మాణము జరిగింది. వాటిని కూలగొట్టడానికి చర్యలు తీసుకోవడం జరిగింది.....

శ్రీ ఎ. నరేంద్ర:— ఇందాక సభ్యులు ఆ ల్యాండ్ ఎవరికి రిజిష్టరు చేశారు అని అడిగారు. దానికి సమాధానం యివ్వలేదు.

శ్రీ యన్. యతిరాజారావు :— సజ్జన్‌లాల్ అనే వ్యక్తి పవర్ ఆఫ్ ఎటార్నీతో ఆ కార్యక్రమము చేయడం జరిగింది. పవర్ ఆఫ్ ఎటార్నీ శ్రీ మొహినుద్దీన్‌ను తీసుకుని ఆ కార్యక్రమము చేయడం జరిగింది.

Dr. Vizarat Rasool Khan :— Actually, Sajjanlal is the person who has done all these things. He has given power of attorney to Sri Mohinuddin. The actual culprit is Sajjanlal.

శ్రీ యన్. యతిరాజారావు :—దానికి సంబంధించి ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికేట్ సంపాదించారు. అది కనుక కేన్సిల్ అయితే కేసు పోతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— ట్రస్టీల మీద అవసమ్మకం వుంది. ఎంక్వయిరీ చేయించి వెంటనే చర్యలు తీసుకోవడానికి ఆలోచన చేస్తారా?

శ్రీ యన్. యతిరాజారావు :— సజ్జన్‌లాల్ అమ్ముతున్నారు. సుభాష్‌సింగు గారు ట్రస్టీగా వున్నారు.

PAPERS LAID ON THE TABLE

1. re : Change of designation of P.A. to Collector.

Minister for Revenue (Sri Nallapareddi Sreenivasulu Reddi):- Madam, I beg to lay on the table a copy of the Notification issued with G.O.Ms. No. 563, Revenue, dt. 22-5-85 changing the designation of Personal Assistant to Collector as District Revenue Officer and Additional District Magistrate and delegation of certain powers to the District Revenue Officer and Additional District Magistrate as required under Section 5 of the A.P. District Collector's Powers (Delegation) Act, 1951.

2. re : Special Orders issued in G.O Ms. No. 1617, Revenue, dt. 31-10-1984.

Sri Nallapareddi Srecnivasulu Reddi :— Madam, I beg to lay on the Table copies of the Special Orders issued in G.O.Ms. No. 1617, Revenue, dt. 31-10-1984 and G.O.Ms. No. 1618, Revenue dt. 31-10-84 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal, as required under clause (6) of Act. 371-D of the Constitution of India.

3. re : Notifications issued in G.O.Ms. No. 499, G.A. (O.L.-I) Dept., dt. 21-9-1981 and G.O.Ms. No. 326, G.A., (O.L.-I) Dept., dt. 4-6-1984.

Minister for Education (Sri G. Muddu Krishnama Naidu):— Madam, I beg to lay on the Table copies of the Notifications issued in G O.Ms. No. 499 G.A. (O.L.-I) Department, dt. 21-9 1981 and G.O.Ms. No. 326, G.A. (O.L.-I) Department, dt. 4 6-1984, as required under Section 8 (2) of the A P. Official Language Act, 1966.

4. re : Audit Report of the Visakhapatnam Urban Development Authority for the years 1978-79 and 1979-80.

Minister for Municipal Administration (Sri K. Kala Venkata Rao) :— Madam, I beg to lay on the Table copies of the Audit Report on the Accounts of the Visakhapatnam Urban Development Authority for the years 1978-79 and 1979-80 as required under Section 24 (4) of the Andhra Pradesh Urban Areas (Development) Act, 1975.

Chairman :— Papers laid.

PAPERS PLACED ON THE TABLE

Chief Minister (Sri N.T. Rama Rao) :— Madam, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 9-9-1985. (See Appendix)

Chairman :— Papers laid.

5. Annual Financial Statement (Budget) For 1985-86 Demands for Grants.

Demand No. XX — Education (Continued)

శ్రీ ఎ. చిత్తరంజన్ (ఆచంట) :— అధ్యక్షా, విద్యామంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండ్సులో మంత్రిగారు గత సంపత్సరము చాలా చాలా చేశాము, ఈ సంవత్సరము విద్యాభివృద్ధి కొరకు యింకా క్రొత్తగా అవసరమైనటువంటి అభివృద్ధి పథకాలు చేపడుతున్నామని చెప్పారు. అయితే కేటాయించిన డబ్బును చూసినట్లయితే మంత్రిగారు యే రకంగా అభివృద్ధి పథకాలు చేపడతారో అర్థము కావడము లేదు. అందుచేత, మనదేశంలో నిరక్షరాస్యతను నిర్మూలన చేయడం ప్రధాన కార్యక్రమంగా పెట్టుకొన్నారు. అయితే సక్రమంగా, విజయవంతంగా కార్యక్రమం నడవాలంటే యీ సంవత్సరం బడ్జెటులో ప్రాథమిక విద్యకు ఎక్కువ కేటాయింపు చేయడం జరిగింది. ఇది గత సంవత్సరం కంటే తక్కువ. ఈ విధంగా వున్నప్పుడు ఎలిమెంటరీ విద్యను యే విధంగా అభివృద్ధి చేస్తారు? ఎలిమెంటరీ విద్యా విధానంలో చాలా వరకు పాఠశాల భవనాలు లేవు. ఇందుకు మంత్రిగారు ఒప్పుకున్నారు. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు అంటే టీచర్లు, చాక్‌పీసులు, బ్లాక్ బోర్డులు, భవనాలు వీటి కొరత అన్ని జిల్లాలలో కనబడుతున్నది. వీటిని చూడకుండా స్కూళ్ళను నెలకొల్పారాము, అభివృద్ధి చేస్తామంటే యెట్లా చేస్తారో నాకు అర్థం కావడం లేదు, పాఠశాలలు లేని గ్రామాలు 4,433 వున్నాయని మంత్రిగారన్నారు. కొన్ని గ్రామాలలో వున్న పాఠశాలలు చెట్ల క్రింద పని చేస్తున్నాయి. వాటిని మెరుగు పరచాలని మనవి చేస్తున్నాను.

హైస్కూల్సు పరిస్థితి అంతంతగానే వుంది. పెరుగుతున్న విద్యార్థుల దృష్ట్యా, భవనాలు సరిపోక, సెకండరీ, హైస్కూలు స్థాయిలో 2-3 షిఫ్టుల క్రింద స్కూళ్ళను నడుపుతున్నారు. వీటిని మెరుగుపరచే చర్యలు తీసుకోవలెనని మనవి చేస్తున్నాను. టీచర్లను పెంచవలసిన అవసరం వుంది. విద్యార్థులకు సరిపడే టీచర్లు లేని విషయం వాస్తవం.

యు.పి. స్కూళ్ళను హైస్కూళ్ళుగా చేసే కార్యక్రమం బాగా వుంది. పిల్లలు ఎంతో దూరం వెళ్ళి చదువుకొనే బాధ తగ్గుతుంది దీనివల్ల. సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున 3 సంవత్సరాలకు రూ. 36 వేలు యిచ్చిన అనంతరం, అదనంగా 2 సంవత్సరాలు అక్కడున్నచో, గ్రామస్థులను టీచర్లకు జీతాలు లేవని అడుగుతున్నారు. లేకపోతే స్కూళ్ళు క్యాన్సెల్ చేస్తామని అంటున్నారు. క్యాన్సెల్ చేస్తే తిరిగి పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్ళే యిబ్బందులు కలుగుతాయి. మూడు సంవత్సరాల అనంతరం. ప్రభుత్వమే ఆ టీచర్ల జీతాలు యిచ్చి, స్కూళ్ళను నడుపవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వుంది. గత సంవత్సరం 105 స్కూళ్ళలో 7 జిల్లాలలో వృత్తి విద్యను ప్రవేశపెట్టామని మంత్రిగారు అన్నారు. ఈ 105 పాఠశాలల్లో ఎంతవరకు ఇంప్లిమెంటయింది.

ఎంతవరకు ఇంప్లిమెంట్ కాలేదు? ఈ సంవత్సరం ఇంకా 16 జిల్లాలలో పెడతామని అంటున్నారు. కనీస సౌకర్యాలు లేవు అక్కడ. టెక్నికల్ టీచర్స్, లాబ్ పరికరాలు లేవు. ఇవి లేకుండా యెట్లా కొత్త వాటిని యేర్పాటు చేస్తారు? టీచర్లకు గత సంవత్సరములో జీతాలు యివ్వలేదు. ఇది జరుగకుండా రెక్టిఫై చేయాలని కోరుతున్నాను. యంత్రాంగాన్ని పటిష్టవంతంగా చేయాలని డిమాండు చేస్తున్నాను.

సెకండరీ స్కూలు విషయంలో ఎక్కువగా లెబోరేటరీ సౌకర్యాలు లేకపోవడం, తదితర కనీస సౌకర్యాలు లేకపోవడం మంత్రిగారికి తెలుసు. దీనిని మెరుగుపరచవలెనని కోరుతున్నాను. ఇపుడున్న విద్యా స్థాయిలోని సిలబస్‌ను మార్చవలసి వుంది. విద్యా రంగములో నూతన పద్ధతులను ప్రవేశ పెట్టి విద్యను అభివృద్ధి చేయాలని మనవి చేస్తున్నాను.

ప్రస్తుతం ఏ పరీక్షకయినా ఎంట్రెన్స్ పెట్టు పెడుతున్నారు. మనం విద్య నేర్పి, మనం యిచ్చిన సర్టిఫికెట్స్ ఏ స్థాయిలో వున్నాయో దీనినిబట్టి అర్థమవుతున్నది. దీనిని గుర్తించాలని మనవి చేస్తున్నాను.

స్కూళ్ళ బిల్డింగులకు 225 లక్షల రూపాయలు కేటాయించామని అన్నారు. ఇపుడు కట్టిన స్కూలు బిల్డింగులు పడే పరిస్థితిలో వున్నాయి. కట్టవలసినవి ఎక్కువగా వున్నాయి. ఎలా ఇవి సరిపోతాయో గమనించాలని కోరుతున్నాను, పెంచాలని కోరుతున్నాను.

డిగ్రీ కాలేజీకి సంబంధించి, ప్రభుత్వ కాలేజీలలో, ప్రయివేటు కాలేజీలలో కనీస సౌకర్యాలు లేవు. లెక్చరర్స్ లేరు. బిల్డింగులు లేవు. గత సంవత్సరం ఏవయితే చేస్తామని అన్నారో, అదే ఇపుడు చేయాలని మనవి చేస్తున్నాను. డిగ్రీ కాలేజీకి సంబంధించి తప్పనిసరిగా చర్య తీసుకోవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఐ.టి.ఐ. పాలిటెక్నిక్స్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రయివేటు ఇన్‌స్టిట్యూట్స్ వున్నాయి. కొన్ని ఐ.టి.ఐ. లు సెంట్రల్ అధీనంలో వున్నాయి. మనం మాతృ భాషను ప్రవేశపెట్టాలని అంటున్నాము. ఇక్కడున్న విద్యార్థులకు హిందీలో ప్రశ్న పత్రాలను యిస్తున్నాము. పిల్లలకు కష్టతరంగా వుంది. ఆ ఇన్‌స్టిట్యూట్స్ సెంట్రల్ అధీనంలో వున్నాయి. మన విద్యార్థులు సులభంగా ఆర్థం చేసుకొని వ్రాసే అవకాశం కల్పించాలి. దీని విషయంలో నాన్‌కాంగ్రెస్ ప్రభుత్వంగా ఫయిటవుట్ చేయాలని కోరుతున్నాను. ఐ.టి.ఐ. విద్యార్థుల కోర్సుకు ప్రిస్క్రయిబ్డ్ టెక్స్ట్ బుక్ ఇదివరకు ప్రింట్ చేయడం వుంది. దాని మీద కొంత పరిశీలన కూడా చేశారు. తిరిగి నాన్-కాంగ్రెస్ ప్రభుత్వంగా మీరు గట్టి చర్యలు తీసుకోవలెనని, అందుకు మా మద్దతు ఇస్తామని మనవి చేస్తున్నాను. అలాగే ఐ. టి. ఐ. స్టూడెంట్సుకి ఇస్తున్నటువంటి స్కాలర్ షిప్స్, టెన్త్ క్లాసుకి ఇస్తున్న స్కాలర్ షిప్స్ కన్న చాలా తక్కువగా

వున్నాయి. ఈ స్కాలర్ షిప్స్ పెంచాలని కోరుతున్నాను. యూనివర్శిటీస్‌లో ఎకాడమిక్ ఇయర్స్ రకరకాలుగా వుంటున్నాయి. అన్ని యూనివర్శిటీలకు ఒకే రకంగా ఎకాడమిక్ ఇయర్ వుండేటట్లు చేయాలి. అడ్మినిస్ట్రేటివ్ సెటప్‌లో కేంద్ర ప్రభుత్వము యే విధానాలను, ఆదర్శాలను తీసుకుంటున్నదో మేము కూడా అవే చేస్తాము అని విద్యా శాఖ మంత్రిగారు బయట లెక్చరిచ్చి మీటింగులో ప్రకటించారు. వారు యేమి చేస్తున్నారో ఆలోచించుకోకుండా సెంట్రలు యేమి చేస్తే అది చేస్తాము అనడం సబబుకాదు. నాన్‌కాంగ్రెస్ గవర్నమెంటు వచ్చిన ఒడవారా ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రభుత్వం మీద చాలా ఆశలు పెట్టుకున్నారు. కాని వారికి ఈ ప్రభుత్వం మీద, వారు తీసుకున్న విధానాల మీద కొన్ని అపోహలు యేర్పడి నమ్మకం పోతున్నది. కాబట్టి వాళ్ళలో వున్న అపోహలను పోగొట్టి విద్యను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. విద్యార్థుల కోరికలను గురించి వారు ధర్నాలు, పికెటింగులు చేయడం పిటిషన్లు ఇవ్వడం చేస్తూ వున్నారు. పిటిషన్లు యిచ్చిన సందర్భంలో మంత్రిగారు వారికి హామీలు కూడా ఇవ్వడం జరుగుతోంది. అయితే ఇచ్చిన హామీలను అమలు పర్చడానికి నెలలు, సంవత్సరాలు జాప్యము జరుగుతోంది. హామీలు ఇచ్చిన సమస్యలను రొండరగా పరిష్కరించుటకు కృషి చేయాలి. వృత్తి విద్య అనేది పెట్టడం చాలా మంచిది. అది చాలా సంతోషమైన విషయం. కాని ఈ వృత్తి విద్య నేర్చుకున్న తరువాత వారు బయటకు వెళ్ళి యే రకంగా బ్రతుకుతారు? వారికి ఉద్యోగ సౌకర్యాలు కల్పించడం జరగలేదు. వారు ఇంటర్మీడియట్‌లోనో, పెన్షన్లాసులోనో వస్తారు. పై చదువులు చదువుకోడానికి అవకాశం వుండదు. వృత్తి విద్య బయట యెందుకు ఉపయోగపడడం లేదు. దానిని పరిశీలించాలి. ఎయిడెడ్ స్కూల్సులో వున్నటువంటి ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా చాలా యిబ్బందులను యెదుర్కొంటున్నారు. ఇది మంత్రిగారికి కూడా తెలుసు. వారి సమస్యలను పరిష్కరించాలి. ఎయిడెడ్ స్కూల్సుని గవర్నమెంటు ఎందుకు హేండోవర్ చేసుకోవడం లేదో నాకు అర్థము కావడము లేదు. మేము హేండోవర్ చేస్తాము అన్న మేనేజ్‌మెంట్ల నుంచి కూడా ఇంతవరకు ప్రభుత్వము హేండోవర్ చేసుకోలేదు అని నాకు సమాచారం వుంది. అటువంటి వాటిని ఇకనైనా హేండోవర్ చేసుకోవాలని కోరుతున్నాను. మన విద్యా ప్రమాణాలు చూస్తున్నప్పుడు అది చాలా తక్కువగా వున్నది అని మనకు చాలా స్పష్టముగా తెలుస్తున్నది. ఎయిడెడ్ స్కూల్సులో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు ఉపాధ్యాయులను నియమించాలి. విద్యార్థులు, టీచర్సు రేషియో ప్రకారం టీచర్సుని వేయాలి. ఇప్పుడు స్కూల్సులో ఉపాధ్యాయులు కేవలము విద్యార్థులను కావలా కాయడం తప్ప వారు చెప్పే పరిస్థితి లేదు. ఇప్పుడు 1 నుంచి 10 వ తరగతి వరకు ముమారుగా 20 వేల ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నట్లు మా అంచనా. మరి ఈ సంవత్సరం రెండు వేల వరకు కొత్త ఉపాధ్యాయులను వేస్తామని మంత్రిగారు చెబుతున్నారు. ఇంతవరకు కన్‌ఫాలిడేటెడ్ పే మీద

టీచర్సుని తీసుకోవడం జరిగింది. ఆటువంటి వారిని ముందుగా రిక్రూట్ చేసిన తరువాతనే మిగిలిన వారిని రిక్రూట్ చేయాలని కోరుతున్నాను. ఈ స్పెషల్ టీచర్సుకి యితర సౌకర్యాలు యేమీ లేవు. బేసిక్ పే మాత్రము ఇస్తున్నారు. వారికి డి.ఎ. యివ్వాలని కోరుతున్నాను. వారికి రెవలు సౌకర్యం కూడా కలుగచేయాలి. 8వ క్లాసు నుంచి హిందీని పెట్టాలని ప్రతిపాదన ప్రభుత్వానికి వుందని చెప్పారు. అయితే ఆ క్రింది క్లాసుల కొరకు వున్న హిందీ పండిట్సుని రిట్రెంచ్ చేయకుండా అవకాశం కల్పించాలి వారికి 6 నెలలో, సంవత్సరమో ఓరియెంటేషన్ శిక్షణ ఇచ్చి వారిని ఇతర భాషా పండితులుగా తీసుకోవాలి. వారిని రిట్రెంచ్ చేయకుండా హోమ్ యివ్వాలని కోరుతున్నాను. ఉపాధ్యాయులకు వున్నటువంటి సమస్యలను అన్ని స్థాయిలలోను విద్యామంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ఈ పెరుగుతున్న ధరలకు తగినట్టుగా జీతాలు లేక క్లాసులో పిల్లలు యెక్కువగా వుండి వారు అనేక యిబ్బందులు పడుతున్నారు. వారికి కనీస సౌకర్యాలు లేనిదే వారు విద్యార్థులకు సరిగా బోధించలేరు. అట్లాగే వారిని బోధించమంటే వారు బోధించితే విద్యా ప్రమాణాలు పెరుగుతాయి అని నేను అనుకోవడం లేదు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ కనీసం జాయిన్ అయిన తరువాత ఒక నెల రోజుల లోపులో వారి అడ్మిషన్‌తో బాటు స్కాలర్ షిప్పులు కూడా అందేటట్లు చూడాలి.

ఎందువల్లనంటే ఒక సంవత్సరం అయిపోయినా కూడా వారికి స్కాలర్‌షిప్స్ 1-00 p.m.
రావడం లేదు. ఆ రకంగా వారు ఇబ్బంది పడుతున్నారు. ఇకపోతే హాస్టల్స్‌లోని విద్యార్థులు యే విధంగా బాధపడుతున్నారంటే వారికి వుండడానికి సరైన భవనాలు లేవు, యే సౌకర్యాలు లేవు. కనీసం పడుకోవడానికి చాపలు సైతం లేని పరిస్థితి వుంది. వారికి బోధించడానికి ట్యూటర్సు వున్నారు. కాని హాస్టలు విద్యార్థుల రిజల్ట్సు చూసినట్లయితే వారి విద్యా స్థాయి యే విధంగా దిగజారిందో తెలుస్తుంది. అందువల్ల హాస్టళ్ళలో సరయిన సౌకర్యాలు కల్పించి వారి విద్యా స్థాయి మెరుగుపడేటట్లు చూడాలని కోరుతున్నాను. ఇకపోతే ఉస్మానియా యూనివర్శిటీలో డిటెంషన్ విధానాన్ని ప్రవేశపెడుతూ ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగింది. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దీనిని గురించి పునఃపరిశీలన చేయవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే పూర్తి చేయలేని సబ్జక్ట్సు వారు ఇంటివద్ద వుండి చదవడానికి సాధ్యంకాదు, ఫలితంగా చదువుపై శ్రద్ధ పోతుంది. అందువల్ల డిటెంషన్ విధానాన్ని తీసివేయవలసిందిగా కోరుతున్నాను. ఇకపోతే ఒకటి, రెండవ తరగతుల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇస్తున్నారు. కనీసం 5వ తరగతి వరకయినా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఉచితంగా ఇవ్వాలని పునవి చేస్తున్నాను. ఇక మెడికల్ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్‌షిప్స్ విషయం తీసుకొంటే వారికి ఇచ్చే స్కాలర్‌షిప్స్‌లో 100, 150 రూపాయలు ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్ క్రిందే పోతున్నాయి. అందువల్ల ఎస్టాబ్లిష్‌మెంట్ చార్జెస్‌ను ప్రభుత్వమే

భరించాలని కోరుతున్నాను. ఇకపోతే 1984-85 వ సంవత్సరంలో కరువు ప్రాంతాలుగా గుర్తింపబడిన ప్రాంతాలలోని విద్యార్థులకు ఫీజులు మొదలైనవి రద్దు చేయాలని కూడా డిమాండు చేస్తున్నాను. ఇకపోతే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సంబంధించిన యే సమస్యలనయితే పరిష్కారం చేస్తామని మీరు హామీ ఇచ్చారో వాటిని ముందుగా పరిష్కారం చేసి వారిలో నమ్మకం కలిగించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఇక విద్యాభివృద్ధి జరగాలంటే ఎయిడెడ్ సంస్థలను ప్రభుత్వమే టేకప్ చేయవలసిన అవసరం వుంది. విద్యా సంస్థలు ప్రయివేటు వారి చేతుల్లో వుండడం నానా అనర్థాలకు దారి తీస్తోంది కాబట్టి ఇప్పుడు కాకపోయినా మరి కొంత కాలానికైనా విద్యా సంస్థలన్నింటినీ ప్రభుత్వమే టేకప్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇకపోతే రూరల్ నాన్-ఫార్మల్ ఎడ్యుకేషన్‌ను పెట్టడం జరిగింది. అసలే యిప్పుడు వున్న విద్యా సంస్థలలో సరైన లాబొరేటరీస్ లేక, బ్లాక్ బోర్డ్సు లేక, సరైన సౌకర్యాలులేక, కావలసిన భవనాలు లేక ఇబ్బందిపడుతోంటే దృశ్య, శ్రవణ యంత్రాలతో విద్యాబోధన చేస్తామంటున్నారు. అసలే బిల్డింగ్సు లేకపోతే ప్రొజెక్టరు యెక్కడ పెడతారు? బేసికల్‌గా విద్యార్థులకూ, టీచర్లకూ మధ్య సంబంధాలు మెరుగుపరచి సరైన విద్యా బోధన జరిగేట్టు చూడాలి తప్ప దృశ్య యంత్రాలను ప్రవేశపెట్టడం ద్వారా విద్యా బోధన చేస్తామంటే ఇక విద్యా సంస్థలు సినిమా హాల్సుగా మారతాయి తప్ప మరొకటి కాదు. ఇకపోతే ప్రస్తుతం మన విద్యా విధానంలో మూఢ నమ్మకాలను కలుగజేసే అంశాలు వున్నాయి. వాటిని తొలగించి శాస్త్రీయమైన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి తద్వారా విద్యాభివృద్ధి జరగడానికి కృషి చేయాలని కోరుతున్నాను. అదే విధంగా పదవ తరగతి పూర్తి అయ్యేసరికి ఉద్యోగానికి అనుగుణంగా వుండే వృత్తి విద్యను బోధించి చదువు పూర్తి కాగానే విద్యార్థులకు ఉపాధికల్పనావకాశాలు కల్పించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అలాగే సాంకేతిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో వున్న విద్యను ఉమ్మడి జాబితా నుండి తొలగించి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకొని విద్యాభివృద్ధికి తగిన మార్గాలు అన్వేషించి విద్యాభివృద్ధి జరిగేటట్టు చూడాలని మనవి చేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ కె. వీరయ్య (వేమూరు) :— అధ్యక్షా, ప్రస్తుతం ఎంతో శ్రద్ధతో విద్యాశాఖను నిర్వహిస్తున్న మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ పద్దులను నేను పూర్తిగా బలపరుస్తున్నాను. అయితే అంకెల జోలికి నేను వెళ్ళను. అంకెలు తయారుచేయడముతో మాకు సంబంధం లేదు, ప్రీబడ్జెటు సర్వే ప్రవేశపెట్టాలని గతంలో నేను మనవి చేశాను కాబట్టి ఆ విషయాన్ని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అట్లాగే తయారుచేసిన అంకెలను మార్చే హక్కు ఈ సభకు లేదు. కాకపోతే కట్

మోషన్స్ నామమాత్రంగా వస్తుంటాయి, ఇక బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత కూడా ఆ యా శాఖల వారు అవసరమైతే తమ శాఖలకు చెందిన అంకెలను మార్చే విధానాన్ని ప్రవేశపెట్టే కొత్త పద్ధతిని రూపొందించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. విద్యకు ధ్యేయాలు నాలుగు. అవి (1) విజ్ఞాన సముపార్జన (2) నైతిక స్థాయిని, స్వేచ్ఛా పిపాసనూ పెంపొందించడం ద్వారా వ్యక్తిత్వాన్ని పెంపొందించడం (3) సంఘ సేవ చేయాలనే భావనకు బీజం వేయడం (4) జీవనోపాధికి మార్గం చూపడం. అయితే ఈ లక్ష్యాలను సాధించడంలో మన విద్యా విధానం పూర్తిగా విఫలమైంది. అందుకు కారణం అది పూర్తిగా బానిస విద్యా విధానం కావడమే. గత 35 సంవత్సరాలుగా ఈ రంగంలో అనేక పరిశోధనలు జరిగినా సరైన నిర్ణయాలు జరగలేదు, రావలసిన మార్పు రాలేదు. అయితే ఈ లక్ష్య సాధన కోసం విద్యా విధానాన్ని కొత్త పంథాలో రూపొందిస్తున్నందుకు ప్రభుత్వాన్నీ విద్యా మంత్రిగారినీ నేను అభినందిస్తున్నాను. ఈ విధానం సాఫల్యం పొందాలంటే దానికి సంబంధించిన నాలుగు అంగాలు సమతూకంలో శ్రద్ధ వహించాలి. అంటే విద్యార్థులు, వారి తలిదండ్రులు, ఉపాధ్యాయులు అట్లాగే పాలకులు కూడా శ్రద్ధ వహించాలి. పాలకులు అంటే ప్రభుత్వ సంస్థలు, ప్రయివేటు సంస్థలు కూడా వస్తాయి. మొదట ముగ్గురి గురించీ ఇక్కడ మాట్లాడడం అప్రస్తుతం అయినప్పటికీ ఉపాధ్యాయులు ఎల్లవేళలా తమ హక్కుల పరిరక్షణ కోసం, జీత భత్యాల కోసం శక్తినంతా వృధా చేయకుండా విద్యార్థులను తీర్చిదిద్దడమనే తమ పవిత్ర కర్తవ్యానికి అంకితం కావాలని మనవి చేస్తున్నాను. అట్లాగే విద్యార్థులు కూడా "గురుదేవో భవ" అన్ననానుడిని అన్వయించుకోవాలి. ఇక పాలకులు విద్యాలయాలను పవిత్రమైన దేవాలయాలుగా రూపొందించాలి. పునాది అయిన ప్రాథమిక విద్యను పటిష్టం చేయాలి. నైతిక విద్యను ఈ దిశలో ప్రవేశపెట్టాలి. సర్వమతాల సారాంశాన్ని ప్రాథమిక సూచనగా పెట్టుకొని నీతి నియమాలనూ;సేవా తత్పరతనూ విద్యార్థులలో పెంపొందించే విధంగా మోరల్ ఎడ్యుకేషన్ సిలబస్‌లో చేర్చాలి. ఇకపోతే ప్రభుత్వం హెచ్చు ప్రాథమిక పాఠశాలలను యేర్పాటు చేసినందుకూ, వాటిలో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచినందుకూ, ముఖ్యంగా తెలుగు పండితుల నియామకాలు హెచ్చుగా చేస్తున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇక ప్రాథమిక పాఠశాలలలో విద్యా బోధన ఆ స్థాయికి ఎగ్గట్లుగా జరిగేట్లు చేయాలి. ఆనాడే కేపిటేషన్ ఫీజు పేరుతో మధ్య తరగతి ప్రజానీకాన్ని పీల్చి పిప్పి చేస్తున్న ఈ మమ్మీ, డాడీ కాన్వెంటులకు చరమ గీతం పాడే అవకాశం వుంటుంది.

సెకండరీ విద్యలో వృత్తివిద్యకు ప్రాధాన్యత యిస్తూ అనేక పాఠశాలలలో ఇప్పటికే ఏర్పాటు చేసి, అంచెల వారీగా అన్ని పాఠశాలలలో విస్తరింపచేయాలని నిర్ణయించుకోవడం, అందుకు యీ ప్రభుత్వాన్ని పూర్తిగా మనం అభినందించాలి. సరియైన సిలబస్ చేయాలి. సరియైన పరికరాలు కూడా సరఫరా చేయాలి. మరి డిపెన్షన్ సిస్టము ప్రవేశ

పెట్టే విషయం పునఃపరిశీలించాలని విద్యామంత్రిగారిని కోరుతున్నాను. ఓరియంటల్ ఎడ్యుకేషన్‌లో కూడా హెచ్చు శ్రద్ధ తీసుకుని అవసరమైతే యీ శాఖను పూర్తి ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి తగిన శ్రద్ధతో రూపొందించాలి. విద్యార్థులకు డిగ్రీ స్థాయికి వచ్చేటప్పటికి కాలేజి ఇంప్రూవ్ చేయాలి. హెచ్చు కళాశాలలు కావాలని స్వయం ఉపాధి పథకాలు చూపించకలిగితే, కాలేజీలు పెడదామనే కోరిక తగ్గుతుంది. మోజు తగ్గుతుంది. అయితే, ఏమి చేయాలి? డిగ్రీ కవర్‌కు వచ్చేటప్పటికి ప్రతిభ కలిగిన విద్యార్థులు ఎవరు వున్నా ప్రభుత్వం వారికి వారి పాఠశాలలో విద్య గరపేటట్లు పుందారి. ప్రతిభ వుండి, ప్రతిభ లేక, వారికి ఆర్థికస్థోపత వుంటే, వారికి ప్రైవేటు రంగంలో మనం అనుమతించాలి. ప్రతిభ, సామర్థ్యం లేనటువంటి వారికి ప్రభుత్వం చూపించిన పద్ధతి ద్వారా ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యాబోధన అమలు పరచాలి. ఆ నిర్ణయం తీసుకుని ఒక విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి నిశ్చయించుకున్నందుకు యీ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఆడియో విజ్యూయల్ విద్య ప్రవేశపెట్టాలి. కళాశాలలు కావాలంటే, దానికి అనుబంధంగా హాస్టల్స్ యీనాడు కల్పించబడుతున్నాయి. ఈమధ్య తెనాలిలో మా కళాశాలకు సంబంధించిన హాస్టలును అందులో వున్నటువంటి వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. పెద్ద మొత్తంలో జరిగిన అక్రమాలపై సరియైన చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మొన్న జరిగిన బి.ఇడి. ఎంట్రన్సు పరీక్షల కోసం ఆరోజు 5వ తారీఖున జరిగిన బందు వల్ల పరీక్షలకు హాజరు కాలేకపోయారు. మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. కళాశాల ఉపాధ్యాయులకు యు.జి.సి. పే స్కేల్స్ అమలుపరచాక, వేతనాలు ఒక మాదిరిగా వస్తున్నాయి. తృప్తికలిగినాక వారు ట్యూషన్లు చెప్పకూడదు అనే నిబంధనను కఠినంగా అమలు జరపాలని విద్యామంత్రిగారిని కోరుతున్నాను. వేలాది రూపాయలు ట్యూషన్ ఫీజు క్రింద వసూలు చేస్తున్నాయి. కాలేజీలు, ఎంట్రెన్సు ట్యుటోరియల్స్ పై ఆంక్షలు విధించాలి. అప్పుడే పరీక్షా విధానం సరియైన పద్ధతిలో వుంటుంది. వీరు యీ పరీక్షా విధానాన్ని వైఫల్యం చేస్తున్నారు. ప్రశ్నాపత్రాలు బయటకు రావడానికిగాను వీరి కుంభకోణంలో ప్రభుత్వ ఉద్యోగులు లొంగిపోతున్నారు. ఒకటి, ఉన్నత విద్యాస్థాయి సంఘాన్ని వేసి, పరీక్షా, సంస్కరణలు అమలు చేయాలి. పరీక్ష పత్రాలన్నీ కట్టుదిట్టంగా దిద్దాలి. రెండు, ప్రాథమిక విద్య ఏర్పాటు చేసేందుకు కులమత విచక్షణ లేకుండా ప్రతిభకు మెరిట్ స్కాలర్‌షిపు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేసినందుకు, మూడు, అనేక స్కూల్లలో బటిబలు స్త్రీలకు స్థాపించాలనుకున్నందుకు, నాలుగు-తెలుగు విజ్ఞానపీఠం నెలకొల్పుతున్నందుకు, ఐదు-ఎడ్యుకేషనల్ సర్వీసు కమీషన్ ఏర్పాటు చేసినందుకు, ఆరు-యూనివర్సిటీ సిండికేట్‌ను సరియైన రీతిలో పునఃనిర్మిస్తున్నందుకు ఏడు-టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను ప్రోత్సహిస్తున్నందుకు, ఎనిమిది-ఎన్‌సిఆర్‌టి, యితర టెక్నాలజీ ద్వారా చేస్తున్న కృషికి యీ ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మనిషిని మనిషిగా చేయడమే

విద్యకు పరమార్థం. అదే విద్యా విధానానికి మూల సూత్రంగా వుండాలని విద్యా మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు అభినందనలు తెలియచేస్తున్నాను.

Dr. Vizarat Rasool Khan (Asifnagar) :— Madam Chairman, there is no investment which gives greater return than the investment in education. In the Constitution of India, education is in the Concurrent List. So, it is the responsibility of the Government of Andhra Pradesh to take care education, in our state.

Government is spending huge amounts for the development of Goverrtment schools in our State; but the schools and the institutions run by the private managements are far better than the Government institutions in their performance. In the report, it is said that 3000 schools were opened in slum areas but it is not said that how many schools were opened in slum areas of twin cities. It is also said in the report that 2159 pandit posts have been created. I am sorry to state that no pandit posts either in Urdu or in Sanscrit have been created. The pandits in Oriental Schools are not trained. The Urdu teachers are asked to learn English if they are working in English Medium Schools and the Sanscrit teachers are not asked to learn English eventhough they are working in the English Medium schools. There is a blatant discrimination and this type of discrimmation should not be there.

In the report, no statistics are given about the number of students studying in the Government High Schools, Colleges, and private institutions. It would have been better if the performance of the private schools visa-vis the Government schools is given in the report.

Grants-in-aid to minority institutions :— It was agreed that after five years, grants-in-aid would be given and that too in the month of July but it was postponed to September. I request the Hon'ble Minister to see that it should not be postponed further.

Adult Education :— I request the Minister for Education that adult education should be encouraged because literacy percentage in Andhra Pradesh is not more that 35% whereas in Kerala it is more than 95%.

Non-formal education :— Government is silent on this. As for as this is concerned, the Government should consider this.

Libraries and Laboratories :— A huge amount has been shown under the head 'libraries as well as'Laboratories'. In this connection, I would like to inform the Minister for Education that the

libraries are not full fledged and the books are not available in the libraries. Even for the post-graduates, the books required for, are not available in the libraries. I request the Government to see that all the books required for by the students are available in the libraries. In the same way the Government is spending huge amounts on laboratories. The laboratories in Hyderabad and other places are not full fledged. In all the laboratories, scientific apparatus according to the standard, should be made available but not the sub-standard apparatus. In this connection, I request the Government to set up a Corporation which in its turn supply standard scientific apparatus to all the Government laboratories.

I request the Government that instead of giving grants-in-aid to the institutions, it is better to give buildings constructed by Government to the managements and thus they should be encouraged. An amount of Rs. 90.8 lakhs was spent on the buildings and I do not know how much amount was spent on the buildings in the old city.

In the Government institutions, they are charging Rs. 100/- per student for exemption of attendance. This should not be collected because this type of education we should not encourage. Even for the 7th Class, the Government has increased the fee from Rs.10/- to 20/- and it amounts to commercialisation which we should curb. In-fact Government is encouraging this type of commercialised education. In the municipalities, the private managements are forced to pay more for the electricity and water for the buildings they have occupied. The Government should give instructions to these people not to harass these managements.

S.S.C. BOARD :— This is the first Board in India which has conducted the examinations without uniform syllabus. I request the Government to see that the S.S.C. Board conducts examinations properly with uniform syllabus.

B.Ed :— Special privilege was given by reserving seats to Telugu medium candidates. This type of discrimination should not be their; and all the candidates, whether their medium of instruction was Telugu or Urdu or English, they should be treated equally.

URDU MEDIUM SCHOOLS :— From 1956 to 1985, more than 65% of the Urdu Medium Schools are closed in Hyderabad and the remaining schools are running in shift system. There are cases where two or three schools are running in one and the same building. Though a Degree College in Urdu is sanctioned at Hussaini Alam, the work has not been taken up. I request the Government to take up the work immediately. If we give this job to the School Building

Corporation, it can take up the construction work and it can maintain the buildings very well. Otherwise, the private managements which are running their institutions in private buildings, are forced to vacate their buildings; with the result, they are closing their institutions. I request the Government to give it to the Corporation and increase the rents of the private building so that there may not be any harassment from the owners of the buildings and thus these private managements can run their institutions in the rented buildings.

In Mughalpura, there was a school running for the last 30/40 years but it is closed eventhough Government is given Rs. 12 lakhs as grants-in-aid to it. This is a Urdu medium school. I am sorry to bring to the notice of the Government that all the Urdu Medium Schools are closing down one by one and the buildings are being given to the police control rooms. For police control rooms, some alternative buildings should be given but not the Urdu Medium schools. The number of Urdu Medium Schools is going down in the Old City.

Furniture :— We do not find furniture in all the schools with result we find the students sitting on the floor. For example, we can take Nampally School. It is a Government School. It is the responsibility of the Government to see that necessary furniture, equipment and all the facilities are provided to the students. I request the Government to take interest in this matter and see that all the students should get minimum basic amenities in the schools. Government should compare its performance with good public schools. For example, take Little Flower School where out of 150 students, 149 students got First Class and the remaining one student got Second Class. This type of results you see from the minority institutions. That is the reason why no student seeks admission in Government school. You are spending huge amounts on the Government schools. Schools and Junior Colleges should be kept separately. Nobody is taking interest as far as keeping the junior colleges and schools separately. So, minority institutions are far better than the Government institutions. In this connection, let me give you an example. The Deccan College of Engineering is an institution run by minority community. The percentage of passes of that college is 65% where as the percentage of passes of the University is only 60%. Even in the Constitution of India, minorities are given protection and that should not be curbed. Students should get proper education. Government should not insist for affiliation and should not put such curbs.

The Government should not insist for the corpus fund to the minority institutions, because they are not getting any aid from the Government.

I request the Government to solve all the problems of the minorities. I also request the Government to see that representatives of the minority community are on the Syndicates, Syllabus Committees and other such Committees.

Thank you.

1-30 p m.

శ్రీమతి రజనా రమణి (విశాఖపట్నం-I) :— అధ్యక్షా, విద్యా మంత్రిగారు ప్రతిపాదించిన యీ డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. ఈ శాఖ కొద్ది కాలములోనే అనేకమైన మంచి కార్యక్రమాలను చేపట్టింది. ముఖ్యమైనది సిండికేట్ల పునర్వ్యవస్థీకరణ. రాజకీయాలకు అతీతంగా వుండాలని పునర్వ్యవస్థీకరించడం జరిగింది. ఎంతో హర్షించదగిన విషయం. నిరుపేద విద్యార్థులకు, లెలివితేటలున్న విద్యార్థులను ప్రోత్సహించటానికి తెలుగు విజ్ఞాన పారితోషిక పధకాన్ని చేపట్టడం ముఖ్యమయినది. ఉపాధ్యాయులు సంక్షేమ పధకం సర్వీసులో వారు చూపించిన సేవలను గుర్తించి పారితోషిక బహుమతులను యివ్వడం హర్షించదగిన విషయాలు. బడ్జెటులో ఎక్కువ భాగం విద్యాశాఖకు కేటాయింపు జరుగుతూ వుంటుంది. అయినప్పటికీ గత 30 సంవత్సరాలుగా చూస్తే విద్యా విషయంలో ఎంతో వెనుకపడి వున్నామని చెప్పవచ్చు. కాని గౌరవ విద్యాశాఖమంత్రిగారు చెప్పినట్లుగా ఇప్పటికి పాఠశాలలు లేని గ్రామాలు 4433. అందులో 3000కు పైగా భవన నిర్మాణాలు యేర్పాటు చేస్తామన్నారు. పాఠశాలలు యేర్పాటు చేయడమంటే అన్ని వసతులు కలిగి వుండాలి. గుర్తింపబడని స్కూల్సు వున్నాయి. ఘోస్ట్ స్కూల్సు అంటారు. ఇన్‌స్పెక్షన్‌కు వెడుతూ వుండాలి. పాఠశాలలకు బదులు గొడ్లశాలలుగా వుంటాయి. టీచర్స్ వుంటారు. పక్కా భవనాలు, అన్ని వసతులు వున్నపుడే మంచి పాఠశాలలు నడుస్తాయి. దీనిపైన తగు శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. వీటిపైన కొంత ఇన్‌స్పెక్షన్ వుంటే కాని సక్రమంగా నిర్వహించబడవు. తెలుగుదేశం ప్రభుత్వం మధ్యాహ్న భోజన పధకాన్ని రద్దు చేసింది. అంటే శాసనసభ్యు లిచ్చిన సలహాలను అనుసరించే యీ పధకాన్ని రద్దు చేశారు. చాలా సంతోషం. దానికి బదులు దుస్తులు, పుస్తకాలిచ్చే కార్యక్రమాన్ని తీసుకొన్నారు. డి.ఇ.ఓ. ఆఫీసుల్లో హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సిబ్బంది లేరు. ఏమైనా హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన కార్యక్రమం గురించి అడిగితే దానికి సంబంధించిన సిబ్బంది లేరు కాబట్టి ఈ కార్యక్రమాన్ని చేపట్టలేమని చెబుతున్నారు. దీనిని దృష్టిలో వుంచుకొని హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సిబ్బందిని నియమించాలి. ఇ.పి.పి. సాల్కర్ షిప్స్ విషయంలో ఇప్పుడు క్లాబ్ రు. 3600 లు వుంది. చాల తక్కువ. దానిని రు. 6000/-లకు పెంచాలి. ఇ.పి.పి. సర్టిఫికేట్స్ ఇస్యూలో అవకతవకలు జరుగుతున్నాయి. సాధారణ ఉద్యోగస్థుని పిల్లలు చదువుకోడానికి యిబ్బంది పడవలసివస్తుంది. గ్రామాలలోని భూకామందుల పిల్లలు స్కాలర్ షిప్స్ సహాయంతో చదువుకొంటున్నారు. వారికి

గ్రామంలో ఎంత భూమి వుందీ, వారికి ఎంత ఆదాయం వస్తుందని ఇచ్చే సర్టిఫికేట్స్‌లో వున్న లోపం వల్ల అవకతవకలు జరుగుతున్నాయి. ఈ సర్టిఫికేట్స్ ఇస్యూ చేయడంలో కొంత మార్పు చేయాలి. సామాన్య ఉద్యోగుల పిల్లలకు కొంత సహాయం అందడానికి వీలుగా యీ పద్ధతి పునర్వ్యవస్థీకరిస్తే బాగుంటుంది. లేకేజి ఆఫ్ పేపర్స్ ఇకముందు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. రిలీజ్ ఆఫ్ బుక్స్. పైములకు పుస్తకాలను విడుదల చేయలేకపోతున్నాం. ప్రింటింగ్ ప్రెస్ లోపమే అనుకొంటే స్పెషలిస్టుతో ఒక కమిటీని వేసి వారికి యీ బాధ్యతను అప్పగించి ఖచ్చితంగా స్కూల్ ఇయర్ స్టార్ట్ అయ్యే లోపల పుస్తకాలు ప్రింట్ అయ్యే విధంగా చూస్తే బాగుంటుంది. దీనిని యుద్ధ ప్రాతిపదికమీద చేపట్టాలని కోరుతున్నాను. మహిళా యూనివర్శిటీని రాయలసీమలో ఏర్పాటు చేశారు. బాగానే వుంది. మహిళలందరికి అందుబాటులో వుండే విధంగా ఆంధ్ర ప్రాంతంలోను, తెలంగాణా ప్రాంతంలోను మహిళా యూనివర్శిటీలు పెడితే బాగుంటుంది. విశాఖపట్నంలాంటి పెద్ద నగరంలో 11 జూనియర్ కాలేజీలున్నాయి. కాని ఒకే ఒక గవర్నమెంటు కాలేజీ వుంది. శోచనీయమైన విషయం. కనీసం అక్కడ 2, 3 గవర్నమెంటు కాలేజీలయినా స్థాపించాలి. విశాఖపట్నం-బ్యూహం పూర్ తీసుకోండి. సాంకేతికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో బి.ఇడి కాలేజి లేదు. చిన్న పట్టణాలయిన రాజమండ్రి, విజయనగరం, కర్నూలులలో బి.ఇడి. కాలేజీలున్నాయి. విశాఖపట్టణానికి కూడ ఒక బి.ఇడి. కాలేజీని ఇవ్వాలని కోరుతున్నాను. విశాఖపట్నంలోని ఉక్కు ఫ్యాక్టరీకి అవసరమైన మానవ శక్తిని సమకూర్చడానికి నర్సీపట్నంలో ఒక పాలిటెక్నిక్ కాలేజీని పెడతామని సాంకేతిక విద్యాశాఖామాత్యులు డిమాండులో శలవిచ్చారు. స్టీలు ప్లాంటు విశాఖపట్నంలో వుంది. అటువంటి సాంకేతిక మానవశక్తిని అందించే పాలిటెక్నిక్‌ని విశాఖపట్నంలో పెడితే బాగుంటుంది. ఫీల్డ్ వర్క్‌కి వెళ్ళడానికి విద్యార్థులకు అవకాశం వుంటుంది. నర్సీపట్నం నుంచి రావడానికి కష్టమవుతుంది. అక్కడ కూడ ఒక పాలిటెక్నిక్ పెట్టవచ్చు. కాని సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించినంత వరకు విశాఖపట్నంలో పాలిటెక్నిక్ పెడితే బాగుంటుంది. గర్ల్స్ పాలిటెక్నిక్ భీమిలిలో పెట్టారు. మహిళా జనాభాను దృష్టిలో పెట్టుకొంటే దీనిని విశాఖపట్నంలోనే పెట్టడం అవసరం.

చైర్మన్ :—సమావేశము సాయంకాలం 4 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

సమావేశం సాయంకాలం గం. 4-00 ల వరకు వాయిదా పడినది.

The House reassembled at 4-00 p.m. (Mr. Speaker in the Chair)

Sri Bashiruddin Babu Khan (Bodhan) :— Sir, the Budgetary Demands for the Ministry of Education are before the House. The Hon'ble Minister for Education has outlined the programme of the Education Department and would sure-to-give a forward rust to the

programme of Education in the year 1985-86. The direction in which the Hon'ble Education Minister is taking the activities of this Department, I feel that it would fulfil the objectives of universalisation of education in the very near future. I shall speak more particularly about the Education in schools.

The Congress Government had proposed in the Plan Budget in the year 1981-82 and 1982-83 and made allocation in the Plan upto Rs. 13.5 crores for those two years. But when the Telugu Desam Government took over, this allocation made a quantum jump and we have in 1983-84, a Plan allocation of Rs. 30.81 crores, which is more than 100%. The present demand under Plan has gone upto Rs. 42.89 crores. This represents about 7.14% of the Plan allocation and 16.2% of the total allocation envisaged in 1985-86. However, a comparison would not be out of place as to the per centage of allocation made, for instance in the case of Social Welfare, the Plan allocation is upto 21.35% as compared to 7.14 % under School Education.

I would like the Education Minister to make a note of this and may be some funds from the amount alloted to Social Welfare could be diverted to School Education, other education and for higher education also, to make a round figure of 10% in the year 1985-86. As I said, the trust of the Government towards universalisation policy, and in this direction, the Government has proposed to open four thousand schools in habitations which are school-less. This leaves out a small figure to be fulfilled in the next year.

The Government has proposed to open high schools in each mandal headquarter. There are 75 mandal headquarters which do not have high schools at present. In the present year ten high schools are proposed to be opened and I would urge the Government to complete the remaining 65 schools to be opened in the headquarters in the next two years. I would like to make a suggestion here, Mr. Speaker Sir, that the Government should treat these schools as Model High School at the Mandal Headquarters. These schools should have vocationalised education. They would be equipped with facilities of laboratories and a library and extra curricular activities should also be included in the curriculam and must have adequate facilities for games and sports. It might also be advisable, in the course of the 7th Plan period, to covert these Model Mandal Schools into that of Residential Schools, so that they become models, which can be followed and looked up by the schools around the mandals. The hostel facilities which are available under various categories for the present, may also be used, if the Schools are to be converted into Residential Schools.

The Government has admitted that the rate of literacy in our state is mere 29% as compared to 72% in Kerala. The Government has undertaken many programmes at the State level and have adopted some of the schemes of the Centre to give a thrust to the Education programme to raise the rate of literacy from the very low percentage of 29. The rate of literacy in the Telangana area is supposed to be the lowest among the three regions of the State and if once the number of educated is deleted from this Hyderabad city which also has several non Andhras for many years, the rate of per centage of literacy in Telangana area would be much less and perhaps as low as 20%. Therefore I would urge the Government to prepare schemes to give greater attention to this area and also to give greater attention to the city of Hyderabad itself. But I would suggest, that be the preparation of the Plan allocations, district-wise, would give the benefit of higher allocation to those areas which are backward.

About Teachers' Training, the Government has claimed that it has Teachers' Training Institute in every district. Be there, it may be the requirement for more teachers all over, where the Government manages, the Panchayati Raj or Private managed institutions but the need for Teachers is very great and we find that most of the educational institutions in any of the good managed bodies, lack adequate teachers. There are certain teachers educational colleges in the State but I would suggest this Government to start atleast one such college of education in the district headquarters to be run by the Z.P. from their own funds.

One thing that is not taken care of when we refer to matters of education is - the Evaluation of the teachers themselves. There is no programme and there is no scheme which I know of, which evaluates the teachers atleast once in two to five years, where we can know their capacity and potentiality in the institutions wherein they are delivering the goods.

Regarding school buildings, it is acknowledged on all hands that the condition of school buildings whether they be Government buildings, or may be Panchati Raj institution buildings, or private school buildings, their condition, all over the State is deplorable to see the least. In fact, I had inspected most of the schools in my Constituency and have noted that they needed extensive repairs. Some additional rooms have also to be provided. I have been informed by some of the heads of institutions in my own area that this year also the admissions had to be refused for want of accommodation. A mention has been made of the lack of furniture in the schools. As a matter of fact, most children in schools have to

sit on ground and there is no furniture worth mentioning at all. The allocation made under school buildings is Rs. 2.25 crores, this year in addition to Rs. 80.9 crores under U.K. Grant. I would urge the Government and the Minister for Education to increase the allocation by atleast 50%.

There is a system of public contribution and it is also one of the hindrances to develop school education in the villages. The Government should reduce the burden where Z.P. institutions require Rs. 12 thousands to upgrade middle school to that of High school.

It is not possible particularly in the Telangana area to provide this public contribution system and I am told that crores of rupees are now remaining in the Z.P. institutions unutilised from the funds so deposited.

As regards Technical Education, the Government is facing restrictions to open all those institutions by its own. I would say there is no reason why the Government should not allow the private organisations to run their own institutions by their own funds, of course the Government can regulate and control their activities and see that they are neither exploiting or being profit oriented.

Thank you.

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ (తాడికొండ) :—అధ్యక్ష, రాష్ట్ర విద్యాశాఖామాత్యులు ప్రవేశపెట్టినటువంటి విద్యా శాఖ డిమాండును నేను సమర్థిస్తున్నాను. ఈ సందర్భంగా ప్రభుత్వానికి నేను కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ప్రప్రథమంగా పన రాష్ట్ర బడ్జెటులో విద్యా శాఖకు చేసినటువంటి కేటాయింపులు గమనిస్తే ప్లాన్డ్ బడ్జెటులో అత్యధిక మొత్తాలు విద్యా శాఖకు కేటాయించినప్పటికీ కూడా చాలా బాధాకరమైనటువంటి విషయం ఏమంటే ఆశించిన ఫలితాలు రావడం లేదు. అక్షర క్రమములో ముందుగా వున్నటువంటి ఆంధ్రప్రదేశ్ లిటరసీ రేటులో దాదాపు 9, 10 స్థానాన్ని పొందుతున్నది. అలాంటి సందర్భములో రాష్ట్ర ప్రభుత్వం యింకా అత్యధిక మొత్తాలను ప్రొడిషనల్ కాలేజీ సిస్టం కొరకు కేటాయించడం కంటే విద్యా విధానములో సమూలమైనటువంటి మార్పులు తీసుకురావాలి. ఇంకా కాలేజీల స్కూళ్ళ బిల్డింగ్సు కొరకు అత్యధిక మొత్తాలు కేటాయించే బదులు మనకున్నటువంటి పరిమితి వనరులతో ఎక్కువ ఫలితాలు సాధించడానికి విద్యా విధానాన్ని మార్చాలి. మారుమూల గ్రామాల్లో సహితం విద్యను వ్యాప్తి చేయడానికి సాటిలైట్ ప్రోగ్రామ్సును, టి.వి. ఆడియో విజన్‌ను వుపయోగించి మనకున్న పరిమిత వనరులతో ఎక్కువ ఫలితాలు వచ్చే విధంగా విద్యా విధానాన్ని మార్చవలసిన అవసరం వుంది. అదే విధంగా యీనాడున్న కరిక్కులం చూడండి. పాఠ్యాంశాలు అన్ని కూడ చాలా అప్పర్ క్లాస్ ఓరియంటెడ్‌గా వున్నవి. ఈ లెనన్సును

పెట్టి పర్టిక్యులర్‌గా డౌన్‌ట్రాడన్‌ను ఆ విషయాల మీద పరీక్షించడం చాలా శోచనీయమైన యటువంటి విషయం. ఈ పాఠ్యాంశాలలో విప్లవాత్మకమైనటువంటి మార్పులు తీసుకు రావాలి. ఇంతకు ముందు మేధావులు చెబుతూ వచ్చారు. మహారాష్ట్రకు చెందిన జె.బి. పట్నాయక్‌గారు చెబుతున్నారు. పగలు స్కూలు జరిగినప్పుడు రాత్రిపూట ఆ బిల్డింగు ఐడిల్‌గా వుంటున్నది గాబట్టి రాత్రిపూట కూడ ఆ బిల్డింగును వుపయోగించుకోవచ్చని. We can best use of those buildings. గ్రామాల్లో పేద విద్యార్థులు చదువుకోడానికిగాను సరైన వసతులు, ఎలక్ట్రిసిటి గాని ఇల్లు గాని లేని సందర్భములో వారిని యీ బిల్డింగ్సులో ఎకామొడేట్ చేసి చేయవచ్చని వారు చెబుతున్నారు. దాని విషయములో ప్రభుత్వము ఆలోచించాలని మనవి చేస్తున్నాను. పోతే తెలుగు దేశము పార్టీ అధికారములోకి వచ్చిన తరువాత వృత్తి విద్యను ప్రవేశపెట్టడమనేది, దాని కొరకు చొరవను ప్రదర్శించడమనేది చాలా సంతోషించదగ్గ విషయం. ఎందుకంటే ఆనాడు జాతీయ విద్యా విధానానికనుగుణంగా వృత్తి విద్యా విధానం వుంది. The basic principle is earning while learning. చదువుకుంటూనే సంపాదించుకోడానికి అవకాశం కలిగిస్తున్నది. పరికొన్ని సూచనలు చేస్తాను. నాగార్జున యూనివర్శిటీ పరిధిలో ఒక సిలబస్ పెట్టారు, ఒక్కొక్క యూనివర్శిటి కరిక్కులం, సబ్జెక్ట్స్ ఒక్కొక్క రకంగా పెడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అన్ని యూనివర్శిటీలకు యూనిఫార్మ్‌గా కరిక్కులం ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. పోతే డిటెన్షన్ పద్ధతిని తిరిగి ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనాఉంది. విద్యార్థి ఏడవ తరగతి కామన్ ఎగ్జామినేషను పాసు అవుతాడు, తరువాత పదియవ తరగతిలో కామన్ పరీక్ష ఇస్తాడు. 8, 9 తరగతుల్లో పరీక్షలు లేవు. ఆలాంటి సందర్భములో పదియవ తరగతి పరీక్షను సరిగా ఫేస్ చేయని సందర్భాలు కనబడుతున్నవి. అందువల్ల ఆనాటి పరిస్థితులలో బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టినటువంటి దానిని రద్దుచేసి మళ్ళీ డిటెన్షన్ పద్ధతిని ప్రవేశపెట్టడం అవసరంవుందని మనవి చేస్తున్నాను. పోతే ప్రైవేటు కాలేజీలకు స్టాఫ్‌ను రిక్రూట్ చేయడానికి స్టాఫ్ సెలక్షన్ కమిటీని పెడుతున్నారు. యిప్పుడు విద్యా సంవత్సరము ప్రారంభం అయి చాలా రోజులు అయింది. అనేక కాలేజీలలో బోధనా సిబ్బంది లేక బాధపడుతున్నారు. ప్రభుత్వానికి సూచన ఏమంటే– తక్షణమే ఆ సర్వీసు కమీషనును ఏర్పాటు చేసి రిక్రూట్‌మెంటు చేయవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు కొన్ని యూనివర్శిటీలలో విద్యా సంవత్సరములో ఎగ్జామినేషన్స్ కండక్ట్ చేయక విద్యా సంవత్సరము పోస్ట్‌పోన్ అవుతున్న సందర్భాలు వున్నవి. నాగార్జున యూనివర్శిటిలో చూశాము. ఒక విద్యా సంవత్సరం నష్టపోవడం జరిగింది. ఈ ఎగ్జామినేషను సిస్టంలో ఒక ఖచ్చితమైనటువంటి డేట్ నిర్ణయించి ఆ ఎగ్జామినేషన్సును సక్రమంగా జరిపే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని మనవి చేస్తున్నాను. పోతే యూనివర్శిటి గ్రాంట్సు కమీషను అనుమతి పొందాలన్నా, నిధులు పొందాలన్నా ఢిల్లీకి

వెళ్ళవలసిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక తీర్మానంచేసి యు.జి.సి. ఖాంచిని హైదరాబాదులో పెట్టవలసిందిగా - రాష్ట్ర ప్రభుత్వం తన పలుకుబడిని వుపయోగించాలని - కోరుతున్నాను. ఇక 309 జి.ఓ. వుంది. దాని ప్రకారం, జిల్లాకు సంబంధించిన వారు ఆ జిల్లాలో పని చేయకూడదనే నిబంధన వుంది. అత్యంత అవినీతి పరులుగా వుండే కొంత మందికి అనువర్తింపవలసిందే - కాని టీచర్సు ఏమి పాపం చేసుకున్నారు? ప్రభుత్వం సహృదయంతో ఆర్డర్ చేసుకొని ఆ జి.ఓను ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ టీచర్సు సవరించాలని కోరుతూ వారికి వర్తించకుండా చేయాలని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం.బి. చౌహాన్ (దేవరకొండ) :— అధ్యక్ష, విద్యాశాఖ డిమాండులో విద్యా శాఖ మంత్రిగారు చేసిన కేటాయింపుల గురించి మాట్లాడే ముందు యీనాడున్న విద్యా విధానం గురించి రెండు సూచనలు చేస్తాను. మన విద్యా విధానం మెకాలే ప్రవేశ పెట్టిన బానిస విద్యా విధానం అని అందరికి తెలుసు. అది కేవలం ఆనాడు బ్రిటీష్ వారికి జీ హుకుం అనే విధంగా వుండడానికి గుమాస్తాలుగా పనికి రావడానికి రూపొందించుకున్న విద్యా విధానం. తుది మెరుగులు దిద్దబడి బూజు పట్టిన అశాస్త్రీయమైనటువంటి ఆ విద్యా విధానం యీనాటికి కొనసాగుతున్నదని చెప్పకతప్పదు. స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి నేటివరకు యీ విద్యావిధానమే కొనసాగుతున్నది. అయితే మొదటి పంచవర్ష ప్రణాళికయందు కాంగ్రెస్‌వారు నిరక్షరాశ్యత తొలగిస్తామని ప్రగల్భాలు పలికారు. కాని నేటికి నిరక్షరాశ్యత మొత్తం భారతదేశంలో 30 శాతానికి పైగా ఉంటే మన రాష్ట్ర పరిస్థితి ఇంకా అధ్వాన్నంగా వుంది. ఈనాడు డిగ్రీ పొందినవాడు బీడీల కొట్టు పెట్టుకొని బ్రతికే అశాస్త్రీయమైన విద్యా విధానం వుంది. ప్రాథమిక విద్య కల్పించాలి. నిరక్షరాశ్యత తొలగించాలని వుంది కనుక యీ విద్యా విధానంలో మార్పులు, విద్యా ప్రమాణాలు తీసుకొని రావాలని యీ డిమాండులో విద్యా శాఖామాత్యులు చెబుతూ విద్యాశాఖకు కేటాయించిన కేటాయింపు చూస్తే ఇది మొసలి కన్నీరు కార్చినట్లు వుందని మనవి చేస్తున్నాను.

పాఠశాల విద్యకు కేటాయించిన కేటాయింపు రు. 372.58 కోట్లు అని వుంది. అంటే మొదటి తరగతి నుంచి 10వ తరగతి వరకే కాకుండా ఇందులో సాంకేతికవిద్య, కళలు, సంస్కృతి అన్నీ ఇందులోకే వస్తాయి. వీటన్నింటికీ కలిపి అంత కేటాయింపు చేశారు. ఈనాడు పాఠశాల విద్య తీసుకుంటే గ్రామీణ స్థాయిలో - తెలంగాణాలో ఏకోపాధ్యాయ పాఠశాలలలో ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇద్దరు ఉపాధ్యాయులుగా చేసేటటువంటి నిర్ణయం చేసినప్పటికీ యింకా అనేక పాఠశాలలో ఏకోపాధ్యాయుడే వున్నాడు. ఆయనే అన్నీ. ఉపాధ్యాయుడు ఆయనే. వాచ్‌మెన్ ఆయనే, అటెండరు ఆయనే. పాఠశాల భవనాలు లేక చెట్టు నీడక్రింద పాఠశాలలు నడిపి వర్షం వస్తే వదలి

పెట్టి ఆయన తల దాచుకునే దుస్థితి ఈనాడు ఇంకా తెలంగాణాలో వుంది. ఈవేళ ఏకోపాధ్యాయ పాఠశాలలో స్పెషల్ టీచరుగా నియమించబడినటువంటి ఉపాధ్యాయుడు 390 రూపాయలతో చేస్తూ వున్నాడు. ఆయన బి.ఎ.,బి.ఇడి. కాని ఎస్.జి.బి.టి. కాని 390 రూపాయలతో చేస్తూ వున్నాడు. ఆయనకన్నా ముందు అప్పాయింటు అయినవారు 1400, 1500 రూపాయలు సంపాదిస్తున్నారు. ఆ రకంగా సెకండు సిటిజనుగా చూస్తే ఆ ఏకోపాధ్యాయుడు సంతోషంగా పని చేయలేడు. ప్రాథమిక పాఠశాలలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఏకోపాధ్యాయుడు నడపాలి. క్లాసు రూమ్సు ఒకటి, రెండు వుంటాయి. కొన్నిచోట్ల ఇద్దరు ఉపాధ్యాయులు వున్నారు. ప్రాథమిక పాఠశాలలలో ఒకే ఉపాధ్యాయుడు త్రిపాత్రాభినయం చేయాలి. ప్రయిమరీ పాఠశాలలలో దుస్థితి ఈ విధంగా వుంది. ప్రయిమరీ స్కూల్సును అప్పర్ ప్రయిమరీ స్కూల్సు చేసినచోట ఉపాధ్యాయులు లేక క్లాసు రూమ్సు లేకుండా వున్నాయి. ఉన్నత పాఠశాలల గురించి చూస్తే ఉన్నత పాఠశాలలలో ఏవిధంగా సైన్సు టీచర్సు, మ్యాథమెటిక్సు టీచర్సు వుండాలో ఆవిధంగా లేరు. లేబొరేటరీస్ పరికరాలు లేక శ్రవణదృశ్య, ఇతర బోధనా పరికరాలు ఏమీ లేవు. భూమి గుండ్రంగా వుందని ఉపాధ్యాయుడు చెప్పేటప్పుడు అక్కడ గ్లోబు లేక భూమి కోడిగ్రుడ్డులాగ వుంటుందని చెబుతాడు. కోడిగ్రుడ్డు చవి చూడని విద్యార్థి కోడిగ్రుడ్డు ఎలాగ వుంటుందని అంటే నా తలలాగ వుంటుందని ఉపాధ్యాయుడు చెప్పే దుస్థితి ఈవేళ పాఠశాలలలో వుంది. ఇటువంటి పరిస్థితులలో శ్రవణ దృశ్య పరికరాలను యీ ప్రభుత్వం ప్రవేశ పెడతామని చెప్పింది. అది చాలా మంచి విధానమే. అయినప్పటికీ యీ శ్రవణ దృశ్యముల గురించి కాని పాఠశాల భవనాల గురించి కాని చేసిన కేటాయింపులు 225.10 లక్షలు అని విద్యాశాఖామాత్యులు చెప్పారు. నాకు విషయం అర్థం కాలేదు. 2 కోట్ల 25 లక్షల 10 వేలు అని నేను అనుకొంటున్నాను. ఈ డబ్బు ఏమి సరిపోతుంది? ఈవేళ గ్రామీణ స్థాయిలో బోధిస్తున్న పాఠశాలల గతి ఏమి కావాలి? ఒకే భవనంలో షిఫ్ట్ సిస్టములో మూడు పాఠశాలలు నడుస్తున్నాయి. కట్టె, కొట్టె, తెచ్చె అనే పద్ధతిలో నడుస్తున్నాయి. ఎక్కడో కాదు, నారాయణగూడ చౌరస్తాలో వున్న హైస్కూలులో మూడు షిఫ్ట్‌లు నడుస్తున్నాయి. వరంగల్‌లో మట్టెవాడ హైస్కూలులో మూడు షిఫ్ట్‌లు నడుస్తున్నాయి. ఈ విధంగానే నల్గొండలో బొట్టుగూడ అనే హైస్కూలు నడుస్తున్నది. హైదరాబాద్ సిటీలోని ఏకోపాధ్యాయ పాఠశాల దుస్థితి గురించి చెబుతాను. గవర్నమెంటు ప్రయిమరీ స్కూలు హబీబ్‌నగర్‌లో వుంది. అక్కడ 162 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నాడు. ఆయనే అటెండరు, ఆయనే వాచ్‌మెన్. ఆయనే అన్నింటికి. ఈనాడు యీ విధమైన దుస్థితి ఆ పాఠశాలలో వుంది. అక్కడున్నటువంటి టీచర్సు ట్రాన్స్‌ఫర్ చేయించుకొని పోయారు. ఆ ఉపాధ్యాయుడు ఇతర ఉపాధ్యాయులను ఇమ్మని అంటే ప్రభుత్వం ఇవ్వడం లేదు. మీరు పాఠశాల విద్యకోసం యేదైతే కేటాయించారో ఆది ఈ భవన

లకు కాని టీచర్సుకు కాని శ్రవణదృశ్య పరికరాలకు కాని సరిపోదని, ఇది కన్నుతుడుపు లాగ చేసారని నేను గుర్తు చేస్తున్నాను. కృష్ణా జిల్లాలోని ఎయిడెడ్ పారశాలలలో 1984 డిశంబరు నుంచి యీనాటి వరకు వేతనాలు తీసుకోని ఉపాధ్యాయులు వున్నారు. ఈనాడు ప్రయివేటు పారశాలలు, కళాశాలలు కుక్కగొడుగులలాగ ఎన్నో వెలుస్తున్నాయి. 29-1-31 ప్రకారంగా రాజ్యాంగంలో లింగ్విస్టిక్ మైనారిటీసుకు రక్షణ కల్పించాలని వుంది. మరాటీవారు నడిపే వివేకవర్ధని కళాశాల వుంది. అక్కడ మరాటీ భాషా బోధన 1 శాతం మాత్రమే వుంది. మిగిలిన 99 శాతం ఇతరులే ఉన్నారు. ప్రగతి నుహావిద్యాలయం గురించి ఒక పైలు సెక్రటేరియట్‌కు వెళ్ళిందని తెలిసింది. వారు కూడా అనుమతి పొంది వాటి లాభం పొందాలని చూస్తున్నారు. వ్యాపార సంస్థలుగా వున్న ప్రయివేటు విద్యా సంస్థలను భవిష్యత్తులో ఏమి చేస్తారనే విషయం మంత్రి గారు చెప్పాలి. డిటెన్షను విధానం గురించి నాకు ఒక ఆలోచన వుంది. దానికి నేను ఒక సూచన చేస్తాను. ఈనాడు ఉస్మానియా యూనివర్సిటీలో డిటెన్షను పద్ధతి వుంది. 10వ తరగతి వరకు డిటెన్షను పద్ధతి పెట్టాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని పత్రికలలో చూసాను. ఈ డిటెన్షను పద్ధతి పెట్టే ముందు యూపీ లోయర్ కె.జి నుంచి డిగ్రీ వరకు విద్యా వ్యవస్థలో ఎటువంటి సౌకర్యాలు వున్నాయనే విషయం ఆలోచించి చేయండి. గ్రామాలలో వున్నటువంటి పిల్లలు 7వ తరగతికి 8వ తరగతికి ఎచ్చి పరీక్ష వ్రాసి పెయిల్ అయితే వారిని ఆ క్లాసులో ఆపితే వారి గతి ఏమి కావాలి? ఇటువంటి పరిస్థితులలో డిటెన్షను పద్ధతి పెట్టడం అవివేకమైన చర్య అవుతుందని మనవి చేస్తున్నాను. పాలిటెక్నిక్ కాలేజీలలో కూడా డిటెన్షను విధానం వుంది. ఆ డిటెన్షను విధానం అక్కడ కూడా తీసివేయాలని మనవి చేస్తున్నాను. విద్యా విధానంలో సమగ్రమైన శాస్త్రీయమైన మార్పులు తీసుకురావాలి. ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే విద్యా విధానం ప్రవేశపెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలి తప్ప ఏదో ముడుపు చెల్లింపుగా చేయకూడదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

4-30 p.m.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్ష, అందరికీ విద్య సకూర్చాలని ప్రభుత్వం ఒక లక్ష్యంగా పెట్టుకున్నప్పుడు - 1990 నాటికి ప్రయిమరీ స్థాయిలో దేశంలోని పిల్లలు అందరికి విద్య తప్పకుండా గరపాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. అయితే దేశంలో వున్న లిటరసీ రేటు మన రాష్ట్రంలో వున్న లిటరసీ రేటు పోల్చి చూసుకుంటే - ఆ తరువాత బడ్జెటు డిమాండు పరిశీలించి చూస్తే - మనం ఏవిధంగా ఈ లక్ష్య సాధనవైపు పోతున్నాము అనేది తెలుస్తుంది. అక్షరాస్యత దేశంలో 30 శాతం వుంటే మన రాష్ట్రంలో 29 శాతం మాత్రం అక్షరాస్యులు వున్నారు. మన ప్లాన్ ఒకసారి చూస్తే- 1983-84 సంవత్సరంలో 4626.4 లక్షల రూపాయలు పొందుపరుచుకుంటే 1985-86 వచ్చేవప్పటికి రు. 2000.17 లక్షలకు తగ్గడం జరిగింది. దాదాపు 50 శాతం ప్లానులో

తగ్గించుకుంటే 1990 సంవత్సరం నాటికి రాష్ట్రంలోని అందరు పిల్లలను అక్షరాస్యులను చేసే కార్యక్రమం ఎలా సాధ్యమవుతుంది? ఒకసారి వివరాలలోకి పోయి చూస్తే - ప్రయిమరీ విద్యా విధానంలో - మనకు వున్న ప్రయిమరీ పాఠశాలల పరిస్థితి ఆలోచిస్తే ఇప్పుడు ప్రయిమరీ విద్య ఆభ్యసిస్తున్న మొత్తం విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో లెక్క-కట్టుకుంటే - పట్టణాలలో వున్నవారు మన ప్రభుత్వ పాఠశాలల్లో ఎంత శాతం వుంది ఆలోచించాలి. ఎక్కువ భాగం ప్రభుత్వ సంస్థలైన పంచాయితీలు, మునిసిపాలిటీలు నిర్వహిస్తున్న ప్రాథమిక పాఠశాలల్లో ప్రయిమరీ విద్యకు కావలసిన సౌకర్యాలు కూడా కల్పించలేని దౌర్భాగ్యస్థితిలో వున్నందున ప్రయివేటువారు నడుపుతున్న ప్రయివేటు విద్యా సంస్థలకు పంపడం జరుగుతున్నది. మనం ఎన్నో లక్ష్యాలు పెట్టుకుని ఇలా చేస్తే మనం లక్ష్యాలు సాధించలేము. మొత్తం దేశంలో అక్షరాస్యత పోల్చి చూస్తే మనం 16వ ర్యాంకులో వున్నాము. ప్రభుత్వం ప్రచురించిన దానినిబట్టి కేరళ రాష్ట్రం పదవ ర్యాంకులో వుంటే మనం 16వ ర్యాంకులో వున్నాం. ఒకటవ తరగతి వరకు చూస్తే మనం 18వ ర్యాంకులో వున్నాం. ఆరు, ఏడు తరగతులు చూస్తే 22వ స్థానంలో వున్నాం మనం. స్త్రీలకు సమాన హక్కులు ఇవ్వాలని.అంటున్నాం - విద్యా సౌకర్యాలు ఎక్కువ కల్పించాలని, వారిని ముందుకు తీసుకువెళ్ళాలని అనుకొంటున్నాం. ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనం చాలా వెనుకపడి వున్నాం. ఇవన్నీ పరిశీలించి చూస్తే మనం లక్ష్యసాధన విషయంలో ప్రజలకు చేసిన వాగ్దానాలు నిలబెట్టుకునే విధంగా ఆవైపు ప్రయాణించే విధంగా కూడా మన విధానం లేదు. మన డిమాండులో ఎక్కడా హిందీ విషయం గానీ - దాదాపు కోటి మంది పైన ఉర్దూ మాట్లాడేవారు వున్నా, దాని విషయం గానీ ఏమీ పొందుపరచలేదు. మైనారిటీస్ విషయంలో ఇదీ పరిస్థితి. మీరు తెలుగును ప్రోత్సహించండి గానీ మైనారిటీస్ మాతృభాష అయిన ఉర్దూను కూడా ఒక కంట కని పెట్టాలి. అది బడ్జెటులో పదిసార్లు చదివినా ఎక్కడా ఏమీ కనిపించడం లేదు. 1983-84లో రు. 45.20 లక్షలు హిందీ భాషాభివృద్ధికి ఖర్చు పెట్టడం జరిగింది. 1985-86 వచ్చేప్పటికి ఒక్క పైసా కూడా పొందుపరచలేదు. హిందీ జాతీయ భాష - రాష్ట్రం బయటికివెళ్ళి ఎక్కడైనా ఉద్యోగం తెచ్చుకోవాలంటే హిందీ ఎంతో అవసరం.హిందీని రెండవ భాషగా అయినా మూడవ భాషగా అయినా నేర్చుకోవలసిన అవసరం వుంటే - ఇలా దానిని నిర్లక్ష్యం చేయడం దారుణమైన విషయం- ఎందుకు ఇలా నిర్లక్ష్యం చేస్తున్నారో తెలియదు.ఎనిమిదవ తరగతినుంచి హిందీ నేర్పుతాము అంటున్నారు-అది సరైంది కాదు- హిందీ నేర్చుకోవలసిన అవసరం యెంతయినా వుంది- మీరు పాలసీ మార్చుకోవాలని మనవి చేస్తున్నాను. 25 వేల మంది హిందీ టీచర్సు వున్నారు- వారిని యెక్కడికి పంపుతారు- ఈ పాలసీ కొనసాగితే. దాని విషయం కూడా ఈ డిమాండులో ఎక్కడా లేదు. ఇక ఉర్దూ విషయం చాలా విచారకరంగా వుంది. ఉర్దూ అకాడమీ విషయం మరచిపోయారు. ఉర్దూ ట్రయినింగు సెంటర్సు పెట్టారు- సంతోషం. కానీ

వాటికి కూడా ఎంట్రన్స్ పెట్టు పెడితే యెలా? నేను ముఖ్యమంత్రిగారికి ఈ విషయం రిప్రజంట్ చేయడం జరిగింది. వారు చేస్తామ అన్నారు. మా ఆంధ్ర ప్రాంతంలో ఉర్దూ చదువుకొన్న వారే చాలా తక్కువ వుంటారు. అటువంటప్పుడు ఉర్దూకు ఎంట్రన్స్ పరీక్ష పెడితే యెలా- విద్యా మంత్రికి కూడా యీ విషయం రిప్రజంట్ చేయడం జరిగింది. అలాగే వయస్సు సడలింపు ఇవ్వండని కూడా చెప్పాను. దాని మీద ఇంతవరకు చర్య తీసుకోలేదు. ఉన్న ప్రయిమరీ స్కూల్సు, హైస్కూల్సు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోండి. గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఉన్న ఉర్దూ ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండి. ఉర్దూ టీచర్సు పోస్టులలో కూడా ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్ పెడుతున్నారు. అక్కడ వున్న ముస్లిములే ఉర్దూ చదువుకోకపోతే- ఎస్.సి., ఎస్.టి. లలో ఆసలు దొరకరు. అందువల్ల ఎగ్జంప్షన్ ఇచ్చి ఆ వేకెన్సీలు భర్తీ చేయాలని కోరుతున్నాను.

చివరిగా నేను చెప్పేదేమిటంటే యీ ఉన్నత విద్య ధనవంతులకే పరిమితం అయింది. ఇంజనీరింగు కోర్సు కాని, యం.బి.బి.యస్. కాని, యేవి అయినా కాని సామాన్యులకు అందుబాటులో వున్నప్పుడే ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా న్యాయం చేసినవారము అవుతాము. ఈనాడు రాష్ట్రంలో 14 ఇంజనీరింగు కాలేజీలు వున్నాయి. కాని సామాన్యుడు మెరిట్‌లో వచ్చినా కాని ఉన్నత విద్యకు పోలేకపోతున్నాడు. గ్రామీణ ప్రాంతాలలో అనేక వృత్తులు చేసుకొనే వారు వుంటారు కాబట్టి యీ వృత్తి విద్యకు సంబంధించి స్కూల్సు అక్కడ పెడితే యెక్కువగా ఉపయోగకరంగా వుంటుంది. గ్రామీణ ప్రాంతాలలో పంటలు పండించే వారు వ్యవసాయదారులు వుంటారు కాబట్టి అక్కడ వ్యవసాయదారులకు తర్ఫీదు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. ఎర్రంనాయుడు (హరిశ్చంద్రాపురం) :— అధ్యక్ష, 1985-86 సంవత్సరానికి మన విద్యా శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండ్సును పూర్తిగా బలపరుస్తున్నాను. తమకు తెలుసు 1981 నుంచి 1983 వరకు అప్పుడు వున్న డిమాండ్సును మనము ఒకసారి పరిశీలిస్తే అప్పుడు రూ. 460కోట్లు డిమాండు వుంటే ఈనాడు అది రూ. 570 కోట్లకు పైగా డిమాండును ఆమోదించబోతున్నాము. దీనిని బట్టి చూస్తే రాజ్యాంగంలోని ప్రాధమిక సూత్రాల ప్రకారం ప్రతి ఒకరికి విద్యా సౌకర్యాలు కలిగించాలనేది మన ప్రభుత్వ ఉద్దేశం. అయితే మనము యీ ఖర్చు పెట్టిన సొమ్ము ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించగలుగుతున్నామా? అవినీతిని లేకుండా చేయగలుగుతున్నామా అన్నది ఆలోచించవలసిన ప్రధానమైన సమస్య. ముఖ్యమంత్రిగారు ఎన్నో పార్లు చెప్పినారు. చాలా మంది విద్యావేత్తలు చాలాసార్లు చెప్పినారు. ఈనాడు వుండే విద్యా విధానం నేటి నిరుద్యోగ సమస్యను విర్మూలించలేదని చాలా మంది మేధావులు

చెప్పడం జరిగింది. అయితే మనము యిన్ని కోట్ల రూపాయలు యీ బడ్జెటులో విద్యకు ఖర్చు పెట్టుతున్న దానివల్ల సత్ఫలితాలు సాధించాలి. ఎలిమెంటరీ స్కూలు విషయం తీసుకుంటే యీనాడు రాష్ట్రం మొత్తం మీద యిప్పటికి పాఠశాలలు లేని గ్రామాలు 4,483 వున్నాయి. అయితే ముఖ్యంగా యీ విద్యా సంవత్సరంలో 3,000 గ్రామాలలో పాఠశాలలు నెలకొల్పడానికి నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషం. మిగతా 1,383 పాఠశాలలు వచ్చే విద్యా సంవత్సరం లోపల పూర్తి చేసి యే గ్రామములోను కూడా కనీసం పాఠశాలలేని పరిస్థితి లేకుండా చేసే మునత యీ రాష్ట్రానికి దక్కేటట్లు ప్రభుత్వం చేయాలి. రాష్ట్రం మొత్తం మీద 130 మంది భాషా పండితులు యీ అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో లేరు. అయితే యిది చిన్న సమస్యే. ఈనాడు తెలుగు బోధనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాము. అప్పర్ ప్రయిమరీ స్కూల్సుకు తెలుగు బోధించే ఉపాధ్యాయులను వేయాలి. మనము 1956 నుంచి తీసుకుంటే గత 30 సంవత్సరముల నుంచి యీ రాష్ట్రంలో యీ పాఠశాలలు లేని గ్రామాలలో యెన్ని స్కూలు బిల్డింగ్సు కట్టించినారో, యీనాడు తెలుగుదేశం ప్రభుత్వం దానికి అధిగమించి యీ రెండు సంవత్సరములలో ఆ స్కూలు బిల్డింగ్సు కట్టింది అంటే అది మన రాష్ట్రానికి గర్వ కారణం అని చెప్పాలి. ఇంతకుముందు యే ప్రభుత్వంలో కూడా యిన్ని పాఠశాల భవనాలు కట్టించ లేదు. మిగతా స్కూలు బిల్డింగ్సు కూడా వచ్చే రెండు సంవత్సరములలో పూర్తి చేయాలి. సెకండరీ విద్య విషయం తీసుకుంటే యీనాడు రాష్ట్రంలో 5,000 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు వున్నాయి. యీ సంవత్సరం మనము 90 అప్పర్ ప్రయిమరీ స్కూల్సును అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. గత సంవత్సరం మన తెలుగు దేశం ప్రభుత్వం ఆఫ్ సేకలు క్రింద 16,000మంది ఉపాధ్యాయులను రాష్ట్రం మొత్తం మీద సింగిల్ స్కూల్సులో వేయడం జరిగింది. చాలా సంతోషం. ఆయితే యీ అప్పర్ ప్రయిమరీ స్కూల్సులో రాష్ట్రం మొత్తంమీద వ్యాయామ విద్యకు ప్రాముఖ్యం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సగం జీతం పైన ఎస్.జి.బి.టి. స్కూల్సులో ఈ వ్యాయామ టీచర్సును వేయడం జరిగింది. అయితే మన ప్రభుత్వం 90 అప్పర్ ప్రయిమరీ స్కూల్సును హైస్కూల్సుగా అప్‌గ్రేడు చేయడం జరిగింది. ఈ మధ్యనే యీ 90 స్కూల్సును అప్‌గ్రేడు చేసిన తరువాత అక్కడ నుంచి రిప్రజంటేషన్స్ యేమిటంటే యెక్కడయితే పి.ఇ.టి. లను పోస్ట్ చేసినామో, ఎస్.జి.బి.టి. స్కూల్సు వుండేప్పుడు, వారిని మరల జిల్లా పరిషత్‌లో వేరే స్కూల్సుకు పోస్ట్ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. మనము ఇంతకుముందు వున్న ఎస్.జి.బి.టి. స్కూల్సును అప్‌గ్రేడు చేస్తున్నాము కాబట్టి, ఆ పి.ఇ.టి. పోస్టులో వున్న వారిని ఆ స్కూల్సులోనే వుండేటట్లు ఆదేశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుచేతనంటే ఒకసారి ఆ స్కూలును, అప్‌గ్రేడు చేసినంత మాత్రాన ఆ పోస్టును ఇంకొక స్కూలుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి వీలు లేదు. ఆ విధంగా చేసిన గ్రామస్థులు, కాలేజీ కమిటీలు అప

వాదులు వేస్తారు. కాబట్టి దానిపైన వెంటనే చర్య తీసుకోవాలి. ఈనాడు మనము హైస్కూలు బిల్డింగ్సు విషయంలో కాని, అప్పర్ ప్రయిమరీ స్కూలు బిల్డింగ్సు విషయములో కాని చాలా చురుకుగా చర్యలు తీసుకుంటున్నాము. అయితే ప్రస్తుతం డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు భవనాలు విషయంలో నిధులు చాలా తక్కువగా గత రెండు సంవత్సరముల నుంచి మనము కేటాయించడం వల్ల అవి సంతృప్తిగా లేవు. ఈసారి గత రెండు సంవత్సరాలలో కంటే యెక్కువగా నిధులు కేటాయించినాము. యెక్కడయితే అవి శిధిలావస్థలో వున్నాయో, ప్రయారిటీస్‌ని బట్టి ప్రతి జిల్లాలో 2, 3 కాలేజీలను తీసుకుంటే రాష్ట్రం మొత్తం మీద యీ కాలేజీ బిల్డింగ్సు, యీ ప్రభుత్వం పైపులో కట్టడం అవుతుంది. ప్రయారిటీగా అన్ని బిల్డింగ్సు చేపట్టాలి. యీనాడు మన ప్రభుత్వం యెక్కడా యే రాష్ట్రంలో లేనటువంటి వృత్తి విద్యా విధానం ప్రవేశ పెట్టడం జరుగుతోంది. ఉదాహరణకు తీసుకుంటే చాలా కాలేజీలలో ఇంటర్మీడియేట్ స్థాయిలో యీ వృత్తి విద్యా విధానాన్ని మనము ప్రవేశపెట్టడం జరిగింది. అయితే అగ్రికల్చర్ కోర్సు అనేది మనము ప్రవేశపెట్టినాము. ఫార్మసీ విద్యా విధానం కొన్ని కాలేజీలలో ప్రవేశపెట్టడం జరిగింది. యీ వృత్తి విద్యా విధానాన్ని ఇంటర్మీడియేట్ స్థాయిలో ప్రవేశ పెట్టేప్పుడు అందులో ఉత్తీర్ణులయిన వారు సర్టిఫికెట్స్ పట్టుకొని బయటకు వస్తే వారే కనీసం మెడికల్ షాప్స్ పెట్టుకోవడానికి లేక రికగ్నిషన్ లేని వృత్తి విద్యా విధానాన్ని ఇంతకు ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీని మీద ప్రభుత్వానికి చాలాసార్లు ఫార్మసీ విద్యార్థులు రిప్రజంటేషన్స్ పెట్టుకోవడం జరిగింది. కనీసం వారు మెడికల్ షాప్స్ పెట్టుకోవడానికి ఆ డిగ్రీ ఇవ్వాలని కోరుతున్నాను. ఆ విధంగానే అగ్రికల్చరల్ సబ్-అసిస్టెంట్స్ పోస్టు. అక్కడ ఉత్తీర్ణులయిన వారికే మనము ప్రిఫరెన్స్ ఇవ్వాలి. ఆ విధంగా ఇచ్చినట్లయితే వారు సర్టిఫికెట్ పట్టుకొని వచ్చిన వెంటనే అగ్రికల్చరల్ సబ్-అసిస్టెంటుగా ఉద్యోగానికి రావడానికి అవకాశం వుంది. ఆ విధంగా యీ వృత్తి విధానం మన రాష్ట్రంలో అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఈ సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— అధ్యక్షా, విద్యాశాఖ మంత్రిగారు అధ్యాపక వృత్తి నుంచి వచ్చిన వారు. కనుక వీరికి విద్యా విషయాలన్నిటిపైన ప్రత్యేకమైన అనుభవం, ఆసక్తి వుండడం సహజం. ఈనాడు మనకు ప్రధానంగా కొట్టవచ్చినట్లు కన్పిస్తున్నది యేమిటంటే అది స్కూలు లెవల్‌లో, కాలేజీ లెవల్‌లో భవనాల కొరత విద్యా ప్రమాణాల కొరత, యీ కొరతలు చాలా విపరీతమైన విషయంగా పరిణమించింది. ఇప్పటికీ ప్రభుత్వం అందించిన లెక్కల ప్రకారంగా 44,433 గ్రామాలు కాని, హేమ్‌లెట్స్‌కాని, శివారు పల్లెలు కాని పాఠశాలలు లేకుండా వున్నాయి. నా అంచనా ప్రకారం అంతకంటే యెక్కువే వుంటాయి, కాని తక్కువ వుండవు. మంత్రిగారు ఐదెంటిపై అయిన

గ్రామాలు మాత్రం చేర్చినారు. ఈ ఒక సంవత్సరంలో 3,000 ప్రాథమిక పాఠశాలలు పెట్టడానికి నిర్ణయం తీసుకున్నందుకు హర్షిస్తున్నాను. కాని ఒక నిర్దుష్టమైన లక్ష్యం కూడా వుండాలి. ఒక మూడు సంవత్సరాలలో యీ రాష్ట్రంలో కోయ, లంబాడీ, తాండాలు వున్న గ్రామాలు కాని, హరిజనవాడలు కాని, ఇతర శివారు పల్లెలు కాని ప్రాథమిక పాఠశాలలు లేనటువంటివి లేవు. కనీసం సింగల్ టీచరు స్కూల్సు రాష్ట్రం అంతటా యేర్పాటు చేస్తామని నిర్దిష్టంగా ప్రకటించింది. దాని ప్రకారం చేయాలి. ఈ రోజున యెక్కడయినా సరే పంతులు లేకుండా విద్యార్థులకు చదువురాదు. 40 మంది విద్యార్థులకు ఒక పంతులు అని మనం నిష్పత్తి పెట్టుకున్నాము. ఇదివరలో 25 మంది పిల్లలకు ఒక పంతులు అని నిష్పత్తి వుండేది. ఇప్పుడు 40 మంది పిల్లలకు ఒక పంతులు అని మార్చాము. కనీసం ఆ నిష్పత్తినైనా ఖచ్చితంగా పాటించండి. కాని ఇందులో మీరు చూపించిన ఫిగరు మీరు పెట్టిన నిష్పత్తి ప్రకారం చదువు చెప్పడానికి యే మాత్రము సరిపోదని నేను మనవి చేస్తున్నాను. దీని విషయములో ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు చూసి దీనిని సరిచేయాలని కోరుతున్నాను. లట్లాగ నిష్పత్తి పాటించకుండా ఒక్కొక్క పంతులుకు 100 మంది పిల్లల నిచ్చి ఆరు తరగతుల వరకు 7, 8 సబ్జక్టు యిచ్చి వారిని పిల్లలకు చదువు చెప్పమంటే విద్యా ప్రమాణాలు దెబ్బ తింటాయి. ఆఖరికి పంతులు కొడుకులను కూడా గవర్నమెంటు స్కూల్సుకు పంపకుండా ప్రయివేటు స్కూల్సుకు పంపుతున్నారు. దీనికి ప్రధానమైన మార్పు చేయాలి. కొండజాతి వారు, కోయలు, గోండ్లు, సంచారులు, చెంచులు, నాయక్‌లు, ఎరుకులు, యేనాదులు వారికి మాతృ భాష వుంది కాని లిపి లేదు. అసలు ఈ విషయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ వారు చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యాప్తికి యెంతో కృషి చేసే నిపుణులు, మేధావులు వున్నారు. బందరులో ఒకాయన లంబాడికి లిపి తయారు చేశాడని, కోయకు లిపి తయారు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడని పేపరులో వచ్చింది. దక్షిణాఫ్రికాలో 11 భాషలు వున్నాయి. వాటికి లిపి ఇంగ్లీషు అక్షరాలే. అట్లాగే వియత్నాంలో కూడా లిపి ఇంగ్లీషు అక్షరాలే. అట్లాగే మన రాష్ట్రములో తెలుగు అక్షరాలు ఉపయోగించి వారికి యెందుకు లిపి తయారు చేయ కూడదని అడుగుతున్నాను. లిపి తయారు చేయడానికి విద్యా శాఖ వారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. తెలుగు భాష మన రాష్ట్రానికి సంబంధించిన భాష. దీనికి మించి మరొక భాష వుండదు. యింకో భాషను మన నెత్తిన రుద్దవలసిన పని లేదు. స్వచ్ఛందంగా అని చెప్పి- ఆ పేరుతో కించపరచవలసిన పని లేదు. మన భాష ఏదో కవిత్వం వ్రాసుకోవడానికే ఉపయోగపడుతూంది. ఎందుకు మన భాషలో ఐ.ఏ.యస్. పరీక్షలు నిర్వహించి మన వారిని ఇక్కడ వేయరు? ఉదాహరణకు మా సర్వంపేటలో మన భాష కాని వారిని జాయింటు కలెక్టరుగా వేశారు. యే ఆస్సాం నుంచో, యు.పి. నుంచో మన రాష్ట్రానికి తీసుకుని వచ్చి కలెక్టర్సుగాను, యస్.పి. లాగా నియమిస్తే వారికి

భాష రాక అవస్థ అవుతున్నది. వేరే రాష్ట్రాల వారిని యెందుకు వేయాలి? తెలుగు వచ్చిన వారినే వేయాలని నిర్ణయం తీసుకుని చీఫ్ సెక్రటరీ నుంచి కలెక్టరు వరకు, యస్.పి. ని వేయాలని ఆ నిర్ణయం అమలుజరిగేటట్లు చూడాలని అందుకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మరల డిటెన్షన్ పద్ధతి తీసుకుని వచ్చే ఆలోచనలు వున్నాయి. పిల్లవాడు సంవత్సరం పొడుగునా చదివి యేదో ఒకటి, రెండు మార్కులు తక్కువ వచ్చినాయని అతనిని మరల సంవత్సరం పొదువునా చదవమని చెప్పడం మంచిది కాదని, మొత్తం 10 వ తరగతి వరకు డిటెన్షన్ పద్ధతి లేకుండా మొదట ప్రవేశపెట్టి, ఆ తరువాత 7వ తరగతి, 10వ తరగతికి డిటెన్షన్ సిస్టమ్ వుండాలని నిర్ణయించి ఆ నిర్ణయం ప్రకారం నడుచుకుంటున్నారు. మరల రెడ్డి వచ్చే మొదలాడు అన్నట్లు మరల డిటెన్షన్ పద్ధతి మొదటి నుంచి ప్రవేశపెట్టమని కొందరు కోరుతున్నారు. యేదైనా లోపములుంటే సరిచేసుకోవాలి. డిటెన్షన్ మరల ప్రవేశపెట్ట వద్దని కోరుతున్నాను. కాలేజీలలో,విద్యాలయాలలో సీట్ను కొరత వుంది. నా నియోజక వర్గానికి సంబంధించినంత వరకు జూనియర్ కాలేజీలో 11 పోస్టులు, డిగ్రీ కళాశాలలో 9 పోస్టులు, హైస్కూలులో ఆరు పోస్టులు ఖాళీగా వున్నాయి. అట్లాగ వుంటే పిల్లలకు చదువులు యెట్లాగు సాగుతాయి. ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడండి. కాంపస్ ఫండ్ వసూలు చేస్తున్నారు. కాంపస్ ఫండ్ యివ్వవలసిందే, కాదనడం లేదు. యివ్వగలిగిన వారి దగ్గర నుంచి వసూలు చేయండి. లేని వారి దగ్గర వసూలు చేయకండి. వెనుకబడ్డ ప్రాంతాలలో తగ్గించాలి. ముఖ్యంగా వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతములో దానిని పూర్తిగా తొలగించడమో, లేక ఏ నాలుగవ వంతు వసూలు చేయడమోచేయండి. స్కూల్సు అప్‌గ్రేడు విషయంలో చాలా సంవత్సరాల నుంచి అప్‌గ్రేడు చేయవలసిన స్కూల్సు యెన్నో వున్నాయి. అట్లాంటివి తప్పకుండా అప్‌గ్రేడు చేయండి. నాన్-ఫార్మల్ ఎడ్యుకేషన్ గురించి ఆరు మాసాలు- మూడు సంవత్సరాల నుంచి బట్వాడా జరగనటువంటివి వున్నట్లుగా తెలిసినది. వీటి గురించి మంత్రిగారు శ్రద్ధ చేయాలి. ఆడల్టు ఎడ్యుకేషన్ డ్రై రెక్టరేటు గురించి, అందులో జరిగిన కుంభ కోణాల గురించి నేను కంప్లయింటు చేశాను. కాగితాలు కొనుగోలు విషయములో, స్యూయింగు మెషీన్సు విషయములోను, అపాయింట్‌మెంట్స్ విషయములోను, ప్రమోషన్స్ విషయములోను నేను అనేకమైన ఉదంతాలు ఇచ్చినాను. నా కంప్లెయింట్ యేమైందో తెలియదు, దాని మీద మీరు యేమి యాక్షన్ తీసుకున్నారో తెలియదు. మీరు నేను యిచ్చిన కంప్లెయింట్ మీద యేదైనా యాక్షన్ తీసుకున్నారా? దొంగను పట్టి యిచ్చినట్లు నేను చేస్తే మీరు ఏమి చేయకపోతే యెట్లాగు? నేను ఇచ్చిన కంప్లెయింట్ మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వము స్కూల్సులో చాలా చోట్ల వాచ్‌మెన్‌లు, ఆఫెండర్సు లేరు. వారిని వెంటనే అపాయింట్ చేయండి. విద్యా విషయములో- వ్యక్తులకు దేవుడు మీద నమ్మకము, మతము మీద నమ్మకము వుండి-

మతానికి, చదువుకు లింకు పెట్టవద్దు. తెలుగు భాషలో హిందూ ధార్మిక సందేశం చాలా వుంది. మీరు శాస్త్రీయ పద్ధతిలో విద్యా విధానాన్ని నడిపించండి. మైనారిటీ భాషలు వున్నాయి. మైనారిటీ భాష అయిన ఉర్దూ బాగా అభివృద్ధి చెందుతున్నది. మెడిసిన్‌గా చూసినా, సైంటిఫిక్‌గా చూసినా తెలుగుకన్నా యెక్కువగా అభివృద్ధి చెందుతున్న భాష. ఉర్దూ, మిగతా భాషలకు న్యాయం చేకూర్చాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి :— అధ్యక్షా, విద్యా శాఖ పద్దుల క్రింద 578,59,00,000 రూపాయల మంజూరు కోరడం చాలా ముదావహం. వారు ఎక్కువ అమౌంట్ దీనికి కేటాయించి ఈ విద్యను వైట్ ఎలిఫెంట్‌గా చిత్రీకరించారు. వారు అన్నది చెప్పక తప్పదు .....

If a lawyer fails, his client dies,
If a teacher fails, education dies,
If a teacher is lost, the generation is lost. అని మనకు తెలుసు. విద్యకు అటువంటి స్థానము ఈ సమాజము ఇస్తున్నది. ఈ మెకాలే విద్యా విధానాన్ని మనం మార్చవలసిన అవసరం యెంతైనా వుంది గత 35 సంవత్సరాలుగా రాజకీయ నాయకులు చేసిన ఈ విద్యా విధానం వలన యెంతో నష్టపోయారు – అందుకు రాజకీయ నాయకులు పట్ల నా నిరసన తెలియపరుస్తున్నాను. ప్రతుకుతెరువు చూపించాలి. అందు కొరకు ప్రయత్నం చేయాలి. ఈ ప్రభుత్వము వొకేషనల్ కోర్సెస్, టెక్నికల్ కోర్సెస్ ప్రవేశ పెట్టినందుకు ఆ విద్యా విధానాన్ని నేను ఆహ్వానిస్తున్నాను, స్వాగతం చెబుతున్నాను. అందుకు ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నాను. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత యెన్నో ప్రభుత్వాలు మారినవి. ఆ ప్రభుత్వాల వెంబడి వచ్చిన విద్యా మంత్రులు యెన్నో ఎక్స్‌పెరిమెంట్స్ చేశారు. ఇంగ్లీషు అవసరమని, హిందీ అవసరమని, హిస్టరీ అవసరం లేదని 10 ప్లస్ 2 ప్లస్ 3 అని, 10 ప్లస్ 3 అని ఈ విధంగా యెన్నో విధాలుగా మార్పులు చేస్తూ చర్చలు జరిగినవి. కాని సైంటిఫిక్‌గా విద్యా విధానం జరుపలేదని మనవి చేస్తున్నాను. ఈ విద్యా విధానం వలన గిన్-పిగ్స్ లాగ మారిపోతున్నారు. అయిదవ తరగతి వరకు తెలుగు వుండాలని, అరవ తరగతిలో ఇంగ్లీషు భాష ప్రవేశపెట్టాలని, 8వ తరగతిలో హిందీ ప్రవేశపెట్టాలని అంటున్నారు. అది ఎంతవరకు సబబు అన్నది మనం ఆలోచించాలి. దేశ సమైక్యతకు, భావ సమైక్యతకు, హిందీ అయిదవ తరగతి నుంచే ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. కానీ మనం మాత్రం ప్రక్కన వున్న తమిళనాడు వైఖరి అవలంభించవద్దు alphabetical order లోమనము ముందున్నాము.జనాభాలో 8వ స్థానంలో వున్నాము. ఎడ్యుకేషన్‌లో 11వ స్థానంలో వున్నాము. అక్షరాస్యత మాత్రం ఒక శాతం కూడా పెరగడం లేదు. దక్షిణాది రాష్ట్రాలకు పోల్చితే, భారతదేశం 36 శాతం, మన ఆంధ్రరాష్ట్రం 30 శాతం, కేరళ 69 శాతం, మహారాష్ట్ర 47 శాతం, కర్నాటక 38 శాతం అన్నిటికన్నా లోయర్ 5-00 p.m

మన రాష్ట్రములో ది. స్త్రీల విషయంలో మనది 25.5 శాతం వుంది. దక్షిణాది రాష్ట్రాలలో స్త్రీలకు 34 శాతం వుంది. మనం స్త్రీలకు ఉద్యోగాలలో 30 శాతం కేటాయించాము. స్త్రీలకు విద్య అభివృద్ధి చేయాలని అంటున్నాము మరి 30 శాతం సీట్లు యే విధంగా కేటాయించి ఉద్యోగాలు యెలా ఇస్తారో ఆర్థం చేసుకోవలెనని కోరుతున్నాను. ప్రాథమిక విద్య చూస్తే ఇండియాలో 83 శాతం ఎన్‌రోల్‌మెంట్ వుంటే ఆంధ్రప్రదేశ్ 84 శాతం, దక్షిణాది రాష్ట్రాలు 100 శాతం వుంది. మధ్య తరగతి, ఉన్నత, ప్రాథమిక తరగతులు చూస్తే మనది 30 శాతం తగ్గిపోయింది. దాన్ని గ్రహించాలి. ఈ డ్రాప్‌అవుట్స్‌ని ఒకసారి గుర్తించాలి. ఆర్టికల్ 45 ప్రకారం రాజ్యాంగ పరంగా 14 సంవత్సరాలు లోపు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య నేర్పాలని యీ రాష్ట్రము మీద బాధ్యత వుంది. 1960వరకు దానిని యూనివర్సల్ చేయాలని ఈ దేశంలో బాలబాలికలకు ఉచిత విద్య నేర్పాలని అన్నారు కాని అది పూర్తి కాలేదు. ఇపుడు 1990 వరకు పొడిగించారు. ఎంతో ముదావహము. బాలబాలికలకు విద్య నేర్పడం యెంతయినా అవసరం. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇంకనూ 4,433 స్కూల్ లెస్ గ్రామాలు వున్నాయి. అందులో యీ సంవత్సరం 3వేలు స్కూళ్ళు ఓపెన్ చేయాలని అన్నారు. ఇది మంచిది కాదు. హరిజన, గిరిజన గ్రామాలలోని మొత్తం స్కూళ్ళను ఓపెన్ చేయవలసిన అవసరం వుంది. కొత్తగా బస్తీలు వస్తున్నాయి. అక్కడ కూడా స్కూళ్ళు తెరవాలి.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి తీసివేశారు. దీనివల్ల రూ. 57 కోట్లు ప్రభుత్వ ఎక్స్‌చెక్కర్‌కు నష్టం వచ్చింది. ఇదొక పెద్ద ఎక్స్‌పెరిమెంట్, ప్రభుత్వం చేసింది. వేస్టీ స్టెప్స్ తీసుకోకుండా జాగ్రత్తపడి వుంటే భీమా ప్రాజెక్టు క్రింద 2 లక్షల ఎకరాలు సాగుఅయి, నేను సంతోషించే వాణ్ణి. డ్రాప్‌అవుట్స్ గురించి మీ ముందు కొన్ని స్టాటిస్టిక్స్ పెడతాను. అనంతపురం జిల్లా తీసుకొంటే ప్రయిమరీ స్కూళ్ళు, 2,606 వుంటే మిడిల్ స్కూళ్ళు 138 మాత్రమే వున్నాయి. హైస్కూళ్ళు 213 వున్నాయి. మిడిల్ స్కూళ్ళకు, ప్రయిమరీ స్కూళ్ళకు పోల్చితే 1:20 రేషియో వుంది. అదిలాబాదులో 1365 ప్రయిమరీ స్కూళ్ళు వుంటే 146 మిడిల్ స్కూళ్ళు అంటే 1:10 రేషియోలో వున్నాయి. నెల్లూరులో 2236 వుంటే 215 మిడిల్ స్కూళ్ళు అంటే 1:20 రేషియో వుంది. ఈ డ్రాప్‌అవుట్స్‌ని తగ్గించడానికి తగిన చర్యలు తీసుకోవలెనని కోరుతున్నాను. కాలేజీలు గాని, పి.జి. సెంటర్సు ఇంకా ఇతర ఇన్‌స్టిట్యూషన్స్ గాని స్థాపించడంలో ఒక పద్ధతి ప్రకారం జరుగడం లేదు. ఎక్కడ అవసరముందో అక్కడ లేవు. ఎక్కడ మంత్రిగారి నియోజక వర్గం వుందో అక్కడ ఎక్కువ కాలేజీలు గాని, పి.జి. సెంటర్స్ గాని పెట్టడం జరుగుతున్నది. ఈ పద్ధతిని అరికట్టాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వము ఫైనాన్స్ కమీషన్ని యే విధంగా యేర్పాటు చేసిందో, అదే విధంగా స్టేట్ గవర్నమెంట్ కూడా ఒక ఫైనాన్స్ కమీషన్ని యేర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. దేశములోని అసమానతలను బట్టి కేంద్రం యే విధంగా డబ్బును కేటాయిస్తుందో, రాష్ట్ర ప్రభుత్వము కూడా అదే పరిధిలో ఇక్కడ ఫైనాన్స్ కమీషన్ ద్వారా కూడా డబ్బు కేటాయించాలని కోరుతున్నాను.

ఎడ్యుకేషన్ స్టాండర్డ్స్ మీద విద్యా వేత్తలు చెప్పారు.
There are too few educated in politics,
and too many politicians in education. ఉపాధ్యాయులు ఎప్పుడు తన స్వంత తాలూకాలో వుండాలని ఆలోచన చేస్తూ వుంటారు. ప్రక్క- తాలూకాలకు గాని, ప్రక్క- జిల్లాలకు గాని పోవడానికి ఆలోచన చేయరు. ఆక్కడే కేంద్రీకరించుకొని, రాజకీయ వేత్తలుగా రాజకీయ నాయకుల మీద వత్తిడి తెస్తూ వుంటారు. వేరే తాలూకాలకు పంపే పద్ధతిని ప్రవేశపెట్టాలి.

విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ ఎకాడమిక్ ఇయర్ ముందుగనే సప్లయి చేయాలని, పరీక్షల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సిలబస్ విషయంలో కఠినంగా వుండాలని కోరుతున్నాను.

(శ్రీ యం. గోపాలకృష్ణ (కాకినాడ) :— అధ్యక్షా, ప్రభుత్వము ఈ విద్యా రంగంపై చక్కని దృక్పథాన్ని తలపెట్టినందుకు సంతోషిస్తున్నాను. ప్రభుత్వము తలపెట్టిన సంక్షేమ కార్యక్రమాలలో విద్యా రంగము ముఖ్యమైనదిగాను, జాతికి చాలా అవసరమైన కార్యక్రమంగాను ప్రభుత్వము భావించినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈ రంగముపై ఖర్చు పెట్టే ప్రతి రూపాయి విద్యాభివృద్ధికి ఉపయోగపడుతుంది. దేశము యొక్క-, జాతి యొక్క- భవిష్యత్తు ప్రగతి, ఈ ప్రభుత్వము తీసుకొనే విద్యా విషయకమైన కృషి మీదనే ఆధారపడి వుందని ప్రభుత్వము గుర్తించినందుకు, దీనిపై వాటి ఫలితాలు లాంగ్ టర్మ్‌గా జాతి అనుభవిస్తుంది. విద్యా రంగానికి 520 కోట్ల రూపాయలు కేటాయించడం ఇది అన్ని కేటాయింపుల కన్నా అధికమని అందరకు తెలుసు. కేటాయించిన రూ. 2487 కోట్లలో మూడు 25 శాతం ఉమెన్‌కు కేటాయించి వుంది. గతములో చూస్తే ఉదా. 1980-81 లో స్టేట్ మొత్తములో రూ. 582 కోట్లు వుండగా దానిలో 45 శాతం విద్యా రంగానికి కేటాయించాము. ఇంత ప్రతిష్టాకరమైన రంగములో మనము లక్ష్యాన్ని సాధిస్తున్నాము. ఇది అందరికి తెలుసు. విప్లవాత్మకమైన నిర్ణయాలను తీసుకొని కార్యక్రమాలను చేపట్టుతున్నాము. కాని ఇంప్లిమెంటేషన్ వచ్చే సరికి పైల్లా కనపడవు. చాలా విచారకరమైన విషయం. రెండు సంవత్సరాల క్రిందట ముఖ్యమంత్రిగారు కాకినాడ వచ్చి, ప్రభుత్వ కాలేజీకి సెంటెనరీ గ్రాంటుగా 5 లక్షల రూపాయలకు ఆర్డర్సు పాస్ చేస్తే సెక్రటరీ దాని మీద సలహా

ఇస్తే యీనాటి వరకు రిలీజు చేసుకోలేని పరిస్థితి వచ్చింది. 2 సంవత్సరాల క్రిందట బి.యస్‌సి., ఎలక్ట్రానిక్సు కోర్సు కొరకు ఆర్డర్సు వేస్తే యీనాడు ఆ కాగితం కనిపించని పరిస్థితి యేర్పడింది. దీనికి కారణం క్రింది లెవెల్‌లో యంత్రాంగం అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు యెంతో కృషి చేస్తున్నారు. విద్యా శాఖ మంత్రి గారు యెంతో కృషి చేస్తున్నారు. సమర్థులైన సెక్రటరీలు బి.కె. రామారావుగారు గాని, బేగంగారు గాని కృషి చేస్తున్నారు. కాని పలితాలు రావడం లేదు. సెక్రటేరియట్‌లో, డైరెక్టరేట్‌లో సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ప్రభుత్వం యీ యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాకపోతే యెంత డబ్బు కేటాయించినా యెన్ని కార్యక్రమాలు చేపట్టినా అవి ఇంప్లిమెంటేషన్ జరగవు. ప్రభుత్వము, మంత్రిగారు అందరు కూడా విచారించవలసిన అవసరం వుంటుంది. యీనాడు మనం కేటాయించిన 587 కోట్ల రూపాయలలో ప్రయిమరీ అండ్ సెకండరీ ఎడ్యుకేషను చూస్తే రూ. 376 కోట్లు ఖర్చు పెడుతున్నాము. ఇది చాలా ఆనందించ వలసిన విషయం. రాజ్యాంగంలో చెప్పిన విధంగా ప్రభుత్వం ప్రతి ఒకరికి ప్రయిమరీ ఎడ్యుకేషను ఉచితముగా కల్పించాలి అనే ఉద్దేశానికి అనుగుణంగానే ఈ అలాట్‌మెంట్ జరిగింది అని చెప్పి నేను భావిస్తున్నాను. మూడు 70 లక్షల మందికి ప్రయిమరీ అండ్ సెకండరీ ఎడ్యుకేషను యీ యేడాది కల్పించబోతున్నాము. ప్రీ యూనివర్శిటీ ఎడ్యుకేషను చూస్తే 3 1/2 లక్షల మందికి చువం కల్పిస్తున్నాము. అలాగే యూని వర్శిటీ ఎడ్యుకేషను చూస్తే రూ. 82కోట్లతో రెండు లక్షల మందికి విద్యా సదుపాయాలు కల్పిస్తున్నాము. అంటే ప్రయిమరీ అండ్ సెకండరీ ఎడ్యుకేషనులో ఉన్న ప్రతి వంద మందికి 25 మందికి మాత్రమే ప్రీ యూనివర్శిటీ ఎడ్యుకేషను అవకాశాలు కల్పి స్తున్నాము. నూటికి ఎనమండుగురి, తొమ్మండుగురికి మాత్రమే కాలేజీ లెవల్‌లో ఎడ్యుకేషను కల్పిస్తున్నాము. ఇది చాలా విచారకరమైన విషయం. యూనివర్శిటీ ఎడ్యుకేషనుకి కూడా కొంచెము ఎక్కువ కల్పించవలసిన అవసరం యెంతైనా వుందని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం ప్రభుత్వ ఆలోచన చూస్తూ వుంటే ఈ కాలేజీలు అన్నీ కూడా నిరుద్యోగులను తయారుచేసే కేంద్రాలుగా వున్నాయని భావిస్తున్నారు. కాని అది తప్పు. కాలేజీలో చేరే ప్రతి వ్యక్తి కూడా ఉద్యోగం గురించి ఆశించడం లేదు. విద్య సంపాదించాలి, అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో చాలా మంది కాలేజీ లలో చేరుతున్నారు అని ప్రభుత్వము గ్రహించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. అధ్యక్ష, యీనాడు చూస్తే టెన్తుక్లాసు ఫస్టుక్లాసు స్టూడెంటుకి మనం సీటు ఇవ్వలేని పరిస్థితిలో వున్నాము. అలాగే ఇంటర్మీడియేట్ ఫస్టుక్లాసులో పాస్ అయిన స్టూడెంటుకి ఆతను కోరిన కోర్సులో సీటు ఇవ్వలేని పరిస్థితి వుంది. ఇది చాలా విచారకరమైన విషయము. ఇంత చిన్న వయస్సులోనే ఫస్టుక్లాసులో పరీక్ష పాస్ అయిన విద్యార్థికి సరిఅయిన అవకాశం కల్పించకపోతే వారు ఎంత కృంగిపోతారో

మనం ఆలోచించాలి. గత సంవత్సరం సీటు రాక కొంతమంది సూసైడ్ చేసుకున్న పరిస్థితులు మన దృష్టిలో వున్నాయి. కాబట్టి ప్రీ యూనివర్శిటీ ఎడ్యుకేషను కూడా కల్పించవలసిన అవసరం యెంతైనా వుందని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఆధ్యక్షా, యీనాడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు అన్నీ అమలుపరచాలి అంటే ముందుగా యంత్రాంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురాకపోతే అది సాధ్యం కాదు అని యీ మార్పులు తీసుకువచ్చి మనకు వున్న చక్కటి అధికారులు సరిఅయిన ఫలితాన్ని చేకూర్చి ఇంప్లిమెంటేషను చేసే అవకాశాన్ని, విధానాన్ని ఆలోచించవలసిందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తూ యీ అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్నం-1) :— అధ్యక్షా, విద్యా శాఖా మంత్రి గారు ప్రవేశపెట్టిన యీ డిమాండును పూర్తిగా సమర్థిస్తూ యీ రోజు కొన్ని నాకు తోచిన అభిప్రాయాలను వెల్లడించాలి అని నిర్ణయించాను. యీ రోజు విద్యా శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన యీ డిమాండ్సులో అధిక మొత్తాలను విద్యా శాఖకి కేటాయించారు. అలాగే ప్రభుత్వము వారు యెన్ని రకాలైన మార్పులు, చేర్పులు యీ విద్యా శాఖలో చేసి విద్యని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తున్నారు. జరిగిన అభివృద్ధి విషయాలు గురించి మాట్లాడి నాకు ఇచ్చిన ఈ కొద్ది సమయాన్ని నేను వృధాపరచుకోచలచుకోలేదు. ముఖ్యంగా యీ విద్యా శాఖలో, ముఖ్యంగా గ్రాడ్యుయేషను లెవల్‌లో బి.యస్సి., బి.ఏ., బి.కాం., ఇవి అన్నీ కూడా, ఇప్పుడు మనం పాలిటెక్నిక్స్ అనండి, ఐ.టి.ఐ. లు అనండి రకరకాలైన ట్రయినింగు స్కూల్సు ఇవి అన్ని పెట్టడంతో ఈ గ్రాడ్యుయేషన్ కోర్సులోవున్న విద్యార్థులు చాలా నిరుత్సాహపడుతున్నారు. ఎందుకంటే ఈ గ్రాడ్యుయేషన్ లెవల్‌లో వాళ్ళు యేమి చేయాలి అన్నది కూడా వారికి తోచని పరిస్థితి యేర్పడుతున్నది. అందువల్ల ఈ గ్రాడ్యుయేషన్ లెవల్‌లోనే కొన్ని సబ్జక్టుని చేర్చేసి వారికి ఈ వృత్తి విద్యకు సంబంధించిన కొన్ని సబ్జక్టును పెట్టడంవల్ల ఈ బి.యస్సి., బి.ఏ., బి.కామ్. లలో కూడా అందరికి ఉత్సాహము కల్పించిన వారము అవుతాము అని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. అదే విధంగా ఇప్పుడు షార్టు హేండ్‌గాని, టైపు రైటింగుగాని ఫారిన్ కంట్రీస్‌లో వుంది అంటే ఇంచుమించు చదువుకున్న ప్రతి విద్యార్థికి కూడా తెలిసి వుంటుంది. మన దేశంలో యీ షార్టు హేండ్, టైపు రైటింగు నేర్చుకోవాలి అంటే దీన్ని గురించి ప్రత్యేకమైన వేరే ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళి నేర్చుకోవలసిన అవసరం యేర్పడుతుంది. కొన్ని సమయములలో విద్యార్థులకు కాలేజీ నుంచి వచ్చిన తరువాత టైము లేక, లేక పోతే వారికి ఆర్థికమైన సామర్థ్యం లేక నేర్చుకోలేక పోతున్నారు కాబట్టి మనం రెగ్యులర్‌గా కాలేజెస్‌లోనే కొంత టైము వారానికి ఒకసారి గాని, రెండుసార్లు గాని యీ టైపుకి సంబంధించిన కోర్సును ప్రవేశ పెట్టినట్లయితే ఇది చాలా ఉపయోగకరముగా

వుంటుందని నేను భావిస్తున్నాను. అదే రకంగా యీ కాలేజెస్‌లో ఇప్పుడు రాజకీయాలు స్టూడెంట్సులో కూడా ప్రవేశించిన సందర్భాలు వున్నాయి. యూనియన్ ఎలక్షన్స్ అని నానా గందరగోళాలు బయలుదేరుతున్నాయి. యీ ఎలక్షన్సు రద్దు చేయాలి. ముఖ్యంగా ఒక క్లాసు నుంచి లెక్చరర్‌ని నామినేట్ చేయమని వారందరిలో ప్రిన్సిపాల్‌గారు ఒకరిని యెన్నుకుంటే సమంజసముగా వుంటుంది. అదే రకంగా కాలేజీలలో మేథమెటిక్సు, ఫిజిక్సు మొదలైన లెక్చరర్సు పోస్టులు వేకెంటుగా వుంటున్నాయి. ఆలాంటప్పుడు స్టూడెంట్సు యెవరికి వారుగా నేర్చుకోలేని పరిస్థితులలో ఆటువంటి జూనియర్ కాలేజీలలో లేపనిసరిగా కాలేజీలు మొదలు పెట్టినప్పటి నుంచే పర్టిక్యులర్ సబ్జక్టుకి తప్పని సరిగా లెక్చరర్సు వుండవలసిన అవసరం యెంతయినా వుంది. అలాగే లేబరేటరీస్, లైబ్రరీలు, ఫర్నిచరు చాలా కాలేజీలలో లేక నేలపై కూర్చుని చదువుతున్న పరిస్థితులు వున్నాయి. అలాగనే ప్రయిమరీ పాఠశాలలో క్రింద కూర్చుని చదువుకున్న పరిస్థితులు వున్నాయని మనందరికీ తెలిసిందే. ఆటువంటి పరిస్థితులు మన కాలేజీలలో కూడా రాబోతున్నాయి అంటే కాలేజెస్ మనం గ్రాంటు చేసే ముందే ఇవి అన్నీ సక్రమంగా వున్నాయా అనేది చూసుకుని చేసినచో చాలా బాగుండేది. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్స్‌లో ఒక టీచర్ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్ వుండాల్సిన అవసరం యెంతయినా వుంది. విజయనగరంలో లేదు. విశాఖపట్టణంలో లేదు. ఇప్పుడు మనకు వున్న టీచర్సు యెంతో కొరత వున్న పరిస్థితులలో ఈ ఇన్‌స్టిట్యూట్‌లు ప్రతి జిల్లాలో ఒకటి వుండాలి. టి.టి.ఐ.లో ప్రయివేటుగా పెట్టి ధన ఆర్జన యెంతో చేస్తున్న సంస్థలు ఎన్నోవున్నాయి. ముఖ్యంగా టి.టి.ఐ. ఇన్‌స్టిట్యూట్‌లు యేమిటంటే వాళ్ళు యీ ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్ ఒక కొట్టులో పెట్టి యే రకమైన లేబరేటరీ ఫెసిలిటీస్ లేకుండా ఒక డబ్బులు చేసుకునే వ్యవస్థలుగా వున్నాయి. ఇవి ముందుగా పర్మిషన్ లేకుండా పెట్టి తరువాత రికగ్నిషను సంపాదిస్తున్నారు. అటువంటి మేనేజ్‌మెంట్‌ను ప్రాసిక్యూషన్ చేసి వారి పై చర్యలు తీసుకోవలసిన అవసరం యెంతయినా వుంది. అదే రకంగా కొన్ని దృశ్య, శ్రవణ విధానాలు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు కొన్ని పాఠశాలలలో ఒక పరిశీలనార్థము పెడుతున్నాము. ఇది చాలా సంతోషకరమైనది. ఎన్నిసార్లు చెప్పినా అర్థము కానివి ఒకసారి చూస్తే అర్థము అవుతుంది. దీనివల్ల అన్ని స్థాయిలలో ఆ దృశ్య, శ్రవణ పరికరాలు ప్రవేశపెట్టి మన యొక్క మనస్సు శక్తిని, తరువాత ధనమును కూడా ఆదా చేయవచ్చును. కొన్ని కాలేజీలలో ముఖ్యంగా రూరల్ యేరియాస్‌లో, ట్రయిబల్ యేరియాస్‌లో టీచర్సు స్కూలుకి పోని పరిస్థితులు వున్నాయి. వారు కొంచెము ఆఫీసర్సుని మేనేజ్ చేసి యేదో ఒక రకంగా కాలం గడుపుతున్నారు. మనం ఇప్పుడు రూ. 578 కోట్ల పై చిలుకు ఖర్చు పెడుతున్న తరుణంలో అది సక్రమంగా వినియోగపడేటట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది.

(శ్రీ కె.వి. సుబ్బారెడ్డి (నెల్లూరు) :— అధ్యక్షా, విద్యా శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన పద్దులను బలపరుస్తూ సమయం తక్కువగా వున్నందున కొన్నిసూచనలు మాత్రమే చేయదలచుకొన్నాను. ఈ రోజున క్రమశిక్షణతో విజ్ఞానాన్ని అందించాలంటే ప్రాథమిక విద్య చాల ముఖ్యమైంది. అయితే ప్రాథమిక స్థాయిలో విద్యాబోధన సరిగా లేకపోవడం వల్ల పై స్థాయికి వచ్చేసరికి పూర్తిగా విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. వాకు తెలిసినంతవరకు బలహీనవర్గాలవారి పిల్లలకు సంబంధించి డ్రాప్‌ఔట్స్ ఎక్కువగా ఉంటున్నాయి. ఆందుకు కారణం స్కూళ్ళు వారికి అందుబాటులో ఉండకపోవడమే, వారు చదువుకొనడానికి దూరం పోలేరు. విద్య అబ్బితే తప్ప విజ్ఞానం రాదు. బలహీన వర్గాలవారి పిల్లలకు అందుబాటులో వుండే విధంగా విద్యా సౌకర్యాలు కలిగించకపోతే వారి సంక్షేమం సాధ్యం కాదు. అందువల్ల యీ విషయంలో తగిన శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. ఇక ఈ రోజున కాలేజీల పరిస్థితి చూస్తే టీచర్, స్టూడెంట్స్ రేషియో ఏ విధంగా వుందో, అక్కడ వసతులు ఏ విధంగా వున్నాయో చూస్తే అసలు అవి కాలేజీ లేనా అనిపిస్తుంది. అక్కడ ఎకడమిక్ కేరీర్ వుండే వాతావరణమే కనిపించదు. విద్య అనేది వ్యాపారం కాకూడదు అని ముఖ్యమంత్రిగారు అంటే మేము ఎంతో సంతోషించాం. లెక్చరర్స్ ప్రయివేటుగా ట్యూషన్ చెప్పకూడదని అంటే సంతోషించాం. కాని వారు వత్తిడులకు లొంగిపోయో, లేక మరే కారణంచేతనో దానిని ఆచరణతో పెట్టలేదు. విద్యా ప్రమాణాలు పడిపోవడానికి గల ముఖ్య కారణాలలో ఇది ఒకటి. అందువల్ల ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇకపోతే నెల్లూరులోని వి.ఆర్. కాలేజీ పరిస్థితి గురించి ముఖ్యమంత్రిగారికీ, మంత్రిగారికీ రిప్రజెంట్ చేసాం. దానిమీద అవినీతి ఆరోపణలు వున్నాయి, కమిటీ ఎన్నికలు కూడా జరగలేదు. దీని గురించి మొన్నటి వరకూ విద్యార్థులు కూడా తీవ్రంగా ఆందోళన చేసారు. అక్కడ 1970 నుంచి ఈ రోజు వరకూ ఎన్నికలు జరగలేదు. ఆ కాలేజీలో దాదాపు ఆరు వేల మంది విద్యార్థులు వున్నారు. ఈవినింగ్ కాలేజీ, లా కాలేజీ విద్యార్థుల సంఖ్యను కూడా కలుపుకొంటే మొత్తం దాదాపు 10 వేల మంది విద్యార్థుల దాకా వున్నారు. అందువల్ల అక్కడ ఒక స్పెషల్ ఆఫీసరును నియమించి పరిస్థితులు చక్కబడేలా చూడాలని కోరుతున్నాను. ఇది ఎందుకు చెపుతున్నానంటే విద్యా ప్రమాణాలు పెంచవలసిన బాధ్యత మనపై వుంది. అందుకోసం ఎవరు ఏ తప్పు చేసినా క్షమించడానికి వీలులేదు. ఆ విధంగా తగిన చర్య తీసుకొంటారని ఆశిస్తున్నాను. విద్యా మంత్రిగారిపై, గౌరవ ముఖ్యమంత్రిగారిపై ఆ విధమైన నమ్మకం వుంది. ఇకమీదట ఇలాంటివి జరగకుండా ఆ కాలేజీని మంచి పద్ధతిలో పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఇక విద్యా ప్రమాణాల విషయం తీసుకొంటే ఎం.బి.బి.ఎస్. పరీక్షల విషయం తీసుకొంటే మంచి మార్కులు సంపాదించుకునే ప్రతిభావంతులైన విద్యార్థులకు సైతం ఫైనల్ పరీక్షలలో తక్కువ మార్కులు వస్తున్నాయి. సంవత్సరం చివర జరిగే పరీక్ష

లలో అప్పటికప్పుడు ఏవో కొన్ని ప్రశ్నలు యిచ్చి వాటికి వ్రాసిన సమాధానాలవల్లనే విద్యార్థుల ప్రతిభను ఏ విధంగా నిర్ణయిస్తారో నాకు అర్థం కాకుండా వుంది. దీనివల్ల అక్కడ వుండే లెక్చరర్స్ మొదలైనవారు తమ పిల్లలే ఎక్కువ మార్కులు తెచ్చుకొనేటట్లు చూడగలుగుతున్నారు. తిరుపతి యూనివర్శిటీలో యం.బి.బి.యస్. స్టూడెంట్స్‌కు జరుగుతున్న అన్యాయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తేవడం జరిగింది. క్వార్టర్లీ హాఫ్ ఇయర్లీ పరీక్షలలో 70, 80 శాతం మార్కులు పొందిన విద్యార్థులను ఫైనల్ పరీక్షలలో అన్యాయం చేసి ఫెయిల్ చేసిన విషయం వారి దృష్టికి తేవడం జరిగింది. లెక్చరర్స్ వారి విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ ప్రకారం చేస్తున్నారు. అందువల్ల ఈ విధమైనవి జరగకుండా, విద్యా ప్రమాణాలను పడిపోకుండా జాగ్రత్త పఱిచవలసిన అవసరం వుంది, విద్యా ప్రమాణాలను కాపాడడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదేవిధంగా తెలివైన లా కాలేజీల విద్యార్థులు కూడా ప్రొఫెసర్ల విమ్స్ అండ్ ఫ్యాన్సీస్ ప్రకారం వుండవలసివస్తోంది. అనంతపురంలోని లా కాలేజీల విద్యార్థులకు పరీక్షలలో అన్యాయం జరిగిందని సాక్ష్యాధారాలతో సహా నాకు చెప్పారు. ఈ విధంగా జరిగితే ఇక విద్యా ప్రమాణాలు ఎలా బాగుపడతాయని అడుగుతున్నాను. ఇకపోతే 9-14 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పిల్లల కోసం యినాడు నాన్-ఫార్మల్ ఎడ్యుకేషన్ పెట్టారు. అంచుకు అయ్యే ఖర్చును భరించడానికి కేంద్ర ప్రభుత్వం కొంత ఫండ్స్ ఇవ్వడం జరుగుతోంది. బాలికలకు అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 90 శాతం మరియు 10 శాతం భరించాలి. బాలుర విషయంలో చెరి సగం అంటే 50, 50 శాతం భరించాలి. అందువల్ల దీనికి ఎక్కువ ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎక్కువ ఫండ్స్‌ను రాబట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ఇక అక్కడ వున్న టీచర్లకు గత ఆరు నెలలుగా జీతాలు ఇచ్చే పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదు. దీనిగురించి వెంటనే తగిన చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అట్లాగే అడల్ట్ ఎడ్యుకేషన్‌లో కూడా చాలా ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయి. అడల్ట్ ఎడ్యుకేషన్‌కు కేంద్ర ప్రభుత్వము ఫండ్స్ ఇస్తున్నప్పుడు వాటిని సక్రమంగా ఉపయోగించుకునే పరిస్థితిని తీసుకు రావాలని కోరుతున్నాను.

ఇక మనది ప్రధానంగా వ్యవసాయిక రాష్ట్రం, దాదాపు 80 శాతం మంది ప్రజలు వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కలిగినవారు. అలాంటి మన రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కేవలం 800 సీట్లు మాత్రమే వున్నాయి. అందులో పౌల్ట్రీ, ఎనిమల్ హజ్‌బండ్రీ, ఫిషరీస్‌కు సంబంధించిన కోర్సులు ఎందుకు ప్రవేశపెట్టకూడదని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే యీ పని చేయవచ్చు. ఆ కోర్సులను అభ్యసించడానికి వేలాది మంది విద్యార్థులు మహారాష్ట్ర, కేరళ రాష్ట్రాలకు వలసపోతున్నారు. అందువల్ల ఇక్కడ ఆ కోర్సులను ప్రవేశపెట్టి విద్యార్థులు ఇతర

రాష్ట్రాలకు వెళ్ళడాన్ని అరికట్టాలని కోరుతున్నాను. ఇకపోతే చివరిగా నేను చెప్పదలచుకొన్న అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే యీనాడు టెక్నికల్ ఎడ్యుకేషన్ అనేది చాలా ముఖ్యమైంది. ఎందుకంటే తరతరాలుగా మన విద్యా విధానం కేవలం బానిస విద్యా విధానంగా వుండడంవల్ల మనం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాం. అంతేకాక ప్రభుత్వాలూ, నాయకులూ మారినప్పుడల్లా వారి ఇష్టానుసారం విద్యా విధానంలో మార్పులు చేస్తుండడంవల్ల మన విద్యా విధానం చిన్నాభిన్నమైంది. ఈ విధంగా చిన్నాభిన్నమైన విద్యా విధానాన్ని చట్టాన్ని మార్చి అయినాసరే సక్రమ పద్ధతిలో పెట్టి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దే సాధనంగా విద్యారంగం వుండేటట్లు చూడాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్‌చౌదరి (కర్నూలు) :— ఆధ్యక్ష, గౌరవ విద్యాశాఖమంత్రి గారు ప్రవేశపెట్టిన యీ పద్దుల గురించి, మన విద్యా విధానం గురించీ ఒక్కసారి ఆలోచించాలి. అసలు విద్యకు సంబంధించిన పాలసీ కన్సిస్టెంట్‌గా వుందా అని ఒక్కసారి ఆలోచించవలసిన అవసరం వుంది. కొన్ని రోజుల క్రింద మన విద్యామంత్రిగారు 10వ తరగతి సిలబస్‌ను మారుస్తామన్నారు. ప్రభుత్వాలు మారుతుంటాయి. కొత్త ప్రభుత్వం వచ్చినప్పుడల్లా విద్యా ప్రమాణాలను పెంచాలనే సదుద్దేశంతో ఏవేవో మార్పులు చేస్తుంటాయి. అయితే విప్లవాత్మకమైన మార్పులు తేవాలనుకొన్నప్పుడు అన్ని పార్టీలవారినీ, విద్యావంతులైనవారినీ సంప్రదించి ఒక నిర్ణయానికి వస్తే బాగుంటుందని నా సూచన. ఒక్కసారి గ్రామస్థాయిలో ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఏ విధమైన సదుపాయాలు కల్పించాయో ఆలోచించండి. స్కూళ్ళకోసం భవనాలు ఉన్నాయా, ఫర్నిచర్ ఉందా ఆలోచించండి. ఎలిమెంటరీ స్కూల్సుకు బిల్డింగ్సు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యుడు రసూల్‌ఖాన్‌గారు అన్నారు. ఆ సంగతి అలా పెట్టి అసలు విద్యార్థులు కూర్చోవానికి స్థలం లేని ఒక ఆశ్చర్యకరమైన విషయం చెపుతాను. కర్నూలులో పెద్దపాడు అనే గ్రామంలోని పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ఒకే రూమ్ వుంది. కొంతమంది గదిలో కూర్చుంటే మిగతా వారంతా బయట కూర్చుంటారు. అదే విధంగా యీనాడు ఎన్నో సింగల్ టీచర్ స్కూల్సు వున్నాయి. అలాంటప్పుడు విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగవుతాయని అడుగుతున్నాను. ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌లో వున్న ఇలాంటి అనేక లోపాలను మనం సరిదిద్దలేకపోతున్నాం కాబట్టే గ్రామ స్థాయినుంచి పట్టణ ప్రాంతాల వరకూ ప్రజలు కాన్వెంట్లకు ఎగబడుతున్నారు. ఈ రోజు డిగ్రీ కాలేజీలలో సీట్లు సంపాదించుకోవచ్చు కాని మంచి కాన్వెంటులో సీటు దొరకని పరిస్థితి వుంది. అందులో చేర్చుకొనడానికి 5 వేల నుంచి 10 వేల వరకు డొనేషన్స్ డిమాండ్ చేస్తున్నారు. అందువల్ల ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను చక్కదిద్దితే తప్ప ప్రయివేటు విద్యా సంస్థలలో వున్న యీ డొనేషన్‌ను, కాపిటేషన్

ఫీజునూ ఎలిమినేట్ చేయడం సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం స్కూల్ బిల్డింగు కడుతుంచని కొందరు గౌరవ సభ్యులు చెప్పారు. ఆ పని చేయవలసిందే. ఈరోజు ఎన్.ఆర్.ఇ.పి. తదితర ప్రోగ్రామ్స్ క్రింద వచ్చే డబ్బుని బిల్డింగ్సు కట్టడానికి డైవర్ట్ చేస్తున్నారు కదా. అధికంగా స్కూల్ బిల్డింగ్సు కట్టండి, సంతోషిస్తాం. గ్రామాలలో గాని ఇంకా తాలూకా హెడ్ క్వార్టర్సులో గాని ముఖ్యంగా స్కూల్సులేని పరిస్థితి మాత్రం వుండకుండా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. 5-30 p.m.. టెక్నికల్ ఎడ్యుకేషన్ గురించి మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. రీసెంట్‌గా ఇంజనీరింగు కాలేజీలకు జీవోలు ఇష్యూ చేశారు. వాటికి వర్క్ షాప్స్ వున్నాయా? ప్రిలిమినరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకుండా జీవోలు యిస్తే విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగు అవుతాయని అడుగుతున్నాను. అదే విధంగా టెక్నికల్ ఎడ్యుకేషన్ గాని వొకేషనల్ ఎడ్యుకేషన్ గాని జాబ్ ఓరియెంటెడ్ చాలా అవసరం. ఎందుకంటే, చదువు పూర్తిచేసి విద్యార్థి ఏదో ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తాడు. తనంతట తాను ఎంప్లాయిమెంటు సంపాదించుకునే విధంగా వుండాలి. ఈనాడు పన పాలసీ ఏ విధంగా వుందంటే దాదాపు 22 లక్షల 21 వేల ఎన్‌లిస్టెడ్ ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయీస్‌ను ప్రొడ్యూస్ చేయగలిగాము. ఈ స్థితి నుంచి మనం తప్పించుకోవాలంటే దాన్ని విప్లవాత్మకమైన మార్పులు విద్యా రంగంలో తీసుకురావలసిన అవసరం వుంది. ఒక రాష్ట్రం ప్రధానంగా అగ్రికల్చర్‌కు సంబంధించిన రాష్ట్రం కాబట్టి మంత్రిగారిని అగ్రికల్చరు కాలేజీలు ఎన్ని వున్నాయని అడుగుతున్నాను. కేవలం మూడు మాత్రమే వున్నాయి. వేరే రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే, అక్కడ 14 నుంచి 15 కాలేజీలు వున్నాయి. అగ్రికల్చరుపై దీపెండు అయిన రాష్ట్రానికి కేవలం మూడు పెట్టి అగ్రికల్చరు ఎంతో ప్రగతి సాధించాం అని చెప్పడం బాగుండదని అడుగుతున్నాను. యింకా ఎగ్జామినేషన్స్‌కు సంబంధించి మీ ద్వారా అడుగుతున్నాను. ఎగ్జామినేషన్సు కాకముందే క్వశ్చన్స్ పేపర్స్ లీక్ అవుతున్నాయి. ఎగ్జామ్స్ అయిన తరువాత మార్క్ షీట్స్ గాంబ్లింగు జరుగుతున్నది. ఈ కంప్యూటర్ సిస్టమ్ ఇంటర్‌డ్యూస్ చేశాడు. వేగంతో పోవలసిందే కాని వేలాది మంది విద్యార్థుల యొక్క భవిష్యత్తు నిర్ణయించడానికి ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో, కాబట్టి, వీటిని సరిదిద్దడానికి ఏమి చర్యలు తీసుకుంటోంది ప్రభుత్వం. ఉదా : ఒక స్టూడెంటుకు కెమిస్ట్రిలో 51కి 45 వస్తే కంప్యూటర్ ద్వారా అలాంటి మార్కుషీట్స్ వచ్చాయి. ఇంకో విద్యార్థికి బ్లాంకు మార్కు షీట్ వచ్చింది. లోపాలు వున్నాయి. సరిదిద్దుకోవలసిన బాధ్యత గవర్నమెంటు మీద వుంది. వచ్చే అకాడమీ సమయానికన్నా యివి జరగకుండా చూడాలి. ఇపుడు నగరంలో వున్న విద్యార్థుల ముఖ్యంగా ఇంటర్‌మీడియేట్ విద్యార్థులు ఆందోళన చేశారు, స్ట్రయికు చేస్తున్నారు వెంటనే ప్రభుత్వం వారికి మళ్ళీ రీవాల్యుయేషన్ చేసి సరియైన న్యాయం చేకూర్చాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంకా, ప్రయివేటు మేనేజ్‌మెంట్ విషయం

యీ రోజు రాష్ట్రంలో వున్న ప్రయివేటు కాలేజీలు ముఖ్యంగా జి.ఓ. లు ఇచ్చినపుడు గవర్న్మెంటు ఆర్డరులో కొన్ని నిర్దుష్టమైన ప్రతిపాదనలు చేస్తుంది. కొంత కార్పస్ ఫండ్ డిమాండు చేసింది. అంతేకాకుండా, కొంత ల్యాండు కావాలంటోంది. మరియు కాలేజీకి సంబంధించి లాబ్ ఫెసిలిటీస్ ప్రొవైడ్ చేయమని అడుగుతుంది జి.ఓ. ఇస్తున్నారు కాని ఇంప్లిమెంటు చేస్తున్నారా అని ఆలోచించాలి. రాష్ట్రంలో ఎన్నో అవకతవకలు ప్రయివేటు మేనేజ్‌మెంట్ వారు చేస్తున్నారు. వారి వృత్తి కేవలం డబ్బు సంపాదించడమే కాని యీ విద్యను అందించడం కాదు. నేను యీ సభ ద్వారా రెండుసార్లు మీ దృష్టికి తెచ్చాను. కర్నూలులో జోసెఫ్ డిగ్రీ కళాశాల స్త్రీలకు సంబంధించి వుంది. దాదాపు 11 నెలల నుంచి ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారు. ఎందుకంటే పేలరీస్ ఇవ్వడం లేదు. ఒక్కొక్క ఉపాధ్యాయుల నుంచి 80 వేల రుసుము వసూలు చేసింది. ఆ మేనేజ్‌మెంట్ గతంలో కూడా యెన్నో కాలేజీలను తీసుకుని వేరే వారికి అమ్ముకుంది. ముఖ్యంగా విజ్ఞప్తి చేసేదేమంటే, ఆన్ని అవకతవకలు వున్న కాలేజీలు ఇమ్మీడియేట్‌గా స్పెషల్ ఆఫీసరును వేసి ఆ మేనేజ్‌మెంట్‌ను సూపర్‌సీడ్ చేసి, సరియైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. డైరెక్టర్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌గారిని అడిగితే, మేడమ్‌గారు సమాధానం యేమిటంటే, అన్ ఎయిడెడ్ కాలేజీపై మేము ఎలాంటి స్పెషల్ ఆఫీసరును వేయడానికి వీలు లేదు అని. అన్-ఎయిడెడ్ అని కాదు, తప్పు చేసినటువంటి మేనేజ్‌మెంట్‌ను నిర్దాక్షిణ్యంగా శిక్షించవలసిన అవసరం వుంది. ఒకసారి మనం బ్యాక్‌వర్డు ప్రాంతమును దృష్టిలో పెట్టుకుంటే, ముఖ్యంగా రాయలసీమలో, తెలంగాణా, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు మనం కొత్త కాలేజీలు ప్రారంభించాలంటే, లేక బి.ఇడి., కాలేజీ, డిగ్రీ కాలేజీ ప్రారంభించాలంటే, కార్పస్ ఫండు డిమాండు చేస్తున్నారు. డ్రాట్‌పోన్ యేరియాలలో అవి మినహాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అంతేకాకుండా, గౌరవ సభ్యులు శ్రీ మసాల ఈరన్నగారు ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా ఆలూరులో పెట్టడానికి లక్షా, 28 వేల రూపాయలు కాంట్రిబ్యూషన్ చేశారు. ఏడున్నర ఎకరాలు ఇచ్చారు. ఆలూరు ప్రాంతం యావదాంధ్రదేశంలో వెనుకబడింది. దాన్ని ఫస్టు డ్రాట్‌పోన్ యేరియాగా భావించి ఇప్పుడు ఇచ్చిన 7 ఎకరాల స్థలంతో తృప్తిపడి వెంటనే డిగ్రీ కళాశాలను శాంక్షన్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. టీచర్సు అపాయింట్‌మెంట్ విషయం : స్పెషల్ టీచర్సు అని 398 రూపాయలు ఇస్తూ అపాయింట్ చేశారు. బాండెడ్ లేబరుగా ఉపయోగిస్తున్నారు. వారికి జాబ్ సెక్యూరిటీ లేదు. వారి పరిస్థితి అధ్వాన్నంగా వుంది. యెక్కడయినా కనీసం వేకెన్సీ అరైజ్ అయినపుడు వీరికి ప్రిఫరెన్సు కూడా ఇవ్వడం లేదు. రెగ్యులర్ వేకెన్సీ వచ్చినపుడు వారిని కన్సిడర్ చేయాలని మంత్రిగారిని అడుగుతున్నాను. ఉర్దూకు సంబంధించి గౌరవ సభ్యులు జాన్‌గారు చెప్పారు. నేను కూడా అందులో

యేకీభవిస్తున్నాను. ఎన్నో మునిసిపల్ స్కూల్సులో యీ రోజు ఉర్దూ టీచర్ల కోర్సు వుంది లేక కాదు. ఉర్దూ టీచర్సు యస్.సి., యస్.టి. లు కావాలంటే, వారు చదవ కుండా యెలా చేస్తారు. దీన్ని తీసుకోవాలన్నా, సర్టిఫికేటు పొందేవరకు యెవరిని అయినా యెందుకు అపాయింట్ చేయదు? కొన్ని రాజ్యాంగపరమైన యిబ్బందులు వుండవచ్చు. వాటిని అధిగమించడానికి ప్రయత్నం చేసి ఉర్దూ టీచర్సు పోస్టులను వెంటనే ఫిలప్ చేయవలసిన బాధ్యత మన మీద వుంది. యూనివర్శిటీస్ యే విధంగా పంక్షన్ చేస్తున్నది? మొన్నటి వరకు ఎంతో ప్రమపద్ధతిలో అటానమస్‌గా పనిచేసింది. యూనివర్శిటీస్ ఒక పెన్ స్ట్రోక్‌తో సిండికేట్‌ను అబాలిష్ చేసి నామినేటెడ్ బాడీ క్రియేట్ చేసి అటానమస్ నేచర్ పోయింది. ముఖ్యంగా కృష్ణదేవరాయల యూని వర్శిటీ అనంతపూర్‌లో వుంది అక్కడ నామినేట్ చేసినటువంటి సిండికేట్ మెంబర్స్ ముగ్గురు కూడా కనీసం రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన వారు కాదు. ముఖ్యంగా వారు అపాయింట్ చేసింది రెక్చరర్స్‌ను అధ్యక్ష. వైస్-చాన్సలర్స్ ముందు లెక్చ రర్స్- సబార్డినేట్స్. అలాంటప్పుడు వారు కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ యే విధంగా ఇస్తారు? యే విధంగా బాడీ ఫంక్షన్ చేస్తుంది. యూనివర్శిటీస్ స్థితి మునిసిపల్ స్కూల్సు స్టాండర్డ్సుకు దిగజారిపోయింది. అడల్ట్ ఎడ్యుకేషను- దీనికి యెంతో ప్రాధాన్యత ఇవ్వవలసి వుంటుంది. కానీ మనం అనుకున్నంత ప్రాధాన్యత ఇస్తున్నామా అని ఆలోచించాలి. 1983లో టీచర్సును రెగ్యులర్ చేశాము. యీ రోజు వరకు అపాయింట్ మెంట్ ఆర్డర్సు ఇస్యూ చేశామా? కేంద్ర ప్రభుత్వ నిధులతో అడల్ట్ ఎడ్యుకేషను నిధులు ఉపయోగించుకోలేకపోతున్నదని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. గౌరవనీయ సభ్యులు, ఓంకార్‌గారు అన్నారు : ఐ.ఏ.యస్., ఐ.పి.యస్., చీఫ్ సెక్రటరీ కేడరు నుంచి కూడా అంతా తెలుగు వారే వుండాలని- నేను దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఈనాడు దేశ సమగ్రతను దృష్టిలో పెట్టుకుని ఆ సంకుచిత భావాలకు తావు ఇవ్వకూడదు. మన వారు కూడా, మన ఆఫీసర్లు, ఆంధ్రులు, ఐ.ఏ.ఎస్. ఆఫీసర్లు వేరే రాష్ట్రాలలో పని చేస్తున్నారు. కాబట్టి, ఇలాంటి ప్రతిపాదన చేస్తే అక్కడ వున్నటువంటి వారికి దెబ్బ తగులుతుందనే ఉద్దేశంతో ఇది మంచి ప్రతిపాదన కాదని మీ ద్వారా సభాదృష్టికి తెస్తున్నాను. అధ్యక్ష, యీ ప్రయివేటు కాలేజీలు ఐదు సంవత్సరాల తరువాత గ్రాంట్ ఇన్ ఎయిడ్ అడ్మిట్ చేస్తామన్నారు. ఇంతవరకు చేశారా అని అడుగుతున్నాను. ఉపాధ్యాయులకు ముఖ్యంగా లెక్చరర్స్‌కు డైరెక్టుగా డ్రాఫ్ట్ ద్వారా పేమెంట్ జరగకపోతే, వారికి ఇవ్వవలసిన డబ్బును మేనేజ్‌మెంట్ వారు ఖర్చు చేసే పరిస్థితి వుంది. డైరెక్టుగా చెక్ ద్వారా చెల్లించాలని మీ ద్వారా అడుగుతున్నాను.

అధ్యక్ష, ముఖ్యంగా ఒక విషయం సభ దృష్టికి తీసుకువస్తాను. విశాఖపట్నంలో కొన్ని మాసాల క్రితం ఒక ఆడిటోరియం కన్‌స్ట్రక్షన్‌కు అక్కడ వున్న కార్పొరేషన్

యునానిపస్ రెజుల్యూషన్‌ను పాస్ చేస్తూ సుబ్బరామిరెడ్డి ద్వారా పది లక్షల రూపాయలు వారు యాక్సెప్ట్ చేశారు, గవర్నమెంట్‌కు రికమెండ్ చేశారు. గవర్నమెంట్ జి.ఓ. ఇస్యూ చేసింది, సుబ్బరామిరెడ్డి పేర ఆడిటోరియం పెట్టాలని. ఇప్పుడు ఇక్కడవున్న మంత్రి అయ్యన్నపాత్రుడు, ఒక శాసన సభ్యురాలు, మరి కొందరు కూడా ఫంక్షన్‌కు హాజరు అయ్యారు. సుబ్బరామిరెడ్డి గురించి మాట్లాడారు. నా దగ్గర జి.ఓ. నంబర్స్ కూడా వున్నాయి అధ్యక్షా. కానీ ఇమ్మీడియేట్‌గా, ఒక నెల తరువాత ఆ జి.ఓ. ను క్యాన్సిల్ చేస్తూ ఫౌండేషన్ వేసిన ఆ యొక్క పలకను కూడా తీపివేస్తూ ఇళ్ళు చేస్తున్నారంటే నిలకడ లేని ప్రభుత్వమా అనే అనుమానం వస్తోంది. ఎందుకంటే కన్‌స్ట్రక్టివ్‌గా డెసిషన్ తీసుకున్నప్పుడు ఒకసారి ఆలోచించాలి. మీ ద్వారా విజ్ఞప్తి చేసేది యేమిటంటే యీ యొక్క విద్యను, ముఖ్యంగా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌కు, స్కూల్ ఎడ్యుకేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

విద్యా శాఖ మంత్రి (జి. ముద్దుకృష్ణమనాయుడు) :— అధ్యక్షా, ఈ యొక్క విద్యా శాఖ పద్దు మీద దాదాపు 15 మంది గౌరవ సభ్యులు ప్రసంగించారు. మీకూ తెలుసు, దాదాపు 35 సంవత్సరాలుగా మనం బ్రిటిష్ వాళ్ళు ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని అనుసరిస్తూ వచ్చాము. అది లోపభూయిష్టంగా వుంది. యేదో గుమాస్తాలను తయారుచేసే విద్యా విధానం అవలంభిస్తూ వచ్చాము. దీన్ని మార్పు చేయాలని, ఇది విద్యార్థులకు ఉపయోగపడదనే ఉద్దేశంతో కొన్ని మార్పులు, చేర్పులు తేవాలని యీ ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. అందువల్ల ఈ వొకేషనల్ కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. 1980-81లో విద్యా శాఖకు కేటాయించింది రూ. 198 1/2 కోట్లు అయితే, ఇప్పుడు 1985-86లో కేటాయింపు రూ. 578 కోట్లు. అంటే దాదాపు రూ. 400 కోట్లు విద్యా శాఖ కేటాయింపులో పెరిగిందన్న మాట. 1982-83లో యీ విద్యా శాఖకు రూ. 314 కోట్లు కేటాయిస్తే ఇప్పుడు రూ. 578 కోట్లకు పెరిగింది. అంటే దాదాపు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ. 264 కోట్లు విద్యా శాఖ పద్దును పెంచడం జరిగింది. దీన్ని బట్టి విద్యా శాఖ కోసం ఈ ప్రభుత్వం ఎంత కృతనిశ్చయముతో వుందో మీరు గ్రహించవచ్చు. ఎంత ఆత్రుతతో ఎంత డబ్బును పెంచిందో స్టాటిస్టిక్సును ఇదే అసెంబ్లీ బడ్జెట్‌ను పాస్ చేసింది కనుక మీ ముందు వుంచుతున్నాను. అధ్యక్షా, చాలా మంది సభ్యులు స్కూల్సు లేవనీ, బిల్డింగ్సు లేవనీ, టీచర్సు లేరనీ అన్నారు. నిజమే. దాదాపు 1100 మండలాలు వుంటే ప్రతి మండలలో ఒక జూనియర్ కాలేజీ పెట్టాలనీ, ప్రతి మూడు మండలాలకు ఒక డిగ్రీ కాలేజీ పెట్టాలనీ, ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది, ఇప్పటికీ 550 మండలాలు డిగ్రీ కాలేజెస్ కానీ, జూనియర్ కాలేజెస్ గానీ లేనివి వున్నాయి. 90 మండలాలు డిగ్రీ కాలేజెస్ లేకుండా వున్నాయి.

ఒకే పర్యాయం పెట్టాలంటే కష్టం. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్ చాలా వరకు విద్యాశాఖకు పెరిగింది కనుక క్రమేణా పెట్టడానికి వీలుపడుతుంది కానీ, ఒకే సంవత్సరం ప్రతి గ్రామంలో, ప్రతి మండలంలో జూనియర్ కాలేజెస్, డిగ్రీ కాలేజెస్, హైస్కూల్స్ పెట్టాలంటే ప్రభుత్వానికి డబ్బు కొరత వుండడంవల్ల వీలుపడలేదని తెలియజేస్తున్నాను. మీకూ తెలుసు, మనం 14 సంవత్సరాల దాకా విద్యను రాజ్యాంగపరంగా ప్రతి పౌరునికి ఇవ్వవలసిన అవసరం వుందని. ఇప్పుడు గత ఐదు, ఆరు సంవత్సరాలుగా ఎలిమెంటరీ స్కూల్స్ ఒకటి కూడా స్టార్టు చేయలేదు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ నెగ్లెక్ట్ చేయబడింది. హయ్యర్ ఎడ్యుకేషన్ డెవలప్ అవుతూ వచ్చింది. కాలేజెస్ పెదుతూ వచ్చామే కానీ ఎలిమెంటరీ స్కూల్స్ స్థాపనకు యే విధంగానూ ప్రయత్నం చేయలేదనే ఉద్దేశంలో 4,333 స్కూల్స్‌కు యీ యేదాది 3 673 ఎలిమెంటరీ స్కూల్స్ స్టార్టు చేయ బోతున్నాము. మిగతావి నెక్స్ట్ ఇయర్ తీసుకుంటాము. ఓంకార్‌గారు సంఖ్య తప్పు అన్నారు. సంఖ్య తప్పు అయితే మళ్ళీ వెరిఫై చేయించడం జరుగుతుంది. రాబోయే 7వ ప్రణాళికా కాలంలో ప్రతి హేబిటేషన్‌లో ఒక ఎలిమెంటరీ స్కూలు పెట్టుకోవలసి వుంది. ఈ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇస్తున్నాను. అదే విధంగా రూ యొక్క టీచర్సు విషయం తీసుకుంటే, దాదాపు 20 వేల స్కూల్స్ సింగిల్ టీచరు స్కూల్సుగా ఇదివరకు వుండేవి. ఈ ప్రభుత్వం అధికారంలోకి ఎచ్చాక 16 వేల మంది స్పెషల్ టీచర్సును అపాయింట్ చేసిన యీ సింగిల్ టీచర్ స్కూల్సును డబుల్ టీచర్ స్కూల్సుగా కన్వర్టు చేయడం జరిగింది. ఇంకా 5 వేల స్కూల్స్ సింగిల్ టీచరు స్కూల్సుగా వున్నాయి. యీ యేడు కూడా దాదాపు 9,357 మంది ఉపాధ్యాయులను నియమించాలని తలపెట్టాము. ఈ స్కూల్స్ హేబిటేషన్సులో 3,000 మంది, ఎస్.జి. బి.టి. ఒక 1,000 మంది గ్రేడ్-2, 513 మంది ఉమెన్ టీచర్సు, 2,000 మంది సంస్కృత పండితులు 4 మంది, స్పెషల్ టీచర్సు యస్.సి. కాంపొనెంట్ క్రింద 357 మంది, యస్.జి.బి.టి. 100 మంది, అదే విధంగా యస్.సి. లలో ఉమెన్ టీచర్సు 50, యస్.టి. టీచర్సు ఆన్ ట్రైమ్ స్కేలు 311 మంది, బి.యస్. 90 మంది, అప్‌గ్రెడేషన్ గ్రేడ్, దీని క్రింద 30 మంది, మొత్తం ఎనిమిదవ ఫైనాన్స్ కమీషన్ క్రింద 1900 పోస్టులు, అంటే మొత్తం 9,357 మంది ఉపాధ్యాయులను ఈ యేడాది నియమించాలని యీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివలన చాలావరకు సింగిల్ టీచరు స్కూల్సు అంతా కూడా డబుల్ టీచరు స్కూల్సుగా కన్వర్టు అవుతాయి. క్రమేణా అన్ని స్కూల్సును డబల్ టీచరు స్కూల్సుగా కన్వర్టు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. విద్యా విధానంలో ఎక్కువగా ఖర్చు అవుతోంది. ఒకటి నుండి 5 వ తరగతి వరకు ఆడియో విజ్యువల్ ఎడ్యుకేషను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి రామారావుగారు సంకల్పించారు. దాని గురించి నారాయణరెడ్డిగారి ఆధ్యక్షతన ఒక కమిటీ కూడా యేర్పడింది. వారు సిలబస్ తయారు చేస్తున్నారు. పిక్చర్సు తీసి ప్రతి

స్కూలుకు ఒక ప్రొజెక్టరు ఇచ్చి ఆ ప్రొజెక్టరు ద్వారా ఈ యొక్క పాఠాలు నేర్పుతారు. అటనే లైబ్రేరియన్ కమ్ ఆపరేటర్ కమ్ టీచరుగా వ్యవహరిస్తాడు. మధ్యాహ్నము దాకా పాఠాలు అంతా ఎక్స్‌పర్ట్స్ చేత పిక్చరు వేయించి దాన్ని పిక్చరయిజ్ చేశాక యేవయినా డౌట్స్ వస్తే టీచరు విద్యార్థులకు క్లారిపై చేయడానికి వీలుగా విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అదే విధంగా జూనియర్ కాలేజెస్‌లో, డిగ్రీ కాలేజెస్‌లో యీ డిమాండు యెక్కువగా వుంది. మామూలుగా పునం జూనియర్ కాలేజ్ పెట్టడానికి యెక్కువ ఖర్చు అవుతుంది. యీ యొక్క ఆడియో విజ్యువల్ కాలేజెస్ ప్రవేశ పెట్టినట్లయితే, ఓపెన్ యూనివర్శిటీ స్టడీ సెంటర్సు మాదిరిగా ప్రవేశ పెట్టినట్లయితే, తక్కువ ఖర్చుతో యెక్కువ మందికి విద్యా బోధన చేయడానికి వీలు పడుతుంది. యెక్కువ సెంటర్సులో మనం ఇటువంటి కాలేజెస్ స్థాపించడానికి వీలు పడుతుంది అనే ఉద్దేశంతో ఒక ప్రయత్నం చేద్దామని ఎక్స్‌పెరిమెంటల్ బేసిస్ మీద చేద్దామని యీ యేడాది ప్రభుత్వం సంకల్పించింది. ఈ సంవత్సరం ఎక్స్‌పెరిమెంట్ సక్సెస్ అయితే వచ్చే సంవత్సరం ఆడిగిన అన్ని ప్రాంతాలలో ఆడియో విజ్యువల్ కాలేజెస్ శాంక్షన్ చేయడానికి ప్రభుత్వానికి యిబ్బంది వుండదని తెలియజేస్తున్నాను. ఈ యొక్క లిటరసీ రేట్‌లో మనం భారతదేశంలో వెనుకబడిన 9 రాష్ట్రాలలో ఒక రాష్ట్రంగా వున్నాము. అయినప్పటికీ మనం హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ముందంజ వేశాము. మీకూ తెలుసు. మొట్టమొదట టెక్నికల్ యూనివర్శిటీ పెట్టింది, ఓపెన్ యూనివర్శిటీ పెట్టింది కూడా మనమే. అదే విధంగా మొట్టమొదట అగ్రికల్చరల్ యూనివర్శిటీ భారతదేశంలో పెట్టింది మనమే. భారతదేశంలో మహిళా యూనివర్శిటీ మనమే స్టార్టు చేశాము. మన భారతదేశంలో ల్యాంగ్వేజ్ కోసం ఒక తెలుగు యూనివర్శిటీ యేర్పాటు చేద్దామని అనుకుంటున్నాము. హయ్యర్ ఎడ్యుకేషన్ వచ్చాక పున రాష్ట్రంలో స్థాపించినన్ని జూనియర్ కాలేజెస్ గానీ, డిగ్రీ కాలేజెస్ గానీ గత 3, 4 సంవత్సరాల్లో భారతదేశంలో ఇంత యెక్కువ యెక్కడా స్టార్టు చేయలేదని తెలియజేస్తున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాదాపు 120 కాలేజెస్ దాకా ఇచ్చాము. కార్పస్ ఫండ్ అన్నారు. ఇది వెనుకబడిన ప్రాంతాలలో, కరువు ప్రాంతాలలో ఇన్‌సిస్ట్ చేయలేదని సభ్యులకు కూడా తెలుసు. కార్పస్ ఫండ్ కట్టారా లేదా అనేది కాకుండా అవసరమైతే వెనుకబడిన ప్రాంతాలలో, మేము అధికారంలోకి వచ్చాక స్టార్టు చేసిన కాలేజెస్‌లో, వెనుకబడిన ప్రాంతాలలో యెక్కువగా యిచ్చాము. ఎవరు అడిగినా, అడగకపోయినా యిచ్చాము. ఫర్ ఎగ్జాంపుల్ మహబూబాబాద్ వుంది. అక్కడ యెవరూ అడగకపోయినప్పటికి, మంచి సెంటరు కనుక కాలేజ్ ఇవ్వాలని భావించి ఇవ్వడం జరిగింది. అలాగే వర్సంపేట్‌లో కూడా ఇవ్వడం జరిగింది. అలాగే వెనుకబడిన ప్రాంతాలలో ప్రాంతాభివృద్ధి కోసం, ప్రజల అవసరాలు తీర్చే నిమిత్తం

రాజకీయాలతో సంబంధం లేకుండా కాలేజీలను శాంక్షన్ చేయడం జరిగిందని మీ ద్వారా నేను సభ్యులకు మనవి చేస్తున్నాను.

టెక్ట్స్ బుక్కుకి సంబంధించి యీ సంవత్సరం 80 శాతం పర్‌సెక్షన్ని ఎచైన్ చేశాం. సెంట్ పర్సంట్ స్కూల్స్‌కి అందచేశామని చెప్పడం లేదు. గత సంవత్సరంలో కన్న యీ సంవత్సరం ఇన్‌టైమ్ సప్లయి చేయగలిగిన ఘనత యీ ప్రభుత్వానికి దక్కింది. 2, 3 ప్రాంతాలలో యీ పుస్తకాలు స్కూలు ఉపాధ్యాయుల యొక్క ఆలస్యం వల్ల అందివుండకపోవచ్చు. యీ సంవత్సరం యెక్కువ శ్రద్ధ తీసుకొనడం జరిగింది. నోటు పుస్తకాలకు సంబంధించి 50 శాతం డిమాండ్ మీట్ అయ్యాం. పూర్తిగా ఇవ్వలేమని ప్రకటించాం. మనకు కంట్రోల్ పేపరు తక్కువ వస్తున్నది. 25 వేల టన్నుల కంట్రోల్ పేపరు కావలసివుంటే 9 వేల టన్నులు యిచ్చారు. ఇదంతా టెక్ట్స్ బుక్కుకే సరిపోవడం లేదు. నోటు బుక్కు బయట దొరుకుతున్నాయి కాబట్టి 50 శాతం పేదవారికి సప్లయి చేయడం జరిగింది. మేము కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాం. పేపరు మిల్సుని అడుగుతున్నాం. యెక్కువ పేపరు ఇస్తే విద్యార్థులకు టెక్ట్స్ బుక్కు, నోటు బుక్కు సకాలంలో రావడానికి వీలుపడుతుంది. 25 వేల టన్నుల పేపరు వస్తే అన్ని సప్లయి చేయడానికి వీలుపడుతుంది. పేపరు లీకేజి ఏమీ కాలేదు. కొంతమంది చెబుతూ పేపర్సు లీక్ అయినాయన్నారు. ఎస్.ఎస్.సి. కాని, ఇంటర్మీడియేట్ పేపర్సు కాని యెక్కడా లీక్ కాలేదు. ఫలితాలు కూడా ఇన్‌టైమ్ ఇండియాలోని యే రాష్ట్రి ప్రభుత్వం పబ్లిష్ చేయకుండా ఒక నెల ముందుగానే ఫలితాలు ఇచ్చాం. దానివల్ల మన విద్యార్థులు రీజినల్ ఇంజనీరింగు కాలేజీలలో చేరడానికి గాని, ఐ.టి.ఐ. లలో చేరడానికిగాని యెక్కువ సీట్లు సంపాదించుకొనడానికి అవకాశం కలిగింది. రాంభూపాల్‌చౌదరిగారు చెబుతూ ఇంటర్మీడియేట్ పేపర్సుకు సంబంధించి బంగ్లింగ్ జరిగిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలకు సంబంధించి కంప్యూటర్ వల్ల లోపం జరిగింది. స్ట్రయిక్ చేస్తున్నారు. ఇంటర్ మీడియేట్‌కి సంబంధించి కాని, ఎస్.ఎస్.సి. కి సంబంధించి కాని యెటువంటి లోపము జరగలేదు. 6, 7 లక్షల పేపర్సు, ఒకటి, అర జరిగితే చెప్పలేము కాని 90 శాతం ఫలితాలు మిస్టేక్సు లేకుండా జరిగాయి. ఫిజికల్ ఎడ్యుకేషన్ కంపల్సరీ చేయాలని ఉద్దేశ్యము. ప్రీ ప్రయిమరీ స్కూల్సులో గత సంవత్సరం 1250 పి.ఇ.టి. లను నియమించాం. ఫిజికల్ ఎడ్యుకేషన్ ఎక్విప్‌మెంటుకు 50 లక్షలు ఇచ్చాము. మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయలేమనే ఉద్దేశ్యంతో సప్సెండు చేశాము. 1, 2 తరగతుల పిల్లలకు పుస్తకాలు, దుస్తులు ఇచ్చాము. వరల్డు బ్యాంకు సహాయంతో ఫుడ్ ఫర్ లెర్నింగ్ స్కీమును ఏప్రిల్ 1985లో వేసి సెంట్రల్ గవర్నమెంటుకు పంపించాం. 11 జిల్లాల్లోని 28 లక్షల పిల్లలను కవర్ చేసే విధంగా స్కీము వేసి

పంపించాం. కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందవచ్చుననుకొంటున్నాం. దీనికి ప్రపంచ బ్యాంకు డబ్బు ఇస్తుంది. కేర్ ప్రోగ్రామ్ క్రింద 3.61 లక్షల మందికి మిడ్-డే మీల్ స్కీము అమలులో వుంది. దీనికి కేర్ ప్రోగ్రామ్ క్రింద సహాయం అందుతున్నది. అడ్మినిస్ట్రేటివ్ చార్జెస్ క్రింద మనం 60 లక్షలు ఖర్చు పెడుతున్నాం. మిగిలినది వారు ఫ్రీగా సప్లయి చేస్తున్నారు. దుస్తులు, పెక్షు బుక్సు 1, 2 తరగతుల పిల్లలకు ఇస్తున్నాం. ఎన్‌రోల్‌మెంట్ పర్సంటేజ్ పెరిగిందా, తగ్గినదా అంటే ఫ్రీ బుక్సు, ఫ్రీ యూనిఫారమ్ స్కీమును చూసిన తరువాత మిడ్-డే మీల్ స్కీమును మరల రివైవ్ చేయడానికి ప్రయత్నం చేస్తాం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా మన రాష్ట్రములో వున్నన్ని రెసిడెన్షియల్ స్కూల్సు లేవు. ఎ.పి. రెసిడెన్షియల్ సొసైటీ రాష్ట్రములో 57 రెసిడెన్షియల్ స్కూల్సుని ప్రారంభించింది. అందులో 10 షెడ్యూల్డు తెగల వారి కోసము స్టార్టు చేస్తున్నాం. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారు ప్రతి జిల్లాలో 2 చొప్పున 46 స్కూల్సు స్టార్టు చేశారు. గిరిజనుల కోసం ఒక డిగ్రీ కాలేజీ, ఒక జూనియర్ కాలేజీ వున్నాయి. 2 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలను సొసైటీ వారు స్థాపించడం జరిగింది. రెసిడెన్షియల్ సొసైటీకి రూ. 2 కోట్లు ఇవ్వడం జరిగింది. తెలుగు విజ్ఞాన పరితోషికం పథకాన్ని ప్రవేశపెట్టాం. పిల్లలకు విద్యపైన ఉత్సాహాన్ని కలుగచేయాలనే ఉద్దేశ్యముతో కాంపిటీటివ్ మూడ్‌ని కలుగచేయాలని మెరిట్ స్కాలర్‌షిప్స్ ఇస్తున్నాం. 7 వ క్లాస్‌లో ఫస్టు వచ్చిన పిల్లవాళ్ళు 150మందికి 500 రూపాయల చొప్పున 10 వ క్లాసులో ఫస్టు వచ్చిన 100 మందికి రూ. 750/- ల చొప్పున, ఇంటర్మీడియేట్‌లో ఫస్టు వచ్చిన 50 మందికి రూ. 1000/- ల చొప్పున ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. దీనివల్ల 25 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. యీ సంవత్సరం 6 వేల మందికి బెనిఫిట్ అవుతుంది. హైస్కూల్సుగా అప్‌గ్రెడేషన్ పైలు నా దగ్గరకు రాగానే పంపుతున్నాం. లిబరలుగానే ఇస్తున్నాం. కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేసిన వారికి ఇస్తున్నాం. గ్రాంట్ ఇన్ ఎయిడ్. ప్రయివేటు స్కూల్సులో, కాలేజీలలో అడిషనలు సెక్షన్సు, పోస్టులు 1977 నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి అడ్మిట్ కాకుండా అవస్థపడుతున్న పరిస్థితి వుంది. పైన్సు టీచర్సు, లెక్కల అధ్యాపకులు లేక అవస్థపడుతున్నారు. ఇంతకుముందు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి అడ్మిట్ అయిన స్కూల్సులోని ఎన్ని సెక్షన్సు లేక అన్ని పోస్టుల గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి అడ్మిట్ చేయడానికి నిర్ణయం తీసుకొనడం జరిగింది. 5 సంవత్సరాలు పూర్తి చేసిన బాలుర స్కూల్సు, 3 సంవత్సరాలు పూర్తి చేసిన గరల్సు స్కూల్సుని 1-9-1985 నుంచి గ్రాంట్ ఇన్ ఎయిడ్‌కి చేర్చాలని నిర్ణయం తీసుకొనడం జరిగింది. అడిషనలు సెక్షన్స్, అడిషనలు పోస్టులకి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వాలని నిర్ణయించాం. దీనివల్ల యెంతోమంది ఉపాధ్యాయులకు లాభం కలుగుతుంది. సక్రమంగా జీతాలు రావడానికి, సరియైన మార్గములో విద్యాబోధన జరగడానికి వీలుపడుతుంది. ఒకేషనలు కోర్సులకు

సంబంధించి ఉదయమే ఒక ప్రశ్నకు ఆన్సరు చేశాను. విద్యా విధానంలో మార్పు రావాలి. చదువుకొన్న వారికి ఉద్యోగం వస్తే బాగానే వుంటుంది. ఉద్యోగం లేని వారు బజారులో తిరుగుతూ వుంటారు. స్వయంగా జీవనోపాధి శక్తిని కలుగచేయాలని దీనిని ప్రవేశపెట్టాం. 1984-85లో 7 జిల్లాల్లో విశాఖపట్నం, కృష్ణా, కర్నూలు, చిత్తూరు, ఖమ్మం, వరంగల్, హైదరాబాదు జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకు 15 స్కూల్సు చొప్పున 105 స్కూల్సులో ప్రవేశపెట్టాలని నిర్ణయించాం. వీటిని క్రమంగా పెంచాలనుకొంటున్నాం. దీనికి ఒక కోటి రూపాయలు ఇచ్చాం. దీనిని మిగతా 16 జిల్లాలలోని 240 స్కూల్సులో ప్రవేశపెట్టాము. దీనికి 4 కోట్లు రూపాయలిచ్చాం. దీనిని గత సంవత్సరం డిసెంబరులో పెట్టాము. ఎక్విప్‌మెంటు కొనడంలో కొంత ఎరకు ఆలస్యం జరిగింది. ఈ సంవత్సరం సెంట్రలైజ్ చేశాము. ఇక్కడే కొని రొంచరగా పంపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొనడం జరిగింది. దీనికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నాం. ఉమెన్ టీచర్సు గత సంవత్సరం 750 మందిని నియమించాము. యీ సంవత్సరం 2000 నియమించాలని నిర్ణయం తీసుకొన్నాం. టీచరు ట్రయినింగు ఇన్‌స్టిట్యూషన్స్ ప్రయివేటు వాటిని తరువాత రికగ్నయిజ్ చేస్తారు అన్నారు. ఒక్కటి కూడా రికగ్నయిజ్ చేయలేదు. ఐరన్ హ్యాండ్‌తో కర్బ్ చేయాలనుకొంటున్నాం. ప్రభుత్వమే 23 పెట్టాము. దీనికంటే యెక్కువ వుండవలసిన అవసరం లేదు. ప్రయివేటు రంగంలో టీచరు ట్రయినింగు ఇన్‌స్టిట్యూషన్స్ 317 వుంటే వాటిల్లో సరి అయిన వసతులు లేవు. వాటిని విచారించిన తరువాత రద్దు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. వాటిల్లో చదివిన విద్యార్థులకు పరీక్ష పెట్టలేదు. టీచరు ట్రయినింగు ఇన్‌స్టిట్యూట్స్ సక్రమంగా జరగాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. టి టి.ఐ. లు 16 జిల్లాల్లో లేకపోతే గత సంవత్సరం గవర్నమెంటు పెట్టింది. అందువల్ల ప్రయివేటు ఇన్‌స్టిట్యూట్స్‌కి అనుమతి ఇవ్వవలసిన అవసరం లేదు.

ఆదే విధంగా బి.ఇడి. కాలేజీలు కొన్ని జిల్లాలలో లేవు. కొన్ని జిల్లాలలో
6-00 p.m. యెక్కువగా వున్నాయి. నాదెళ్ళ భాస్కరరావుగారి ప్రభుత్వ కాలంలో ఒక్క నెలలో 18 కాలేజీలు ఇచ్చారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన రామారావుగారి ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగింది. అది కేసు నడుస్తున్నది. యే జిల్లాలో బి.ఇడి. కాలేజీ లేదో అక్కడ ఒక కాలేజీ పెట్టాలని, ఒక జిల్లాలో టి.టి.ఐ., బి.ఇడి., కాలేజీ పెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఈ కేసు డిస్పోజ్ కాగానే బి.ఇడి. కాలేజీలు పెట్టడం జరుగుతుందని హామీ ఇస్తున్నాను. ట్యుటోరియల్ లెక్చరర్సు, ప్రిన్సిపాల్సు పోస్టులు దాదాపు ఫిలప్ చేశాము. కొన్ని సబ్జక్సు, మేథమెటిక్సు వంటి పోస్టులు సర్వీస్ కమీషన్ ఇవ్వలేదు. కనుక ఆ పోస్టులు అక్కడక్కడ ఖాళీగా వుండవచ్చు. కానీ యెక్కువ పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. వేయికి పైగా

జూనియర్ లెక్చరర్స్ పోస్టులు, 150 ప్రిన్సిపాల్స్ పోస్టులు క్రిందటి సంవత్సరం ఫిలప్ చేయడం జరిగిందనీ, ఇందులో అవకతవకలు జరగలేదని మనవి చేస్తున్నాను. కొన్ని చోట్ల మనం పోస్టు చేసిన తరువాత కూడా కొంతమంది జాయిన్ కారు. వారికి కావలసిన చోట వేయించుకోటానికి పైరవీలు చేయించుకుంటూ వుంటారు. వాస్తవంగా శాంక్షన్ పోస్టులు ఫిలప్ చేయడం జరిగింది. ఇకస్టాఫ్ యొక్క బాగోగుల పరిస్థితి గురించి చెప్పాలంటే క్రిందటి సంవత్సరం కాలేజీ టీచర్సుకు ఇంటిరియం రిలీఫ్ ఇవ్వడం జరిగింది. యు.జి.సి. వారు ఇచ్చారు కాబట్టి ప్రయివేటు కాలేజీలలో, గవర్న్ మెంటు కాలేజీలలో, యూనివర్శిటీలలో వారికి ఇంటిరియం రిలీఫ్ ఇవ్వడం జరిగింది. మెరిట్ ప్రమోషన్ స్కీమ్ ఇంప్లిమెంట్ చేస్తున్నాము. పంచాయతీరాజ్ టీచర్సుకు ఎల్.టి.సి. ఒప్పుకున్నాము. హౌస్ బిల్డింగ్ అడ్వాన్స్ ఒప్పుకున్నాము. రిగ్రూపింగ్ స్కేల్సు ఒప్పుకున్నాము. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత టీచర్సు సమస్యలను సామరస్యంగా పరిష్కరించడం జరిగిందనీ, ఎక్కడా స్ట్రయిక్స్ లేకుండా అకాడమిక్ ఇయర్ జరుగుతున్నదనీ. అందరూ తృప్తితో వున్నారని, ప్రభుత్వం వారిని గౌరవిస్తున్నదని, వారు తమ డ్యూటీని సక్రమంగా నిర్వహిస్తున్నారనీ మనవి చేస్తున్నాను. అదే విధంగా ఓరియంటల్ కోర్సులు పెట్టబడుతున్నాయి. మహిళా యూనివర్శిటీకి, ఓపెన్ యూనివర్శిటీకి గుర్తింపు రావాలంటే రూ. 2 కోట్ల ప్రాపర్టీ కావాలన్నారు. క్రింటి సంవత్సరం ఓపెన్ యూనివర్శిటీకి కోటి రూపాయలూ, మహిళా యూనివర్శిటీకి రూ. 50 లక్షలు ఇచ్చాము. ఈ సంవత్సరం భర్తీ చేస్తాము. ఢిల్లీలో విద్యా మంత్రుల సమావేశం జరిగినప్పుడు నేను యు.జి.సి చేర్మన్‌తో మాట్లాడినప్పుడు అక్టోబరులో వచ్చే సమావేశం నాటికి రికగ్నయిజ్ చేస్తామని హామీ ఇచ్చారు. రెండు, మూడు సంవత్సరాలలో రికగ్నిషన్ రావడానికి ప్రయత్నిస్తాను. కొంతమంది సభ్యులు సిండికేట్ గురించి చెప్పారు. సిండికేట్‌కు మా పార్టీ వారిని తీసుకుందామనే ఉద్దేశ్యంతో రద్దు చేయలేదు జలగం వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాన్‌స్టిట్యూట్ చేసిన సిండికేట్స్ వున్నాయి. వాటికి అప్పటి నుండి ఎన్నికలు జరగ లేదు. వాటిని రీకాన్‌స్టిట్యూట్ చేశాము. అక్కడ పాలిటిక్స్‌కు తావు లేకుండా విశ్వ విద్యాలయాలు అటానమస్‌గా వుండాలని మా ఉద్దేశ్యం. అందువల్ల ఈ చర్య తీసుకోవడం జరిగింది. తెలుగు అకాడమీ వారు వైస్-చాన్సలర్స్ సమావేశంలో ఎం.ఏ. పాలిటిక్స్, ఎం.ఏ. హిస్టరీ, ఎం.ఏ. పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్‌కు తెలుగును ప్రవేశ పెట్టాలని, తెలుగులో వ్రాసే వారిని ఎం.ఏ., కోర్సుకు అలౌ చేయాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. తెలుగు అకాడమీ వారు పుస్తకాలను తయారు చేస్తున్నారు. తెలుగు అకాడమీ వారు ఇంటర్మీడియేట్, డిగ్రీ కోర్సులకు పుస్తకాల్ని ప్రింట్ చేస్తున్నారు. ఉర్దూ పుస్తకాలకు సంబంధించి ఒకటి నుండి పదవ క్లాసు వరకూ పెక్సు బుక్సు ప్రింట్ చేసి సౌత్ ఇండియా అంతటకూ సప్లయి చేస్తున్నాము. తమిళనాడు,

కేరళ, కర్నాటక రాష్ట్రాలకేగాక బీహారు రాష్ట్రానికి కూడా మనం ఆ పుస్తకాలను సప్లయి చేస్తున్నాము. ఉర్దూ విషయంలో మనం యెంత ముందు వున్నామో సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఉర్దూ టెక్స్టు బుక్సు ప్రింట్ చేయాలంటే కష్టం. ముందు వ్రాయాలి, తరువాత ఫోటో తీసి ఆ తరువాత ప్రింట్ చేయాలి. ప్రింటింగ్ మిషన్స్ లేవు. అది కష్టమైన పని కనుక క్రమేపీ డెవలప్ చేస్తూ అన్ని రాష్ట్రాలకంటే మనం ఉర్దూ విషయంలో ముందడుగు వేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఉర్దూ టీచర్సు పోస్టుల విషయంలో ఎస్.సి., ఎస్.టి. లకు రిజర్వేషన్స్ వుండటం వల్ల అవి ఫిలప్ కావడం లేదన్నారు. అది కేబినెట్‌కు పోవలసి వుంది. ముఖ్యమంత్రిగారితో నేను చర్చించి, క్యాబినెట్ ముందుంచి వీలయినంత వరకూ ఆ సమస్యను పరిష్కరించటానికి ప్రయత్నిస్తాను. ఆర్కియాలజీ మ్యూజియంకు రూ సంవత్సరం 10లక్షలు ఇచ్చాము. ఆర్ట్సుకు రూ. 10 లక్షలు ఇచ్చాము. ఓరియంటల్ మాన్యుస్క్రిప్టు లైబ్రరీకి ప్లానులో పది లక్షలు ఇచ్చాము. డెవలప్‌మెంట్ గురించి మాట్లాడుతూ కొంత మంది సభ్యులు ప్లాను బడ్జెటు తగ్గించవని చెప్పారు. క్రిందటిసారి మిడ్-డే మీల్సుకు రూ. 30 కోట్లు అదనంగా ఇచ్చాము. క్రిందటి సంవత్సరం మిడ్-డే మీల్సు కలిపి ప్లాను క్రింద రూ. 82 కోట్లు పెడితే ఈ సంవత్సరం మిడ్-డే మీల్సు రద్దు చేయడం జరిగింది కనుక రూ. 74 కోట్లు మిడ్-డే మీల్సుకు అలాట్ చేసింది తీసివేసి ఇచ్చాము. అంటే మిడ్-డే మీల్సు రెక్కలోకి రీసుకోకుండా వుంటే క్రిందటి సంవత్సరం రూ. 50 కోట్లు ఇస్తే ఈ సంవత్సరం రూ. 71 కోట్లు పెట్టాము. అంటే ప్లాను బడ్జెటు పెరిగిందన్న మాట. 1980-81లో రూ. 8 కోట్లు పెట్టారు. 1981-82లో రూ. 14 కోట్లు పెట్టారు. 1982-83లో రూ. 25 కోట్లు పెట్టారు. 1983-84లో రూ. 101 కోట్లు పెట్టారు. 1984-85లో రూ. 82 కోట్లు పెట్టారు. 1985-86లో మిడ్-డే మీల్సు తీసేశారు కనుక రూ. 74 కోట్లు పెట్టారు. కనుక ప్లాన్ ప్రొవిజన్ పెరిగింది కాని తగ్గలేదని మనవి చేస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ కొరకు క్రిందటి సంవత్సరం ఒక కోటి 70 లక్షలు రూపాయలు ఇస్తే ఈ సంవత్సరం మరో 50 లక్షలు పెంచి మొత్తం 2 కోట్ల 20 లక్షలు ఇచ్చాము. దీనివల్ల ఎక్కువ మంది తృప్తిపడటానికి వీలు వుందని మనవి చేస్తున్నాను. అడల్టు ఎడ్యుకేషన్ విషయం చూస్తే ఆ ప్రాజెక్టులు 41 వున్నాయి. 1978లో ఆ స్కీము ప్రారంభమైనప్పటి నుండి 41 వుంటే ఈ ఒక్క సంవత్సరంలో 32 ప్రాజెక్టులు పెట్టాముంటే దానికి యెంత ప్రాముఖ్యమిచ్చామో గౌరవ సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను. ఇలిట్రేట్స్ ఒక కోటి పది లక్షలు మంది వుండగా వారిని విద్యావంతులను 1990లోగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మనం ఒక ప్రాజెక్టు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక ప్రాజెక్టు ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం భరించాలంటే అది వీలు పడదు. విద్యా మంత్రుల సమావేశంలో విద్య కన్కరెంట్ లిస్టులో వుంది కనుక కేంద్రం

యెక్కువ శ్రద్ధ తీసుకోవాలి. కేంద్రం ఒక్క పర్సెంట్ కూడా ఖర్చు పెట్టడం లేదు, కనీసం అయిదు పర్సెంటయినా ఖర్చుపెట్టాలని మొత్తం అన్ని రాష్ట్రాల విద్యామంత్రులు యేకగ్రీవంగా కోరడం జరిగింది. నేను కె.సి. పంత్‌గారికి రెండు, మూడు లేఖలు వ్రాయడం జరిగింది. మన ప్రభుత్వం తీసుకోవలసిన కార్యక్రమాలు అనేకంవున్నాయి. రోడ్లు వున్నాయి, సోషల్ వెల్ఫేర్ స్కీములు వున్నాయి, నీటి పారుదల ప్రాజెక్టులు వున్నాయి. వీటన్నిటిని సరిచేసుకుంటూ ఈ కార్యక్రమం కూడా మెుదలు చేయాలంటే సాధ్యపడదు, మీ ఆదాయం యెక్కువ కాబట్టి మాకు సహాయపడండి అని వారిని కోరడం జరిగింది.

అదే విధంగా ఇంకొకటి చెప్పాము. హౌసింగు స్కీమ్సుకు ఎల్.ఐ.సి. నుండి బ్యాంకుల నుండి లోన్సు ఇస్తున్నారు. స్కూల్ బిల్డింగ్సుకు లోన్స్ ఇచ్చే ప్రొవిజను లేకుండా వుంది. దానిని అయినా కల్పించండి, ఎల్.ఐ.సి, బ్యాంకులు ఇచ్చే రుణాలు దీర్ఘకాలిక రుణాలుగా వుంటాయి గాబట్టి నిదానంగా తీర్చుకుంటాము అని కోరడం జరిగింది. ఇంకొక సలహా యిచ్చాము మనము ప్రాపర్టీ టాక్స్ మీద రెవిన్యూ మీద ఎడ్యుకేషనల్ సెస్ వేస్తున్నాము. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం కూడ ఇన్కం టాక్స్, ఎక్సయిజు డ్యూటీల మీద ఒకటి, రెండు పర్సంటు వేస్తే దాదాపు నాలుగైదు కోట్లు వస్తుంది. దానిని అన్ని రాష్ట్రాలకు పంచడానికి వీలుంటుంది. అటువంటి ఎడ్యుకేషనల్ సెస్‌ను వేసి రాష్ట్రా ప్రభుత్వాలను ఆదుకోండి అని చెప్పాము. మొన్న ప్రధాన మంత్రిగారు హ్యూమన్ రీసోర్సెస్ డెవలప్‌మెంటు క్రింద 5 సంత్సరాల కొరకు రు. 1500 కోట్లు ఇస్తామన్నారు. ఆది కూడ సరిపోదు. 1500 కోట్లు 5 ఏండ్లకు 22 రాష్ట్రాలకు 7, 8 యూనియన్ టెరిటరీస్‌కు పంచాలంటే ఏమి వస్తుందో తచురు అర్థం చేసుకోవచ్చు. నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను కొరకు ఇప్పటికి 17,800 సెంటర్సు వున్నవి. ఈ సంవత్సరము 7720 సెంటర్సు ఓపన్ చేస్తున్నాము. బిట్వీన్ 4-16 ఇయర్స్ డ్రాపౌట్స్ కొరకు యీ సెంటర్సు ఓపెన్ చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎక్కువ చేశాము. ఇప్పటి వరకు 4 లక్షల మందిని కవరు చేస్తే యీ సంవత్సరము దాదాపు రెండు లక్షలు ఎన్రోల్ చేయాలనుకుంటున్నాం. అదే విధంగా బిల్డింగ్సు గురించి చెప్పారు. ఈ సంవత్సరము రెండు కోట్లు అనుకున్నాము. ఎన్.ఆర్.ఇ.పి. క్రింద ఆర్.ఎల్.జి.పి క్రింద దాదాపు రు. 14 కోట్ల పైన ఖర్చు పెడుతున్నాము. స్కూల్ బిల్డింగ్సు ప్రోగ్రాం క్రింద ఎలిమెంటరీ స్కూల్సు - యీ సంవత్సరము. ఎక్కువ స్కూల్సును కూడ రెండు మూడు యేండ్లలో పూర్తి చేసుకోవచ్చు. ప్రతి ఎలిమెంటరీ స్కూలుకు ఒక బిల్డింగు ఇవ్వాలనే పుద్దేశముతో వున్నాము. ఇది వార్‌పుటింగ్ మీద జరుగుతున్నది. ఎలిమెంటరీ స్కూల్సు చాలా పరకు వస్తున్నవి. సంతృప్తికరంగా జరుగుతున్నది. రెండు మూడు యేండ్లలో స్కూలు బిల్డింగు ప్రోగ్రాం వార్‌పుటింగ్ మీద జరుగుతుందని మనవి చేస్తున్నాను. కొంతమంది చెప్పారు, ఎడ్యుకేషను పాలసీని

మేము యేదో మారుస్తున్నామని. మేము మార్చడం లేదు. మార్పులు చేర్పులు ఏమీ లేవు. ఎడ్యుకేషను పాలసీని మార్చదలచుకుంటే అందరితో సంప్రదింపులు చేస్తాము. ఏకపక్షంగా ఎడ్యుకేషను పాలసీని మార్చాలని ప్రభుత్వము అనుకోవడం లేదు. చిత్తరంజన్‌గారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వములో కాంగ్రెస్ వుంటే నాన్ కాంగ్రెస్ ప్రభుత్వం యెందుకు సమర్థిస్తుందని - మేము యేమీ సమర్థించడం లేదు. మంచి సిద్ధాంతం అనుకుంటే - నేషనల్ ప్రభుత్వం న్యూ ఎడ్యుకేషను పాలసీని ప్రవేశపెట్టడానికి చూస్తున్నది. దానిని మనం కూడ చర్చిస్తాము. శాసనసభ్యులందరికి సర్కులేట్ చేస్తాము వారిచ్చిన నోటును. ఆ నోటును మీరు చర్చించండి. మీ అభిప్రాయాలు తెలుపండి. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శాసనసభ్యులు, రాజకీయ పార్టీల వారు, వారందరి నుండి అభిప్రాయం తీసుకున్న తరువాత, వారి ఒపీనియన్‌ను కన్సాలిడేట్ చేసిన తరువాత పైనల్‌గా మా రాష్ట్రానికి ఇటువంటి విద్యా విధానం కావాలని - కేంద్ర ప్రభుత్వం మంత్ర - విద్యా మంత్రుల సదస్సులో ప్రవేశపెట్టడం జరుగుతుంది. అంతవరకు మా నిర్ణయాలు ప్రవేశపెట్టడం జరుగదు. త్వరలో ఎం.ఎల్.ఏస్‌తో ఒక కాన్ఫరెన్సు పెట్టాలనుకుంటున్నాము. రాజకీయ పార్టీల నాయకులను పిలవడం జరుగుతుంది. టీచర్సు అసోసియేషనువారితో, విద్యార్థుల అసోసియేషన్సుతో, యూనివర్శిటీ వారితో లార్జ్ స్కేల్‌లో చర్చలు, సెమినార్ జరిపిన తరువాత వారి రికమండేషన్సును చూచిన తరువాత వాటిని కోడిపై చేసిన తరువాత అక్కడ సమర్పించడం జరుగుతుంది. ల్యాబ్ ఎక్విప్‌మెంటు గురించి చెప్పారు. దానికి కూడ యీ సంవత్సరం నిధులు కేటాయించాము. కొంత కొనడానికి వీలు పడుతుంది. మొత్తం ఒకే పర్యాయం కొనాలంటే వీలు పడదు. దాదాపు 5 వేల హైస్కూల్సుకు ఒకేపర్యాయం చేయాలంటే వనరులు తక్కువ గాబట్టి అన్నీ ఒకేసారి చేయలేకపోతున్నాము. క్రమేణ కొన్ని కొన్ని స్కూల్సుకు కొని యిస్తున్నాము. 25 వేల టీచరు పోస్టులు ఖాళీగా వున్నవని కొంత మంది చెప్పారు. అది చాలా పొరపాటు. దాదాపు అన్నీ కూడ ఫిలప్ చేశాము. సింగల్ టీచర్సు స్కూల్సు 5 వేలు వున్నాయి. ఈ సంవత్సరము వాటిని కవరు చేస్తున్నాము. టీచరు పోస్టులు ఖాళీగా పెద్దగా యేమీ లేవు. ట్యూషన్సును బ్యాన్ చేయమని డాక్టరు వీరయ్యగారు చెప్పారు ఆల్రెడీ బ్యాన్ చేయడం జరిగింది. దానిని ఎఫెక్టివ్‌గా అమలు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మనవి చేస్తున్నాను. డిటెన్షన్ సిస్టం గురించి చెప్పారు. అందరినీ సంప్రదించిన తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇదివరకే చెప్పాను-అటు ఎం.ఎల్.ఎ.లకు, విద్యార్థులకు ఇటు టీచర్సుకు అందరికి ఆమోదయోగ్యంగా వుంటే చేద్దాము. మన నిర్ణయాలు వారి మీద రుద్దడం మంచిది కాదు. విద్యార్థి సంఘాలు, శాసనసభ్యులు, టీచర్సు ఆర్గనైజేషన్సు అందరు ఒప్పుకుంటేనే దానిని అమలు చేద్దాము, వద్దు అనుకుంటే దానిని అమలు చేయవలసిన అవసరం ఏమీ లేదని తెలియజేస్తున్నాను. బి.ఇడి. కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషనును కొంత

మంది వ్రాయలేకపోయారని చెప్పారు. అది పరిశీలిస్తాము. ఎంత మంది వ్రాయలేక పోయారనేది చూచిన తరువాత దానికి యేమి నిర్ణయం తీసుకున్నామో తెలియజేస్తాము. అరబిక్ సాంస్కృతిక పోస్ట్స్ వేకంట్ వున్నవని రసూల్‌ఖాన్‌గారు చెప్పారు. అది ఏదైనా వుంటే దాని గురించి చర్య తీసుకుంటాము. జంట నగరాలలో విద్యార్థులు క్రింద కూర్చుంటున్నారన్నారు. క్రింద కూర్చోవడం అనేది అన్ని చోట్ల వుంది. హైదరాబాదులో అట్లా కూర్చోవడం చాలా విచారకరము అన్నారు. హైదరాబాదులో అయినా ఎక్కడ అయినా క్రింద కూర్చోవడం విద్యార్థులకు యిబ్బందే. ఫర్నిచరు అందరికి యివ్వాలంటే ప్రభుత్వం వద్ద డబ్బు లేదు. స్కూల్సు పెట్టే ముందు చెబుతున్నాము. కనీసం బిల్డింగు, ల్యాండు, ఫర్నిచరు పబ్లిక్ నుండి డొనేషనుగా ఇవ్వాలని చెప్పడం జరుగుతుంది. ఎవరు కూడ యివ్వడం లేదు. ముందు కాలేజీలు పెట్టేప్పుడు మేము డబ్బు కదుతాము, బిల్డింగు యిస్తాము, స్థలం యిస్తాము, అన్నీ యిస్తామంటారు. తీరా ఇచ్చిన తరువాత ఎలిమెంటరీ స్కూలు తరువాత హైస్కూలు ఆ తరువాత అక్కడనే జూనియర్ కాలేజీని పెట్టమంటారు, డిగ్రీ కాలేజీని పెట్టమంటారు. ఫోర్ ఇన్ వన్‌గా చేస్తారు. ఇచ్చినప్పుడు మెహర్బానీకి చెబుతారు. ముందే ఎందుకు తీసివేయకూడదని కొంత మంది సభ్యులు చెప్పారు. ఏదో ఆ ప్రాంతములో మేము అభివృద్ధి చేస్తామంటే విద్యార్థులకు వుపయోగపడుతుందనే వుద్దేశముతో యిస్తాము. ఇచ్చిన తరువాత ఎవరు పట్టించుకోవడం లేదు. దాని కొరకు రు. 400 కోట్ల పైన కావాలి - అన్ని కాలేజీలకు బిల్డింగ్సు కట్టాలంటే - ఒకేసారి వీలు పడదు. అయినా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాము. మీరు కొంత సహాయం చేయండి, రు. 200 కోట్లు యివ్వండి, ఒక సంవత్సరం వీలు పడదు, సంవత్సరానికి పది కోట్లు యివ్వండి, మేము పది కోట్లు మ్యాచింగ్ గ్రాంటు యిచ్చుకొని క్రమేణ డెవలప్ చేసుకుంటామని వారిని కోరడం జరిగింది. ఈ సంవత్సరం కొంత వారు యిస్తారని ఆశిస్తున్నాము. ఆ విధంగా మ్యాచింగ్ గ్రాంటు ఇచ్చి గ్రాడ్యువల్‌గా డెవలప్ చేసుకోవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. రాజా రమణిగారు బి.ఇడి. కాలేజీలు పెట్టాలని చెప్పారు. ఎక్కడైతే బి.ఇడి. కాలేజీలు లేవో ఆ జిల్లాల్లో పెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. డి.ఇ.ఓ. ఆఫీసులో హయ్యర్ ఎడ్యుకేషనుకు స్టాఫ్ లేదన్నారు. అక్కడి స్టాఫ్ హయ్యర్ ఎడ్యుకేషనుకు సెకండరీ ఎడ్యుకేషనుకు అని ఏమీ లేదు. వారే చేయాలి. అట్లాంటిది యేదయినా వుంటే మేము ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తాము. వారు యేదయినా నిర్లక్ష్యం చేస్తే వారిమీద చర్య తీసుకుంటాము. ఇ.పి.పి. స్కాలర్‌షిప్స్‌కు సంబంధించిన సర్టిఫికేట్స్ విషయములో కలెక్టర్సుకు ఆదేశాలు ఇచ్చాము. వాటి విషయములో స్ట్రిక్ట్‌గా వెరిఫై చేసిన తరువాత ఇన్కం సర్టిఫికేటు ఇవ్వండి, భోగస్ సర్టిఫికేట్సు ఇచ్చిన వారి మీద చర్య తీసుకోవాలని కలెక్టర్సుకు ఆదేశాలు యిచ్చాము. ల్యాండులార్డ్సుగా వుండి లక్షాధికారులుగా వున్నవారు కొంత మంది యీ సర్టిఫికేట్సు తీసుకొని స్కాలర్‌షిప్స్ పొందుతున్నారనే విషయం ప్రభుత్వ దృష్టికి

వచ్చింది. దాని గురించి కలెక్టర్సుకు ఇనస్ట్రక్షన్సు యివ్వడం జరిగింది - దాని మీద కఠినమైనటువంటి చర్య తీసుకోండి అని. సక్రమంగా సర్టిఫికేట్సు వచ్చేటట్లు చూడండి, పేదవారికి యీ స్కాలర్‌షిప్స్ అందేటట్లు చూడమని చెప్పడం జరిగింది. కొన్ని ప్రాంతాలలో టీచర్సు స్కూల్సుకు పోవడం లేదని ఫిర్యాదులు అందాయి, దాని గురించి కలెక్టర్సుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మీరు టూరు మీద వెళ్ళినప్పుడు లీవ్ లేకుండా ఆబ్సెంట్ అయితే అక్కడికక్కడే సస్పెండు చేయమని చెప్పాము. కఠినమైనటువంటి చర్య తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారికి కావలసిన సౌకర్యాలు ప్రభుత్వము కల్పిస్తున్నప్పుడు విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవడం చాలా విచారకరము. ఆ విషయములో ప్రభుత్వం సభ్యుల అభిప్రాయముతో ఏకీభవిస్తున్నది. సభ్యులకు అటువంటిది ఎక్కడయినా జరుగుతున్నట్లు రిపోర్టు వుంటే మాకు తెలియజేస్తే చర్య తీసుకుంటాము. మండల్ హెడ్ క్వార్టర్సులో హైస్కూల్సు పెట్టాలని బషీరుద్దీన్‌గారు చెప్పారు. అన్ని మండల్స్‌లో హైస్కూల్సు పెట్టాడానికి మేము నిర్ణయం చేసుకున్నాము, యీ సంవత్సరము పది పెట్టాము. వచ్చే రెండు మూడు ఏండ్లలో అన్ని మండల్ హెడ్‌క్వార్టరులో హైస్కూల్సు యేర్పాటు చేయడం జరుగుతుంది. స్కూల్ బిల్డింగ్సు కార్యక్రమం చురుకుగా జరుగుతున్నది. ఈ సంవత్సరము 8 వేల స్కూల్ బిల్డింగ్సు కనస్ట్రక్షను జరుగుతుందని తెలియజేస్తున్నాను. యూనివర్శిటీస్‌లో కామన్ సిలబస్ గురించి పుష్పరాజ్‌గారు చెప్పారు.

శ్రీ పుష్పరాజుగారు మాట్లాడుతూ యూనివర్శిటీలలో కామన్ సిలబస్ వుండాలని చెప్పారు. మే నెలలో యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్సు సమావేశం అయినప్పుడు వారంతా ఒక రిజల్యూషను పాస్ చేయడం జరిగింది. అందరూ కామన్ ఎంట్రెన్సు పెట్టుకోవాలని అనుకున్నారు. దానికి అనుగుణంగా ఆంధ్రా యూనివర్శిటీ, నాగార్జున యూనివర్శిటీలలో 75% కామన్ అయింది. నెక్స్ట్ ఇయర్‌కు అన్ని యూనివర్శిటీలలో కనీసం అండర్ గ్రాడ్యుయేషను లెవల్ వరకు బి.ఏ., బి.ఎస్సి., బికాం వరకు కామన్ సిలబస్‌కు ప్రయత్నం చేస్తున్నాము. ఈ సంవత్సరం ఎంత వరకు సఫలీకృతం అయినామ. నెక్స్టు ఇయర్‌కు పూర్తిగా ఇంప్లిమెంటు చేయడానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను. ఇది పోస్టు గ్రాడ్యుయేషను లెవల్‌లో కష్టం. అక్కడ స్పెషలైజేషన్సు వుంటాయి కనుక అక్కడ వీలుపడదు. ఈ బడ్జెటు మొసలి కన్నీరు కార్చినట్లు వుందని శ్రీ చౌహాన్‌గారు చెప్పారు. ఏమి మొసలి కన్నీరు కార్చినట్లు ఉందో నాకు అర్థం కావడం లేదు. రు. 190 కోట్లకు 580 కోట్లు చేస్తే ఈ బడ్జెటును మొసలి కన్నీరు కార్చినట్లు వుందని చెబితే యింకేమి చేయాలో నాకు అర్థం కావడం లేదు. మొత్తం డబ్బు అంతా ఈ ఎడ్యుకేషనుకే పెట్టివేస్తే నాకు ఇంకా మంచిది. విద్యాశాఖ మంత్రిగా నాకు మంచి పేరే వస్తుంది. ప్రోజక్టులు లేకుండా రోడ్లు లేకుండా మొత్తం డబ్బు

అంతా దీనికే పెట్టుకుంటే నాకు మంచిదే. వీలునుబట్టి నర్దుకోవాలి. వచ్చే ఆదాయాన్ని సమంగా పంచుకోవాలి, అన్ని డిపార్టుమెంట్సు డెవలప్‌మెంటు చూడాలి, ఒక్క- విద్యే కాదు, రోడ్లు కావాలి, ప్రాజెక్టులు కావాలి, విద్యుచ్ఛక్తి కావాలి. ఈ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 1982-83లో రు. 314 కోట్లు వుంటే ఇప్పుడు 578 కోట్లు చేసాము. అంటే రెండు సంవత్సరాలలో దాదాపు రు 260 కోట్లు పెంచామంటే డెవలప్‌మెంటు ఎంత జాగుందో అర్థం చేసుకోవాలి. అదేవిధంగా శ్రీ మహమ్మద్ జానీగారు 1990కి యూనివర్శలైజేషను అవుతుందా అని అడిగారు. అది వీలు పడదని చెబుతున్నాను. ఎందుకంటే 1978లో అడల్టు ఎడ్యుకేషను ప్రారంభిస్తే ఇప్పటికి 12 లక్షల మందిని ఎడ్యుకేట్ చేసాము. ఇంకా దాదాపు కోటి మంది అలాగే వుండిపోయారు. ఈ సంవత్సరం అదనంగా 32 ప్రాజెక్టులు ప్రారంభించాము. ఈ విధంగా అయితే 7వ ప్రణాళికాంతానికి 40 లక్షల మందిని కవర్ చేస్తాము. దాదాపు 55 లక్షల మందిని ఎడ్యుకేట్ చేయగలము. కాని యింకా 55 లక్షల మంది మిగిలి పోతారు. అంటే ఇంకా సగం మంది మిగిలిపోతారు. అందువల్ల మనం ఒక ప్రాజెక్టు పెడితే సెంట్రల్ గవర్నమెంటువారు 3 ప్రాజెక్టులు ఇస్తే వారిని కవర్ చేయడానికి వీలు పడుతుందని మనవి చేస్తున్నాను. ప్రధానమంత్రిగారికి, ఎడ్యుకేషను మినిష్టరుగారికి లెటర్సు వ్రాయడం జరిగింది. మొన్న ఎడ్యుకేషను మినిష్టర్సు కాన్ఫరెన్సులో కూడా దీనిని స్ట్రెస్ చేయడం జరిగింది. దీనికి మీరు ఎక్కువ నిధులు యివ్వండి, ఇప్పటికే మేము యెక్కువ భారం భరిస్తున్నాము. రు. 580 కోట్లు మేము ఖర్చు పెడుతున్నాము, మీరు కొంత ఉదారంగా సహాయం చేస్తే మేము యూనివర్శలైజేషను ఆఫ్ ఎడ్యుకేషను ఎచీవ్ చేయడానికి వీలు పడుతుందని మేము తెలియజేయడం జరిగింది. ఉర్దూ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూషన్స్‌లో ఎంట్రెన్సు పెట్టారు, వారికి సీట్లు రాలేదని సభ్యులు చెప్పారు. అది తప్పకుండా పరిశీలిస్తాము. సీట్లు ఖాళీగా వుండడం జరుగదు. ఎంట్రెన్సులో పాస్ కాకపోయినా ఎంట్రెన్సు ఆయిన తరువాత వారికి అడ్మిషన్సు ఇస్తామని చెప్పి వారికి ఇంతకుముందే చెప్పడం జరిగింది. శ్రీ ఓంకార్‌గారు ప్రతి గ్రూపులోను, హ్యామ్‌లెట్‌లోను 3 సంవత్సరాలలో ఎలిమెంటరీ స్కూల్సు ఏర్పాటు చేయాలని చెప్పారు. 3,600 పైన ఎలిమెంటరీ స్కూల్సు పెడుతున్నాము. మళ్లీ డిఇటలను సర్వే చేయించమని చెబుతాము. ఇంకా మిగిలిపోతే 7వ ప్రణాళికాంతానికి అయినా ప్రతి గ్రామంలోను స్కూలు పెట్టించడానికి యీ ప్రభుత్వం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. వారు 3 సంవత్సరాలు అన్నారు. నేను యింకో 2 సంవత్సరాలు యెక్కువ చెబుతున్నాను. అంటే 5 సంవత్సరాలలో పూర్తి చేద్దాము. ప్రతి హ్యామ్‌లెట్‌కు ఎలిమెంటరీ స్కూలు చాలా అవసరం. పిల్లలు 2, 3 మైళ్ళు పోయి చదువు కొనడానికి వీలు పడదు కనుక ఇది చాలా అవసరమని ప్రభుత్వం గుర్తించింది. అందుకే యీ సంవత్సరం ఇన్ని స్కూళ్ళు ఒకే పర్యాయం స్థాపించడానికి యేర్పాటు చేయడం జరుగుతుందని మనవి

చేస్తున్నాను. అప్ గ్రేడేషనులో ఆలస్యం జరుగుతున్నదని అన్నారు. ఆలస్యం ఏమీ లేదు. పైల్స్ వచ్చిన వెంటనే అప్పటికప్పుడే నేను ఆర్డర్సు వేయడం జరుగుతున్నది, అప్ గ్రేడేషనులో ఆలస్యం లేదు. మేము ఫిక్సు చేసిన నారమ్సును ఫుల్‌ఫిల్ చేసిన వారికి మేము యిస్తున్నాము. మతం గురించి చెప్పారు. ఇది లౌకికరాజ్యం కనుక మతం ప్రసక్తి లేదు. ఏ మతం గురించి ప్రబోధించడం లేదు. తెలుగు పెట్టి హిందూ మతం గురించి చెబుతారు అని అనుకొనడం సత్యదూరం. ఏ మతం గురించి యే స్కూలులోను బోధించడం లేదు. ఓంకార్‌గారు అటువంటి స్పెసిఫిక్ కేసు వుంటే మా దృష్టికి తీసుకొని వస్తే మేము తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను. నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషను టీచర్సుకు జీతాలు లేవని చెప్పారు. వారికి సక్రమంగా ఇస్తున్నట్లు నేను అనుకొంటున్నాను. ఎక్కడయినా ఫలానా జిల్లాలో ఫలానా ప్రాంతంలో లేదని చెబితే వారికి తొందరగా జీతాలు యిప్పించే యేర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషను మినిష్టర్సు వచ్చినప్పుడల్లా ఎక్స్‌పెరిమెంటు చేస్తున్నారని శ్రీ రవీంద్రనాథ్‌రెడ్డిగారు చెప్పారు. నేను యేమీ ఎక్స్‌పెరిమెంటు చేయడం లేదు. విద్యా విధానం యేదో మంత్రం కాదు. ఈ విద్యా విధానం ఆనవాయితీగా వస్తున్నది. దీనిని కొంత అయినా మార్చాలి కాని ఒక్క- రోజులో మార్చేయాలి, ఏదో చేసివేయాలి అనుకుంటే తప్పకుండా విఫలం అవుతాము. అందువల్ల దీనిని గ్రాడ్యువల్‌గా కాలానుగుణంగా యీ సమాజానికి అవసరమైన విద్యా విధానం మనం మార్చుకోవాలి. కొన్ని సబ్జక్టును బోధించే టీచర్సు వున్నారు. వారి భవిష్యత్తు కూడా చూదాలి. అందువల్ల సమంగా మార్చుకోవాలి. ఉన్నటువంటి విద్యను మాయాజాలంతో మార్చడానికి వీలు పడదు కనుక కొత్త విద్యా విధానం, కొత్త ఎక్స్‌పెరిమెంటు యేమీ చేయలేదు. మేము ఒక కొత్త మెతడ్‌ను అవలంబిస్తున్నాము. ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు దృశ్య, శ్రవణ పద్ధతులద్వారా ఎడ్యుకేషనును చెబుదాము, దానిని ఎక్స్‌పెరిమెంటు చేద్దాము అని అనుకున్నాము. డాక్టరు సి. నారాయణరెడ్డిగారు వున్నారు, ఆయన మంచి విద్యావేత్త, మంచి ఎక్స్‌పర్టు. ఆయన 50 వేల స్కూళ్ళకు పోయి చెప్పాలంటే వీలుపడదు. 1, 2 గంటలలో ఆయన దగ్గర పిక్చరు తీయిస్తే 50 వేల స్కూళ్ళలో వున్న విద్యార్థులంతా వారియొక్క విద్యా బోధన వినే అవకాశం కలుగుతుందని చేస్తున్నాము. స్కూళ్ళలో టీచరు లేకుండా వుండడమనే సమస్య లేదు. ఒక టీచరు వుంటాడు, ఒక ప్రొజక్టరు వుంటుంది, కొన్ని పిక్చర్సు వుంటాయి. ఉదయం ఆంతా పిక్చరు చూపిస్తారు. మధ్యాహ్నం డౌట్ వస్తే ఆ విద్యార్థులకు వ్యక్తం చేస్తారు. ఇది చాలవరకు వుపయోగపడుతుంది, ఎక్స్‌పరిమెంటు చేద్దాము. అడల్ట్ ఎడ్యుకేషనుకు కాని నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషనుకు కాని - ఆందరికీ యీ ఎక్విప్‌మెంటు వుపయోగిస్తుందని ప్రభుత్వం తలపెట్టింది. ఇది తప్పు ఆయిన విధానం కాదు. ఇది విజయవంతమైతే అందరూ మనలను అనుసరిస్తారు. దీనిలో రాడికల్ ఛేంజి తీసుకొని

రావాలని మనం అనుకొంటున్నాము. విధానం .యేమీ మాఁ లేదు, పద్ధతి మాత్రమే మారుస్తున్నాము. భారతదేశంలో మొట్టమొదట మనమే ఓపెన్ యూనివర్శిటీ పెట్టాము. ఇది విజయవంతం అవుతుందో లేదోనని పబ్లిక్ అనుకున్నారు. విజయవంతమైనది. ఈ రోజున ప్రతి రాష్ట్ర ప్రభుత్వంవారు ఓపెన్ యూనివర్శిటీ పెడతామని అంటున్నారు. కొత్త విధానం పెట్టేప్పుడు అది విజయవంతమైతే అందరూ మనలను చూసి నేర్చుకుంటారు. దీనికి పెద్ద ఖర్చేమీ లేదు. ఆ పిక్చరు తీస్తాము, విద్యార్థులకు చూపిస్తాము, కొంతమంది టీచర్సుకు చూపిస్తాము, మన శాసన సభ్యులకు చూపిస్తాము. అందరూ చూసి యిది బాగా వుందని అంఁటే ఇంప్లిమెంటు చేస్తాము. ఇది వీలు పడదు, యిది పనికిరాదు అని అంఁటే దానిని మనం వదులుకుందాము, తప్పు యేమీ లేదు. మనం రాకెట్ తయారుచేసినా, బాంబులు తయారుచేసినా ఎక్స్‌పరిమెంటు చేసి కొంత డబ్బు ఖర్చుచేస్తే సాధిస్తున్నాము. ఏదీ చేయకుండా అట్లాగే వుండిపోతే అభివృద్ధి అనేది వుండదు. కనుక కొంత డబ్బు ఖర్చు అయితే కొంత చేయగలము. ఈనాడు మనం యీ విధానం అవలంఛిస్తున్నాము. ఏమీ చేయకుండా వుంఁటే అభివృద్ధి అనేది ఉండదు. నిధుల కేటాయింపు కొరత అని శ్రీ గోపాలకృష్ణగారు చెప్పారు. 40% కేటాయింపు చేస్తే బాగుంటుందని అన్నారు. ఇదేరకంగా పోతే తొందరలోనే 40% కు ఎక్యుకేషను బడ్జెటు రీచ్ అవుతుందని మనవి చేస్తున్నాను. కాకినాడ గవర్నమెంటు కాలేజీకి 5లక్షలు శాంక్షను చేసారు, ఉత్తర్వులు యిచ్చారు, కాని అది అందలేదని అన్నారు. నేను మంత్రి అయి 10 మాసాలు అయినా ఆ విషయం నాకు గౌరవసభ్యులు చెప్పలేదు, నాకు తెలియదు. నేను వెంటనే వెరిఫై చేయించి ఆటువంటిది యేమైనా వుంఁటే దానిని యేర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తాను. సీట్లు దొరకలేదని అన్నారు. నేను ఇంతకు ముందు చెప్పాను. ఆడిషనల్ సెక్షన్సు కూడా ఇచ్చాము. సీట్లు దొరకలేదని ఇప్పుడు యెక్కడి నుంచి కంప్లయింట్సు లేవు. ఇంటర్మీడియట్‌లో కాని డిగ్రీలో కాని అందరికి సీట్లు దొరికాయి. 100 సెక్షన్సు ఇవ్వడం జరిగింది. సీట్ల కొరత లేదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ పాఠశాలలలో కన్నా ప్రయివేటు పాఠశాలలలో విద్యాబోధన బాగా వుందని, ప్రయివేటు పాఠశాలలలో చదువుకున్న విద్యార్థులకు మంచి మార్కులు వస్తున్నాయని అన్నారు. అది నిజం కాదు. మొన్న ఇంటర్మీడియట్ లెవల్‌లో కర్నూలు గవర్నమెంటు జూనియర్ కాలేజీకి ఫస్టు ర్యాంకు వచ్చింది. అదేవిధంగా రెసిడెన్షియల్ జూనియరు కాలేజీకి వచ్చింది. ఫస్టు టెన్ ర్యాంకులలో లిటిల్ ఫ్లవర్ కాలేజీ వారికి యేమీ రాలేదు. కనుక గవర్నమెంటు స్కూల్సు మంచివి వున్నాయి, ప్రయివేటు స్కూల్సు కూడా కొన్ని మంచివి వున్నాయి. ఏదో ప్రయివేటు స్కూల్సు బాగా జరుగుతున్నాయి గవర్నమెంటు స్కూల్సు బాగా జరగడం లేదని చెప్పడం వాస్తవానికి దూరంగా వుంది. భానుమతిగారు ఒక విషయం చెప్పారు. టి.టి.ఐ. పోస్టులు ఖాళీగా వున్నాయని చెప్పారు. ప్రతి జిల్లాకు ఒకటి వుంది. విశాఖపట్నంలో లేకుండా ఏమీ

లేదు. విశాఖపట్నం జిల్లాలో ఒక టి.టి.ఐ. వుంది. కనుక అక్కడ ప్రత్యేకంగా పెట్ట
వలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను. అదే విధంగా ట్యూషన్సును బ్యాన్
6-30 p.m. చేయమని కె.వి. సుబ్బారెడ్డిగారు చెప్పారు. ఆల్రెడీ బ్యాన్ చేసి వున్నాము. దాని అమలు సక్రమంగా చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రాథమిక విద్య సరైన పద్ధతిలో జరుగడంలేదు, బలహీనవర్గాల వారికి స్కూల్సు లేవని చెప్పారు. ఈ సంవత్సరము ఎస్.సి, ఎస్.టి.లకు ప్రత్యేకంగా స్కూల్సు పెడుతున్నాము. ఈ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తరువాత ప్రతి జిల్లాలో ఎస్.సి. లకు రెండు రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టడం జరిగింది. అదే విధంగా ఎస్.టి.లకు పది రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టడం జరిగింది. ఆర్థికంగా బలహీనంగా వున్న ప్రజల కొరకు పాఠశాలలు ఏర్పాటు చేయడములో ప్రిఫరెన్సు ఇవ్వడం జరుగుతున్నది. చర్చను ముగిస్తూ రామభూపాల్ చౌదరిగారు చెప్పారు – పిలబస్‌ను మార్చేప్పుడు సంప్రదించాలని – ఇందాక చెప్పాను, సిలబస్ మార్చడం లేదు, కేంద్ర ప్రభుత్వం ఒక కొత్త విద్యా విధానం ప్రవేశపెట్టింది, వారు ఒక నోటు పంపించారు, తెలుగులో చేసి శాసనసభ్యులకు ఇస్తాము. దాని తరువాత శాసనసభ్యుల సదస్సును యేర్పాటు చేయాలనుకున్నాము. పొలిటికల్ లీడర్సును సంప్రదించాలనుకున్నాము, అన్ని పొలిటికల్ పార్టీస్‌కు ఆవి ఇస్తాము, వారి రికమండేషన్సును ప్రభుత్వానికి ఇవ్వవచ్చు, విద్యార్థులకు, టీచర్సుకు అన్ని యూనివర్శిటీస్‌కు ఇస్తాము, డిఇటీ. లకు ఇస్తాము, లార్జ్ స్కేల్‌లో చర్చలు జరిగిన అనంతరము అందరి అభిప్రాయాలు తీసుకొని వాటిని కోడిపై చేసి ఢిల్లీకి పంపించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. సింగిల్ టీచరు స్కూల్సు 16 వేల వరకు కన్వర్ట్ అయినవి. ఇంకా అయిదు వేలు వున్నవి. ఈ సంవత్సరము కొన్ని డబుల్ టీచర్సుగా కన్వర్ట్ చేస్తామని తెలియజేస్తున్నాను. క్రమేణ మిగిలిన వాటిని చేస్తాము. ఎలిమెంటరీ స్కూల్సు బిల్డింగ్సు ఎన్ఆర్ఇపి, ఆర్ఎల్‌జిపి క్రింద కట్టడం జరుగుతుంది, ఆ కార్యక్రమము చురుకుగా జరుగుతున్నది. రెండు మూడు యేండ్లలో అన్ని గ్రామాల్లో కనీసం ఒక రూమ్ అయినా ఎలిమెంటరీ స్కూల్సుకు ప్రొవైడ్ చేయాలని ప్రభుత్వ లక్ష్యంగా వుంది. ప్రయివేటు మేనేజ్‌మెంట్సు మిస్‌మేనేజ్ చేస్తున్నాయన్నారు. ఎక్కడైనా కంప్లేంట్సు వస్తే కఠినమైన చర్య తీసుకుంటున్నాము. స్పెషల్ ఆఫీసర్సును వేయడములో వెనుకుముందుపోవడం లేదు. పీరన్నగారు ఆలూరులో కాలేజీ గురించి చెప్పారు. నేను మంత్రి అయిన తరువాత కాలేజీలు ఇవ్వలేదు. డిగ్రీ కాలేజీల విషయములో నిర్ణయం తీసుకోలేదు, నిర్ణయం తీసుకున్నప్పుడు అందరికి ఇచ్చేప్పుడు ఆది పరిశీలిస్తామని తెలియజేస్తున్నాను. ఉర్దూ టీచర్సు కొరత అన్నారు. ఎస్.సి, ఎస్.టి.ల వల్ల ఆ పోస్టుల వేకంట్‌గా వుండి కొరత యేర్పడింది అన్నారు, కేబినెట్ నిర్ణయం చేయవలసి వుంది, ఆ సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఆడల్ట్ ఎడ్యుకేషను గురించి 50 పర్సంటు విధులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినవి మురిగిపోతున్నవి అన్నారు. అది వాస్తవం కాదు.

ఈ నిధులు తీసుకుంటున్నాము, ఈ సంవత్సరము 32 కాలేజీలు కొత్తగా పెడుతున్నాము. సెంటరు 16, మనము 16 వారిచ్చే అసిస్టెన్స్ తీసుకుంటున్నాము, దానిలో యిబ్బంది యేమీలేదు. కాకుంటే మనము ఒక ప్రాజక్టు పెడితే వారొక ప్రాజక్టు పెడుతున్నారు, దానిని ఇంక్రీజ్ చేయమంటున్నాము. మనము ఒక ప్రాజక్టు పెడితే వారిని మూడు ప్రాజక్టులు ఇవ్వమంటున్నాము. నిధులు మురిగిపోవడం లేదు. గ్రాంటు ఇన్ ఏడ్ అనేది డైరెక్ట్ పేమెంటు ద్వారా యిస్తున్నాము, చెక్కులద్వారా యిస్తున్నాము, అదే పద్ధతిని కొత్తగా వచ్చే స్కూల్సుకు వర్తింపజేయడం జరుగుతుంది. స్పెషల్ టీచర్సు వున్నారు, వారికి రెగ్యులర్ పోస్టును ఇచ్చాము - క్రేన్డ్ స్పెషల్ టీచర్సు వుంటే రెగ్యులర్ వేకన్సీస్ వచ్చినప్పుడు వారిని రిక్రూట్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా చేస్తున్నారు. అన్ క్రేన్డ్ వారిని రిక్రూట్ చేసుకోడానికి వీలు పడదు. వీరందరికి కూడ క్యాజువల్ లీవ్ యిచ్చాము, నమ్మర్ సాలరీ యిచ్చాము, బాండెడ్ లేబరుగా చూడడం లేదు వారిని.

శ్రీ ఎం. రామకృష్ణారావు :—వారికి క్యాజ్యూల్ లీవ్ లేదు మెటర్నిటీ లీవ్ లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇప్పుడు అన్ని ఇవ్వడం జరిగింది. నమ్మర్ లీవ్, మెటర్నిటీ లీవ్ వుంది, ఇంతకుముందు లేవు, యిప్పుడు యిచ్చాము. జి.ఓ. ఇచ్చాము. గత రెండు యేండ్ల నుండి వారి ఎకాడమిక్ విషయములో విద్యా బోధనా విషయములో సక్రమంగా జరుగుతున్నది అని నమ్ముతున్నాను. కాబట్టి మీరు అందరు యీ బడ్జెటును యేకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— అధ్యక్షి, విద్యా శాఖ డిమాండులో ఒక భాగము అయినటువంటి టెక్నికల్ ఎడ్యుకేషను, లైబ్రరీస్ గురించి అయిదుగురు గౌరవ సభ్యులు తమ అమూల్యమైనటువంటి సలహాలు ఇవ్వడం జరిగింది. చిత్తరంజన్‌గారు ఐటిఐ వుద్యోగుల గురించి ప్రస్తావించారు. విద్యా శాఖ డిమాండులో ఐటిఐ లు రావని మనవి చేస్తున్నాను. ఇది లేబర్ అండ్ ఎంప్లాయ్‌మెంటులో వస్తుంది, ఆ సమయములో వారికి చెప్పడం జరుగుతుంది. విశాఖపట్నం ఎంఎల్ఏ గారు నర్సిపట్నములో పాలిటెక్నిక్ యేర్పాటు చేస్తున్నారు, విశాఖపట్నానికి యెంతో దూరంగా వుంటుంది, ఒకసారి పరిశీలించమని కోరారు. విశాఖపట్నములో నెలకొంటున్న పరిశ్రమల దృష్ట్యా విశాఖపట్నములో పాలిటెక్నిక్ సెంటరు యేర్పాటు చేయడం జరిగింది. ఆ ఇండస్ట్రీస్‌కి అవసరమైన సబ్జెక్టును యీ సంవత్సరము ఆ కాలేజీలో పెట్టడం జరుగుతుంది. అట్లాగే భీమునిపట్నములో మహిళలకు పాలిటెక్నిక్ యేర్పాటు చేయడం జరిగింది. కృష్ణదేవి పేట వద్ద రాబోతున్న అల్యూమినియం ప్లాంటును దృష్టిలో పెట్టుకొని నర్సిపట్నములో పాలిటెక్నిక్‌ను యేర్పాటు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. భీమునిపట్నం,

నర్సిపట్నం ప్రాంతాలలో వున్న టెక్నికల్ విద్యార్థులకు విశాఖపట్నములో తగు శిక్షణ ఇవ్వడానికి యేర్పాటు చేయడం జరిగింది. లైబ్రరీస్‌లో న్యూ బుక్స్ ఏర్పాటు చేయడం లేదని గౌరవసభ్యులు రసూల్‌ఖాన్‌గారు చెప్పారు. మన రాష్ట్రములో ఒక నిపుణుల కమిటీని యేర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీవారు రికమండు చేసిన పుస్తకాలను యీ గ్రంథాలయాలలో యేర్పాటు చేయడం జరుగుతోంది. మన రాష్ట్రములో 1104 మండలాలు వున్నవి. 467 మండలాలలో గ్రంథాలయాలు వున్నవి, మిగిలిన 637 మండలాలలో – యీ సంవత్సరము ప్రణాళికలో 69 బ్రాంచి గ్రంథాలయాలు నెల కొల్పాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఏడవ పంచవర్ష ప్రణాళికలో మిగిలి నటువంటి మండలాల మెయిన్ సెంటర్సులో లైబ్రరీస్‌ను స్థాపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని మనవి చేస్తున్నాను. ప్రయివేటు ఇన్‌స్టిట్యూషన్సుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం లేదని బాబూఖాన్‌గారు చెప్పారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో బాయిస్ పాలిటెక్నిక్ సెంటరు యేర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరము ప్రభుత్వము ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది – ప్రతి రెండు జిల్లాలకు ఒక పాలిటెక్నిక్ కాలేజీని మహిళల కొరకు యేర్పాటు చేయాలని – గత సంవత్సరము కొన్ని మహిళా పాలిటెక్నిక్స్‌ను యేర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం నాలుగు మహిళా పాలిటెక్నిక్స్‌ను యేర్పాటు చేయడం జరుగుతుంది. అవసరం వున్న చోట ప్రభుత్వ పరముగా యీ పాలిటెక్నిక్ కాలేజీలను యేర్పాటు చేయడం జరుగుతుంది. ఇలకా యెక్కడైనా అవసరం అయితే ఇండస్ట్రీస్‌ను దృష్టిలో పెట్టుకొని, ఆ ఇండస్ట్రీస్‌లో అవసరమైన సబ్జెక్టును తీసుకొని ఆ ఇండస్ట్రీస్ వున్నటువంటి ఏరియాస్‌లో ఆ కాలేజీ లను పెట్టడానికి ప్రభుత్వపరముగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని మనవిచేస్తున్నాను.

మన రాష్ట్రంలో వున్నటువంటి ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలలో అక్కడ కావలసినటువంటి సౌకర్యాలు లేవని, వాటికి యెట్లా జి.ఓ. ఇచ్చినారని రాంభూపాల్ చౌదరిగారు ప్రశ్నించడం జరిగింది. తమ ద్వారా మనవి చేసేదేమిటంటే మనరాష్ట్రంలో 16 ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలు వున్నాయి. ప్రొఫెసర్ కోదేశ్వరరావుగారి అధ్యక్షతన ఒక సంఘాన్ని యేర్పాటు చేయడం జరిగింది. వారు యీ కాలేజీలను రెండు పర్యాయాలు తనిఖీ చేశారు. ఆ విధంగా తనిఖీ చేసిన వెంటనే మేము ప్రభుత్వ పరంగా వారికి నోటీసులు ఇచ్చి అక్కడ కావలసిన సిబ్బంది కాని, ఇతర సౌకర్యాలు కావి ఆన్నీ యేర్పాటు చేయడం జరిగింది. గత సంవత్సరం నాదెండ్ల భాస్కరరావుగారి హైములో మూడు ప్రయివేటు ఇంజనీరింగు కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఆది రాంభూపాల్‌చౌదరిగారికి కూడా తెలుసు. ఆ మూడు కాలేజీలలో సౌకర్యాలు లేని మాట వాస్తవమే. వారికి ప్రభుత్వపరంగా ఆదేశాలు ఇచ్చినాము. మిగతా 13కాలేజీ లలో మంచి శిక్షణా కార్యక్రమాలు జరుగుతున్నాయి. అదేకాకుండా 1984-85 సంవ త్సరానికి మన రాష్ట్రంలో 68 పాలిటెక్నిక్ కాలేజీలు వున్నాయి. వాటిలో 12 ఉమెన్

పాలిటెక్నిక్ కాలేజీలు వున్నాయి. 1985-86లో ప్రభుత్వపరంగా మరొక 8 పాలిటెక్నిక్ కాలేజీలకు ప్రారంభోత్సవం చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. వాటిలో 4 పాలిటెక్నిక్ కాలేజీలు మహిళల కోసం ప్రత్యేకంగా యేర్పాటు చేయడం జరిగింది. అది కాకుండా అనేక కాలేజీలలో ఆ ప్రాంతానికి అవసరం ఆయిన కొత్త కోర్సులు యేర్పాటు చేయడం జరుగుతుంది. 1984-85 సంవత్సరానికి మన రాష్ట్రంలో వున్నటువంటి పాలిటెక్నిక్ కాలేజీలలో వున్న సీట్స్ సంఖ్య 7,721. ఈ సంవత్సరం తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల ప్రకారం ఒకేసారి 1730 సీట్లు అదనముగా ఇవ్వడం జరుగుతుంది. దాని మూలంగా 7,721 సీట్లు నుంచి 9,451 సీట్లు వరకు ఒకేసారి పెంచడం జరిగింది. యీ విధమైన కార్యక్రమం యే రాష్ట్రంలో కూడా జరగలేదు. ఈ ఘనత మన రాష్ట్రానికే, మన తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. రాంభూపాల్‌చౌదరిగారు తమ ఉపన్యాసంలో విశాఖపట్టణంలో సుబ్బరామి రెడ్డి కళా భవనం గురించి ప్రస్తావన తీసుకొని వచ్చినారు. ఇది దీనికి సంబంధించింది కాకపోయినా సమాధానం చెబుతున్నాను. ఇది ఒక కోటి రూపాయలతో ఎస్టిమేట్‌కు సంబంధించిన స్కీము. సుబ్బరామిరెడ్డి కళా భవనం యేర్పాటు చేయాలని జి.ఓ. ఇవ్వడం జరిగింది. అది వాస్తవమే. దీనికి ఫౌండేషన్ స్టోన్ నా ఆధ్వర్యంలో వేయడము జరిగింది. ఇది కేన్సిలు చేయడం జరగలేదు. అక్కడున్నటువంటి వారు రిప్రజంట్ చేసినారు. దీనికి సుబ్బరామిరెడ్డిగారు రూ.10లక్షలు మాత్రమే ఇస్తున్నారు, ప్రభుత్వం రూ. 90 లక్షలు ఇస్తున్నది కదా, అప్పుడు దీనికి సుబ్బరామిరెడ్డి కళాభవనం అని యెందుకు పేరు పెట్టాలి, అల్లూరి సీతారామరాజు కళా భవనం అని పేరు పెడితే బాగుంటుందని అక్కడి వారు అభ్యంతరం తీసుకురావడం జరిగింది. దీనికి సుబ్బరామి రెడ్డి పేరు తీసివేసి అల్లూరి సీతారామరాజు కళా భవనం అని పేరు పెట్టడం జరిగింది. ఇది త్వరలోనే ప్రారంభించబడుతుందని రాంభూపాల్‌చౌదరిగారికి తెలియజేస్తున్నాను. సభ్యులందరూ యీ డిమాండును యేకగ్రీవంగా ఆమోదించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— వారు నాకు వివరణ ఇచ్చిన దానిని ప్రశ్నించినాను. నేను అడుగుతున్న దానిలో కొండజాతులు, లంబాడీ, కోయ, ఎరుకులు తదితరులు వారి యొక్క భాషలకు లిపి కనిపెట్టే బాధ్యత ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు తీసుకోవాలి. దానికి ప్రత్యేకంగా ఒక కమిటీని వేసి దానికి యేమైనా చేయాలి. పదాలు కనుక్కోవ దానికి కూడా యేమన్నామంటే ఆఫ్రికాలోను, వియత్నాంలోను లిపి చేసినట్లు మన దగ్గర వున్న యీ తెలుగు లిపి పెట్టి చేయవచ్చునేమో చూడమని అన్నాము. రెండవది యీ ఓరియంటల్ ఇన్‌స్టిట్యూషన్స్ కోసం ఒక ప్రత్యేకమైన డైరెక్టరేట్ చేయాలని ప్రభుత్వానికి చాలా కాలం నుంచి వుంది. కాంగ్రెసు ప్రభుత్వము హైము నుంచి కూడా పెండింగులో వుంది. దానికి శంకర్‌రావుగారిని తగినటువంటి అభ్యర్థిని తీసుకొని

వచ్చినాడు. దురదృష్టం యేమిటంటే యీనాడు కూడా దీనికి రూపకల్పన జరగలేదు. దీనిని గురించి యేమి చేస్తున్నారు? మధ్యాహ్న భోజనం పెట్టినామంటే, తలిదండ్రులు పిల్లలను సంపాదన కోసం ఉద్యోగాలకు పంపిస్తున్నారు. పిల్లలకు తిండి అయినా పెడితే బడికి వస్తారనుకుంటే, దీనిలో అన్నీ అవకతవకలు వున్నాయి కాబట్టి అది రద్దు చేశారు. మంచి పనే జరిగిందని చెప్పవచ్చును. కాని బడికి వచ్చే పిల్లలకు పుస్తకాలు, బట్టలు ఇస్తే అది ఇన్సెంటివ్ కాదు. దీనికి బదులు తలిదండ్రులకు యేదైనా కొంత స్టయిఫండ్ రూపములో డబ్బు ఇస్తేనే వారు విధిగా బడులకు వస్తారు. మీరు అదనపు క్లాసెస్ మంజూరు చేసినామని అన్నారు. నా నియోజక వర్గం నర్సంపేటలో ఇంటర్ మీడియేట్‌లో గత రెండు సంవత్సరముల నుంచి అదనపు క్లాసెస్ యింతవరకు మంజూరు చేయలేదు. దీనివల్ల 60 మంది పిల్లలకు ప్రవేశం దొరకకుండా పోయే పరిస్థితి వుంది. వాటిని మంజూరు చేస్తారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఈ కొండజాతులకు, యస్.టి. వారికి కామన్ లిపి తెలుగులో డెవలప్ చేయమని అన్నారు. ఓంకార్‌గారు చెప్పింది మంచి పనే కనుక తప్పకుండా ప్రయత్నం చేస్తాము. ఓంకార్‌గారు అదనపు సెక్షన్స్ గురించి అడిగినారు. వాటికి పర్మిషన్ ఇస్తారా అంటే కండిషనల్‌గా పర్మిషన్ ఇస్తాము. పార్టు టైము లెక్చరర్సుకు డబ్బులు పెట్టుకుంటే వారు ఇస్తామంటారు, వారిని ఇమ్మని చెబుతాను. ఓరియంటల్ కోర్సెస్‌కు ప్రత్యేకమైన డైరెక్టరేట్ అంటే యిప్పటికే డైరెక్టరేట్స్ యెక్కువ అయినాయి. కనుక దానికి ఆ ఉద్దేశ్యం లేదని చెబుతున్నాను.

Mrs. Marjoic M. Godfrey (Naminated) :— I raise to express my great disappointment. Education, which is the basis of all culture and every thing that goes on in the State, is given only three hours for discussion. It is very surprising and very disappointing to know that the discussions are completed within three hours which should have been three days. The whole State and the Government will not be going forward at this rate of such a little time to such a basic subject. I am also very disappointed.....

Chairman :— The subject came up in the morning also.

Mrs. Marjoic M. Godfrey :— Only one hour in the morning and two hours in the evening. I have given my name in the beginning. This morning also I gave my name. But I now found that my name is not on the list. I am really disappointed for overlooking the minority rights in the House. I would like to say that all the money that the Government is spending on Education and schools and other things is more or less a waste. I think the Government would not be able to play very important part in the Educational Institutions and other Social Welfare Institutions.

The Minister has given his remarks and he said that the entire progress of the country depends on the level and quality of education of the citizens. I would like to ask what quality of education is being given in our Government schools when we come to see that the people are not even anxious to get their children admitted into the Government schools. They prefer to go to the private Institutions. I think, this lacuna and this dependence equipment that is lacking in the schools, the amenities that are lacking, would lead us nowhere. There are no toilets; no apparatus in the Government schools. How the parent would like his child to study for five hours in that school building which is almost in a crumbling state. All the buildings themselves are in a dilapidated condition. The children go outside for toilets.

I have a school, next door to my House, which is Hanuman Tekdi High School. I got the school upgraded hoping that the Government would do some thing to better the conditions of the school. In that house so many children are dumped in. They have no place to move about; they have no toilets; they have no water facilities. Unless the Government attends to these things, the parents will not want to have their children admitted into this kind of schools. I would therefore request the Government to pay a little more attention to the amenities to be given to our schools. It is all right we got the trained teachers but the children must be provided the amenities that are required for them.

Sri G. Muddu Krishnama Naidu :— The member is expressing her anger on me for the simple reason that she is not given a chance to speak. I would look into the grievances. I have already informed the House that there are schools which are not having buildings and we are going to improve the conditions of the schools. We are accepting the fact that we could not provide good school buildings, laboratory equipment but in a gradual way we are going to provide school buildings, laboratory equipment and all other facilities.

